ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
24-11-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 294, పేజీలు : 10+4 వెల : 6.50

అప్పన్న సన్నిధిలో భారత్ క్రికెటర్లు 2లో
సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి కన్నుమూత 5లో

# విద్యార్హతతోనే 'కళ్యాణమస్తు'

## షాదీ తోఫాకు కూడా అవే నిబంధనలు

## ఆ రెండు పథకాల లబ్ధిదారులకు నగదు జమ చేసిన సిఎం జగన్

## నూరుశాతం అక్షరాస్యత దిశగా సాగుతున్న రాష్ట్రం


గురువారం కళ్యాణమస్తు, షాదీతోఫా నగదు జమచేస్తున్న సిఎం జగన్

**విజయవాడ, నవంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం రాష్ట్రంలో ఏ సంక్షేమ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చిన భవిష్యత్తు ప్రయోజనాలకు దృష్టిలో పెట్టుకుంటుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రాన్ని సంపూర్ణ సాక్షరాతాంధ్రగాచూడాలన్నదే తన లక్ష్యం అన్నారు. చదువులను మరింతగా ప్రోత్సహించే దిశలోనే వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా కార్యక్రమాలను నిర్మాణాత్మకంగా అమలులోకి తీసుకుని వచ్చామని ఏపీ .కేవలం వందకు వందశాతం సాక్షరతే అనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచించడం లేదన్నారు. నూటికి నూరుశాతం పట్టభద్రులుగా ఉండాలన్నదే లక్ష్యంగా పెట్టుకుందన్నారు.అప్పుడే సంపూర్ణ అక్షరాశ్యతను సాధిస్తామన్నారు. కల్యాణమస్తు, షాదీతోఫా కార్యక్రమం ద్వారా లబ్ది లభించాలంటే వధువు,వరులు ఇద్దరు కచ్చితంగా 10వ తరగతిలో కనీస ఉత్తీర్ణతను సాధించాలన్నారు. బాల్య వివాహాలను నివారిం

≫2



## విశాఖలో 35 ప్రభుత్వ శాఖలకు

# భవనాల కేటాయింపు

## ఉత్తర్వులు జారీ

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ పట్టణంలో 35 ప్రభుత్వ శాఖల కార్యాలయాలను ఏర్పాటుకు భవనాలను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మంత్రులు,ఉన్నతాధికారులు,కార్యదర్శులకు భవనాలు కేటాయిస్తూ ఆదేశాల జారీ చేసింది.2.27లక్షల చదరపు అడుగుల స్దలం అందుబాటులో ఉందని ప్రభుత్వం ఉత్త_ర్వుల్లో తెలిపింది. కార్యాలయాలు,విడిది అవసరాలకు కుడా భవనాలు కేటాయించింది. ఆంధ్ర యూనివర్శిటీ, రుషికొండ, చినగదిలి సమీపంలో భవనాలు కేటాయించారు.పలు శాఖలకు ఎండాడ, హనుమంత్వాక ప్రాంతాల్లో కేటాయించారు.జీఏడీ,ఆర్థిక, గ్రామ,వార్డు సచివాలయ, ఇంధన మినహా ఇతర శాఖలకు భవనాలు కేటాయించారు.

అధికారుల కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వ శాఖలకు భవనాలు కేటాయించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.సీఎం క్యాంపు కార్యాలయం ఎక్కడో ప్రభుత్వం జీవో వెల్లడించలేదు.ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాలను అనుసరించి విశాఖలో వివిధ కీలక శాఖలు మజిలీ కార్యాలయాలను నిర్వహిస్తాయని భావిస్తున్నారు.ఏపీ ప్రభుత్వ పరిపాలనా వికేంద్రీకరణలో భాగంగా విజయవాడ(అమరావతి)లో శాసన రాజధాని, విశాఖ పరిపాలన రాజధాని ఏర్పాటు చేస్తానని ప్రకటించింది.కర్నూలు హైకోర్టును ఏర్పాటు చేసి న్యాయరాజధానిని చేస్తానని వెల్లడించింది.ఈ ప్రతిపాదనకు అసెంబ్లీ మద్దతు

≫2

## ఒబిసి జాబితాలోకి

# తూర్పు కాపులు!

## రంగం సిద్ధం: ఎంపి జివిఎల్



**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్త ప్రతినిధి:** తూర్పు కాపులను ఒబిసి జాబితాలో చేర్చేందుకు పూర్వరంగం సిద్ధమైందని భారతీయ జనతాపార్టీ ఎంపి జివిఎల్ నరసింహారావు స్పష్టం చేసారు.ఈ విషయంలో సందేహాలకు తావులేదన్నారు.నేషనల్ కమిషన్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (ఎసిబిసి) తూర్పు కాపులను ఒబిసి జాబితాలో చేర్చేందుకు ఒకటి, రెండు రోజుల్లో సిఫార్సు చేయనుందన్నారు. విజయవాడలో ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనల్లో గత సెప్టెంబరు13న జరిగిన ఎస్‌సిబిసి సమావేశంలో తూర్పుకాపులను ఒబిసి జాబితాలో చేర్చే విషయంపై అన్ని కొణాల్లో చర్చ జరిగిందన్నారు. ఎస్‌సిబిసీ సిఫార్సు చేస్తే ,దాదాపు పని అయిపోయినట్లేనన్నారు.గత ప్రభుత్వాలు ఆ దిశగా ఏ మాత్రం కృషి చేయలేదని ఆయన విమర్శించారు.

ఏపీ సచివాలయంలో డిస్ట్రిక్ డెవలప్‌మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ తొలి సమావేశం జరిగిందన్నారు.తాను ఈ సమావేశంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం పథకాల వారిగా జారీ చేసే నిధులకు తగిన ప్రచారం కల్పించకోవడంపై ప్రశ్నించినట్లు తెలిపారు.జలజీవన్ మిషన్(జేజెఎం) కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు ఎందుకు కేటాయించడంలేదని ప్రశ్నించినట్లు తెలిపారు.దేశంలో నరేంద్రమోడీ ప్రధాని కావడం ఖాయమన్నారు.

తమ పార్టీ తెలంగాణాతో సహా ఎన్నికలు జరిగే అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తోందన్నారు.తమ పార్టీ ఏపీలో జనసేనతో మాత్రమే కలిసి పోటీ చేయలనుకుంటుందన్నారు. పార్టీలో కొందరు వ్యవహార నాయకుల వ్యవహార సరళి వారి ఆలోచన వైఖరికి అనుకూలరీతిలో ఉంటుందన్నారు.ఆ అంశాలు అధిష్టానం పరిధి లోనివన్నారు.


బస్సు యాత్ర సభకు హాజరైన జనసందోహం


గురువారం బొబ్బిలిలో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్ర సభలో మాట్లాడుతున్న డిప్యూటి సిఎం ముత్యాల నాయుడు తదితరులు

# వైఎస్సార్ ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం

**బొబ్బిలి (విజయనగరం జిల్లా) నవంబరు 23 ప్రభాతవార్త:** గిరిజన ప్రాంతానికి చెందిన వ్యక్తిని ఉప ముఖ్యమంత్రిని చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని, సామాజిక సాధికారత అంటే ఇదేనని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. గురువారం సాయంత్రం బొబ్బిలిలో స్థానిక శాసన సభ్యులు శంబంగి వెంకట చినప్పలనాయుడు అద్యక్షతన వైఎస్సార్సీ సామాజిక బస్సు యాత్ర జరిగింది. దీనికి ముందు వైఎస్సార్సీ ప్రజా ప్రతినిధులు, పార్టీనాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ పరిధిలోని రామభద్రపురం నుండి భారీ బైకుర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్సు యాత్ర జరిగింది. ఈ సందర్భంగా బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ బొబ్బిలిలో గతంలో ఎన్నడు చూడని అభివృద్ధి జగన్‌మోహనరెడ్డి పాలనలో చూస్తున్నామన్నారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడంలో భాగంగానే విశాఖలో పరిపాలన రాజధాని పెట్టాలనే సిఎం జగన్‌ఆలోచన అని, ఇదిఉత్తరాంధ్రాకి సువర్ణ అవకాశమన్నారు. సామాన్య రైతుకుటుంబంలో పుట్టిన వ్యక్తులను ప్రజాప్రతినిధులుగా చేయడమేకాకుండా ఉన్నత


≫2

## ఐఆర్‌ఆర్ కేసు:

# బాబు బెయిలుపై నేడు హైకోర్టు విచారణ

**విజయవాడ, నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:**రాజధాని ప్రాంతంలో అంతర్గత రహదారి (ఐఆర్)లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిందితునిగా ఉన్నారు.ఈ కేసులో తనకు ముందస్తుగా బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఆయన తరపు న్యాయవాదులు ఎపి హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్ ఈ నెల24న అంటే శుక్రవారం హైకోర్టు విచారించనున్నది.ఇప్పటికే ఈ కేసులో చంద్రబాబు న్యాయవాదులు హైకోర్టు ముందు తమ వాదనలు విన్పించారు.గురువారం సీఐడి న్యాయవాది శుక్రవారం తన వాదనలను విన్పిస్తాంది.

# నేడు విశాఖకు పవన్



**అమరావతి, నవంబరు 23, ప్రభాత వార్త ప్రతినిధి:** మత్స్యకారులకు ఆపత్కాలంలో అండగా నిలబడేందుకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ శుక్ర వారం విశాఖపట్నం రానున్నారు. మత్స్యకారుల జీవనోపాధికి దోహదపడే ఫిషింగ్ బోట్లు ఇటీవల అర్ధరాత్రివేళ అగ్ని ప్రమాదంలో దహనం అయ్యాయి... ఆ బోట్లు యజమానులను పరామర్శించి రూ.50వేలు చొప్పున ఆర్థికాసయం అందజేయనున్నారు.. మత్స్యకారులకు అండాగ నిలిచేందుకు స్వయంగా తానే సహాయం చేయటానికి వస్తానని పవన్ మాట ఇచ్చారు.. ఈమేరకు శుక్రవారం మధ్యాహ్నం విశాఖకు చేరుకుని ఫిషింగ్ హార్బర్‌లోని ఘటనాస్థలాన్ని పరిశీలిస్తారు. బాధిత మత్స్యకారులతో సయయంగా ఆయన మాట్లాడతారు.. వారి జీవనస్థితిగతులను అడిగి తెసుకుంటారని పార్టీశ్రేణులు తెలిపారు.


ఉపాధ్యాయులను విచారిస్తున్న డిప్యూటీ డిఇఒ రాజగోపాల్‌రెడ్డి

## విద్యాశాఖాధికారితో

# విచారణ కమిటీ ఉక్కిరిబిక్కిరి

- డెలివరీ చలానాతో పరారైన అధికారి
- అయోమయంలో విచారణ కమిటీ, కస్తూర్బా యాజమాన్యం
- అధికారి ఆదేశాలు బేఖాతరు
- స్కూళ్ల విచారణకు డుమ్మా

**రాజంపేట, నవంబరు 23, ప్రభాతవార్త:** విద్యాశాఖలో జరుగుతున్న మండల విద్యాశాఖాధికారి అక్రమాలకు ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాలోని విద్యాశాఖ ఉన్నతాధికారులకు పెద్ద సమస్యగా మారింది. గత ఆరు నెలల నుంచి ఓబులవారిపల్లె మండలంలో విద్యాశాఖాధికారిగా అక్రమాలు, అవినీతి,ఆగడాలు 6నెలలుగా మితిమీరిపోతూ మండలంలోని ఉపాధ్యాయులను విద్యపట్ల ఆసక్తిలేకుండా వివాదాలతో ఊగిసలాడు

≫2


గురువారం శ్రీసిటీలో ఏసి పరిశ్రమను ప్రారంభించిన జపాన్ ప్రతినిధులు

# శ్రీసిటీలో మరో ఏసి పరిశ్రమ

## ఆగ్నేయ ఆసియాలోనే అతిపెద్ద ప్లాంట్

## 75.5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు

**తడ, నవంబరు 23 ప్రభాతవార్త:** తడకు సమీపంలోని శ్రీసిటీ పారిశ్రామిక వాడలో జపాన్‌కు చెందిన బహుళజాతి ఎయిర్ కండిషనింగ్ తయారీ కంపెనీ డైకిన్ తన ఉత్పత్తులు ప్రారంభించింది. డైకిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (డిఐఎల్) అనుబంధ సంస్థ డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ గురువారం శ్రీసిటీలోని డొమెస్టిక్ టారిఫ్ జోన్‌లో 75.5 ఎకరాల విస్తీర్ణంలో ఈ అధునాతన పరిశ్రమను ప్రారంభించింది. ఇది ఆ సంస్థకు సంబంధించి మన దేశంలో ప్రారంభించబడిన మూడవ యూనిట్. ఆగ్నేయ ఆసియా ఖండంలో అతిపెద్ద పరిశ్రమగా చెబుతున్నారు.

జపాన్ కాన్సుల్ జనరల్ మసయుకి టాగా, ఇన్వెస్ట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మరియు సిఇఒ నివృతిరాయ్, జపాన్‌లోని మాజీ భారత రాయబారి సుజన్ హినోయ్, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సమక్షంలో ఈ పరిశ్రమను ప్రారంభించారు. డిఐఎల్ సిఇఒ మరియు ప్రెసిడెంట్ మసనోరి టోగావా, డైకిన్ ఇండియా ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కన్వల్‌జీత్ జావా నూతన ఉత్పత్తి కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్లాంట్‌లో ఏడాదికి 1.5 మిలియన్ ఏసి యూనిట్లతో పాటు కంప్రెసర్లు, కంట్రోలర్ బోర్డులు, ఇతర విడిభాగాలను ఉత్పత్తి చేయనున్నారు. పెరుగుతున్న దేశీయ అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా ఈ పరిశ్రమ అత్యాధునిక ఉత్పత్తులను అందిస్తుందని నిర్వాహకులు తెలిపారు. 2050నాటికి నికర జీరో కార్బన్ ఉద్గారాలను సాధించాలనే డైకిన్ ఆకాంక్షకు అనుగుణంగా దేశీయ అవసరాలతోపాటు పశ్చిమఆఫ్రికా, శ్రీలంక, భూటాన్,నేపాల్, బంగ్లాదేశ్, దక్షిణ అమెరికా, తూర్పు ఆఫ్రికా వంటి ఎగుమతి

≫2


టన్నెల్ నుండి కార్మికులను వెలికి తీసేందుకు ప్రభుత్వం చర్యలు


ఘటనా ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్ సింగ్

# తుదిదశకు 'టన్నెల్' రెస్క్యూ ఆపరేషన్

## 41 మంది కార్మికులను రక్షించేందుకు చర్యలు

**డెహ్రాడూన్, నవంబరు 23:** ఉత్తరాఖండ్ సిల్క్యారా టన్నెల్ కుప్పకూలిన ఘటనలో అందులో చిక్కుకుపోయిన 41 మంది కార్మికులను రక్షించేందుకు రెస్క్యూ కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయి. విదేశీ నిపుణులతో పాటు ఎన్డిఎంఎ, ఇతర ఏజెన్సీలు గత 12 రోజులుగా వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. తాజాగా వారి ప్రయత్నాలు తుది దశకు చేరుకున్నాయి. మొత్తం 52 మీటర్ల దూరంలో చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు మరో 10 మీటర్ల డ్రిల్లింగ్ చేస్తే సరిపోతుంది. వారిని విజయవంతంగా బయటకు తీసుకురావచ్చు. తాము మిమ్మల్ని రక్షించే పనుల్లో దగ్గరకు వచ్చామని కార్మికులకు ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ దామి భరోసా ఇచ్చారు. ఇదిలా ఉంటే ఉత్తరకాశీ సొరంగం వద్దకు స్థానిక గ్రామస్తులు దేవతామూర్తులను పల్లకీలో అక్కడికి తీసుకు వచ్చారు. టన్నెల్‌లో కార్మికులు చిక్కుకుపోయినప్పటి నుంచి స్థానికంగా ఉన్న

≫2



గురువారం వైఎస్ జగన్‌తో రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ చాంగ్- న్యూన్ కిమ్ భేటీ

# సీఎం జగన్‌తో కొరియా కాన్సుల్ జనరల్ భేటీ

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితో రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ చాంగ్- న్యూన్ కిమ్ గురువారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌తో సమావేశమయ్యారు.రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ చాంగ్- న్యూన్ కిమ్‌కు సీఎం జగన్ ఆయన రాక సందర్భంగా పుష్పగుచ్ఛం అందించారు.ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున జ్ఞాపికను అందించారు.ఈ సందర్భంగా రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ చాంగ్- న్యూన్ కిమ్ ఏపీ ప్రభుత్వ విధానాలు,అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు గురించి విన్నానని తెలిపారు.పేదరిక నిర్మూలన దిశలో విద్యకు ఇంత ప్రాధాన్యతను ఇవ్వడం,అందరికి వైద్య అందించం విశేషంగా అభివృద్ధించారు.తమ రాష్ట్రంలో యువతలో సృజనాత్మకత శక్తి అధికంగా ఉందని సీఎం జగన్ రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ చాంగ్- న్యూన్ కిమ్‌కు వివరించారు.కృతిమ మేధస్సును వినియోగించుకునే దిశలో వారికి విద్యా సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులకు ప్రాథమిక విద్యాస్థాయి నుంచే ఎఐని అభివృద్ధి చేస్తామన్నారు. పారిశ్రామికరణ పరంగా తమ రాష్ట్రంలో అనుకూల పరిస్థితులున్నాయన్నారు. జిఐ సిలో తమ రూ.లక్ష కోట్లులో పెట్టుబడులు వచ్చి నట్లు వివరించారు.రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ చాంగ్- న్యూన్ కిమ్ తాము ఏపీకి అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు.

# వైఎస్సార్ ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం

≫ పదవులు ఇచ్చి జగన్ తన పక్కన కూర్చో బెట్టుకున్నారని, సామాజిక న్యాయానికి, సాధికారతకి ఇదే నిదర్శనమని అన్నారు. బీసీలకు 17 మంత్రి పదవులను ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్, వైఎస్సార్సీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ బొబ్బిలికి రెవిన్యూ డివిజన్ తెచ్చి ఈ ప్రాంత ప్రజల కల సాకారం చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. బొబ్బిలిలో సాధికార యాత్రకు వచ్చిన అశేష జన వాహినిని చూస్తుంటే పట్టలేని ఆనందంగా ఉందన్నారు. దీనిని బట్టి శంబంగి వెంకట చిన్నప్పలనాయుడును మళ్ళీ ఎమ్మెల్యే స్థానంలో కూర్చో బెడతారన్న భరోసా వచ్చిందన్నారు. ఈ ప్రాంతంలో చెరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యపై దృష్టిపెడతామని అన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని దానిని వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోని మంత్రి బొత్స సత్యనారాయణతో పాటు తామంతా కలిసి సరిదిద్దుతామని మజ్జి శ్రీనివాసరావు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.,సాగునీరు, తదితర ప్రజల అవసరాలను గుర్తించి వాటిని ఎప్పటకప్పుడు పరిష్కరిస్తున్నామని అన్నారు. గత పాలకులు చేయని అభివృద్ధిని బొబ్బిలి ప్రాంతానికి ఎమ్మెల్యే శంబంగి చేసి చూపించారని అన్నారు. సుజయ కృష్ణ రంగారావు మంత్రి పదవి కోసం వైఎస్సార్‌నుండి తెలుగుదేశం పార్టీలోకి వెళ్లిపోయారని, ఎమ్మెల్యేగా, మంత్రిగా ఆయన బొబ్బిలికి చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. పైగా వైఎస్సార్సీపీ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ బొబ్బిలిలో మున్సిపల్ ఛైర్మన్‌గా బేబీ నాయన ఎన్ని సమావేశాలకు హాజరయ్యారో చెప్పగలరా అని ప్రశ్నించారు. అలాంటి వ్యక్తికి అభివృద్ధి అంటే ఎలా తెలుస్తుందని ఆక్షేపించారు. ఇందిరమ్మ కాలనీ, వైఎస్‌ఆర్ కాలనీలలో, నాయుడు కాలనీలలో పలు అభివృద్ధి పనులు చేసామని అన్నారు. అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడం మన కర్తవ్యమన్నారు. ఉప ముఖ్య మంత్రి, సాలూరు ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర, ఎమ్మెల్యేలు జోగారావు, బొత్స అప్పల నరసయ్య, పుష్పశ్రీవాణి, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్‌సీ పెనుమత్స సూర్య నారాయణరాజు, మున్సిపల్ ఛైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, కోఆర్డినేటర్ శంబంగి వేణుగోపాలనాయుడు, శ్రీకాంత్, ఎంపిపి శంబంగి లక్ష్మి, సంకిలి శాంతకుమారి తదితరులు కూడా ఈ సభలో పాల్గొన్నారు.



సింహాచలం అప్పన్న సన్నిధిలో భారత్ క్రికెటర్లు

# అప్పన్న సన్నిధిలో భారత్ క్రికెటర్లు

**సింహాచలం నవంబరు 23 ప్రభాతవార్త -** భారత క్రికెట్ జట్టు సభ్యులు వాషింగ్ టన్ సుందర్ ,తిలక్ వర్మ బృందం గురువారం సింహాచలం శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామివారి దర్శించుకున్నారు. ఈఓ. ఎస్. శ్రీనివాసమూర్తి ,ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు పరివారం క్రికెటర్లకు సంప్రదాయంగా స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకున్న క్రికెటర్లు స్వామివారిని ప్రార్థించుకున్నారు. అంతరాలయంలో అర్చకులు వీరి పేరున అర్చన చేశారు. అర్చకులు గోవింద నామస్మరణ చేయగా క్రికెటర్లు శ్రుతికలిపారు. గోదాదేవి సన్నిధిలో హారతులిచ్చారు. క్రికెటర్లను బేడా మండపంలో ఆశీనులనుచేసి నాదస్వర వాయిద్యాల వేద పండితులు మంత్రోచ్ఛరణాల నడుమ అర్చకులు ఆశీర్వాదం చేశారు. స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రాలు, ప్రసాదాలను, శ్వేత మహత్యం పుస్తకాలను, ఈఓ క్రికెటర్లకు అందజేశారు. అనంతరం అంతరలోని ఆలయ శిఖర దర్శనం చేసుకున్నారు. ధ్వజస్తంభం వద్ద క్రికెటర్లు సాష్టాంగ ప్రణామం చేసుకున్నారు. అధికారులు ,ఉద్యోగులు క్రికెటర్లతో ఫోటోలు దిగారు. క్రికెటర్లు బృందంలో నగరానికి చెందిన మాజీ క్రికెటర్ గౌరీశంకర్ ఉన్నారు.

# ఆర్థిక అవకతవకలు

## సిఎం సహా 41 మందికి హైకోర్టు నోటీసులు

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఆర్థిక పరిస్థితుల్లో అవకతవకలు జరిగాయనే అభియోగాలతో నర్సాపురం ఎంపీ కనుమూరి రఘురామకృష్ణం రాజు రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. గురువారం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఏపీ హైకోర్టు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో సహా మొత్తం 41 మంది ప్రతివాదులకు నోటీసులు ఇచ్చింది.ఈ కేసు విచారణను డిసెంబరు 14వ తేదికి వాయిదా వేసింది.రాష్ట్రంలో అమలవుతున్న పథకాల మాటున ఆర్థిక అవకతవకలు జరుగుతున్నాయిని రఘురామ తన పిటిషన్‌లో అభియోగించారు.ఈ అంశాలపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరారు.ప్రభుత్వం తరపున ఈ కేసులో ప్రభుత్వం తరపున ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపించారు.ప్రజా ప్రయోజన లేకుండా వ్యక్తిగత ఉద్దేశంతో పిటిషన్ వేసారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.పిటిషన్‌కు విచారణ అర్హత లేదని వివరించారు. పిటిషనర్ తరపు న్యాయవాది ఈ కేసులో పిటిషన్ వేయగానే ప్రభుత్వం కొన్ని రికార్డులను ధ్వంసం చేసిందని కోర్టుకు తెలిపారు.అందుకు ఆధారాలున్నాయా? మీ అభియోగాలకు రుజువులున్నాయా! అని న్యాయమూర్తి ఏంపీ రామ కృష్ణం రాజు తరపు న్యాయవాదిని ప్రశ్నించారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం 41మందికి ప్రతివాదులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

# విచారణ కమిటీ ఉక్కిరిబిక్కిరి

≫ తున్నట్లు తెలుస్తోంది. దీంతో బుధవారం ఆర్‌జేడీ వెంకట కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కడప జిల్లా డిప్యూటీ విద్యా శాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆరు మందితో కలిసి విచారణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ మొదటగా మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అవినీతి అక్రమాలపై విచారణ జరిపినట్లు తెలిసింది. ఈ విచారణలో 150 సెట్ల పాఠ్యపుస్తకాలు, జెవిటిఎ కిట్లు పంపిణీ చేసి 202 కిట్లను పాఠశాలకు అందజేసినట్లు అధికారి తప్పుడు రికార్డును రాసుకుంది. విచారణలో ఈ వ్యవహారం బయట పడింది. విచారణలోనే ఉండకూడని ఈ అధికారి ఆమెకు ఇచ్చిన పొరుగు మండలం ఆయన రైల్వేకోడూరు మండలంలోని పాఠశాలల తనిఖీలకు దుమ్మాకొట్టి పైస్థాయి అధికారులు ఇచ్చిన ఉత్తర్వులను బేఖాతరు చేసినట్లు తెలిసింది. విధులకు దుమ్మా కొట్టడమే కాకుండా అనుమతి లేకుండా విచారణ కమిటీలో ప్రవేశించి అక్కడ బయట పడిన అక్రమాల డెలివరీ నోటీసును చూస్తానని తీసుకొని అధికారుల ముందే పారిపోయినట్లు తెలిసింది. దీంతో విచారణ కమిటటీ, పాఠశాల యాజమాన్యం సుమారు గంటన్నర పాటు ఉక్కిరిబిక్కిరి, అయోమయంలో పడ్డట్లు తెలుస్తోంది. ఈ అధికారిపై గత 3, 4 నెలల క్రితమే అన్నమయ్య జిల్లాకు చెందిన విద్యాశాఖాధికారుల కమిటీ విచారణ చేపట్టినట్లు సమాచారం. ఈవిచారణలో ఉపాధ్యాయులు పెట్టిన ఆరోపణలు 26 మేరకు విచారణలో 26 పైగా అవినీతి అక్రమాలు చేసినట్లు నిర్ధారణై ఆ నివేదికలో కూడా ఆర్‌జేడీకి పంపినట్లు తెలిసింది. ఈ మేరకు ఆయన రెండు షోకాజులు కూడా ఆ అధికారికి పంపినట్లు తెలుస్తోంది. ఇంత తతంగం జరిగినా ఆ అధికారిపై చర్యలు తీసుకోవడం తుంగలో తొక్కి తిరిగి పక్క జిల్లా అయిన కడప నుంచి ప్రత్యేక విచారణ కమిటీని నియమించడం పట్ల ఆయన అంతర రహస్యం అంతుబట్టడం లేదు. గత ఆరునెలలుగా ఓబులవారిపల్లి మండలంలో విద్యకు విఘాతం కలిగి ఉపాధ్యాయులు, విద్యాశాఖాధికారుల మధ్య వివాదాలు ముదిరి పాకాన పడుతున్నా వీటిని క్షణంలో పరిష్కరించాల్సిన ఆర్‌జేడీ జాప్యంచేయడం పట్ల అంతు పట్టడం లేదు. వివాదానికి ఈ అధికారి ఆజ్యం పోసి పెంచి పోసిస్తున్నట్లు మండలంలోని ప్రతి ఉపాధ్యాయుడి నోటా వస్తున్న మాటగానే ఉంది. విద్యకు మండలానికే ఆదర్శంగా ఉండాల్సిన ఈ విద్యాశాఖాధికారిణి వ్యవహారశైలి ఒక లేగ దూడతో దొడ్డెడు ఆవులు చచ్చాయన్న చందంగా అనుకోవడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదని తెలుస్తోంది.

# రెస్క్యూ ఆపరేషన్

≫ ప్రజలు వారిని రక్షించాలంటూ దేవతలను ప్రార్థిస్తున్నారు. ఈ రోజు డోలీలో దేవీదేవతలను సొరంగం ఉన్న ప్రాంతానికి తీసుకువచ్చారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ అధికారి లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అటా హస్నైన్ మాట్లాడుతూ 41 మందిని రక్షంచడానికి డ్రిల్లింగ్ పనులు మరో రెండు గంటల్లో పూర్తవుతాయని, కార్మికులు, రెస్క్యూ టీం ఇద్దరూ ప్రమాదంలో ఉన్నారని అన్నారు. కార్మికులను చేరుకోవాలంటే మొత్తం 57 మీటర్లు డ్రిల్లింగ్ చేయాల్సి ఉంటే ప్రస్తుతం 47 మీటర్ల లోతు వరకు పనులు పూర్తయ్యాయి. కార్మికుల చికిత్స కోసం ఇప్పటికే ప్రమాదం జరిగిన స్థలంలో అంబులెన్స్‌లు సిద్ధంగా ఉన్నాయి. వీరికి చికిత్స అందించేందుకు 41 బెడ్లతో ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. నవంబర్ 12న సిల్క్యారా సొరంగం కూలిపోయింది. అందులో పనిచేస్తున్న 41 మంది కార్మికులు చిక్కుకుపోయారు. ఉత్తరకాశీ జిల్లాలో బ్రహ్మఖల్, యమునోత్రి జాతీయ రహదారిపై ఈ సొరంగాన్ని నిర్మిస్తున్నారు.

# భవనాల కేటాయింపు

≫ లభించింది,ఈ క్రమంలో న్యాయసాంకేతిక పరమైన అంశాలను సాంకేతికంగా సరిదిద్దుకుని అనంతరం మూడు రాజధాను బిల్లు తిరిగి ప్రవేశపెడతామని వెల్లడించి సంబంధిత బిల్లును ఉపసంహరించింది.తాజాగా విధానపమైన నిర్ణయాల్లో భాగంగా విశాఖలోను మజిలీ కార్యాలయం ఏర్పాటు చేసుకుని అక్కడ నుంచి పరిపాలనా వ్యవహారాలు సాగించాలని సీఎం జగన్ నిర్ణయించుకున్నారు.ఈ విషయాన్ని ఆయన స్వయంగా వెల్లడించారు.అవసరతను అనుసరించి తాజా నిర్ణయం మేరకు ఆయన విశాఖ,విజయవాడల్లో మకాం చేసిపరిపాలనా వ్యవహారాలు కొనసాగిస్తారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:23/11/23

DAY - SINGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 847221
2nd Prize Rs.7000/- 57325
3rd Prize Rs.3500/-
23500 24286 43469 53261 56281
57860 62787 65043 94525 97577
4th Prize Rs.200/-
0597 1967 2191 2588 5419 5849 6569
7511 8617 9044
5th Prize Rs.100/-
0003 0814 2223 2551 3939 4070 6775
8863 9266 9467
6th Prize Rs.50/-
0113 2069 3859 5518 7202 8049 9293
0149 2276 3910 5688 7265 8249 9345
0331 2360 3923 5929 7281 8272 9400
0404 2417 4048 6047 7399 8285 9422
0596 2504 4105 6092 7555 8386 9514
0708 2516 4188 6230 7567 8480 9727
1105 2820 4193 6497 7639 8553 9764
1363 2840 4395 6522 7786 8570 9904
1448 2970 4554 6564 7880 8695 9933
1466 3013 4563 6711 7907 8783 9947
1596 3376 4632 6739 7955 8935
1607 3462 4679 6860 7957 8963
1839 3474 5051 7010 7999 9057
1845 3719 5132 7046 8018 9123
2029 3738 5287 7132 8027 9234

DAY - KUIL SERIES Dr No:214
1st Prize Rs.100000/- 198318
2nd Prize Rs.7000/- 20327
3rd Prize Rs.3500/-
06763 12250 17131 23930 32379
35102 42218 52778 60969 75407
4th Prize Rs.200/-
0363 0738 2202 2601 6484 6746 8051
8442 8551 9404
5th Prize Rs.100/-
0105 1811 3282 4445 5191 5416 5554
6829 7603 8197
6th Prize Rs.50/-
0116 1711 3462 4778 6088 7061 8325
0136 1775 3538 4822 6105 7117 8345
0151 1893 3615 4847 6220 7137 8545
0163 2090 3836 4904 6307 7153 8951
0211 2143 3935 4959 6423 7289 8961
0277 2192 4153 5082 6427 7336 9550
0358 2350 4214 5083 6664 7543 9741
0399 2370 4231 5113 6692 7547 9756
0492 2431 4237 5218 6741 7665 9785
0815 2575 4282 5356 6883 7779 9894
1167 2629 4285 5434 6975 7792
1313 2867 4292 5482 7036 7901
1458 3083 4443 5559 7044 8011
1564 3149 4562 5644 7046 8218
1599 3166 4722 5833 7053 8322

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:23/11/23

DAY - ROSA SERIES Dr No:214
1st Prize Rs.100000/- 739775
2nd Prize Rs.7000/- 63588
3rd Prize Rs.3500/-
05857 20569 40174 57829 65051
69842 69996 70368 84236 95407
4th Prize Rs.200/-
0355 3708 3742 3862 3935 4950 5314
5430 6806 7401
5th Prize Rs.100/-
0189 1726 3741 4528 4997 5496 6928
7603 7681 8327
6th Prize Rs.50/-
0391 2081 3212 4270 5500 7663 8870
0787 2106 3324 4317 5576 7697 9184
0873 2192 3349 4335 5800 7703 9221
0962 2193 3479 4463 5875 7708 9257
1032 2213 3565 4552 5969 7772 9269
1040 2355 3587 4633 6251 7961 9495
1091 2418 3707 4755 6304 7976 9553
1118 2485 3812 4926 6354 7986 9708
1370 2608 3836 4963 6391 8077 9772
1402 2624 3842 5191 6531 8115 9941
1691 2681 3848 5361 6893 8455
1728 2931 3993 5401 6975 8457
1966 3055 4130 5411 7100 8597
2013 3064 4176 5434 7405 8714
2037 3168 4259 5471 7411 8854

DAY - DEAR SERIES Dr No:214
1st Prize Rs.100000/- 669350
2nd Prize Rs.7000/- 34000
3rd Prize Rs.3500/-
19054 30660 38154 38821 49446
63219 65396 68915 84269 92139
4th Prize Rs.200/-
0267 0468 0603 2786 2860 3735 4898
5754 8597 8868
5th Prize Rs.100/-
0066 0205 0463 1492 1690 5066 5231
7019 8170 9075
6th Prize Rs.50/-
0005 1563 2805 4315 5780 6557 8831
0234 1597 2819 4319 5791 6758 8954
0237 1716 3286 4365 5801 6962 9220
0248 1740 3341 4645 5887 7217 9358
0415 1877 3393 4743 5941 7348 9394
0460 1956 3600 4861 5946 7358 9519
0510 1957 3644 5081 5976 7371 9710
0527 2031 3745 5083 6014 7540 9789
0765 2184 3797 5235 6046 7550 9812
0925 2266 3930 5308 6381 7827 9843
1036 2372 4022 5407 6427 8241
1258 2395 4115 5529 6449 8255
1360 2516 4117 5547 6490 8405
1389 2726 4204 5559 6536 8557
1469 2758 4242 5732 6556 8728

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:23/11/23

DAY - THANGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 223349
2nd Prize Rs.7000/- 18496
3rd Prize Rs.3500/-
20289 34797 39715 43759 44895
48828 72526 90354 92959 95559
4th Prize Rs.200/-
1288 2342 2413 2908 2996 3739 5117
5972 6192 7072
5th Prize Rs.100/-
0958 1101 1661 2223 2565 3238 3440
6356 7166 8849
6th Prize Rs.50/-
0043 1452 2956 4247 6324 8241 9496
0248 1611 2981 4511 6372 8474 9508
0250 1723 2998 4558 6546 8479 9518
0270 1725 3185 4659 6678 8580 9521
0279 1885 3231 4740 6725 8638 9558
0301 2180 3283 4819 6886 8737 9572
0539 2260 3484 4856 6955 8777 9708
0716 2302 3494 5228 7439 8865 9742
0769 2386 3526 5252 7571 8906 9901
0881 2517 3544 5438 7650 9012 9988
1070 2599 3600 5737 7902 9148
1139 2621 3613 5740 7981 9173
1156 2625 3628 5863 8118 9291
1289 2695 3955 5927 8130 9334
1401 2869 4019 5971 8189 9484

DAY - VAIRAM SERIES Dr No:73
1st Prize Rs.50000/- 469909
2nd Prize Rs.7000/- 56752
3rd Prize Rs.3500/-
01425 06313 51269 53748 54579
60546 78711 88764 90869 95966
4th Prize Rs.200/-
0484 0714 0987 1264 1943 2190 2662
5885 6075 9407
5th Prize Rs.100/-
0308 2901 5018 5155 6110 6502 7259
8687 9801 9956
6th Prize Rs.50/-
0027 1745 3313 4632 6178 8037 9183
0086 1837 3506 4738 6232 8198 9219
0191 1892 3610 4773 6306 8343 9220
0192 1900 3623 4862 6480 8593 9288
0297 1968 3688 4918 6542 8718 9352
0311 2084 3953 5246 6817 8760 9380
0509 2107 3955 5294 6887 8892 9464
0531 2138 4044 5364 6927 8904 9629
0610 2174 4080 5491 7065 8910 9890
0664 2344 4165 5552 7072 9000 9944
0801 2413 4180 5583 7168 9040
1031 2914 4228 5615 7431 9062
1227 3034 4325 5862 7517 9077
1262 3070 4468 5871 7847 9085
1631 3213 4524 6096 8015 9173

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:23/11/23

DAY - NALLANERAM SERIES Dr No:214
1st Prize Rs.50000/- 619270
2nd Prize Rs.7000/- 68917
3rd Prize Rs.3500/-
10951 39250 42350 45582 47657
61227 67140 68480 79706 87599
4th Prize Rs.200/-
0377 0943 1401 3360 4350 4878 5390
7942 9136 9480
5th Prize Rs.100/-
0108 0865 1155 3179 7738 8088 9021
9079 9868 9873
6th Prize Rs.50/-
0018 0616 2652 3674 5467 7634 9190
0082 0656 2655 3680 5544 7644 9244
0143 0826 2661 3716 5674 7660 9280
0144 0997 2684 3943 5801 7745 9448
0158 1045 2714 4064 6216 7815 9494
0178 1087 2939 4132 6238 8129 9509
0186 1207 3050 4175 6587 8136 9556
0209 1438 3055 4341 6787 8168 9652
0278 1527 3072 4398 6983 8290 9940
0284 1857 3192 4503 7073 8308 9989
0374 2182 3316 4711 7192 8727
0404 2213 3355 5071 7318 8889
0468 2312 3518 5122 7356 8922
0536 2318 3641 5195 7484 8984
0592 2479 3662 5455 7499 9000

DAY - MANI SERIES Dr No:73
1st Prize Rs.50000/- 169514
2nd Prize Rs.7000/- 71993
3rd Prize Rs.3500/-
07056 14455 24270 25595 26257
28506 36614 42048 73370 90953
4th Prize Rs.200/-
0390 0832 3644 4326 6100 7478 9127
9341 9666 9990
5th Prize Rs.100/-
0834 1908 4067 4907 5367 6307 6944
7664 8121 8143
6th Prize Rs.50/-
0088 1380 2939 4134 5816 7473 9068
0222 1410 3041 4411 5836 7725 9091
0260 1478 3099 4494 6132 7751 9563
0271 1662 3235 4769 6272 7945 9625
0290 1863 3255 4817 6288 7952 9709
0394 1892 3344 4844 6329 8180 9770
0425 1961 3362 4896 6427 8355 9804
0487 2334 3444 4919 6534 8417 9814
0593 2457 3636 4928 6613 8435 9900
0679 2463 3716 4981 6736 8465 9937
0961 2512 3745 5362 7031 8514
1140 2673 3821 5614 7156 8657
1178 2747 3915 5741 7277 8669
1211 2755 3944 5790 7282 8674
1362 2790 4048 5814 7301 8706

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:23/11/23

DAY - KUMARAN SERIES Dr No:214
1st Prize Rs.50000/- 157750
2nd Prize Rs.7000/- 59732
3rd Prize Rs.3500/-
10071 13726 18034 25223 25939
45983 70105 92526 97240 99009
4th Prize Rs.200/-
0173 2251 2274 2829 3488 3975 4820
6784 7465 8678
5th Prize Rs.100/-
1293 2451 2953 3280 4659 5835 6015
7267 8802 9258
6th Prize Rs.50/-
0015 1761 2580 4214 5550 6706 8654
0174 1838 2586 4240 5722 6828 8658
0387 1858 2683 4500 5766 7030 8677
0553 1866 2751 4551 5876 7039 8820
0555 1948 2801 4767 6007 7305 8916
0731 1956 2974 4879 6082 7352 9280
0838 1988 3034 4929 6328 7417 9322
0963 2009 3176 4961 6391 7626 9829
0970 2171 3413 5039 6447 7705 9949
1082 2201 3633 5097 6458 7841 9984
1099 2424 3636 5162 6460 7851
1113 2428 3720 5316 6496 7868
1227 2447 3889 5390 6517 8262
1315 2455 4020 5469 6523 8427
1671 2552 4046 5481 6559 8618

DAY - VISHNU SERIES Dr No:214
1st Prize Rs.50000/- 454153
2nd Prize Rs.7000/- 68250
3rd Prize Rs.3500/-
09830 38366 45549 46065 54152
71614 79972 80025 83522 96752
4th Prize Rs.200/-
0977 1341 1444 2370 2531 2680 5673
7624 7653 8267
5th Prize Rs.100/-
0782 2735 4267 4373 4687 5352 5720
6224 7996 9329
6th Prize Rs.50/-
0003 1781 3290 4966 6393 7770 9134
0304 1811 3433 4972 6588 7854 9208
0320 1890 3476 5106 6717 7877 9343
0413 1920 3499 5242 6757 7934 9382
0439 2175 3527 5434 6795 7968 9442
0732 2460 3578 5465 6825 7988 9640
0734 2470 3599 5683 6887 8216 9778
0761 2486 3683 5812 6988 8450 9795
0770 2597 3735 5864 7006 8475 9870
0964 2630 4320 5931 7041 8477 9996
1105 2768 4363 6002 7100 8547
1135 2864 4630 6009 7111 8658
1360 2896 4700 6117 7156 8671
1503 2918 4730 6132 7160 8929
1665 2932 4944 6332 7227 9102

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:23/11/23

SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 859758
2nd Prize Rs.7000/- 72290
3rd Prize Rs.3500/-
15938 26182 26700 37625 48285
48884 59560 61341 61720 83331
4th Prize Rs.200/-
0673 1009 1876 4093 5420 5730 6630
6691 8342 8509
5th Prize Rs.100/-
0132 0832 1667 2117 4789 5490 6095
6689 7977 8639
6th Prize Rs.50/-
0033 1695 2877 4613 6139 7949 9082
0081 1699 2879 4759 6382 8103 9092
0148 1743 2884 4847 6412 8148 9157
0191 1795 3231 4946 6497 8324 9334
0314 1912 3427 5066 6615 8334 9537
0424 1933 3514 5158 6739 8412 9576
0464 1959 3585 5213 6873 8561 9611
0485 2018 3625 5282 7188 8641 9696
0516 2091 3648 5429 7229 8695 9740
0524 2103 3761 5496 7247 8727 9957
0552 2107 4159 5709 7301 8758
0608 2108 4289 5718 7392 8817
0765 2154 4392 5850 7501 9033
1153 2794 4418 5856 7511 9061
1253 2810 4592 5880 7660 9071

DAY - LION SERIES Dr No:73
1st Prize Rs.50000/- 647350
2nd Prize Rs.7000/- 47403
3rd Prize Rs.3500/-
14729 25301 36565 47886 58355
58868 69779 82448 82896 93311
4th Prize Rs.200/-
4711 4762 4803 7100 7343 7379 7504
8030 8306 9770
5th Prize Rs.100/-
0164 0460 2871 3628 4193 4485 4668
4967 5707 9127
6th Prize Rs.50/-
0045 1573 3429 4496 6149 7750 9279
0056 1790 3459 4851 6257 7832 9417
0093 1847 3488 4863 6319 7888 9455
0253 1856 3507 4919 6511 8088 9488
0818 2349 3571 4920 6564 8107 9544
0827 2493 3648 5002 6625 8120 9683
1056 2525 3700 5022 6677 8222 9692
1128 2536 3734 5064 6690 8227 9725
1147 2576 3756 5310 6876 8558 9771
1156 2884 3822 5312 7064 8784 9917
1187 2923 4022 5603 7322 8873
1274 2963 4077 5700 7338 9034
1380 3156 4276 5721 7449 9151
1490 3256 4446 5824 7642 9161
1563 3276 4490 6106 7673 9253

# ఎసి పరిశ్రమ

≫ మార్కెట్లకు సేవలు అందించేందుకు వాతావరణ అనుకూల ఎసిలు ఇక్కడ తయారవుతాయని చెప్పారు. ఎయిర్ కండిషనర్ల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం అమలు చేసిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకంలో భాగంగా డైకిన్ సంస్థ భారీ పెట్టుబడితో దీన్ని ఏర్పాటు చేసిందన్నారు.
ఈ సందర్భంగా సంస్థకు చెందిన పలువురు ప్రముఖులతో పాటు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ భారత్ ఆత్మ నిర్భర్ మేకిన్ ఇండియా ఆశయాలకు అనుగుణంగా డైకిన్ సంస్థ సాధించిన విజయాలు, నిబద్ధత అభినందనీయం అని కొనియాడారు.
కేంద్ర టిపిఐటి వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరి డి.బాల మురుగన్, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి ఏజన్సీ గ్రూప్ సిఇఓ కిరణ్ సలికిరెడ్డి, తిరుపతి పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ వి.రామకృష్ణారెడ్డి, తిరుపతి జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్హతతోనే 'కల్యాణమస్తు'

≫ చడం, పిల్లలు చదువులను ప్రోత్సహించడం,పేద కుటుంబాలకు చెందిన చెల్లెమ్మల పెళ్లిళ్లకు అండగా నిలుస్తున్నామన్నారు. ఇదే సందర్భంలో ప్రతి చెల్లెమ్మ, ప్రతి తమ్ముడిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. దూదేకుల, నూర్ భాషాల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని వారికి కుడా వైఎస్సార్ షాదీ తోఫాతో సమానంగా లబ్ధి రూ.10,00,000లకు పెంచి అందిస్తున్నట్లు సీఎం జగన్ తెలిపారు. బుధవారం తన వ్యక్తిగత మజిలీ కార్యాలయం నుంచి జూలై-సెప్టెంబరు త్రైమాసికానికి అర్హులైన 10,511 మంది లబ్ధిదారులకు రూ.81.54కోట్లు జమచేసారు. మూడు నెలల్లోలో వివాహం చేసుకున్న అర్హులైన 10.511 మంది లబ్ధిదారులకు "వైఎస్సార్ కల్యాణ మస్తు", "వైఎస్సార్ షాదీతోఫా" కింద ఈ మొత్తాలను వారి బ్యాంకు ఖాతాలకు కంప్యూటర్ బటన్‌నొక్కి సీఎం జగన్ జమచేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన భారీ మొత్తానికి సంబంధించిన నకలు చెక్కును సిఎం జగన్ ఆవిష్కరించారు. ఇప్పటి వరకు 46,062 మంది వైఎస్సార్ కల్యాణ మస్తు","వైఎస్సార్ షాదీతోఫా" లబ్ధిదారులకు రూ.348.84కోట్లు జమ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ జిల్లా కలెక్టరేట్‌లు, కన్వెన్షన్ సెంటర్‌ల్లో ఉన్న మంత్రులు, ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీలు. జిల్లా కలెక్టర్లు, ఆయా శాఖ జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో సిఎం జగన్ తెలిపారు. పేద తల్లిదండ్రులకు తమ పిల్లలను చదివించి, వారి వివాహన్ని గౌరవ ప్రదంగా జరిపించే సామాజిక బాధ్యతను నిర్వహించేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టీ. బీసీ. మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోనుని ఆడపిల్లలకు "వైఎస్సార్ కల్యాణ మస్తు" కార్యక్రమం ద్వారాను మైనార్టీ యువతులకు "వైఎస్సార్ షాదీతోఫా" ను అందిస్తున్నామన్నారు.వధూవరుల వివాహమైన 30 రోజుల లోపు తమ దగ్గర్లోని గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవా లన్నారు. మధ్య దళారుల ప్రమేయం లేకుండా గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా అర్హులైన వధువు వరులందరికి రూ.1,50,000 వరకు ఆర్థికసాయం అందుతుందన్నారు.వేరిఫికేషన్ పూర్త యిన తరువాత మూడు నెలల పరిధిలో వివా హాలు చేసుకున్న వారికి "వైఎస్సార్ కల్యాణ మస్తు","వైఎస్సార్ షాదీతోఫా" అందిస్తామన్నారు. రాష్ట్రంలోని మహిళలకు సాధికారత కల్పించాలనే లక్ష్యంతో కులాంతర వివాహాలు చేసుకున్న వధువులకు వారి ఖాతాలోనే,అదే కులంలో వివాహాలు చేసుకున్నవధువులకు వారితల్లుల బ్యాంకు ఖాతాల్లో ఆర్థిక సాయాన్ని పలువురి సూచన మేరకు జమచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వ పేద యువతులకు పెళ్లికానుకలను ఇస్తానని చెప్పి మోసగించిందన్నారు.17,709 మంది లబ్ధిదారులకు ఇస్తామన్న మొత్తాలు రూ.68.66 కోట్లు ఇవ్వకుండా ఎగొట్టిందన్నారు.తమ ప్రభుత్వం గత ప్రభుత్వం ఇస్తామన్న రెట్టింపు మొత్తాన్ని పేద వధూవరుల పెళ్లికి ఇస్తామని,కార్యచరణను చేపట్టిందన్నారు. ఎస్సీ వర్గాలకు చెందిన వధువుకు పెళ్లికి రూ.లక్ష, ఎస్సీ వర్గానికి చెందిన వధువు కులాంతర వివాహం చేసుకుంటే రూ.1.20లక్షలు,ఎస్‌టీ వధువు పెళ్ళికి రూ.లక్ష,కులాంతర వివాహం చేసుకునే ఎస్టీ వధువుకు 1.20లక్షలు,బిసి వర్గాలకు చెందిన వధువుకు రూ.50వేలు,బీసీ వర్గానికి చెందిన యువతి కులాంతర వివాహం చేసుకుంటే రూ.75వేలు,మైనార్టీ వర్గాలకు చెందిన యువతి వివాహం చేసుకుంటే రూ.లక్ష,విభిన్న ప్రతివంతుల వర్గాల పరిధిలోని వధువుకు రూ.1.50లక్షలు, భవన నిర్మాణ కార్మిక వర్గాలకు చెందిన యువతి వివాహానికి రూ.20వేలు "వైఎస్సార్ కల్యాణ మస్తు","వైఎస్సార్ షాదీతోఫా" కింద అందిస్తామని తెలిపారు.రాష్ట్రంలో విద్యావంతులైన కుటుంబాలు పూర్తిస్థాయిలో వృద్ధి చెందాలన్నలక్ష్యంతో "వైఎస్సార్ కల్యాణమస్తు","వైఎస్సార్ షాదీతోఫా"లు అందించడానికి 10వ తరగతి విద్యార్హతను తప్పనిసరి చేసామన్నారు.ఇక విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయాలనే తీసుకుంటుందన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-11-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
ద్వాదశి రా.7.06, రేవతి సా.4.00,
వర్జ్యం లేదు, దు.ఉ.8.31-9.16,
2) మ.12.16-1.06
శుభసమయం లేదు, అనురాధ కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలం గుర్తుండిపోయే పనులు చేయడానికి అనుకూలం. సాంప్రదాయాలపైన మక్కువచూపుతారు.

**వృషభం :** లౌక్యం లోపించడం వలన కొన్ని సమస్యలు ఏర్పడినా దైవానుగ్రహం వలన ఇబ్బందులేర్పడవు.

**మిథునం :** వైజ్ఞానిక విషయాలు ఆకర్షిస్తాయి. రచనా,వ్యాసంగాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు.

**కర్కాటకం :** శుభకార్యాలకు సంబంధించిన విషయంలో మధ్యవర్తులను ఆశ్రయిస్తారు.

**సింహం :** ఆరంభశూరత్వంతో కొత్త పనులను ప్రారంభించే అవకాశాలున్నాయి. ధనలాభం.

**కన్య :** కార్యాలయంలో సమర్థవంతంగా విధులను నిర్వహించగలుగుతారు.

**తుల :** పొదుపు పథకాలకు శ్రీకారం చుడతారు. ఋణం ఇవ్వడం తీసుకోవడం రెండూ తగదు.

**వృశ్చికం :** కాలానుగుణంగా మార్పులు అవసరమని భావిస్తారు. మనోబలం అధికంగా కలిగి ఉంటారు.

**ధనుస్సు :** మిత్రబృందాలతో జరిపే చర్చలు ఆహ్లాదకరంగా సాగుతాయి. పనిభారం అధికంగా ఉంటుంది.

**మకరం :** తగిన చర్యలను చేపడతారు. ఇతరుల మితిమీరిన సలహాలు విసుగుపుట్టిస్తాయి.

**కుంభం :** నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఒక సందర్భంలో మానసికోద్రేకాన్ని కలిగి ఉంటారు.

**మీనం :** ఆహార, ఆరోగ్య నియమాల పట్ల ప్రత్యే శ్రద్ధను కనబరుస్తారు. ధనలాభ సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## ప్రజలకు జరిగిన మేలు వివరించేందుకే సామాజిక సాధికార బస్సుయాత్ర

### ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, నవంబర్ 23, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఈనెల 24వ తేదీన నిర్వహించనున్న సామాజిక సాధికార యాత్ర, భారీ బహిరంగ సభ నిర్వహణకు సన్నాహాలు పూర్తయ్యాని, ప్రజలకు జరిగిన మేలు వివరించేందుకే సామాజిక సాధికార బస్సు యాత్ర జరుగుతుందని ప్రభుత్వవిప్, టిటిడి బోర్డు డైరెక్టర్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను తెలిపారు. మధ్యాహ్నం గం.3లకు ఎస్‌జిఎస్ కళాశాల నుండి బస్సు యాత్ర ప్రారంభం అవుతుందని, గం.3.30ల కల్లా బలుసుపాడు రోడ్ కూడలిలోని సభా వేదికవద్దకు యాత్ర బస్సు చేరుకుంటుం దన్నారు. మంత్రులు ధర్మాన ప్రసాదరావు, విడుదల రజని, మేరుగ నాగార్జున, ఎంపి నందిగాం సురేష్, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, శాసన సభ్యులు కొలుసు పార్థసారధి, వెల్లంపల్లి శ్రీని వాసరావు, వసంత కృష్ణప్రసాదు, మల్లాది విష్ణు, మొండితోక జగన్మోహనరావు, కొక్కిలిగడ్డ రక్షణనిధి, శాసన మండలి సభ్యులు తలశిల రఘురామ్, మర్రి రాజశేఖర్, మొండితోక అరుణ్ కుమార్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్‌బాషా పాల్గొంటారని వివరించారు. భారీ ఎత్తున జరగనున్న ఈకార్యక్రమానికి నియోజవర్గంలోని అన్ని గ్రామాల నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, అభిమానులు, శ్రేయోభి కోరారు.

# దక్షిణామూర్తికి విశేష అభిషేకాలు-అలంకరణ

**శ్రీకాళహస్తి,నవంబర్ 23 ప్రభాతవార్త** దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వెలసిన దేవుళ్ళకు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ భక్తి పారవశ్యంతో పులకిస్తున్నారు. ఈ నేపధ్యంలో గురుదక్షిణామూర్తికి షోడసాభిషేకాలు, పట్టణంలోని రెండు చోట్ల వెలసిన షిరిడి సాయి బాబా ఆలయాల్లో బాబాకు విశేష పూజలు, పారాయణం చేస్తూ భక్తి తో మొక్కుకున్నారు. ఈ నేపథ్యంలో కర్నాలవీధిలోనూ, మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి బాబా ఆలయాల్లో భక్తులు కిక్కిరిసిపోయారు. ఇక్కడ అనాధలకు వితరణలు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు. కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**గురుదక్షిణామూర్తికి విశేష పూజలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్య క్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య



ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

**ఇక్కడి క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురు దక్షిణా మూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తియే అంటారు. ఈ నేపధ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.

**చదువుల రేడుకు విశేషాభిషేకాలు:**
ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురు సంక్రమణ సందర్బంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగ స్వామ్యంతో బంగారు తాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వ హించారు. ఉదయం నుంచి గురు దక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణా మూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయ మానంగా అలం కరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతు లిచ్చారు. పూజలు, అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

## కీచకుడిగా మారిన ఉపాధ్యాయుడు బాలికను నమ్మించి అత్యాచారం

**ప్రభాతవార్త - ఏలూరు, పశ్చిమ** గురువువే తల్లీ దైవం అంటారు కానీ కొంతమంది ఆ ముసుగులో రకరకాల వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. దీంతో గురువుల విలువులకు మరక ఎర్పడుతుంది. అభంశుభం తెలియని పిల్లలకు మాయమాటలు చెప్పి లొంగదీసుకుంటున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై అత్యాచారం జరిపిన కేసు బుధవారం నమోదయ్యింది. పాఠాలు చెప్పాల్సిన గురువు ప్రేమా పెళ్ళి అంటూ మసిపూసి తాళి కూడా కట్టి బాలికపై అత్యాచారం చేసాడు. భీమవరం రూరల్ మండలం తాడేరు శివారు యమునాపల్లి గ్రామానికి చెందిన పురెళ్ళ సోమరాజు వివాహితుడు ఇద్దరు ఆడ పిల్లలు కూడా వున్నారు. ఇద్దరు కూతుళ్ళు ఉండి కూడా అతనికి ఎలాంటి కనికరం లేకుండా మరో ఆడ కూతురుని దారుణంగా అత్యాచారం చేసాడు. 15 సంవత్సరాలు బాలికను తన మోటారు సైకిల్‌పై తాడేరు తీసుకుని వెళ్ళాడు. అక్కడ బాలిక మెడలో తాళికట్టి తన కామాన్ని తీర్చుకున్నాడు. విషయాన్ని బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో బాలికను తీసుకుని వెళ్ళి ఉండి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సోమరాజుపై పోలీసులు అత్యాచారం, పోక్సో, బాల్యవివాహ నిరోధక చట్టాల ప్రకారం ఆకివీడు సి.ఐ. కె.సత్య నారాయణ కేసు నమోదు చేశారు. సమగ్ర దర్యాప్తుకు టీచర్‌పై కఠిన చర్యలు తీసుకునేందుకు దిశ డి.ఎస్.పి. ఎన్. మురళి కృష్ణకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎస్.పి.యు. రవిప్రకాష్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి సోమరాజుపై జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. వెంకటరమణ ప్రాథమిక దర్యాప్తు జరిపి సస్పెండ్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.

## శివయ్య సన్నిధిలో కార్మికశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి



**శ్రీకాళహస్తి, నవంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి గురువారం ఏపి రాష్ట్ర కార్మికశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జవహర్‌నాయక్ విచ్చేశారు. ఆయనకు ఆలయంలోని దక్షిణగోపురం వద్ద ఎఈఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుబ్రమణ్యంలు స్వాగతం పలికారు. ఆలయంలో వెలసిన స్వామిఅమ్మవార్లను ప్రత్యేకదర్శనంతో పాటు పూజలు నిర్వహించుకున్నారు. కార్తీక మాసంలో స్వామిఅమ్మవార్లను దర్శించు కునేందుకు ప్రభుత్వ అధికారులతో పాటు, తమిళనాడు, కర్నాటక, కేరళ, మహారాష్ట్రలతో పాటు వివిధ ప్రాంతాల విఐపిలు, భక్తులు పూజలు నిర్వహించుకునేందుకు వస్తున్నారు. ఈనేపధ్యంలో గురువారం రాష్ట్రప్రభుత్వ కార్మికశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జవహర్‌నాయక్ విచ్చేశారు. దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందించారు.



## మత్స్యకారుల ధర్నాకు ఎమ్మెల్యే గొల్లపల్లి మద్దతు

### - పోలీస్ శాఖపై తీవ్ర ఆగ్రహం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, యానం, నవంబర్ 23, ప్రభాతవార్త :** యానం నియోజక వర్గం యానం మత్స్యకారుల ధర్నాకు స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మద్దతు ప్రకటించి పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సావిత్రి నగర్ గ్రామానికి చెందిన కామాడి బైరవ స్వామికి చెందిన బోటుని దగ్ధం చేసిన ఘటనలో పోలీసులు దోషుల్ని పట్టుకోకపోవడంతో గురువారం మత్స్యకారులు పరిపాలనాధికారి కార్యాలయం ఎదురుగా వందలాది మందితో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ మద్దతు ప్రకటించి పోలీసుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యకారులకు అండగా ఉంటానని ప్రజలందరూ కలిసికట్టుగా ఉండి పోరాడితే ఇటువంటి సమస్యలను పరిష్కరించుకోవచ్చునన్నారు. యానంలో ఒకే సామాజిక వర్గానికి చెందిన కొంతమంది అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఘటనపై అధికారులు సమాధానం చెప్పి తీరాలని దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం ఎటువంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మత్స్యకార గ్రామాల పెద్దలు, నాయకులు పండు సిద్ధార్థ కుమార్, నక్కల సుబ్బన్న, యానం బిజెపి ప్రెసిడెంట్ కనకాల రాజు, సబ్బతి శ్రీనివాస్, సబ్బతి లోకేష్, లంకె లోవరాజు, మహిళలు నాయకులు పాల్గొన్నారు.



# సామాజిక న్యాయ సారథి సిఎం జగన్

### - రవాణాశాఖ మంత్రి విశ్వరూప్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, శంఖవరం, నవంబర్ 23, ప్రభాతవార్త :** అన్ని సామాజిక వర్గాల్లో వివక్షతకు గురైన వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలోనే న్యాయం జరిగిందని రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. ప్రత్తిపాడు నియోజక వర్గంలో ప్రత్తిపాడు అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద గురువారం సాయంత్రం స్థానిక శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీసీలకు అన్ని రాజకీయ పదవుల్లో పెద్దపీట వేసి అంబేద్కర్ , పూలే, బాబు జగజ్జీవన్‌రామ్ వంటి మహనీయులు కోరుకున్న సామాజిక న్యాయం అనే పదానికి అసలైన నిర్వచనం చెప్పిన ప్రజా నాయకుడు సీఎం జగన్ అని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తీవ్ర నిర్లక్ష్యం చూపారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ఇచ్చిన ఓటును ప్రజలు వైఎస్ జగన్‌కి ఇస్తే ఆయన తన నాలుగున్నర వేల పాలనలో సామాజికంగా, ఆర్థికంగా విద్యా పరంగా నివాస్పరంగా ఆత్మాభిమానం చాటుకునేలా అన్ని వర్గాలకు స్థానం కల్పించారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ 14 ఏళ్ళు చంద్రబాబు పేద వర్గాలను మోసం చేసే నాలుగున్నర ఏళ్ళలో ఆయా వర్గాలకు అన్ని విధాలా న్యాయం చేసిన నాయకుడు జగన్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసి అందరివాడు అయ్యాడన్నారు. ప్రత్తిపాడు విచ్చేసిన నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ బస్సు యాత్రలో సాంఘిక సంక్షేమ మంత్రి నాగార్జున, ఎంపీ వంగా గీత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, పార్థసారథి, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కళ్యాణి దవులూరు దొరబాబు, బాపట్ల ఎంపి సురేష్, కుమార్ రాజా, శంఖవరం ఎంపిపి పర్వత రాజబాబు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ తిరుమల పర్యటనకు అప్రమత్తంగా ఉండాలి

### - తిరుపతి జిల్లాకలెక్టర్ ,జిల్లా ఎస్‌పి

**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** భారతప్రధాని నరేంద్రీమోదీ రెండురోజుల తిరుమల పర్యటన నిమిత్తం ఈనెల 26వతేదీ ఆదివారం రాత్రికి తిరుమలకు విచ్చేస్తున్నారు. 27వతేదీ ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకుని తిరుగుప్రయాణమవుతారు. ప్రధాని మోదీ రెండురోజుల తిరుమల పర్యటనతో తిరుపతి జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించేందుకు నిమగ్నమైంది. ప్రధాని పర్యటనను విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన వ్యూహంపై గురువారం తిరుపతి జిల్లాకలెక్టరేట్‌లో సమీక్షించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ, టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం, తిరుపతి నగరపాలకసంస్థ కమిషనర్ హరిత, రెవెన్యూ అధికారి పెంచలకిషోర్, జిల్లా అధికారులు సమన్వయంగా వ్యవహరించాలని నిర్దేశించారు. ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు.

## టిటిడి పురాతన సంపదను కాపాడాలని ప్రధాని మోడీకి లేఖ


**తిరుపతి,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** పురాతన మండపాలు, కట్టడాలను కూల్చి, మరమ్మతులు చేయడం,పునర్నించడంపై టిటిడి అధికారులు చూపుతున్న శ్రద్ధ ,ఈ పనులు చేపట్టేందుకు పీఠాధిపతులు, మఠాధిపతులు సల హాలు ఎందుకు తీసుకోవడం లేదని రాలయసీమ పోరాటసమితి కన్వీనర్, శ్రీవారి భక్తుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. పురాతన మండపాల పునర్నిర్మాణం చేయడంపై వారి పర్యవేక్షణలోనే వారి సూచనలు మేరకు పనులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీ 26వతేదీ తిరుమల పర్యటన సందర్భంగా గురువారం ఆయనకు లేఖరాసినట్లు నవీన్ తెలిపారు. తిరుమలలో పునర్నిర్మాణం చేసిన పార్వేటమండపాన్ని నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించి గతంలో ఉన్న పురాతన మండపానికి, మండపానికి గత వ్యత్యాసంపై కోట్లాదిమంది శ్రీవారి భక్తుల్లో ఉన్న అపోహలను తొలగించేలా బహిరంగ ప్రకటన చేయాలన్నారు. తిరుమలలోని పార్వేటమండపం,అలిపిరిలో విశ్రాంతి మండపాల వద్ద పురాతన సంపదను జీర్ణోద్ధారణ, మరమ్మతుల పేరుతో ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా సూచనలు, సలహాలను పరిగణనలోనికి తీసుకోకుండా టిటిడి ఉన్నతాధికారులు పనులు పూర్తిచేస్తున్నారని శ్రీవారి భక్తునిగా దేశ ప్రధాని కార్యాలయానికి మెయిల్స్, లేఖల ద్వారా పంపించడం, వారి కార్యాలయానికి చేరినట్లు సమాచారం రావడం శుభపరిణామ మన్నారు. తిరుమలలోని పురాతన మండపాలను తొలగించే సమయంలో ఏ ఒక్క మఠాధిపతులను, పీఠాధిపతులను ఆహ్వానించని టిటిడి ఉన్నతాధి కారులు మరమ్మతుల పేరుతో పునర్నిర్మాణం చేసిన తరువాత తిరుమలకు ప్రతిరోజూ ఒక మఠాధిపతిని ఆహ్వానించడం, పార్వేటిమండపాన్ని సందర్శింపజేయడం, టిటిడి అధికారులను అభినందిస్తూ లేఖ విడుదల చేయడాన్ని దేవదేవుడు వేంకటేశ్వరస్వామితో సహా శ్రీవారి భక్తులందరూ గమనిస్తున్నారని నవీన్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కోసం రూ.215 కోట్లు మంజూరు

**రాజంపేట, నవంబరు 23, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లాలోని రైల్వేకోడూరు నియోజక వర్గానికి మహర్ధశ వచ్చింది. నియోజకవర్గంలోని పెనగలూరు, చిట్వేలి మండలాలలోని చెరువులు నీటితో నిండి నిగ నిగలాడుతున్నాయి. వీటికోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.215 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ విషయమై అన్నమయ్య జిల్లా నీటిపారుదల శాఖ ఈఈ వెంకటరామయ్య గురువారం ప్రభాతవార్త'కు తెలిపారు. ప్రభుత్వం సాగునీటి కోసం మంజూరు చేసిన రూ.215 కోట్ల నిధులతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపట్టి సోమశిల వెనక జలాలను తీసుకొని చెరువులు నింపడం జరుగుతుందన్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సోమశిల బ్యాక్ వాటర్ నుంచి 0.65 టీఎంసీల నీటిని రెండు మండలాలలోని 18 చెరువులకు నీటిని నింపడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా పెనగలూరు మండలంలో దాదాపు అన్ని చెరువులకు, చిట్వేలి మండలంలోని సుమారు 50% చెరువులకు నీటిని నింపడం సాధ్యమవుతుందన్నారు. ఈ రెండు మండలాలలోని 18 చెరువులకు నీటిని నింపితే దాదాపు 10వేల హెక్టార్ల ఆయకట్టుకు సాగునీటిని అందించవచ్చు న్నారు. దీంతో రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పెనగలూరు, చిట్వేలి మండలాలలో ఎప్పటికీ సాగునీటి కొరత ఉండే అవకాశం దాపురించదన్నారు.

# తిరుమల సమాచారం

## సాలగ్రామపూజతో సర్వజనరక్షణ



**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** సాలగ్రామాలు సాక్షాత్తు శ్రీమహావిష్ణువు అవతారమని, సాలగ్రామపూజ వల్ల సర్వజనరక్షణ, సమస్త బాధల నుండి ఉపశమనం కలుగుతాయని పురాణపండితుడు రామకృష్ణశేషసాయి తెలిపారు. సాలగ్రామాలకు చేసిన అభిషేకతీర్థాన్ని సేవిస్తే సమస్త పాపాలు తొలగి ,సర్వవ్యాధులు నివారించబడు తాయన్నారు. పవిత్రమైన కార్తీకమాసం పురస్కరించుకుని గురువారం ఉదయం నుండి తిరుమల వసంతమండపంలో నిర్వహించనున్న పూజల్లో తొలుత విష్ణుసాలగ్రామపూజ జరిపించారు. మధ్యాహ్నం 3గంటల నుండి 4గంటల వరకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి ఉత్సవమూర్తులను వేంచేపుచేసి ఆగమోక్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ముందుగా ప్రార్ధనా సూక్తం, అష్టదిక్పాలక ప్రార్ధన, నవగ్రహప్రార్ధనతో విష్ణుసాలగ్రామ పూజ ప్రారంబించారు.

అనంతరం సుగంధద్రవ్యాలతో సాలగ్రామాలను విశేషంగా అభిషేకం చేశారు. ఉత్సవమూర్తులకు, సాలగ్రామాలకు హారతులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ధర్మగిరి వేదపాఠశాల వేదపండితులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆశీస్సులందుకున్నాం -ఇండియన్ హాకీ ప్లేయర్ రజిని



**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** నూతన వధూవరులుగా ఇండియన్ హాకీప్లేయర్ రజిని దంపతులు గురువారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. స్వామివారి మొక్కులు చెల్లించుకుని ఆశీస్సులందుకున్నట్లు తెలిపారు. ఉదయం స్వామివారిసేవలో పాల్గొన్నారు. టిటిడి అధికారులు వీరికి దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# భార్య, భర్తల మధ్య గొడవలు ఒకే కుటుంబంలో ముగ్గురు హత్య

**పిడుగురాళ్ల (పల్నాడుజిల్లా), నవంబర్ 23, ప్రభాతవార్త:** ఒకే కుటుంబంలోని ముగ్గురు హత్యకు గురవటంతో ఆ గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ దుర్ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. పల్నాడుజిల్లా పిడుగురాళ్ల మండలం కోనంకి గ్రామానికి చెందిన అనంత నరేష్‌కు ముప్పాళ్ల మండలం దమ్మాలపాడు గ్రామానికి చెందిన మాధురితో 8 ఏళ్లక్రితం వివాహం జరిగింది. నరేష్ వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు.. నరేష్‌కు గతంలోనే వివాహం అయ్యింది. విబేధాలు రావటంతో మొదటి భార్యకు విడాకులు తీసుకున్న అనంతరం మాధురిని రెండో పెళ్లి చేసుకున్నాడు.. వీరికి నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు.. వివాహం అనంతరం తరచూ వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావటంతో గొడవలు జరుగుతుండేవి. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం నుంచి నరేష్‌కు భార్య మాధురికి గొడవ జరిగిందన్నారు.


**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**
**అటవీ శాఖ**

ఆర్.సి.నెం.619/2022/టిఓ **ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన** తేదీ:20.11.2023

ఐటమ్: విశాఖపట్నం, ఇందిరాగాంధీ జులాజికల్ పార్క్‌లో పబ్లిక్ టాయిలెట్-1 (కొత్త) దానికి ప్లంబింగ్ ఐటమ్‌ల ఫిక్సింగ్ మరియు సరఫరా. అంచనా ధర: రూ.1.60 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 23.11.2023 ఉ.10.00 గం వద్ద మరియు ముగింపు తేదీ: 01.12.2023 మ.12.00గం.వరకు. తదుపరి వివరాలకు https://tender.apeprocurement.gov.in దర్శించండి. ఫోన్: నం.9440168997.

సం/-.క్యూరేటర్, ఇందిరాగాంధీ జులాజికల్ పార్క్, విశాఖపట్నం.

DIPR.No. 11750/CL/Advt/1/1/2022-23 తేదీ:23.11.2023



**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**
**రోడ్లు మరియు భవనముల శాఖ**

నిట్ నం. 63 to 64/2023-24 **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన** తేదీ:21.11.2023

2023-24 సంవత్సరానికి బ్రిడ్జి మరమ్మతు పనులకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. రూ.21,38,000/- మొత్తంతో (R&B) డివిజన్‌లో 02 పనులకు. ఆన్‌లైన్ బిడ్స్ జారీ చేయు తేదీ: 28.11.2023 మ.3.00గం. నుండి 04.12.2023 మ.3.30గం.ల వరకు. తదుపరి వివరాలు ఇ-మార్కెట్‌ప్లేస్ i.e:http://www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.

సం/-.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), విశాఖపట్నం, @ అనకాపల్లి.

DIPR.No. 11746/CL/Advt/1/1/2022-23 తేదీ:23.11.2023



**సెంటర్ ఫర్ పర్సనల్ టేలంట్ మేనేజిమెంట్**
**మెట్‌కాల్ఫ్ హౌస్, ఢిల్లీ-110054**
**రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (DRDO)**
**రక్షణ మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం**

ప్రకటన నం:CEPTAM/PBM/2023/0-1

**DRDO, హైదరాబాద్ కొరకు పూర్తి కాంట్రాక్చుయల్ పద్ధతిపై 11 ఉద్యోగాల యొక్క పరిమితి కాల నియామకం**

డిఫెన్స్ రీసెర్చి అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (DRDO) క్రింద పనిచేస్తున్న CEPTAM, హైదరాబాద్ DRDO కొరకు మానవశక్తి ఆధారిత ప్రాజెక్టుగా (పాలనా నిర్వహణ) పూర్తి కాంట్రాక్చుయల్ పద్ధతిపై పరిమితి కాల నియామకంగా క్రింద పేర్కొనబడిన "ఉద్యోగాల భర్తీ నిమిత్తం ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. పనినిర్వహణను బట్టి మరియు ఆవశ్యకత వున్నట్టయతే పొడిగింపు చేయవచ్చు. ఆరంభంలో కాంట్రాక్ట్ 03 సంవత్సరాలు మాత్రమే ఉంటుంది. నియామకం పొందిన వ్యక్తి యొక్క ఉద్యోగం చేయవలసిన ప్రదేశం హైదరాబాద్ తెలంగాణ.

| ఐటమ్ నం. | ఉద్యోగం పేరు & గరిష్ఠ వయో పరిమితి | ముఖ్యమైన అర్హతలు & అవసరమైన పని అనుభవం | | కన్సాలిడేటెడ్ జీతం |
|---|---|---|---|---|
| | | విద్య | అనుభవం | |
| 1. | ప్రాజెక్ట్ అడ్మిన్ (PAO) (ఉద్యోగ సంఖ్య: 01) **వయస్సు: 50 సంవత్సరాలు దాటకుండా** | బ్యాచిలర్స్ డిగ్రీ (బిఎ/బి.కాం/ బి.ఎస్.సి/బిసిఎ) గుర్తింపు గల యూనివర్శిటీ నుండి | పాలనా నిర్వహణ, మెటీరియల్స్ నిర్వహణ మరియు ఫైనాన్స్ విభాగాలు కనీసం 10 సంవత్సరాల అనుభవం | కన్సాలిడేటెడ్ జీతం రూ. **59,276/-** నెలవారీ |
| 2. | ప్రాజెక్ట్ సీనియర్ అడ్మిన్ అసిస్టెంట్ (PSAA) (ఉద్యోగాల సంఖ్య: 05) **వయస్సు: 45 సంవత్సరాలు దాటకుండా** | బ్యాచిలర్స్ డిగ్రీ (బిఎ/బి.కాం/ బి.ఎస్.సి/బిసిఎ/సమానం) గుర్తింపు గల యూనివర్శిటీ నుండి | పాలనా నిర్వహణ, మెటీరియల్స్ నిర్వహణ మరియు ఫైనాన్స్ విభాగాల యొక్క ఒక దానిలో కనీసం 06 సంవత్సరాల అనుభవం | కన్సాలిడేటెడ్ జీతం రూ. **47,496/-** నెలవారీ |
| 3. | ప్రాజెక్ట్ అడ్మిన్ అసిస్టెంట్ (PAA) (ఉద్యోగాల సంఖ్య: 05) **వయస్సు: 35 సంవత్సరాలు దాటకుండా** | బ్యాచిలర్స్ డిగ్రీ (బిఎ/బి.కాం/ బి.ఎస్.సి/బిసిఎ/ సమానం) గుర్తింపు గల యూనివర్శిటీ నుండి | పాలనా నిర్వహణ, మెటీరియల్స్ నిర్వహణ మరియు ఫైనాన్స్ విభాగాల యొక్క ఒక దానిలో కనీసం 03 సంవత్సరాల అనుభవం | కన్సాలిడేటెడ్ జీతం రూ. **35,220/-** నెలవారీ |

సవివరమైన ప్రకటన మరియు ఆన్‌లైన్ దరఖాస్తు నింపడానికి లింక్ DRDO వెబ్‌సైట్ **https://www.drdo.gov.in** పై **25వ నవంబర్ 2023** నుండి అందుబాటులో ఉన్నాయి. DRDO వెబ్‌సైట్‌పై ఆన్‌లైన్ దాఖలు **15 డిసెంబర్ 2023 (1700 గం॥)** వరకు అందుబాటులో ఉంటుంది.


**CBC 10301/11/0131/2324**

వార్త

ఎవరినీ నొప్పించకుండా మంచిని సాధించగలిగిందే ఉత్తమ విధానం.
-పుల్లర్

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం?

ధనార్జనధ్యేయాలు తెలియవని కాదు. ఒకటి ఒంటబట్టడం లేదు. మరొకటి వదిలి పెట్టడం లేదు అన్నట్లుగా ఉన్నది రాజకీయ నాయకుల పరిస్థితి. ఎన్నికల్లో నిబంధనలు పరిమితికి మించి ఖర్చుపెట్టరాదని, ప్రధానంగా డబ్బు, మద్యంతో ఓటర్లను ప్రలోభపెట్టరాదని స్పష్టంగా తెలుసు. కానీ అవి లేకుండా ఎన్నికల్లో విజయం సాధించలేమనే వాస్తవం కూడా వారికి తెలుసు.అందుకే ఎన్ని అక్రమాలకు పాల్పడి అయినా, మరెన్ని అడ్డదారులు తొక్కి అయినా విజయాన్ని సాధించాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నారు.ఇందులో ఈపార్టీ,ఆపార్టీ అని లేదు. ఎవరి శక్తిమేరకు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ నిబంధనలను తుంగలో తొక్కి డబ్బును మంచినీరులా ఖర్చుపెడుతున్నారు. మద్యాన్ని ఏరులా పారిస్తున్నారు.ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులు పెడుతున్న ఖర్చు, చేస్తున్న విన్యాసాలు, వాగ్దానాలు చూస్తుంటే ఇది ప్రజాస్వామ్యమేనాఅనిపిస్తున్నది. తెలంగాణలో మరోవారం రోజుల్లో పోలింగ్ జరుగుతుండడంతో ప్రచార హోరు తారాస్థాయికి చేరుకుంది. ప్రధానమంత్రి మోడీతోసహా బిజెపి పెద్దలు, అటు కాంగ్రెస్ అధినేతలు, స్థానికంగా ఉండే బిఆర్ఎస్ నేతలు సుడిగాలిపర్యటనలు చేస్తున్నారు. ఈసారి ప్రత్యేకంగా రోడ్డు మార్గంలోనేకాక ముఖ్యనేతలు కొందరు గాలిమార్గంలో హెలికాప్టర్లలో నిర్విరామంగా పర్యటనలు చేస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు.ప్రచార హోరు నగరాలతోపాటు గ్రామాలను చుట్టుముట్టాయి. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అన్ని మార్గాలను అవలంబిస్తున్నారు. ఆచరణమొక్కులు మొక్కుతున్నారు. రాష్ట్రంలో పంపిణీ చేస్తున్న డబ్బు, మద్యం ముఖ్యంగా కొందరు అభ్యర్థులు పెడుతున్న వ్యయం ప్రజాస్వామ్యవాదులకు విస్మయం కలిగిస్తున్నది. దాదాపు ప్రతి నియోజకవర్గంలోనూ కనిష్ఠంగా పదికోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వందకోట్లకు చేరు కోవచ్చని కూడా చెబుతున్నారు. ఇక రోడ్‌షోలకు, బహిరంగ సభలకు పెడుతున్న వ్యయం అంచనాలకే అందడం లేదు. ఆరంభంలో రోజుకి ఒక వ్యక్తికి భోజనంతోపాటు రూ.500 ఇచ్చినా ప్రస్తుతం వెయ్యి రూపాయలకుపైగా పెరిగిపోయింది. గ్రామాల్లో అధికశాతం కూలీలు తమ పనులకు స్వస్తిచెప్పి ప్రచారంలో పాల్గొంటున్నారు. జరు గుతున్న తంతు చూస్తే అసలు ఇది ప్రజాస్వా మ్యమా? పైసల స్వామ్యమా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నా యి. ఒకపక్క కోట్లాది రూపాయలు పట్టుబడుతున్నది. పంపిణీ చేస్తున్న దాంట్లో పట్టు బడుతున్నది అత్యంత స్వల్పం అనేది అందరికి తెలిసిందే. ఇంకొకపక్క జంకు, బొంకు లేకుండా నిరాటంకంగా పంపిణీ కార్యక్రమాలు జరిగిపోతున్నాయి. ఉపసం హరణల నాడు కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు ప్రచారం ఉంది. బుజ్జగింపుల్లోనూ పది, పదిహేను కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన అభ్యర్థులు ఉన్నారని వార్తలు వెలువడుతున్నాయి. ఎన్నికల సంఘం ఎన్నిహెచ్చరికలు చేసినా, మరెన్ని ఆకస్మిక దాడులు నిర్వహించి పెద్దఎత్తున డబ్బు, మద్యం స్వాధీనం చేసుకొని కేసులు పెట్టి వాహ నాలతోపాటు వ్యక్తులను అరెస్టు చేస్తున్నా ఇవేమీ ఆగడం లేదు. ఇందుకు ఎన్నో కారణాలున్నాయి అందుకు చట్టాల్లోని లొసుగులు కొందరి అవినీతి అధికారుల చేతివాటం కూడా కారణంగా చెప్పొచ్చు. ఇప్పుడే కాదు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కోట్లాది రూపాయల నగదు పట్టుబడుతూనే ఉన్నది. కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి.కానీ ఆ కేసులను పకడ్బందీగా తిరుగులేని సాక్ష్యాలతో, రుజువులతో న్యాయస్థానాల ముందు పెట్టి శిక్షలు వేయించడం లో దర్యాప్తు అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తెలంగాణలో మొత్తం 1649 కేసులు నమోదు కాగా అందులో శిక్షపడి నవి పది వందలలోపే. వీటిలో కూడా కొన్ని హైకోర్టు లకు, ఆపై కోర్టులకు అప్పీలు చేయడంతో పెండింగ్‌లో పడిపోతున్నాయి. 2019లో నమోదైన కేసుల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఆశ్చర్యకరంగా ఇంకా కొన్ని దర్యాప్తు, విచారణ దశలోనే ఉన్నాయి. ఓటర్లను ప్రలోభపెట్టడానికి డబ్బు ఇవ్వడం, ఆశ చూపడం, భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి)సెక్షన్171/బి, 171/ఇ ప్రకారం ఒక సంవత్సరం వరకు జైలుశిక్ష వేయొచ్చు.వివిధ మతాలు, ప్రాంతాలు కులాలు, జాతుల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేలా ప్రచారం చేసినా కరపత్రాలు పంపిణీ చేసినా,ఐపిసి సెక్షన్ 505 ప్రకారం ఐదేళ్ల జైలుశిక్ష. ఇక ఎన్నికల్లో ఓటర్లను తరలించేందుకు ఉచిత వాహనాలు సమకూరిస్తే సెక్షన్ 127 ప్రకారం ఆరునెలల జైలుశిక్ష ఇలా చట్టంలో ఎన్నో నిబంధనలున్నాయి.అయినా వాటిని ఏమాత్రం పాటిస్తు న్నారో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఎవరికైనాఅర్థమవుతుంది. సభలు, సమావేశాలు పెట్టాలంటే కోట్లల్లో ఖర్చుపెట్టాల్సివస్తోం ది. రోజువారీ కూలీ చెల్లించి బీరు, బిర్యానీ ఇస్తే తప్ప కదలిరావడం లేదు. అందరికి తెలిసిన బహిరంగ రహ స్యమే. ఇలా నిబంధనలను వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిపై ఏమేరకు చర్యలు తీసుకున్నారో ఎందరికి చట్ట ప్రకారం శిక్షలు వేయిస్తున్నారో పరిశీలిస్తే అధికారుల సామర్థ్యం చెప్పకనే చెబుతుంది. అందుకే మద్యం, డబ్బు పంపిణీ యథేచ్ఛగా పెరిగిపోతున్నది. ఒక్క తెలం గాణలోనే కాదు దేశవ్యాప్తంగా ఎన్నికల్లో ఇదే పరిస్థితి. ఫలితంగా ఎన్నికల ప్రక్రియే ఒక మిథ్యగా మారిపోతున్న దని ప్రజాస్వామ్యవాదుల ఆందోళన. రానురాను ఖరీదైన వ్యాపారంగా రూపాంతరం చెందింది. అడ్డదారులే రాజ మార్గాలయ్యాయి. ఈ ఆరాటంలో చేయకూడని, చేయ రాని పనులకు తెగబడుతున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యానికే ప్రమాదం వాటిల్లుతుంది.



అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతిశాస్త్రం.
ఐజక్ గోల్డ్‌బర్గ్



రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడనని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.
డబ్ల్యు.ఆర్.ఆల్జర్

## ప్రజావాక్కు



### పెరుగుతున్న మోసగాళ్లు

ప్రపంచంలోఎక్కడి నుండైనా బిలియన్లకొద్దీ ప్రజలను చేరుకోవ డానికి సోషల్ మీడియా తక్కువ ఖర్చుతో కూడిన మార్గం. నకిలీ వ్యక్తిత్వాన్ని తయారుచేయడం సులభం లేదా, స్నేహితు లనుపొందడానికి స్కామర్‌లు ఇప్పటికే ఉన్న ప్రొఫైల్‌ను హ్యాక్ చేయవచ్చు. సోషల్ మీడియాలో వ్యక్తులు పంచుకునే వ్యక్తిగత వివరాలను అధ్యయనం చేయడం ద్వారా వారి విధానాన్ని చక్కగా తీర్చిదిద్దే సామర్థ్యంఉంది.వాస్తవానికి స్కామర్‌లు వారి వయస్సు,ఆసక్తులు లేదా గత కొనుగోళ్ల వంటి వ్యక్తిగత వివ రాల ఆధారంగా బూటకపు ప్రకటనలతో వ్యక్తులను క్రమపద్ధతి లో లక్ష్యంగా చేసుకోవడానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ లలో ప్రకటనకర్తలకు అందుబాటులో ఉన్న సాధనాలను సుల భంగా ఉపయోగించవచ్చు.ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌లలో స్కామర్ లకు, ప్రత్యేకించి బోగస్ క్రిప్టోకరెన్సీ పెట్టుబడులతో కూడిన స్కామర్‌లకు సోషల్ మీడియా ఒక సాధనం అని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌లవల్ల నష్టాలను నివే దించిన వారిలో సగం మందికిపైగా స్కామ్ సోషల్ మీడియా లో ప్రారంభమైందని చెప్పారు. ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌ల వల్ల నష్టాలను నివేదించిన వారిలో సగం మందికిపైగా స్కామ్ సోషల్‌మీడియాలో ప్రారంభమైందని చెప్పారు.

-సువర్ణం మహేష్, సదుం

### శబ్దకాలుష్యం

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వాహ నాల మైకులు, డిజే శబ్దాలు ఉదయం నుండి సాయంత్రం వరకు పల్లెనుండి పట్నంవరకు ప్రచారహోరులో భాగంగా అధిక శబ్దాలతో చెవిలోని కర్ణభేరి కూడా ఈ శబ్దాలను వినలేకపోతున్నాయి. నాయకులపర్యటనలతో అభిమానం చాటుకోవడానికి టపాకాయలు కూడా అధిక శబ్దం చేయ డం వలన పసిపిల్లల నుండి పండు ముదుసలి వరకు శబ్ద కాలుష్యం వినలేకపోతున్నారు.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### జాగ్రత్తలు తీసుకోవాలి

బ్లూమ్‌బర్గ్ సంస్థ ప్రతి నాలుగు వయోజనుల్లో ఒకరు అధిక బరువు లేదా స్థూలకాయంతో బాధపడుతున్నారని వెల్లడించ డం చాలా ఆందోళన కలిగించే విషయం. ఇకనైనా అందరూ భుజించడమాని, పీచు, మాంసకృతులతో సవమైన ఆహారం తీసుకుంటూ,శారీరక శ్రమకి ప్రాధాన్యం ఇస్తూ, మధుమేహం, గుండె, రక్తనాళ వ్యాధులతోపాటు పలు రుగ్మతలకు దారితీసే స్థూలకాయం నుంచి బయటపడేందుకుజాగ్రత్తలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### బందోబస్తు ఏర్పాటు చేయాలి

ఈనెల 30వ తారీఖున తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరుగు తున్న నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించాలి. ఈ సమస్యాత్మాక గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలి. ప్రతిఒక్కరు స్వేచ్ఛాయుత వతావరణంలో ఓటుహక్కును వినియోగించుకోవడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలి. ఏ ఒక్క ఓటర్ కూడా ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా చూడవలసిన అవసరం ప్రభుత్వ యంత్రాంగంపై ఉంది. ఈ గ్రామాలను గుర్తించి, అక్కడ ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుత వాతావర ణంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి.

-అరుణసాగర్, జోగులాంబ గద్వాల్

### సిబ్బందికి అవగాహన కల్పించాలి

ఇటీవల కాలంలో రెవెన్యూశాఖలో ఉన్న విఆర్‌ఓలను, గ్రామ సహాయకులను ఇతర శాఖలలో వారి విద్యార్హతలను బట్టి విలీ నం చేశారు. ఇతర శాఖలలో వారిని సర్దుబాటు చేసినప్పటికీ, విలీనమైనటువంటి శాఖకు సంబంధించిన విషయాలపై వారికి అవగాహన పూర్తిస్థాయిలో రావడం లేదు. కాబట్టి ఇలాసర్దు బాటు అయినటువంటి వారిని, ఆ శాఖ విషయాలు అర్థం కావ డానికి శిక్షణ ఇప్పించాలి. ప్రతిఒక్కరికి అంటే విలీనమైన వారం దరికి కొన్ని రోజులు శిక్షణ ఇప్పిస్తే వారికి శాఖ కార్యకలాపాలు, ఇతర రికార్డుల నిర్వహణ, సర్వీస్‌కు సంబంధించిన విషయాలు అర్థం చేసుకొని తడబడకుండా తమ ఉద్యోగ నిర్వహణ చేసుకోగలుగుతారు.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### వారి పేర్లు పెట్టడమేంటి?

రిటైర్డ్ అయిన క్రీడాకారులెందరో ఉన్నా వారికి ఏ పదవులు ఇవ్వరు. వారివసలు పట్టించుకోరు. రాజకీయ నాయకులకి కేంద్ర మంత్రుల కొడుకులకి క్రీడలకు సంబంధించిన పదవులు ఇస్తారు. క్రీడల్లో వారు చెప్పినట్లు అందరు నడుచుకోవాలి. వారు సిఫార్సు చేసినవారికి అవకాశాలు, అలానే దివంగతులైన క్రీడాకారుల పేరు మీద క్రీడా మైదానాలు ఉండవు. రాజీవ్ గాంధీ నరేంద్రమోడీ, అరుణ్‌జైట్లీ, వాజ్‌పేయి వంటి రాజకీయ నాయకుల పేర్ల మీద క్రీడామైదానాలున్నాయి. గతంలో కన్నా ఇప్పుడు క్రీడల్లో రాజకీయ నాయకుల జోక్యం ఎక్కువగా ఉంటోంది. క్రీడల్లో రాజకీయ జోక్యం లేకుండా చూడాలి. క్రీడా కారులకు అందాల్సిన పదవులను వారికే కట్టబెట్టాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రపంచ ఆహార సూచిలో మనమెక్కడ?

**భారతదేశం నిజమైన స్థితిని ప్రతిబింబించదని మహిళాశిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇండెక్స్‌ను లెక్కించే నాలుగు సూచికలలో మూడు పిల్లల ఆరోగ్యానికి సంబంధించినవి కాబట్టి, ఇది మొత్తం జనాభాకు ప్రతి నిధిగా ఉండదని కేంద్ర మంత్రిత్వశాఖ తెలిపింది. ఏదిఏమైనా సూచిలో వెనుకబడ్డామా? ముందుకు పోయామా? అనేది ముఖ్యం కాదు. పెద్దలలో పిల్లల్లో పోషకాహార స్థాయిని పెంచడానికి, చైల్డ్ స్టంటింగ్, చైల్డ్ వేస్టింగ్ స్థాయిలు మెరుగుపరచడానికి, శిశు మరణాలు తగ్గేవిధంగా తగిన ప్రణాళికలు రూపొందించుకొని వీటికి సంబంధించిన పథకాలన్నీ వేర్వేరుగా కాకుండా ఒకే గొడుకుకిందకు తెచ్చిదేశాన్ని మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి ప్రభుత్వాలు కృషిచేయాలి. ప్రజలు కూడా ఈ కార్యక్రమాల్లో సామాజిక బాధ్యతతో ప్రభుత్వానికి సహకరించాలి.**

డి.జె. మోహన్‌రావు

ఆకలి అనేది సాధారణ, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి రోజువారీ కేలరీలు తగినంతగా తీసుకోక పోవడం వల్ల కలిగే ఓ అవాంఛనీయ అనుభూతి. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ - జి.హెచ్.ఐ (ప్రపంచ ఆకలి సూచీ) 2023 నివేదిక ఈ మధ్యనే విడుదలయింది. ఇది కన్సర్న్ వరల్డ్‌వైడ్, వెల్తుంగర్ హిల్ఫ్ అనే ప్రభుత్వేతర సంస్థల ద్వారా అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ ఆకలిని సమగ్రంగా కొలిచి, ట్రాక్ చేసే లక్ష్యంతో వార్షిక ప్రాతిపదికన ప్రచురించబడే ఒక నివేదిక. ఈ నివేదికలో వివిధ దేశాల ప్రజల ఆకలి స్థాయిని స్కోర్ రూపంలో తెలియచేస్తారు. ఈ స్కోర్ నాలుగు సూచికలపై ఆధారపడి లెక్కిస్తారు. అవి ఒకటి పోషకాహారలోపం, రెండు చైల్డ్ స్టంటింగ్ (ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల్లో వయస్సుకు తగ్గఎత్తు లేక పోవడం) పిల్లల వృధా (వేస్టింగ్ -ఐదుసంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నపిల్లలలో ఎత్తుకు తగ్గబరువు లేకపోవడం), పిల్లల మరణాలు (ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల మరణం). ఈ స్కోర్ 100 పాయింట్ల స్కేలుని కలిగి ఉంటుంది. ఈ స్కోర్ 9.9 కంటే తక్కువ ఉంటే తక్కువస్థాయి అని, 10 నుండి 19.9 మధ్యన ఉంటే మధ్యస్థం అని, 20 నుండి 34.9 మధ్యన ఉంటే తీవ్రమైన స్థితి అని, 35నుండి 49.9 మధ్యన ఉంటే ఆందోళనకరమైన స్థితి అని, 50 కంటే ఎక్కువ ఉంటే అక్కడ ప్రజలు భయంకరమైన స్థితిలో ఆకలి స్థాయిలను కలిగి ఉన్నారని అర్థం. సహారా దక్షిణాసియా, ఆఫ్రికా దక్షిణ ప్రాంతాలు 27.0 జి.హెచ్.ఐ స్కోర్‌తో అత్యధిక ఆకలి స్థాయిలను కలిగి ఉన్న ప్రపంచ ప్రాంతాలుగా, పశ్చిమాసియా, ఉత్తర ఆఫ్రికా జి.హెచ్.ఐ 11.9 స్కోర్‌తో సాధారణమైన ఆకలిస్థాయిని సూచిస్తూ మూడవ అత్యధిక ఆకలిస్థాయిని కలిగి ఉన్న ప్రాంతంగా నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ స్కోర్ 2015 సంవత్సరంలో 19.1 ఉండగా 2023 సంవత్సరంలో ఒక పాయింట్ తగ్గి 18.3గా ఉంది. 2000 సంవత్సరంలో ఏడు దేశాలు భయంకరమైన ఆకలి స్థాయిలో ఉండేవి. ఇదే సంవత్సరంలోనే 31 దేశాలు ఆందోళనకరమైన, 29 దేశాలు తీవ్రమైన, 36 దేశాలు మధ్యస్థ, 19 దేశాలు తక్కువ ఆకలి స్థితిలో ఉండగా 2023 సంవత్సరం వచ్చేసరికి ఈ ఆకలిస్థాయిలు వరుసగా 9దేశాలు, 34 శాతం,37 దేశాలు, 50 దేశాలుగా ఉన్నాయి. పోషకాహార లోపం ప్రాబల్యం 2017 నుండి 57.2 కోట్ల నుండి సుమారు 73.5 కోట్లకు పెరిగింది. మనదేశంలో గ్లోబల్ హంగర్ ఇండెక్స్ స్కోర్ 2000లో 38.4 నుండి 2008లో 35.5, 2015లో 29.2కి మెరుగుపడింది. గత ఎని




మిదేళ్లలో, దేశంలో కేవలం జిహెచ్ఐ 0.5 పాయింట్లు మాత్రమే పెరిగింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2023లో మొత్తం 125 దేశాలలో భారతదేశం 111వ స్థానంలో ఉంది. తైమూర్ -లెస్ట్, మొజాంబిక్, అఫ్ఘనిస్థాన్, హైతీ, గినియా-బిస్సావు, లైబీరియా, సియెర్రా లియోన్,చాడ్, నైజర్, లెసోతో డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, యెమెన్, మడగాస్కర్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, దక్షిణ సూడాన్, బురుండి, సోమాలియా దేశాలు మనకంటే అధ్వాన్నంగా ఉన్నాయి.కాగా పొరుగు దేశాలైన పాకిస్థాన్ (102), బంగ్లాదేశ్ (81), నేపాల్ (69),శ్రీలంక (60) తర్వాత మనదేశం ఉండటం గమనార్హం. 2022లో మనదేశం 107వ స్థానంలో ఉండేది. 2023 సంవత్సరంలో మనదేశం ప్రపంచంలోనే అత్యధికంగా 18.7 శాతం పిల్లల వృధా రేటు కలిగిఉంది. పోషకాహార లోపం రేటు 16.6 శాతం, ఐదేళ్లలోపు పిల్లల మరణాల రేటు 3.1 శాతం, స్టంటింగ్‌రేటు 35.5 శాతం, 15,24 సంవత్సరాల మధ్య వయస్సుగల స్త్రీలలో రక్తహీనత ప్రాబల్యం 58.1 శాతాలుగా ఉన్నది. కుంగిపోవడం, పోషకాహార లోపం,రక్తహీనత తగ్గించడం లక్ష్యంతో మహిళా,శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ 2018లో పోషన్ అభియాన్ ప్రారంభించింది. మహిళా, శిశుఅభివృద్ధి మంత్రిత్వశాఖ ద్వారా అమలు చేయబడిన కేంద్ర ప్రాయోజిత పథకం, ప్రసూతి ప్రయోజన కార్యక్రమైన ప్రధాన మంత్రి మాతృవందన యోజన పతకం, కీలకమైన విటమిన్లు, ఐరన్, అయోడిన్, జింక్ వంటి ఖనిజాలు, ఎ, డి విటమిన్లతో మెరుగుపరిచిన ఫుడ్ పోర్టిఫికేషన్ లేదా ఫుడ్ ఎన్‌రిచ్‌మెంట్ పథకం, 75 శాతం గ్రామీణ జనాభాకు 50శాతం పట్టణ జనాభాకు టార్గెటెడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కింద సబ్సిడీ ఆహార ధాన్యాలను పొందేందుకు చట్టబద్ధంగా జాతీయ ఆహార భద్రతా చట్టం 2013, 12వ్యాధులు నివారించే టీకా మిషన్ ఇంద్రధనుష్ పథకాలను మన దేశం అమలుపరుస్తోంది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్2023లో 18.7శాతంతో పోలిస్తే, పోషన్ ట్రాకర్ ద్వారా నిర్ణయించబడిన పిల్లల వృధా నిష్పత్తి స్థిరంగా నెలవారీగా 7.2 శాతంకంటే తక్కువగా ఉందని ప్రభుత్వం తెలిపింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ ఆకలి,లోపభూయిష్ట కొలతగా కొనసాగుతోంది. ఇది భారతదేశం నిజమైన స్థితిని ప్రతిబింబించదని మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇండెక్స్‌ను లెక్కించే నాలుగు సూచికలలో మూడు పిల్లల ఆరోగ్యానికి సంబంధించినవి కాబట్టి, ఇది మొత్తం జనాభాకు ప్రతినిధిగా ఉండదని కేంద్ర మంత్రిత్వశాఖ తెలిపింది. ఏదిఏమైనా సూచిలో వెనుకబడ్డామా? ముందుకు పోయామా? అనేది ముఖ్యం కాదు. పెద్దలలో పిల్లల్లో పోషకాహార స్థాయిని పెంచడానికి, చైల్డ్ స్టంటింగ్, చైల్డ్ వేస్టింగ్ స్థాయిలు మెరుగుపరచడానికి, శిశు మరణాలు తగ్గే విధంగా తగిన ప్రణాళికలు రూపొందించుకొని వీటికి సంబంధించిన పథకాలన్నీ వేర్వేరుగా కాకుండా ఒకే గొడుకుకిందకు తెచ్చి దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి. ప్రజలు కూడా ఈ కార్యక్రమాల్లో సామాజిక బాధ్యతతో ప్రభుత్వానికి సహకరించాలి. ●

# ఎన్నికల నిర్వహణలో మార్పురావాలి!

పులిరాజు

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగంలో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు నిర్వహించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని రాశారు. ఎన్నికల నిర్వహణ ఖర్చు ఆ ప్రాంతం మీద ఆ నాయకులకు పట్టు దొరకడం కోసం కావచ్చు. ఐదుసంవత్సరాలు ప్రభుత్వం ఉండాలని రాజ్యాంగంలో పేర్కొన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులను చూస్తే అంబేద్కర్ గారు రాజ్యాంగం రాస్తే మూడు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు ఉండాలని రాసేవారేమో! భారతదేశ రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం.భారతదేశంలో ఎన్నికల నిర్వహణ అత్యంత ఖర్చుతో కూడుకొన్నది. అదేవిధంగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం కాకుండా ఒక శాసనసభ అభ్యర్థికి సుమారు వందల కోట్లలో ఖర్చు అవుతుంది. గతంలో ఎన్నికల ఖర్చు వేలలో, లక్షలలో ఉండేది. ఇప్పుడు కోట్ల రూపాయల్లో ఖర్చవుతున్నాయి. కోట్ల రూపాయల ఖర్చు అనేది ప్రజాస్వామ్యానికి ఒక గొడ్డలిపెట్టు. నిజానికి స్వాతంత్ర్యం వచ్చిన కొన్ని సంవత్సరాల వరకు ప్రజాసేవ కోసం ఎన్నికల్లో నిలబడి గెలిచేవారు. కానీ ఇప్పుడు ప్రజాసేవ పేరుతో వాళ్ల ఆస్తులను పెంచుకోవడానికి, పంచుకోవడానికి, కాపాడుకోవడానికి రాజకీయాల్లోకి వస్తున్నారు. ఎన్నికల బరిలో నిలుచున్న అభ్యర్థుల ఆస్తుల వివరాలు కోట్ల రూపాయలలో ఉన్నాయి. ఓటర్ల దగ్గరికి ఓట్ల కోసం వచ్చే నాయకులు తమ బతుకులు బాగు చేస్తారని ప్రజలు నమ్మడం మానేసి చాలాకాలం అయింది. అందుకే ఎన్నికలు వచ్చిన ప్రతిసారి దూమ్‌దామ్ చేసే ఒక జాతరల, బీరు, బిర్యాని,నోట్లను పంచే ఒకపండుగలాగా మారిపోయాయి. కొన్ని రాజకీయ పార్టీలు ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరచాలనే ఉద్దేశంతో ప్రభుత్వంలోనికి రావాలని కోరుకోవడం లేదు. కేవలం అధికారంలోకి వచ్చి ఆస్తులను కాపాడుకొని కొన్ని ఆస్తులను సంపాదించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఏర్పాటుకు కోరుకుంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల తీరు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కూడా ఈ విధంగానే ఉంటుంది. ప్రస్తుతం ఆయా రాజకీయ పార్టీలు తెలంగాణలో అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో వారివారి మేనిఫెస్టోల్లో ప్రజలకు కొత్తకొత్త హామీలను ఇచ్చి ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకుంటూ గత రెండు నెలలుగా ఆయా గ్రామాలలో తిరుగుతున్నారు.



ఎన్నికలలో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ప్రజలకు కొంత మేరకు ప్రయోజనం చేకూరే హామీలను ఈ విధంగానైనా ఇస్తున్నారు. అన్ని ప్రధాన పార్టీలు గతంలో ఉన్న పథకాలను కొనసాగిస్తూ కొత్తగా గ్యాస్ సిలిండర్ 500/400, వరికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్, స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం రైతుబంధు ఎకరాకు 15/16 వేల రూపాయలు, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేలు, మహిళలకు నెలకి 2500పెన్షన్, నెలకు 200 యూనిట్ల వరకు కరెంటు ఫ్రీ, విద్యార్థులకు ఐదు లక్షల రూపాయలు, వృద్ధులకు నెలకు 4000/5000 రూపాయలు పెన్షన్ రైతులకు, రైతు కూలీలకు ఉచిత బీమాసౌకర్యం, తెలంగాణ అమరవీరులకు నెలకు 25వేల రూపాయల గౌరవ వేతనంతోపాటు 250గజాల ప్లాటు ప్రభుత్వ ఉద్యోగం, రెండు లక్షల రూపాయల పంట రుణాల మాఫీ, ఇంటింటికి సన్నబియ్యం, 15లక్షల వరకు ఆరోగ్యబీమా, పెట్రోల్ డీజిల్‌పైన ధర తగ్గింపు, ఉద్యోగస్తులకు పెన్షనర్లకు ఒకటో తారీఖున జీతాలు లాంటి పథకాలను అమలు చేస్తామని హామీలు ఇచ్చిన వివిధ పార్టీలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఉద్దేశ్యంతోనే కానీ ప్రజల స్థితిగతులు మెరుగుపడాలనే ఉద్దేశంతో మాత్రం కాదు. ప్రతి మూడుసంవత్సరాలకు ఒకసారి సాధారణ ఎన్నికలు వస్తే ప్రజలకు ఉపయోగపడే హామీలు ఇస్తూ వాటిని అమలుచేస్తూ రాజకీయ నాయకులు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉంటారు. ఎన్నికలు సమీపించే ఆరు నెలల ముందు నుండే ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు వారివారి నియోజకవర్గాల్లో ప్రజలు చీదరించుకున్న,మాట్లాడకున్న వారితో నవ్వుతూ మాట్లాడుతూ ప్రజలు చెప్పిన ప్రతి మాటను కోపానికి రాకుండా సావధానంగా వినడంచూస్తున్నాం. ఆయా రాజకీయ పార్టీలు అభ్యర్థులను ప్రకటించిన తర్వాత అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి బట్టలు ఇస్త్రి చేయడం,చాయ్ పోయడం, పంటపొలాలకు పోవడం,కడుపులో తలపెట్టడం,అందరితో కలిసి భోజనం చేయడం ఇలా వివిధ రకాలుగా ప్రయత్నాలు చేస్తూ ఓటర్లను ఓట్లు వేయమని అడుక్కుంటారు. గెలిచిన తర్వాత వారి వారి నియోజకవర్గాల్లో ఐదు సంవత్సరాలలో ఒక్కసారి కూడా ఆ గ్రామాలకు వెళ్లని ఎమ్మెల్యేలే ఎక్కువ.కొంత మంది ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో చిన్నచిన్నగ్రామాలను కూడా మరిచిపోయిన వారుకూడా ఉన్నారంటే అతిశయోక్తికాదు. ప్రతి నాయకుడు ఈ నెలరోజులు ప్రజలతో ఉన్న సంబంధాలను ఐదుసంవత్సరాలలో కనీసం పదిశాతంమేరకు ఉంటే కూడా ప్రజలు తప్పకుండా వారిని ఎప్పుడైనా పార్టీలకతీతంగా గెలిపించుకుంటారు.అందుకే మూడుసంవత్సరాలకు ఒక్కసారి ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.ఎన్నికలువస్తే ప్రజలకుఎన్నో రకాల సంక్షేమపథకాలు ఇచ్చి అమలు చేస్తారు. ఓడిపోతామేమో అనే భయంతో నాయకులుప్రజలకు అందుబాటులో ఉంటారు.●

# పనిగంటలు తగ్గితేనే జీవన ప్రమాణాలు మెరుగు!

బి. లలితానంద ప్రసాద్

ఇటీవల ఇన్ఫోసిస్ నారాయణమూర్తి గారు వారానికి 70 గంటల పని ప్రస్తావన పెద్ద దుమారమే లేపింది. వారికి అనుకూలంగా ప్రతికూలంగా కూడా. వారి గురించి ప్రారంభం, ఎదుగుదల, ప్రస్తుతస్థాయితెలిసిన వారు ఎవరూ వారి నిజాయితీని శంకింపలేరు. ఇప్పటికీ వారి నిరంతర కృషితో జిజ్ఞాసతో సంపాదించిన అపార జ్ఞానాన్ని తన అతిథి ప్రసంగాల ద్వారా వివిధ దేశాల్లో వ్యాప్తిచేస్తూనే ఉంటారు. వారికిసానుకూలంగా స్పందించిన వారిలో అనేకులు కార్పొరేట్ రంగానికి చెందినవారు ఉండటం విశేషం. అది అత్యంత సహజమే. పెట్టుబడి, లాభం, అవిభాజ్యం, పరస్పరం పర్యాయపదాలు అయినందున ప్రతికూల స్పందనలో కొన్ని వాస్తవాలు ఉన్నప్పటికీ విస్మరించిన, లేకుంటే అంధుల దృష్టిలో ఏనుగు' సామెత అవుతుంది. వీటిలో దేశానికి, అంతర్జాతీయానికి సంబంధించినవి అనేకం ఉన్నాయి. దేశీయంగా ఇప్పటికే విస్తారంగా ప్రస్తావించిన అధిక జనాభా, నిరుద్యోగం లాంటివితోపాటు ఇంకా అనేకం ఉన్నాయి. ఇలాంటి సందర్భాల్లోనే భావోద్వేగాల కన్నా వివేకం, విజ్ఞత, విచక్షణలకు ప్రాధాన్యత ఇవ్వగల పరిణితి ఎక్కువగా అవసరం. ఉత్పాదన గరిష్టస్థాయిలో పొందుటకు కేవలం శ్రమశక్తి ఒకటే ఏ విధంగానూ సరిపోదు. ఆఖరికి 24 గంటలు చేసినా సరే.ఈ ప్రక్రియలో మిగతా భాగాలైన భూ వనరుల తోపాటు పెట్టుబడి, నిర్వహణ తగు రీతిలో తగినంతగా అవసరం. ఏది లోపించినా శ్రమశక్తి శ్రమంతా బూడిదలో పోసినపన్నీరు కాగలదు. శ్రమశక్తి ఎంతగా కష్టించినా నిర్వహణ సామర్థ్యం వైఫల్యంలో వేలాది సంస్థలు నిరంతరం మూతపడుతూనే ఉన్నాయి. లక్షలాది కోట్ల బ్యాంకుల రుణాల రూపంలో ప్రజల సొమ్మును నిర్వాహకుల పేరుతో కైంకర్యం చేస్తూనే ఉన్నారు.మనదేశంలో మూడింట రెండు వంతుల శ్రమశక్తి వ్యవసాయంపై ఆధారపడి ఉంది.వారికి అందుబాటులో ఉంది అత్యంత చిన్నచిన్న కమతాలు. వారికి అందే సమయానుకూల పెట్టుబడి అంతంత మాత్రం. వారి బతుకంతా ప్రకృతితో జూదమే. గిట్టుబాటు ధరల గోడు అరణ్య రోదనమే. వారి కడగండ్ల పునాదలపైనే అందరి సౌధాలు. వారి శ్రమకు పగలు, రాత్రి, ఎండ, వాన ఉండవు. ఇంత చేసి ఆ శ్రమశక్తి అంతా ఏమి బాపుకుంటుంది? వీరిలో ఎవరైనా, ఏనాడైనా వాటిని చూశారా? వారి అగచాట్లు అంతానికి ఎన్నడైనా అంగిట్లో నుంచి అక్షరాలు వచ్చాయా? అసలు గ్రామీణ భారతం ఎంతగా కునారిల్లుతుందో కనీసం ఏనాడైనా ఊహించగలిగారా! మరి వారి జీవితమంతా చాకిరీకి అంకితమైనా వారి బతుకులలో వెతలు తప్ప ఏమి మిగులుతున్నాయి? మనదేశంలో పెట్టుబడులన్నీ అతి తక్కువ శ్రామికులు అవసరం ఉన్న చోటే కేంద్రీకృతం అవుతుంటాయి. అందులో అత్యంత నైపుణ్యాల విస్తరణతో, మన శ్రామిక శక్తిలో కార్పొరేట్ ఇండియాలో 7/8 శాతం మాత్రమే ఉంది. మిగతా అంతా అత్యంత దయనీయ పెట్టుబడితోనే సర్దుకు పోవాల్సి వస్తుంది. అత్యధిక పెట్టుబడి అత్యంత తక్కువ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఉంటే ఇది ఎవరికి కళ్లకీ కనిపంచదు. ఎవరూ ఏమాత్రం పట్టించుకోరు.ఆర్థిక సంస్కరణలు మొదలై మూడు దశాబ్దాలు అయినా తలసరి సగటు ఉత్పాదక శక్తిలో మన దేశం దిగువస్థాయిలో ఉంది. దీనికి కారణాల్లో కార్పొరేట్ రంగం



తమ పెట్టుబడిని అధిక ఉపాధి కల్పించే రంగాలకు తరలించడమే. నేటి భారతంలో ఇప్పుడు ఉన్నంత నిరుద్యోగం గతంలో ఎన్నడూ లేదని గణాంక వివరాలు తెలుపుతున్నాయి.ప్రస్తుత ప్రభుత్వ ఆర్థిక విధానాల పుణ్యమా అని గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో దాదాపు 14 కోట్ల మంది ఉపాధి అవకాశాలు కోల్పోయినట్లు వివిధ సర్వేలో వెల్లడయింది. దీని ఫలితాలు 2023లో ప్రపంచ ఆకలి సూచికలో మనదేశం స్థానం దిగజారడంద్వారా బహిర్గతం అయ్యాయి. ప్రపంచంలో ఆయా దేశాలు పనిగంటలను పరిశీలిస్తే అధిక ఉత్పాదనకు అధిక పని గంటలకు సంబంధం లేదని రుజువు అవుతుంది. ప్రపంచవ్యాప్తంగా పనిగంటలు వారానికి 40 నుంచి 48 గంటల మధ్య మాత్రమే ఉన్నాయి.అభివృద్ధి చెందిన దేశాలలో ఐదు రోజులలో వారం, నాలుగు రోజుల వారం పద్ధతి అమలు చేస్తున్నారు. ఫ్రాన్స్ 35 గంటల పనివారం అమలు చేస్తున్నది. అమెరికాలో గతంలో 60 గంటల పని వారం ఉంటే దాన్ని ఇప్పుడు 33 గంటలకు తగ్గించారు. నెదర్లాండ్‌లో 27 గంటల పనివారం అమల్లో ఉంది. జర్మనీ 25.6 గంటల సగటు పని వారం అమలు చేస్తున్నది. ఇటలీలో సంవత్సరం మొత్తం 1692 గంటల పనిరోజులు అమలవుతున్నాయి. అలాగే జపాన్‌లో 1607 గంటలు,రష్యాలో 1874 గంటలు, ఇంగ్లాండ్ 1531 పనిరోజులు అమలు చేస్తున్నాయి. మనదేశంలో రోజుకి ఎనిమిది గంటలు వారానికి 48 గంటల పనిరోజులు అమల్లో ఉన్నాయి. ఐరోపాలో వివిధ ప్రాంతాల భౌగోళిక శీతోష్ణ పరిస్థితులను బట్టి పని గంటలు ఉన్నాయి. పనిగంటలు తగ్గితేనే జీవన ప్రమాణాలు పెరుగుతాయి. ఆరోగ్య, రక్షణ, పనిసామర్థ్యంపెంపు, ఉత్పాదకత అవసరం. నిరుద్యోగం, శ్రామికశక్తి లభ్యం వంటిఅంశాలు పనిగంటలను ప్రభావితంచేస్తాయి. ఈ దష్ట్యానే ప్రపంచ ఆరోగ్యసంస్థ, ప్రపంచ కార్మిక సంస్థ ఎక్కువ పనిగంటలు నిర్ణయిస్తే వ్యాధుల బారినపడతారని, సుదీర్ఘ పనిగంటలు వద్దని చెప్పాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో గత 150 సంవత్సరాల నుండి పనిగంటలు తగ్గడం గమనార్హం. జర్మనీలో ఇవి 59శాతం, 1870లో వారానికి 68 గంటల నుండి 2017లో 28 గంటలలోపునకు వచ్చాయి. జపాన్‌లో 1961లో 44 గంటలు.ఇది 1950తర్వాత అత్యంత ఎక్కువ. అది క్రమంగా 2017లో 35 గంటలకు తగ్గింది. అక్కడ ఆదాయం పెరిగే కొలదీ పనిగంటలు తగ్గడంతోపాటు విశ్రాంతి పెరిగింది. నిజానికి అధిక ఉత్పాదక స్తోమత ఆర్థిక వ్యవస్థలలో కార్మికుల తక్కువగా శ్రమిస్తారు. అందుకు భిన్నంగా ఉత్పాదకశక్తి తక్కువగల వారు అత్యధికంగా శ్రమిస్తారు. వీటన్నింటిని పరిగణించే ప్రపంచకార్మిక సంస్థ పనికాలాన్ని, శ్రమ జీవితాల్ని సమతుల్యానికి తగిన ప్రమాణాలు ఏర్పరిచింది. పరిమితులు విధించింది. అవి శ్రామికులపై చూపే శారీరక, మానసిక ప్రభావం అపరిమితం. వీరి ప్రకారం పనికాలం వారానికి 70 గంటలు అయితే వారి జీవితాల్లో వెలుగు రేఖలు ఏమైనా మిగిలిఉంటే అవన్నీ అర్థాంతరంగా హరించుకుపో తాయి. ఆ ప్రమాదం ముంచుకు రాకుండా చూడాలి.ఇప్పటికే ఐటి ఉద్యోగులపై ప్రపంచవ్యాప్తంగా పలు విధాల అపసవ్య వ్యాఖ్యలు ప్రచారంలో ఉన్నాయి. వాటిలో వాస్తవాలు ఆ రంగంలో వారికి బాగా తెలిసిఉండాలి. తీవ్ర ఒత్తిడితో ఎవరైనా ఎంతకాలం సమర్థవంతంగా పనిచేయగలరు? ఇంత చెప్పే వీరంతా(ప్రభుత్వంతో కలిపి) పరిశోధనలపై పెట్టిన పెట్టుబడి 2021 నీతి ఆయోగ్, ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ ప్రకారం2018లో ఇండియా స్థూల వ్యయం పరిశోధన అభివృద్ధిపై ప్రపంచం మొత్తంలో అట్టడుగున జిడిపిలో 0.65శాతంగా ఉంది. మనం ప్రపంచ మార్కెట్లో ఎందుకు పోటీపడలేకపోతున్నాం అనేది మూర్తిగారు,వారి మద్దతుదారులు వీటిపై దృష్టిపెడితే, వీటి పెంపునకు అన్నివిధాల దోహదపడగలిగితే దేశానికి అందునా ప్రజలకు శ్రేయస్కరం కాగలదు. ●

# చైనాలో తలెత్తిన మరో మహమ్మారి



## మళ్లీ కరోనా తరహా విలయం?

**బీజింగ్, నవంబరు 23:** చైనా పుట్టిన మరో వ్యాధి ప్రపంచాన్ని భయాందోళనలకు గురి చేస్తోంది. ఇప్పుఇడిప్పుడే చైనాలో పుట్టిన కరోనా మిగిల్చిన విషాదం నుంచి ప్రపంచ దేశాలు కోలుకుంటున్నాయి. ఇంతలోనే అక్కడి నుంచి మరో వ్యాధి పుట్టుకురావడం ప్రపంచాన్ని కలవరానికి గురి చేస్తోంది. చైనాలోనిపాఠశాల్లో అంతుచిక్కని న్యుమోనియా వ్యాధి విజృంభిస్తోంది. ఈ ప్రధానంగా చిన్నారులపై ప్రభావం చూపిస్తుండడం కలవరపరుస్తోంది. దీని కారణంగా పిల్లల్లో శ్వాసకోశ సంబంధిత సమస్యలు, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్, జ్వరం వంటివి వ్యాపిస్తున్నాయి. దీంతో బీజింగ్, లియోనింగ్ నగరాల్లోని ఆస్పత్రులు బాధిత చిన్నారులతో కిక్కిరిసిపోతున్నాయి. దీంతో ఈ అంటు వ్యాది ప్రజలకుండా చైనాలోని స్కూళ్లకు తాత్కాలిక సెలవులు ప్రకటించారు. టీచర్లలో కూడా ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తుండడం మరింత ఆందోళనకు గురిచేస్తోంది. చైనాలో కనోనా నియంత్రణ కోసం విధించిన ఆంక్షలు ఎత్తివేయడంతో ఇన్‌ఫ్లూయెంజా, మైకో ప్లాస్మా, న్యూమోనియా, శ్వాసకోశ సిన్సిటియల్ వైరస్ వంటి అంటువ్యాధులు ప్రబలుతున్నాయని, ఈ వ్యాధికారక వ్యాప్తికి చైనా అధికారుల నిర్లక్ష్యమే కారణమని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది.

ఈ క్రమంలో దేశంలోని ఉత్తరాన వ్యాపిస్తున్న శ్వాసకోశ అనారోగ్యాలకు సంబంధించిన మరింత సమాచారం ఇవ్వాలని చైనాను ప్రపంచ ఆరోగ్య సంస్థ కోరింది. సంక్రమణ ప్రమాదాన్ని తగ్గించడానికి చైనీయులు చర్యలు తీసుకోవాలని సూచించింది.. డబ్ల్యుహెచ్ఒ ప్రకారం గత మూడేళ్లలో ఇదే కాలంలో ఉత్తర చైనాలో ఇన్‌ఫ్లుయెంజా అనారోగ్యం పెరుగుతోంది. 'పిల్లలలో శ్వాసకోశ వ్యాధుల పెరుగుదల, న్యుమోనియా సమూహాలను నివేదించడంపై వివరణాత్మక సమాచారం ఇవ్వాలని డబ్ల్యుహెచ్ఒ చైనాకు అధికారిక అభ్యర్థన చేసింది.' అని ఐక్యరాజ్యసమితి ఆరోగ్య సంస్థ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఇన్‌ఫ్లుయెంజా, సార్స్ కోవ్-2 (కోవిడ్-19కు దారితీసే వైరస్), శిశువులను ప్రభావితం చేసే ఆర్ఎస్‌వి, మైకోప్లాస్మా న్యుమోనియాతో సహా తెలిసిన వ్యాధికారక వ్యాప్తిలో ఇటీవలి పోకడలపై కూడా డబ్ల్యుహెచ్ఒ అదనపు సమాచారాన్ని కోరింది. ఈలోగా టీకాలు వేసుకోవడం, అనారోగ్య వ్యక్తుల నుంచి దూరంగా ఉండడం, మాస్కులు ధరించడం వంటి నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలను కోరింది.

చైనాలో వ్యాపిస్తున్న ఈ న్యూమోనియా వ్యాధి గురించి ప్రోమెడ్ బయటపెట్టింది. ప్రోమెడ్ అనేది ప్రపంచ దేశాల్లో మనుషులు, జంతువుల్లో వ్యాపించే వ్యాధుల గురించి ట్రాక్ చేసే సర్వైవలెన్స్ ప్లాట్‌ఫాం. ఈ ప్రోమెడే చైనాలోని న్యుమోనియా వ్యాప్తి గురించి బయటి ప్రపంచానికి చెప్పింది. 2019లో చైనాలో పుట్టిన కరోనా గురించి ఈ ప్రోమెడ్ సంస్థనే మొదట బయటపెట్టింది. అయితే చైనాలో ప్రస్తుత న్యుమోనియా వ్యాధి ఎప్పుడు మొదలైందనే విషయం స్పష్టంగా తెలియదని ప్రోమెడ్ తెలిపింది.

అయితే ఈ న్యూమోనియా కూడా మరో కరోనా మహమ్మారి మాదిరిగా మారు తుందా? లేదా అనేది కూడా ఇప్పుడే చెప్పలేమని వివరించింది. అయితే దీని కారణంగా మరోసారి కరోనా తరహా విలయం తప్పదేమోననే భయం కూడా పలువురిలో ఉంది.



## మహువా వివాదంలో
# మౌనం వీడిన మమతా బెనర్జీ!

**కోల్‌కతా, నవంబరు 23:** సొమ్ములు తీసుకుని లోక్‌సభలో ప్రశ్నలు లేవనెత్తారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న తృణమూల్ కాంగ్రెస్‌ఎంపి మహువా మొయిత్రా వివాదంపై పార్టీ అధినేత్రి, బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ఎట్టకేలకు మౌనం వీడారు. లోక్‌సభ నుంచి మహువాను బహిష్కరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కానీ, లోక్‌సభ ఎన్నికల ముందు ఇవి ఆమెకు సహాయపడతాయన్నారు. కోల్‌కతాలోని నేతాజీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న దీదీ మహువా వ్యవహారంపై తొలిసారి స్పందించారు. విపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుంటున్న కేంద్ర సంస్థలు 2024 ఎన్నికల తర్వాత బిజెపితోనే వెళతాయి. కేంద్రంలో ప్రస్తుత ప్రభుత్వం ఉండేది మరో మూడు నెలలే. వివిధ కేసుల్లో మా పార్టీ నేతలను అరెస్టు చేస్తున్నారు. ఎంపి మహువా మొయిత్రాను బహిష్కరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ, లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇదే ఆమెకు సాయం చేస్తుంది అని మమతా బెనర్జీ పేర్కొన్నారు. వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కోల్‌కతా లేదా ముంబయిలో జరిగితే భారత్ విజయం సాధించి ఉండేదని మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. భారత ఆటగాళ్లను చూసి గర్వపడుతున్నామని అన్నారు. దేశం మొత్తాన్ని కాషాయీకరణ చేయాలని బిజెపి ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ఆటగాళ్ల జెర్సీలు మొదలు, కొన్ని రైళ్లను ఆ రంగులోనే రూపొందిస్తున్నారని విమర్శించారు. ఇదిలా ఉంటే డబ్బులు తీసుకుని లోక్‌సభలో ప్రశ్నలు అడిగారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపి మహువా మొయిత్రాను లోక్‌సభ నుంచి బహిష్కరించాలని లోక్‌సభ నైతిక విలువల కమిటీ సిఫార్సు చేసినట్లు వార్తలువచ్చాయి. ఈ వ్యవహారంపై తొలినుంచి మౌనంగా ఉంటోన్న తృణమూల్ కాంగ్రెస్ కొన్ని రోజుల నుంచి ఆమెకు మద్దతుగా మాట్లాడటం మొదలుపెట్టింది. ఇటీవలే మహువాకు పార్టీలో కొత్త బాధ్యతలు అప్పగించిన టిఎంసి ఓ జిల్లాకు పార్టీ అధ్యక్షురాలిగా నియమించింది.



## హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం
# ప్రాంతీయ సంక్షోభంగా మార్చొద్దు
### జి-20 దేశాలకు ప్రధాని మోడీ పిలుపు

**న్యూఢిల్లీ, నవంబరు 23:** ఇజ్రాయెల్-హమాస్ పోరు ప్రాంతీయ సంక్షోభంగా రూపుదాల్చకుండా అడ్డుకోవాలని ప్రధాని మోడీ జి-20 దేశాలకు పిలుపునిచ్చారు. బుధవారం జి-20 శిఖరాగ్ర సదస్సు వర్చువల్ భేటీ సందర్భంగా జి-20 దేశాధినేతలను ఉద్దేశిస్తూ ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగించారు. 'ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించేది లేదు. ఉగ్రవాదం కారణంగా ప్రపంచంలో ఎక్కడ పౌరులు మరణించినా తీవ్రంగా ఖండించాల్సిందే. బందీలను వదిలేస్తామంటూ హమాస్ ఉగ్రవాదులు ప్రకటించడం నిజంగా స్వాగతించాల్సిన విషయం. గాజాలో నిరంతర మానవతా సాయం అందించడం తప్పనిసరి. ఇజ్రాయెల్-హమాస్‌యుద్ధం ప్రాంతీయ సంక్షోభంగా పరిణామం చెందకుండా చూడాల్సిన బాధ్యత మనందరిది. పశ్చిమాసియాలో శాంతి, సుస్థిర నెలకొనాలి' అని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. 'ఇటీవలి కాలంలో కృత్రిమ మేధ (ఎఐ) దుర్వినియోగం ఆందోళనకరం. ఈ విషయంలో భారత వైఖరి సుస్పష్టం. ఎఐ రంగం అంతర్జాతీయ క్రమబద్ధీకరణకు ప్రపంచ దేశాలతో కలిసి పని చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంది' అని మోడీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ యుద్ధంలో మాదిరిగా గాజాస్ట్రిప్‌లో అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడం తనను షాక్‌కు గురిచేసిందని భేటీ సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వ్యాఖ్యానించారు.

# ప్రపంచ వ్యాప్తంగా హమాస్ వేట
## రంగంలోకి మొస్సాద్: నెతన్యాహు

**జెరూసలెం,నవంబరు 23 :** హమాస్ మూలాలను లక్ష్యంగా చేసుకొని గాజాపై విరుచుకు పడుతున్న ఇజ్రాయెల్ తన వేట విస్తరించినుంది. విదేశాల్లో ఉంటున్న హమాస్ అగ్రనేతలను గుర్తించి వారిపై చర్యలు తీసుకునే బాధ్యతను ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్‌కు అప్పగించినట్లు ప్రధాని నేతన్యాహు ప్రకటించారు. హమాస్ దళాల ఏరివేత లక్ష్యంగా పెట్టుకున్న ఇజ్రాయెల్ ప్రభుత్వం తన ఆపరేషన్‌ను విస్తరిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హమాస్ అగ్రనేతలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని ఇజ్రాయెల్ నిర్ణయించింది. ఇందు కోసం నిఘా సంస్థ 'మొస్సాద్‌ను రంగంలోకి దించింది. ఓ మీడియా సమావేశంలో పాల్గొన్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నేతన్యాహు స్పష్టం చేశారు. ప్రధానంగా గల్ఫ్ దేశాలైన ఖతార్, లెబనాన్‌లోని హమాస్ ఉగ్రనేతలు ఉంటున్నారని కథనాలు పేర్కొన్నాయి. ఇదిలా ఉండగా.. బందీల విడుదలపై ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం .. 50 మంది బందీలను హమాస్ విడుదల చేయాల్సి ఉంది. దీనికి ప్రతిగా ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న పాలస్తీనాకు చెందిన 150 మంది ఖైదీలను విడిచిపెట్టడంతోపాటు గాజాకు మానవతా సాయం చేసేందుకు అంగీకరించింది. అయితే, ఈ ఒప్పందం అమలు కాస్త అలస్యం కానుంది. శుక్రవారం వరకు కాల్పులు జరుపుతామని ఇజ్రాయెల్ ప్రభుత్వం తెలిపింది. కాగా.. ఒప్పందం కుదుర్చుకున్న అనంతరం.. హమాస్ అగ్రనేతలపై చర్యలకు 'మొస్సాద్‌కు ఆదేశించినట్లు ప్రధాని తెలిపారు.

**అల్‌షిఫా ఆసుపత్రి కింద టన్నెల్**

ఇజ్రాయెల్, హమాస్ భీకర పోరులో గాజాలోని అతి పెద్ద ఆసుపత్రి అల్‌షిఫా కీలక కేంద్రంగా ఉంది. ఆ ఆసుపత్రిపై పట్టు సాధించిన ఇజ్రాయెల్ దళాలు దానికింద ఉన్న టన్నెల్ దృశ్యాలను వెలుగులోకి తీసుకువచ్చాయి. దీనిని హమాస్ మిలిటెంట్లు మిలిటరీ కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారని వెల్లడించింది. ఈ మేరకు గురువారం ఇజ్రాయెల్ సైన్యం ట్విటర్‌లో టన్నెల్ దృశ్యాలను షేర్ చేసింది. పైభాగంలో అల్‌షిఫా ఆసుపత్రి కింద హమాస్ కాంప్లెక్స్ హమాస్ మిలిటెంట్లు ఆసుపత్రుల కింద నక్కుతున్నారు. ఈ వాదనకు తిరుగులేని సాక్ష్యాలు ఈ దృశ్యాలు. హమాస్ ఆసుపత్రుల నుంచి యుద్ధం చేస్తోంది. ఈ గ్రూప్ చర్యలను ప్రపంచం ఖండిస్తుందా? అని సైన్యం ప్రశ్నించింది. సైన్యం ఈ టన్నెల్ వద్దకు కొందరు పాత్రికేయుల్ని కూడా తీసుకెళ్లింది. ఇది నగరం నుంచి ఆసుపత్రి వరకు ఉన్న అతి పొడవైన టన్నెల్ ఆసుపత్రిని మానవ కవచంగా వాడుకుని మిలిటెంట్లు అక్కడ సుదీర్ఘకాలం ఉండగలరు అని తెలిపింది. టన్నెల్‌లో వాష్‌రూం, కిచెన్, ఎసి మీటింగ్ రూం కూడా



ఉన్నట్లు ఆ దృశ్యాలను బట్టి తెలుస్తోంది. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేసిన విషయం తెలిసిందే. వందలమంది ప్రాణాలు బలితీసుకొని 240 మందిని అపహరించి గాజాలో బందీలుగా చేసుకుంది. అనంతరం ఇజ్రాయెల్, హామాస్ మధ్య జరుగుతోన్న పోరులో ఇప్పటివరకు 13వేల మందికిపైగా స్థానిక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.

ఈ క్రమంలోనే నాలుగు రోజులపాటు యుద్ధానికి విరామమిచ్చేలా ఇజ్రాయెల్ ప్రభుత్వానికి, హమాస్‌కు మధ్య ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం బందీలుగా ఉన్న 50 మందిని హమాస్ విడుదల చేస్తుండగా బదులుగా ఇజ్రాయెల్ తమ దేశంలోని జైళ్లలో ఉన్న పాలస్తీనాకు చెందిన 150 మంది ఖైదీలను విడిచిపెట్టడంతో పాటు గాజాకు మానవతా సాయం చేసేందుకు ముందుకొచ్చింది.

# ఉక్రెయిన్‌తో చర్చలకు సిద్ధమే
### జీ 20 భేటీలో పుతిన్ వ్యాఖ్యలు



**మాస్కో,నవంబరు 23 :** ఉక్రెయిన్‌లో సైనిక చర్యను ముగించేందుకు శాంతి చర్చలకు తాము సిద్ధమేనని రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. ఉక్రెయిన్‌లోని పరిస్థితులు విషాదకరమేనన్నారు. యుద్ధ పరిష్కారం కోసం చర్యలను తామెప్పుడూ వ్యతిరేకించలేదని తెలిపారు. భారత్ అధ్యక్షతన జరిగిన జీ20(జి20) దేశాధినేతల వర్చువల్ సదస్సులో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'అవును సైనిక చర్య ఎప్పటికీ విషాదరకరమే. దీన్ని ఎలా ఆపాలన్న దానిపై మనం ఖచ్చితంగా ఆలోచనలు చేయాలి. ఉక్రెయిన్‌తో శాంతి చర్చలను రష్యా ఎప్పుడూ తిరస్కరించలేద్ను అని ప్రపంచ నేతలతో పుతిన్ అన్నారు. ఈ భేటీలో పుతిన్ దాదాపు 17 నిమిషాలు ప్రసంగించారు. భారత ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన బుధ వారం సాయంత్రం ఈ సదస్సు జరిగింది.

దీనిలో పలువురు జీ20 దేశాధినేతలు పాల్గొనగా.. చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ మాత్రం ఈభేటీకి దూరం గానే ఉన్నారు. ఆయన స్థానంలో చైనా ప్రధాని లి కియాంగ్ హాజరయ్యారు. ఉగ్రవాదం తోపాటు ఇజ్రాయెల్- హమాస్ పోరుతో పశ్చిమాసియాలోనెలకొన్న పరిస్థి తులపై దేశాధినేతలు చర్చించారు. సైనిక చర్య పేరుతో 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన రష్యా.. ఏడాదిన్నరకు పైగా యుద్ధం కొనసాగిస్తూనే ఉంది.అయితే ప్రస్తుతం అక్కడ మళ్లీ శీతాకాలం వచ్చేసింది. దీంతో రష్యా దాడులను ఎదుర్కోవడం కాస్త కష్టంగా ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇటీవల అన్నారు.

# డీప్‌ఫేక్‌లు సృష్టించేవారికి పెనాల్టీ



## కేంద్రం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,నవంబర్ 23 :** డీప్‌ఫేక్ వీడియోల వ్యాప్తి కట్టడి కోసం త్వరలోనే కొత్త నిబంధనలు తీసుకురానున్నట్లు కేంద్రమంత్రి అశ్విన్ వైష్ణవ్ వెల్లడించారు. దేశంలో అలజడి సృష్టిస్తున్న డీప్‌ఫేక్ వీడియో వ్యాప్తి కట్టడికి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో అమల్లోకి రానుంది. ఈ వీడియోలను సృష్టించే వారికి, ఆ వీడియోల వ్యాప్తికి కారణమయ్యే సామజిక మాధ్య మాలకు భారీ జరిమానా విధించే యోచనలో ఉన్నట్లు తెలిపారు. డీప్‌ఫేక్ వీడియోల కట్టడిపై చర్చించేందుకు కేంద్రం గురువారం కీలక సమావేశం నిర్ణయించింది. సామాజిక మాధ్యమ సంస్థలు, నాస్కామ్, కృత్రిమ మేధపై పనిచేసే నిపుణులతో చర్చించింది. ఈ సమవేశం అనంతరం కేంద్ర ఐటీ మంత్రి అశ్విన్ వైష్ణవ్ మీడియాతో మాట్లాడారు. మన ప్రజాస్వామ్యానికి డీప్‌ఫేక్ సరికొత్త ముప్పుగా పరిణమించిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని కట్టడి చేసేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక మాధ్యమ సంస్థలతో జరిగిన సమావేశంలో నాలుగు అంశాలపై కీలకంగా చర్చించాం. డీప్‌ఫేక్‌లను గుర్తించడం, వాటి వ్యాప్తిని అరికట్టడం, వాటిని నివేదించడం, అవగాహన కల్పించడం వంటి అంశాలపై చర్చలు జరిపాం. రాబోయే కొన్ని వారాల్లో దీనికి సంబంధించిన కొత్త నిబంధనలను సవరించడమో లేకపోతే కొత్త చట్టం తీసుకురావడమో చేస్తాం అని కేంద్ర మంత్రి వెల్లడించారు.

డిసెంబరు తొలివారంలో దీనిపై మరోసారి చర్చిస్తామన్నారు. ఇటీవల సినీ తారలు, రష్మిక, కాజోల్, కత్రినాకైఫ్,సచిన్ కుమార్తె సారా సహ పలువురు సెలబ్రిటీల డీప్‌ఫేక్ వీడియోలు వైరల్ అయిన విషయం తెలిసిందే. టెక్నాలజీ దుర్వినియోగంపై పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రధాని మోడీ తీవ్రంగా స్పందించి, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాను కోరారు. ఈ నేపథ్యంలోనే ఈ చర్యలకు సిద్ధమైంది.

# దేశంలో కరోనా తాజా కేసులు 23

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 23 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,01,629కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,68,136మంది కోలుకోగా 198 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,33,295కుచేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,926కి చేరగా,80,23,350మంది వరకు కోలుకున్నారు.1,48,563 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,598కి చేరింది. అందులో 68,35,468 మంది కోలుకున్నారు.72,043మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,910కి చేరింది.అందులో 40,48,551మంది కోలుకున్నారు.40,359మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులసంఖ్య 36,10,745కి చేరింది.అందులో 35,72,650 మంది కోలుకున్నారు. 38,081మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45,501మందికి కరోనా సోకింది.21,21,729మంది కోలుకున్నారు. 23,713మంది మరణించారు. పశ్చిమబెంగాల్‌లో కేసుల సంఖ్య 21,26,540కి చేరింది.అందులో 21,04,984మంది కోలుకున్నారు. 21,555మంది మరణించారు.

## కాన్పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
### నలుగురు దుర్మరణం

**లక్నో, నవంబరు 23:** ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకెళ్లిన కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. కాన్పూర్ దేహత్ జిల్లా ఎసిపి మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. అతి వేగంగా దూసుకొచ్చిన కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. డ్రైవర్, నలుగురు చిన్నారులు తీవ్రగాయాలపాలయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.

## భూ ప్రకంపనలతో మరోసారి
# వణికిన నేపాల్

**కట్మాండు, నవంబరు 23:** హిమాలయ దేశం నేపాల్‌లో మరోసారి భూకంపం వచ్చింది. గురువారం తెల్లవారుఝామున మక్వాన్‌పూర్ జిల్లాలో భూమి కంపించింది. దీని తీవ్రత 4.5గా నమో దయిందని నేపాల్ సిస్మోలాజికల్ సెంటర్ తెలిపింది. భూకంప కేంద్రం చిట్లాంగ్‌లో ఉన్నదని వెల్లడించింది. అర్ధరాత్రి వేళ భూమి కంపించడంతో ప్రజలు వణికిపోయారు. ఇళ్ల నుండి రోడ్లపైకి పరుగులు తీశారు. భూకంపం వల్ల జరిగిన నష్టానికి సంబం ధించిన వివరాలు ఇంకా తెలియరాలేదని అధికారులు వెల్లడించారు. కాగా, ఈ నెల 3న నేపాల్‌లో 6.4 తీవ్రతతో భారీ భూకంపం వచ్చిన విషయం తెలిసిందే. భూకంపం ధాటికి పెద్ద సంఖ్యలో ఇళ్లు నేలమట్టమయ్యాయి. దీంతో 157 మంది మరణించారు. దీని ప్రభావంతో ఉత్తర భారతదేశంలో భూమి కంపించింది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి.

## 'సుప్రీం'తొలి మహిళా న్యాయమూర్తి కన్నుమూత

**తిరువనంతపురం,నవంబర్ 23 :** సుప్రీం కోర్టు తొలి మహిళా న్యాయమూర్తి జస్టిస్ ఫాతిమా బీవీ గురువారం కేరళలో కన్నుమూశారు. గతంలో తమిళనాడు గవర్నర్‌గా కూడా పని చేశారు. సుప్రీం కోర్టు తొలి మహిళా న్యాయమూర్తి జస్టిస్ ఫాతిమా బీవి (96) కన్నుమూశారు. కేరళలోని కొల్లాం లో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఆమె తుదిశ్వాస విడిచారు. ఆమె మృతి పట్ల ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ సంతాపం తెలియజేశారు. తొలి మహిళా సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ ఫాతిమా బీవి చరిత్ర సృష్టించారని మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. జస్టిస్ ఫాతిమా బీవి. 1927,ఏప్రిల్ 30న కేరళలోని పతనంతిట్టలో జన్మించారు. తండ్రి ప్రోత్సాహంతో ఆమె న్యాయవాద విద్య అభ్యసించారు. 1950లో కేరళ బార్ కౌన్సిల్‌లో పరీక్షల్లో గోల్డ్ మెడల్ సాధించిన తొలిమ హిళగా రికార్డు నెలకొల్పారు. అనంతరం 1974లో జిల్లాలో సెషన్స్ కోర్టు న్యాయమూర్తిగా



బాధ్యతలు చేపట్టారు.1980లో ఇన్‌కమ్‌ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో జ్యుడిషియల్ సభ్యురాలిగా నియమితులయ్యారు. 1983 నుంచి 1989వరకు హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు.అనంతరం 1989 అక్టోబర్ 6నుంచి 1992 ఏప్రిల్ 29 వరకు సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. 1997లో అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాల్ శర్మ ఆమెను తమిళనాడు గవర్నర్‌గా నియమించారు.

## కర్ణాటక పేదల ఖాతాలకు
# 68వేల కోట్లు
### - సిద్దరామయ్య

**బెంగళూరు,నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటకలో పేదల సంక్షేమం కోసం అమలుచేస్తున్న 5 గ్యారంటీ పథకాలకు ఇప్పటివరకు 38వేల కోట్లు రూపాయలను వారి ఖాతాల్లో వేశామని ఇది వచ్చే ఏడాది 68వేలకోట్లు పెరగనుందని సిఎం చెప్పారు. ఆయన గురువారం బాగలకోట జిల్లా హునగుందలో జరిగిన కెఎస్ ఫౌండేషన్ ఉచిత కెఎఎస్ ట్రైనింగ్ అకాడమీ ప్రారంభం సభలో మాట్లాడారు. పేద మహిళల సాధికారత కోసం అమలవుతున్న శక్తి,గృహజ్యోతి,గృహలక్ష్మి,అన్నభాగ్య గ్యారంటీ పథకాలకు 38వేల కోట్ల రూపాయలు లబ్ది పొందారని తెలిపారు.

ఇది వచ్చే ఏడాది 68వేల కోట్లు వెచ్చిస్తామని అన్నారు.పేదలబాగు కోసం గ్యారంటీ పథకాలను తాను ప్రకటించి అమలుచేస్తే రాష్ట్ర ఖజానా దివాలా తీస్తుందని విపక్షాలు చేసిన ఆరో పణలకు బదులిస్తూ ఎక్కడ ప్రభుత్వం దివాలా తీసిందని ప్రశ్నించారు. పేదల బాగు కోసం సర్కారు సొమ్మును బ్యాంకు ఖాతాలకు వేస్తే దివాలా తీసినట్లా అని నిలదీశారు.కాంగ్రెస్ నాయకురాలు వీణా కాశప్పనవరు బాగలకోట జిల్లాలో పేద విద్యార్థులను కర్ణాటక అడ్మినిస్ట్రేషన్ సర్వీసులకు ఉచితంగా ట్రైనింగ్ ఇవ్వటం సంతోషంగా చెప్పారు. ఈసారి 200మందికి ట్రైనింగ్ ఇస్తారు.వచ్చే జనవరి నుంచి 1500మంది పేద విద్యార్థులకు కెఎఎస్ మరియు సబ్ ఇన్‌స్పెక్టర్ ట్రైనింగ్ ఇస్తారు.బీహార్‌లో నితీషకుమార్ పేదల కోసం కులగణన జరిపి నివేదిక ప్రకటిస్తే అక్కడి సర్కారు పడిపోయిందా అని ప్రశ్నించారు.

## ఆహారం కోసం స్థానికుడిని కొట్టిన ఉగ్రవాదులు
# ఎన్‌కౌంటర్ చేసిన సైన్యం

**జమ్మూకశ్మీర్,నవంబర్ 23 :** తమ అవసరాలు తీర్చలేని స్థానికులను హింసించిన ఉగ్రవాదులను సైన్యం మట్టుబెట్టింది. ప్రస్తుతం కాల్‌కోట్‌లో జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లో లష్కరే కీలక కమాండర్‌ను మన దళాలు హమర్చాయి. కశ్మీర్‌లోని ఓ గ్రామంలో ఆహారం కోసం కొందరు ఉగ్రవాదులు స్థానికులను దారుణంగా కొట్టారు. ఈ విషయం తెలిసిన సైనికులు భారీ ఆపరేషన్ చేపట్టంది. ఈ క్రమంలో ఐదుగురు సైనిక సిబ్బంది మృతి చెందారు. అయిన లెక్కచేయకుండా ఆపరేషన్ కొనసాగించి ఉగ్ర సంస్థ టాప్ కమాండర్‌ను మన దళాలు మట్టుబెట్టాయి.జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీ జిల్లా కాల్‌కోట్ అడవుల్లో దాదాపు 24 గంటల నుంచి జరుగుతున్న భీకర ఎన్‌కౌంటర్‌లో పురోగతి కనిపించింది. నేడు భద్రతా దలాలు లష్కరే తోయిబా సంస్థకు చెందిన ఒక టాప్ కమాండర్‌ను, ఒక స్నిపర్‌ను హతమార్చాయి. మృతులను పాక్ జాతీయులుగా గుర్తించాయి. కశ్మీర్ ఉగ్రవాదాన్ని మళ్లీ ఎగదోయడమే లక్ష్యంగా అతడు పాక్ నుంచి వచ్చాడు. ఐఈడీలను పేల్చడం, గుహల్లో దాక్కొని ఉగ్రకార్యకలాలపాలు జరపడంలో నిపుణుడిగా అతడి సైన్యం గుర్తించింది. ఈ ఎన్‌కౌంటర్‌పై సైన్యం పీఆర్‌వో మాట్లాడుతూఖారీ అనే ఉగ్రవాది అఫ్గానస్థాన్, పాకిస్థాన్‌లలో శిక్షణపొందాడని పేర్కొన్నారు. అతడు లష్కరే ఉన్నత స్థాయి హోదాలో పనిచేస్తున్నాడని వెల్లడించారు. ఇక మరణించిన రెండో ఉగ్రవాది అత్యున్నత స్థాయి శిక్షణ పొందిన స్నిపర్‌గా పేర్కొన్నారు.ఇటీవల బిజిమస్ గ్రామంవద్ద ఆహారం ఇవ్వలేదని స్థానిక గుజ్జర్‌ను కొందరు ఉగ్రవాదుల దారుణంగా కొట్టారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్థులు భద్రతా దళాలకు సమాచారం అందించారు. వెంటనే సైన్యం ఇతర దళాలను సమన్వయం చేసుకొంటూ యాంటీ టెర్రర్ ఆపరేషన్ చేపట్టింది.

కాకపోతే పర్వతాల్లో నక్కిన ఉగ్రవాదులకు అక్కడి పరిజ్ఞానం ఉండడంతో మన దళాలపై కాల్పుల జరిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు కెప్టెన్లతోపాటు మరో ఇద్దరు సైనికులు ప్రాణాలు కొల్పోయారు. ఈ ఘటనలో గాయపడిన మరో సైనికుడు నేడు మరణించాడు. నిన్న రాత్రే అదనపు బలగాలను ఈ ప్రాంతానికి రప్పించి .. ఉగ్రవాదులు నక్కిన ప్రదేశాన్నిపూర్తిగా భద్రతా దళలు చుట్టుముట్టాయి. తొలుత ఇద్దరు ఉగ్రవాదులే ఉన్నట్లే భావించారు. కానీ కాల్పులు జరిగిన తీరును అంచనా వేసిన తర్వాత వారి సంఖ్య ఇంకా ఎక్కువ ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఈ ఉగ్రవాదులు దాదాపు ఏడాది నుంచి రాజౌరో -పూంచ్ ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు సైన్యం అంచనా కొచ్చింది. నవంబర్19 వతేదీన ఇక్కడ ఉగ్రకదలికలపై సమాచరం అందడంతో సైన్యం కూబింగ్ చేపట్టింది. బుధవారం ఎన్‌కౌంటర్ మొదలైంది. దీనిలో9 పారా ఎస్ఎఫ్‌కు చెందిన కెప్టెన్‌శుభం గుప్తా63, రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన కెప్టెన్ ఎంవీ. ప్రంజల్,హవాల్దార్ అబ్దుల్ మాజిద్, మరో ఇద్దరు సైనికులు మరణించారు. మరో మేజర్ ఈ ఎన్‌కౌంటర్‌లో గాయపడ్డారు. గతరెండేళ్లలో రాజౌరీ -పూంచ్ ప్రాంతంలోజరిగిన ఉగ్రదాడుల్లో జరిగిన కనీసం 30మంది సైనిక సిబ్బంది మరణించారు.



# నవ దంపతులు ఆత్మహత్య

## - గంగినేపల్లిలో విషాదం

**అనంతపురం, నవంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం గంగినేపల్లిలో గురువారం విషాధం చోటు చేసుకుంది. యువ దంపతులు ఆత్మహత్య చేసుకోవడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఇరు కుటుంబాల పెద్దలు ఒప్పుకోకపోవడమే కారణమా..? ఇతర కారణాలు వల్లనా అన్నది అంతు పట్టడం లేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. రామగిరి మండలం గంగంపల్లిలో ప్రేమించి పెళ్లి చేసుకున్న రెండు నెలల్లోనే తోటలో నవ దంపతులు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గంగవంపల్లి గ్రామానికి చెందిన దాదాపు (30) అనే యువకుడు జోత్స్న (26) అనే యువతి గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. పెద్దలు ఒప్పుకోక పోవడంతో రెండు నెలల క్రితం ఇంట్లో నుంచి పారిపోయి ప్రేమ వివాహం చేసుకున్నారు. గ్రామ పెద్దల సమక్షంలో ఇరువురి కుటుంబ సభ్యులు ఒప్పించి దాదా ఇంట్లోనే కాపురం ఉంటున్నారు. ఇంతలోనే ఏం జరిగిందో తెలియదు ఇద్దరూ కలిసి తోటకు వెళ్లొస్తామని అక్కడికి వెళ్లి ఒక చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.

# అభివృద్ధి పనులకు, రాజకీయాలకు ముడి పెట్టవద్దు

## ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

### - శానిటేషన్‌పై ఆగ్రహం వ్యక్తంచేసిన చైర్మన్ రాఘవేంద్ర -ఇరువురు శానిటరీ కార్యదర్శులపై సస్పెన్షన్ వేటు

**జగ్గయ్యపేట, నవంబర్ 23, ప్రభాతవార్త :** పురపాలక సంఘం పరిధిలో విశేషంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రజల అవసరాలకు సంబంధించిన పనులు జరిగేప్పుడు రాజకీయాలకు అతీతంగా సహకరించాలేగాని పనులు



ఆపివేయించేందుకు రాజకీయం చేయటం పద్ధతి కాదని ప్రభుత్వవిప్, టిటిడి డైరెక్టర్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం వాడి, వేడిగా జరిగింది. అతిధిగా విచ్చేసిన ఎక్స్-అఫీషియో సభ్యులు ఉదయభాను మాట్లాడుతూ సమిష్టిగా పనిచేసినప్పుడే అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. ఎవరు అడ్డు పడినా అభివృద్ధి పనులు మాత్రం ఆగవన్నారు. పట్టణ ఊరచెర్వును ఆధునీకరిస్తూ సుందర నందన వనంలా తీర్చిదిద్దుతున్నామని, ఇది సహించలేక కోర్టుకు వెళ్ళి పనులు ఆపుచేయటం అనేది సమంజసం కాదన్నారు. ఊరచెర్వులో నీటినిల్వ వెయ్యి ఎకరాలకు సరిపడా ఉన్నదని, ఆయకట్టులో సాగులోవున్నది కేవలం 300ల ఎకరాలు మాత్రమేనని, సాగునీటికి ఇబ్బందులు వస్తాయనే ప్రచారంలో నిజంలేదన్నారు. కమ్యూనిటీ డెవలప్ ఫండ్ ద్వారా చెరువు అభివృద్ధితోపాటు కొహెన్స్ ఫ్యాక్టరీ ద్వారా ప్రభుత్వవైద్యశాలలోని డయాలసిస్ కేంద్రాన్ని అప్‌గ్రేడ్ చేయించేందుకు అదనపు నిధులను కోరామన్నారు. అభివృద్ధికి ప్రతిపక్షాలు సహ కరించాల్సిన అవసరం ఉందన్నారు. కాగా మున్సిపల్ కౌన్సిల్ ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తొలుత ఉదయభాను, చైర్మన్ రాఘవేంద్ర కేక్‌కట్‌చేసి సభ్యులకు పంచిపెట్టారు. అధికారంలోవున్నప్పటికీ వార్డులో సమస్యలను సిబ్బంది చేత పరిష్కరించుకోవటంలో విఫలం అవుతున్నామని, అధికారులు, సిబ్బంది కూడా కౌన్సిలర్లను ఖాతరు చేయటంలేదని, సమస్యలు పరిష్కారం కావటంలేదని వైఎస్‌ఆర్‌సిపి కౌన్సిలర్ పందుల రోశయ్య విచారం వ్యక్తంచేశారు. కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవస్థలోని లోపాలను సవరించుకోకుంటే అధికారంలో వున్నా ఏకున్నా ఒక్కటేనన్నారు. మంచినీరు, దోమల నివారణ, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, యంత్రకాల్వ ప్రక్షాళన పనులపై నిర్లక్ష్యం జరుగుతోందని ఆవేదన చెందారు. దీంతో చైర్మన్ రాఘవేంద్ర స్పందిస్తూ పట్టణంలోని ఏ వార్డులో శానిటేషన్ బాగుందో ఒక్కటి చెప్పగలరా అని ప్రశ్నించారు. ఎవరూ స్పందించకపోవటంతో కమిషనర్ మల్లేశ్వరరావును ఉద్దేశించి ఇది పరిస్థితి అని పెదవి విరిచారు. వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ మాట్లాడుతూ మూడు ట్రాక్టర్ల ప్లాట్‌ఫామ్స్ చిల్లులు పడి దారిపొడవునా చెత్త పారవేస్తున్నాయని, వాటిని ఎందుకు మరమ్మతు చేయటంలేదని ప్రశ్నించారు. అలాగే సచివాలయాల్లో 15 మంది శానిటేషన్ సిబ్బంది ఉన్నారు, వారు ఏవిధంగా విధులు నిర్వర్తిస్తున్నారని నిగ్గదీశారు. మరో వైస్‌చైర్మన్ హాఫీజున్నీసా ఫిరోజ్ మాట్లాడుతూ ఊరకుక్కలను పడుగున్నారా లేదా, కుక్కల సమస్యతో తీవ్రంగా ఉందన్నారు.



# రాష్ట్రం బాగుండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

## టిడిపి కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, నవంబర్ 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కు పూర్వవైభవం రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, ఇప్పటికే కుప్పకూలిన వ్యవస్థలు మరింతగా ధ్వంసం కాకుండా కాపాడుకోడాన్కి చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపే పట్టణంలోని 18వ వార్డు మార్కండేశ్వరస్వామి దేవాలయ వీధిలో గురువారం జరిగిన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న రాజగోపాల్ ఇంటింటికి తిరిగి జగన్మోహనరెడ్డి ప్రజావ్యతిరేక విధానాల గురించి, చంద్రబాబు పరిపాలనాదక్షత గురించి అవగాహన కలిగిస్తూ ముందుకు సాగిపోయారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ అసమర్ధత కారణంగా ఐటి కంపెనీలు అన్నీ వెళ్ళిపోయాయని, ఆంధ్రా ప్రాంత ఐటి నిపుణులు అందరూ హైదరాబాద్, బెంగ్లూర్ వంటి నగరాలకు వెళ్ళి ఉద్యోగాలుచేసే పరిస్థితి వచ్చిందన్నారు. 2024లో తిరిగి టిడిపి అధికారంలోకి తీసుకురావటం ద్వారా మాత్రమే చంద్రబాబు మన రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురాగలరన్నారు. నారా లోకేష్ ఈరాష్ట్ర యువతకు ఉజ్వల భవిష్యత్‌ను కల్పించగలరని ధీమా వ్యక్తంచేశారు. కాగా కార్యక్రమంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, సంగెపు బుజ్జిబాబు, ఇర్రి నరసింహారావు, గొట్టే నాగరాజు, గోంగూర నాగేశ్వరరావు, మారేపల్లి శౌరి, పున్నా ఉపేంద్ర, రచ్చ శ్రీనివాసరావు, పంతంగి రవి, పొట్టాబత్తిన గురునాధం, షేక్ షరీఫ్, చిలకా యలమందయ్య, షేక్ ఖాసిం, మొగిలి శ్రీనివాసరావు, ఎల్లోజి, సర్వేపల్లి శ్రీను, చెరుపల్లి నాగరాజు, ఒర్సు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిలో భవానీ భక్తుల సందడి

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 23, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ భవానీ మండల దీక్షలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. ఇంద్రకీలాద్రి కుంకుమద్దినట్లుగా ఎర్రని వస్త్రధారణ భవానీ భక్తులతో నిండిపోయింది. ఉదయం ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, ప్రధానార్చకులు మరియు వైదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ఈవో కెఎస్ రామారావుచే ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించి, అమ్మవారి ఉత్సవ మూర్తిని పల్లకిలో 6వ అంతస్థులోని భవానీ దీక్షా మండపములో కొలువు దీర్చి, గణపతి పూజ, పుణ్యాహవాచనము, మండపారాధన, కలశస్థాపన చేసి అమ్మవారిని ఆవాహన చేయడం జరిగింది. అనంతరం దీక్షా పీఠంలో ఆలయ ఉప ప్రధానార్చకులు వై.నాగరాజు శాస్త్రి గురు భవానీ దీక్ష చేపట్టి భవానీదారులకు మాలధారణ చేసి మండల దీక్షాకార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ ధారణ కార్తీక శుద్ధ పౌర్ణమి 27వరకు కొనసాగనుంది.

అదే విధంగా అర్ధమండల దీక్షలు మార్గశిర శుద్ధ విదియ డిసెంబర్ 13 నుండి ప్రారంభమై 2024 జనవరి 3 నుండి మార్గశిర శుద్ధ షష్టి, 7వరకు శత చండీయాగం, గిరి ప్రదక్షిణలు దీక్షావిరమణలు కొనసాగుతాయి. డిసెంబర్ 26న మార్గశిర పూర్ణిమలో కలశ జ్యోతి ఉత్సవం సాయంత్రం 6.30గంటలకు శ్రీ శృంగేరి శారదా పీఠం పరిపాలిత శ్రీ శివరామకృష్ణ క్షేత్రం (రామకోటి) నుండి ప్రారంభమై కలశ జ్యోతులు దుర్గమ్మవారిని చేరుకుంటాయని, 2024 జనవరి 7న ఉదయం 10 గంటలకు భవానీ దీక్షలు పూర్ణాహుతితో సమాప్తమవుతాయని జనవరి 3 నుండి 7 వరకు ఆలయంలో ప్రత్యక్ష మరియు పరోక్ష ఆర్జిత సేవలు నిలుపుదల చేయబడతాయని ఆలయ ఈవో కెఎస్ రామారావు తెలిపారు.



**- మృత్తికా సహస్ర లింగార్చన :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల సన్నిధిలో ఇంద్రకీలాద్రిపై అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్చన నిర్వహించారు. నమక చమకం, రుద్రం, అంగన్యాస కరన్యాసములతో ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116లు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవలో దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు.

**- ఆలయంలో ప్రముఖులు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థమై రాష్ట్ర కార్మిక మరియు ఉపాధి శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, ఎండోమెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ కరికాల్ వలవెన్, ఎండోమెంట్ కమీషనర్ ఎస్ సత్యనారాయణ'లు రాగా వారిని ఆలయ ఈవో ఆలయ మర్యాదలతో స్వాగతించి, దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా, ప్రసాదము, అమ్మవారి చిత్రపటము అందచేశారు. అలాగే ఆలయంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకమునకు రూ.1లక్ష విరాళమును అందచేసిన హైదరాబాద్, దిల్‌షుక్‌నగర్, శ్రీకృష్ణనగర్‌కు చెందిన ఎండి కుమారి బంధువుల ద్వారా అందచేశారు. వారిని కూడా శ్రీ స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం, వేదపండితులు ఆశీర్వచనం చేయగా ప్రసాదము, అమ్మవారి చిత్రపటము అందచేశారు.

# విశాఖ నుంచి వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 23 ప్రభాతవార్త** రైల్వే మంత్రిత్వ శాఖ ప్రఖ్యాత వాణిజ్య, వ్యాపార, పర్యాటక పట్టణాలైన విశాఖపట్నం, సికింద్రాబాద్, తిరుపతి, బెంగుళూరులకు ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 08579 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 06 నుంచి జనవరి 31వరకు ప్రతి బుధవారం సాయంత్రం 7:00 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08580 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్07 నుంచి ఫిబ్రవరి 01 వరకు ప్రతి గురువారం సాయంత్రం 7:40 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 9:15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. విశాఖపట్నం నుంచి తిరుపతి వేళ్లే నెంబర్ 08583 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ డిసెంబర్ 04 నుంచి జనవరి 09 వరకు ప్రతి సోమవారం సాయంత్రం 07:00 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:15 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08584 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ డిసెంబర్ 05 నుంచి జనవరి 30 వరకు ప్రతి మంగళవారం రాత్రి 9:55 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 10:15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు మార్గంలో దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లి గూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. విశాఖపట్నం నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 08543 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 03 నుంచి జనవరి 28 వరకు ప్రతి ఆదివారం మధ్యాహ్నం 3:55 గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 12:30 వరకు బెంగుళూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగుళూరు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08544 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ డిసెంబర్ 04 ను ంచి జనవరి 29 వరకు బెంగుళూరు నుంచి ప్రతి సోమవారం మధ్యాహ్నం 3:50 గంటలకు బెంగుళూరు నుంచి బయల్దేరి మ రుసటి రోజు మధ్యాహ్నం 1:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గ మద్యంలో ఈ రైళ్లు దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయ వాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట్, కుప్పం, బంగారు పేట, క్రిష్ణరాజపురం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# హుజూర్‌నగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరాలి

**హుజూర్‌నగర్(గరిడేపల్లి) నవంబరు 23, ప్రభాతవార్త:** హుజూర్‌నగర్ గడ్డపై గులాబి జెండాను ఎగురవేయాలని శానంపూడి సైదిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలిన బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి శాఖా మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు. హుజూర్‌నగర్ లో గురువారం నిర్వహించిన రోడ్‌షోలు ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఆడ కెసిఆర్ ముఖ్యమంత్రి కావటం తథ్యం ఈడ ఎస్ఎస్ఆర్(శానంపూడిసైదిరెడ్డి) ఎమ్మెల్యే కావటం తథ్యం అని ఆయన పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల కాలం పనిచేసిన ఎమ్మెల్యే శానంపూడి రెండు సంవత్సరాలు కరోనా సమయాన్ని కాటేసిందని, కేవలం రెండు సంవత్సరాల కాలంలో 4వేల కోట్ల అభివృద్ధి పనులు చేశారని వాటిలో కొన్ని పూర్తికాగా మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. రెండు సంవత్సరాల కాలంలోనే ఇంత అభివృద్ధి చేసిన శానంపూడి సైదిరెడ్డిని పూర్తిస్థాయి కాలంలో ఎమ్మెల్యే గా గెలిపిస్తే ఎంత అభివృద్ధి జరుగుతుందో ప్రజలు ఆలోచించాలని కోరారు. రెండు సార్లు ఎమ్మెల్యే గెలిచి ఒకసారి మంత్రిగా పనిచేసిన ఉత్తమ్ పది సంవత్సరాలలో చేయలేని అభివృద్ధిని కేవలం రెండు సంవత్సరాలలో చేశారని తెలిపారు. ఉత్తమ్ గతమని... భవిష్యత్ కావాలంటే సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు. గడ్డం పెంచినంత మాత్రాన గబ్బర్‌సింగ్‌లు అవుతారా అని ఆయన ఎద్దేవా చేశారు. సైదిరెడ్డి యువకుడని ప్రతి విషయంలో దూసుకెళ్తున్న వ్యక్తి అని అలాంటి వ్యక్తి సైదిరెడ్డికావాలా....అవుట్‌డేటేడ్ వ్యక్తి అయిన ఉత్తమ్ కావాలో ఆలోచించాలని కోరారు. రాజస్థాన్ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో ఒక కుటుంబానికి ఒకే టికెట్ అని తీర్మానించిన కాంగ్రెస్ పార్టీ ఇక్కడ మాత్రం కుటుంబానికి రెండు మూడు టికెట్లు ఇచ్చి వారు పెట్టుకున్న నిబంధనలనే కాలరాసిన ఘనత కాంగ్రెస్‌పార్టీకే చెందుతుందన్నారు. పట్టణాలను మున్సిపాలిటీలుగా, తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. కరెంటు కావాలో కాంగ్రెస్ కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. ఆరు గ్యారెంటలని కాంగ్రెస్‌పార్టీ బిల్డప్ ఇస్తుందని, సొంతపార్టీ ఇచ్చిన డిక్లరేషన్‌ను తుంగలోతొక్కిన కాంగ్రెస్‌పార్టీ మాటలు నమ్మవద్దన్నారు. అభివృద్ధి సైదిరెడ్డి రూపంలో మీముందున్నాడని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కెసిఆర్ ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి అనే రెండు కళ్లులాగా పాలన అందించిందన్నారు. వర్షం వచ్చినా......కెటిఆర్ హుజూర్‌నగర్ చేరే సమయానికి వర్షం వచ్చింది. అయినా పెద్ద ఎత్తున వచ్చిన జనం వర్షంలోనే కెటిఆర్ రాక కోసం ఎదురు చూశారు. కెటిఆర్ కూడా వర్షంలోనే తన ప్రసంగాన్ని కొనసాగించారు. వచ్చిన జనాన్ని చూస్తే ఇది ఎన్నికల ర్యాలీ కాదని, విజయోత్సవ ర్యాలిగా ఉందన్నారు. 24 గంటలు కరెంటు, రైతుబంధు ఇచ్చిన కెసిఆర్ ఈసారి గెలిపిస్తే తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలందరికి నెలకు 3వేల రూపాయలు అందించటం జరుగుతుందని, వృద్ధులకు పించను 5వేలకు పెంచుతునా న్నమని, గ్యాస్ సిలిండర్‌ను 4వందలకే ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, కాసోజు శంకరమ్మ, గట్టు శ్రీకాంత్‌రెడ్డి, జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు బిఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు

# 2022-23లో బిఆర్ఎస్‌కు రూ.683 కోట్ల విరాళాలు

## కేంద్ర ఎన్నికల సంఘానికి వివరాల అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 23:** బిఆర్ఎస్‌కు అందిన విరాళాల వివరాలను ఆ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించింది. 2022-23 ఏడాదిలో బిఆర్ఎస్‌కు మొత్తం 683 కోట్ల విరాళాలు అందాయి. ఎలక్ట్రోరల్ బాండ్స్ ద్వారా రూ. 529 కోట్లు,ఎలక్ట్రోరల్ ట్రస్ట్ ఫండ్ ద్వారా రూ.90 కోట్ల విరాళాలు అందాయని పేర్కొన్నారు. మంత్రి గంగుల కమలాకర్ రూ.10కోట్లు, మంత్రి మల్లారెడ్డి రూ.4కోట్లు, గాయత్రీ గ్రానైట్స్ రూ.10కోట్లు, హన్స్ పవర్ కంపెనీ రూ.10 కోట్లు, రాజపుష్ప ప్రాపర్టీస్ రూ.10 కోట్లు అందించినట్లు బిఆర్ఎస్ వివరాలు తెలిపింది.

# టి 20 తొలి మ్యాచ్‌లో భారత్ ఘన విజయం

## 2 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాను చిత్తు చేసిన సూర్య సేన

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త** 208 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్‌కు ఆటగాళ్లు ఒకింత తడబడినా, తదుపరి తేరుకుని ఆసిస్ తమ ముందుంచిన భారీ లక్ష్యాన్ని అవలీలగా ఛేదించింది. 2 వికెట్లు తేడాతో 20 ఓవర్లు, 214 పరుగులు చేసిన సూర్యకుమార్ సేన ఆస్ట్రేలియాపై ఘన విజయం సాధించారు. దీంతో ఐదు టీ 20 సిరీస్‌లో 1-0తో భారత్ ఆధిక్యంలో నిలిచింది. కొండంత లక్ష్య ఛేదనలో భారత్ బౌలర్లు ఆస్ట్రేలియా ఆటగాళ్లను ఉతికి ఆరేశారు. ?షాన్ కిషన్ 58 పరుగులతో హాఫ్ సెంచరీతో ఆసిస్ బౌలర్లపై విరుచుకు పడ్డాడు. ఆ వెంటనే ఆగా సంఘా ఓవర్లో ఔట్ అయ్యాడు. మరో ఎండ్‌లో సూర్యకుమార్ యాదవ్ చెలరేగడంతో 55 పరుగులతో హాఫ్ సెంచరీని చేసి, తదుపరి దాన్ని కూడా దాటాడు. సియాన్ అబాట్ ఓవర్లో భారీ సిక్సర్‌తో సూర్య ఫిఫ్టీ సాధించాడు. 25 పరుగులకే 2 వికెట్లు పడిన సమయంలో ఇషాన్‌తో సూర్య మోడో వికెట్‌కు 133 పరుగులు జోడించాడు.?షాన్ వెనుదిరగడంతో తిలక్ వర్మ 3 పరుగులతో క్రీజులోకి వచ్చాడు. 14 ఓబర్లకు 3 వికెట్ల నష్టంతో 133 పరుగులకు చేశారు. తొలుత కేవలం 3 ఓవర్లలోనే భారత్ ఓపెనర్లు ఇద్దరూ పెవిలియన్ చేరారు. భారీ షాట్లతో కనిపించిన యశస్వీ జైస్వాల్ 21 పరుగులతో స్మిత్‌కు సులువుగా క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అంతకు ముందు రుతురాజ్ గైక్వాడ్ ఒక్క పరుగు కూడా చేయకుండానే రనౌట్ అయ్యాడు. విశాఖపట్నంలో జరుగుతున్న తొలి టీ 20 టోర్నీలో మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 208 పరుగులు చేసింది. జోష్ ఇంగ్లీస్ 50 బంతుల్లో 110 పరుగులు, 11 ఫోర్లు, 8 సిక్సర్లుతో భారత్ యువ బౌలర్లపై విరుచుకుడ్డాడు. స్టీవ్ స్మిత్ 52 పరుగులు చేసి హాఫ్ సెంచరీతో చెలరేగడంతో ఆసిస్ 20 ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 208 పరుగులు చేసింది. విశాఖపట్నం వైఎస్సార్ స్టేడియంలో గురువారం టీ20 సిరీస్ టోర్నమెంట్‌లో తొలి మ్యాచ్ భారత్, ఆస్ట్రేలియా మధ్య ప్రారంభమైంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు మాథ్యూ షార్ట్ 13 పరుగులుతో పాటు, స్మిత్ శుభారంభం ఇచ్చారు. కానీ యువ స్పిన్నర్ రవి బిష్ణోయ్ తన తొలి ఓవర్లలోనే షార్ట్‌ను బౌల్డ్ చేశాడు. దాంతో మొదటి వికెట్‌కు 31 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కానీ ఆ తర్వాత బిష్ణోయ్‌ను లక్ష్యంగా చేసి ఇంగ్లీస్ అతడు వేసిన 12వ ఓరల్లో సిక్సర్‌తో హాఫ్ సెంచరీ సాధించాడు. తొలి ఓవర్ నుండి దంచుడే పనిగా పెట్టుకున్న కంగారూ ఆటగాళ్లు 19వ ఓవర్ దాకా అదే జోరు కొనసాగించారు. చివర్లో టిమ్ డేవిడ్ 19 పరుగులు చేసి నాటౌట్‌తో ధనాధన్‌గా ఆడి జట్టు స్కోర్‌ను 200 పరుగులు దాటించాడు.

అలాగే ప్రసిధ్, అక్షర్ పటేల్ బౌలింగ్‌ను నియంత్రిస్తూ సెంచరీ చేశాడు. టీ20లో అతడికి ఇదే మొదటి సెంచరీ కావడం విశేషం. చివరకు ప్రసిధ్ ఓవర్లో ఇంగ్లీష్ భారీ షాట్ ఆడోబోయి యశస్వీ చేతికి చిక్కాడు. అక్కడితే స్కోర్ కాసింత నెమ్మదించింది. భారత్ బౌలర్లలో ముఖేష్ కుమార్ వికెట్ తీయకున్నా తక్కువ పరుగులు ఇచ్చారు. ?ఇలా భారత్ ఫీల్డర్ల వైఫల్యం కూడా ఆసిస్ పరుగుల ప్రవాహానికి తోడైంది.

# జహీరాబాద్‌కు'సంగమేశ్వర' నీరు

**జహీరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ పటేల్, పట్వారి వ్యవస్థ వస్తుందని, ధరణిని తీసేస్తే రైతు బంధు బంద్ అవుతదని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసిఆర్ మాట్లాడుతూ 50 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పర్చడంలో పూర్తిగా విఫలం అయిందన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకే దశాబ్ద కాలంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు జరిగినట్లు గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కొరకు 15 సంవత్సరాల పాటు పోరాటం చేశామని, పోరాట ఫలితంగానే కాంగ్రెస్ నాయకత్వం దిగివచ్చి తెలంగాణ 2004లో ఏర్పాటుకు హామి చేసిందని, తాను అమరదీక్షకు దిగడంతో 2009లో తెలంగాణ ఏర్పాటుకు ప్రకటన చేసిందన్నారు. 2009లో తెలంగాణ ఏర్పాటు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటే తమను మోసం చేసిందని విచారం వ్యక్తం చేశారు.

# షాద్‌నగర్‌లో ఘనంగా సిఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

## ● హాజరైన సినీనటి అనసూయ భరద్వాజ్, పట్టణ ప్రముఖులు

**షాద్‌నగర్, నవంబరు 23, ప్రభాతవార్త :** వస్త్ర రంగంలో రాణిస్తు అన్ని రకాల కస్టమర్లకు అందుబాటులో ఉండేవిధంగా షాద్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్ షాపింగ్‌మాల్‌ను గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సినీనటి అనసూయ భరద్వాజ్, టీడీపీ తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, మాజీఎమ్మెల్యే బక్కని నర్సింహులు, పట్టణ పురప్రముఖులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు రిబ్బెన్ కట్ చేసి లాంఛనంగా షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు.

అనంతరం సినీనటి, యాంకర్ అనసూయ జ్యోతిప్రజ్వళన చేశారు. అనంతరం షాప్‌లో ఉన్న పట్టుచీరలను, విభిన్న రకాల దుస్తులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... సీఎంఆర్ షాపింగ్ మాల్ ఎంతో నాణ్యతతో కూడిన దుస్తులను అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దారని, షాద్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఈ నూతన బ్రాంచ్‌ను ప్రారంభించడానికి ఇక్కడి రావడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు.

మొతంగా 27 బ్రాంచీలను దిగ్విజయంగా నడుపుతున్న నేడు షాద్‌నగర్ ప్రాంత ప్రజలకు సహితం తమ సేవలు అందించ డానికి నూతన బ్రాంచీనీ ప్రారంభించడం చాలా అభినందనీయమని అన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ... పట్టణంలో సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఎంతో అనుకూలంగా ఉంటుందని అన్నారు. ఇకపై హైదరాబాద్ వంటి మహానగరాలకు ఇక్కడి ప్రజలు వెళ్లకుండా ఇక్కడే అన్ని రకాల దుస్తులు లభించేలా ఏర్పాటు చేశారని నిర్వహకులను ఆయన అభినందించారు.



అనంతరం సినీనటి అనసూయకు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు తిరుపతి దేవస్థానం లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు, ప్రముఖ వ్యాపరవేత్త పాతూరి వెంకట్‌రావు, టీడీపీ సీనియర్ నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, అన్మారి వెంకటయ్య, సురేందర్‌రెడ్డి, బ ...వన యాజమని పలబట్ల బాల్‌రాజ్, కౌన్సిలర్ వెంకట్‌రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26









# రూ.61.127 కోట్ల పెట్టుబడుల రాక : ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త

పెట్టుబడులను వాస్తవ రూపంలోకి తేవడంతో పాటు కొత్తగా ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ దూసుకెళ్తుందని రాజ్యసభ సభ్యులు వైఎస్సార్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో గురువారం ఒక ప్రకటనను విడుదల చేశారు. 2021 నుంచి 2023 ఏప్రిల్ వరకు 28 నెలల్లో రాష్ట్రంలో 108 యూనిట్లు వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించడం ద్వారా రూ.61.127 కోట్లు పెట్టుబడులు వాస్తవ రూపంలోకి వచ్చినట్లు డిపిఐఐటి విడుదల చేసిన గణంకాలు వెల్లడిస్తున్నాయని చెప్పారు. గత 28 నెలల వ్యవధిలో రాష్ట్రంలో కొత్తగా రూ. 32.697 కోట్లు విలువైన పెట్టుబడులు పెట్టేందుకు 121 సంస్థలు ఐఈఎం పార్ట్ ఏ సమర్పించినట్లు డిపిఐఐటి పేర్కొందన్నారు. పారిశ్రామికంగా ఇప్పటికే అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో పోటీ పడుతూ ఏపీ భారీగా పెట్టుబడులు ఆకర్షించినట్లు డిపిఐఐటి వెల్లడించిందని చెప్పారు.

### సిపిఐ పత్రికల్లో కనిపించే పార్టీ...

ఆంధ్రప్రదేశ్ సీపీఐ పార్టీ కేవలం పత్రికల్లో మాత్రమే కనిపిస్తుందన్నారు. సిపిఐ పార్టీ లోక్‌సభలో కాంగ్రెస్‌లో కలిసి పనిచేస్తూ, కేరళ రాష్ట్రంలో మాత్రం వ్యతిరేకంగా పోరాడుతూ ద్వంద్వ ప్రమాణాలతో పాటిస్తోందని అటువంటి పార్టీకి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేసే స్థాయి లేదరన్నారు. పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి దూరంగా ఉండడానికి ఆ పార్టీ పాత్ర కూడా ఉందన్నారు.





# ఉత్కంఠ పోరులో భారత్‌దే విజయం



భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య పోతినమల్లయ్యపాలెంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరిగిన టీ-20 మ్యాచ్‌లో టీమ్ ఇండియా విజయం సాధించింది. ఈ విజయంతో క్రీడాభిమానుల్లో మరెంత ఉత్సాహం నెలకొంది. విశాఖ వేదికగా ఉత్కంఠభరితగా సాగిన తొలి టీ-20లో టీమ్‌ఇండియా రెండు వికెట్లు తేడాతో విజయం సాధించింది. చివరి బంతికి రింకుసింగ్ సిక్స్ బాది జట్టుకు విజయాన్ని అందించాడు. కొద్దిరోజులక్రితం జరిగిన వరల్డ్ కప్ ఫైనల్‌లో విజేతగా నిలిచిన ఆస్ట్రేలియా జట్టు ఆత్మవిశ్వాసం తో బరిలో దిగింది. టాస్ గెలిచిన భారత్ బౌలింగ్‌ను ఎంచుకుంది

భారత్ ఆస్ట్రేలియా తొలి టీ-20 మ్యాచ్‌లో శుభారంభం ఏసీఏ - వీడీసీఏ స్టేడియం భారత్‌కు కలిసి వస్తుంది 11లో

# 7.11కోట్ల నష్టపరిహారం ఫిషింగ్ బోట్స్ అగ్ని ప్రమాద బాధితులకు చెక్స్ అందజేత




11లో

# సీఎం క్యాంపు ఏర్పాటుకు..

## స్పీడుకు అడుగులు... భవనాలు కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ



విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి

విశాఖలో సీఎం క్యాంపు కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం స్పీడు పెంచింది. ఈమేరకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీచేసింది. ఒక్కసారిగా ప్రభుత్వం స్పీడు పెంచడంతో అధికార, అనధికార వర్గాలు ఆశ్చర్యానికి గురువుతున్నారు. కొద్ది నెలలుగా రుషికొండప సీఎం నివాసానికి, పాలనకు సంబంధించిన భవనాలు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. పనులు కూడా దాదాపు పూర్తి కావచ్చాయి. డిసెంబర్ రెండోవారంలో సీఎం నివాసం, పాలన భవనాలు ప్రారంభం ఉంటుందని గత నెలలో ప్రభుత్వం ప్రకటించిన విషయం పాఠకులకు తెలిసిందే. అలాగే, విశాఖలో ఎగ్జికూటివ్ రాజధాని ఏర్పాటుతోపాటు, కార్యాలయాలు తరలింపుపై హైకోర్టులో ఇప్పటికే ప్రజాప్రయోజన వాజ్యం పెండింగ్‌లో ఉన్న విషయం విధితమే. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం వెనుకబడిన ఉత్తరాంధ్రలో అభివృద్ధి సమీక్ష కోసం సీఎంతో సహా మంత్రులు ఉన్నతాధికార్లుకు తాత్కాలిక కార్యాలయాలు,మిగతా 11లో

# కళ్యాణమస్తు, షాదీ తోఫాతో వధువు తల్లిదండ్రులకు ఆర్థిక చేయూత



## జిల్లాకలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున

జగదాంబ, నవంబర్ 23, ప్రభాతవార్త

జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు వైఎస్‌తేర్ కళ్యాణమస్తు, షాదీ తోఫా ద్వారా వారి తల్లుల ఖాతాల్లో ఆర్థిక సాయం జమ చేయనున్నట్టు జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. గురువారం వైఎస్ఆర్ కళ్యాణమస్తు, ఎస్ఆర్ షాదీతోఫా నాల్గవ విడత నిధుల పంపిణి కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లిక్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో ప్రారంభించి, బటన్ నొక్కి తల్లుల ఖాతాల్లో జమచేసారు. జిల్లా స్థాయి కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో జరిగింది. ఈ వీడియో సమావేశంలో జిల్లాకలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ జిల్లాలో జూలై సెప్టెంబర్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న 255 మంది లబ్దిదారులకు వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా ద్వారా రూ.1కోటి 57లక్షల 50 వేలను పంపిణి చేస్తున్నట్టు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలను నివారించడం, పిల్లల చదువులను ప్రోత్సహించడం, పేద కుటుంబాలకు చెందిన వధువు మిగతా 11లో

# అప్పన్న సన్నిధిలో భారత క్రికెటర్లు



11లో

# రైలు కింద పడి వివాహిత మృతి

గోపాలపట్నం, నవంబరు 23, ప్రభాతవార్త

స్థానిక సింహాచలం రైల్వే స్టేషన్ వద్ద రైలు కింద పడి ఒక మహిళ మృతి చెందిన దుర్ఘటన గురువారం చోటుచేసుకుంది. అయితే సదరు మహిళ ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిందా? ఆత్మహత్యకు పాల్పడిందా? అన్న వివరాలు తెలియాల్సి వుంది. దీంతో రైల్వే పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. వివరాలిలా వున్నాయి. పార్వతీపురంకు చెందిన పి.కళ్యాణి (22)కి స్థానిక చంద్రనగర్‌లో నివాసముంటున్న ఎలక్ట్రీషియన్ గంటా రాంబాబుతో గత నెల 22న వివాహం జరిగింది. కాగా బుధవారం భార్య భర్తల నడుమ వివాదం రేగినట్టుగా తెలుస్తుంది. ఈ నేపథ్యంలో తన తల్లిదండ్రులైన సురేష్, పార్వతిల వద్దకు వెళ్ళిపోతానని కళ్యాణి ఇంటి నుంచి బయలు దేరింది. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో గోపాలపట్నంలోని సింహాచలం మిగతా 11లో



# ఎప్పుడు డీఎస్సీ...ఇంకెప్పుడు నోటిఫికేషన్ జగనన్న...?

**మన రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్...మళ్ళీ మళ్లీ పెళ్లి డైలాగును తలపిస్తోంది..? -అదిగో డీఎస్సీ... ఇదిగో డీఎస్సీ....అంటూ విద్యాశాఖ మంత్రి మీడియా ముందు గొప్పలు.. ఆ తర్వాత ఆ ఊసే ఉండదు -మొన్నటికి మొన్న వారంలో డీఎస్సీ నోటిఫికేషన్ అన్నారు.... ఆ వారాలన్నీ దాటిపోయి నెలలు గుడుస్తున్నాయి మంత్రి.... -ఎక్స్ (ట్విట్టర్) వేదికగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

మెగా డీఎస్సీను కాస్త మినీ డీఎస్సీ... చేశారు. ఇప్పుడు దీనికి కూడా మోక్షం కలిగేలా లేదు అని మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మంత్రి మాటలు ఒట్టి విస్తరాకు మంచి నీళ్ళే అని ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరోసారి నోటిఫికేషన్ల గారెడితో నిరుద్యోగులను మరోసారి మోసానికి తెర తీశారని తప్ప ఇంకోటి కాదు అని అన్నారు. ఎన్నికలకుమిగతా 11లో

## బీజేపీ అసెంబ్లీ కన్వీనర్‌గా రమణమూర్తి



చోడవరం, నవంబరు 23, ప్రభాతవార్త

చోడవరం పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కందర్ప రమణమూర్తిని మరోసారి బీజేపీ అసెంబ్లీ కన్వీనర్‌గా నియమించినట్టు రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి వర్తమానం పంపించినట్టు రమణ మూర్తి మీడియాకు తెలియజేశారు. అనంతరం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమ ణమూర్తి మాట్లాడుతూ పార్టీ బలోపే తానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పార్టీలో అందరినీ కలు పుకొని సమిష్ఠిగా ముందుకు పోతానని పార్టీ నాకు అప్పగించిన బాధ్యతలకు శక్తిమేర న్యాయం చేస్తా న్నారు. నేను చేసిన సేవలను గుర్తించి పార్టీ మరోసారి ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## బాలికలకు భారత రాజ్యాంగం పై అవగాహన అవసరం

### జిల్లా విజిలెన్స్అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు రేబాక మధుబాబు,యమ్ అప్పలరాజు



కశింకోట, నవంబరు 23 ప్రభాతవార్త

బాలికలకు భారత రాజ్యాంగం పట్ల సమగ్ర అవగాహన అవసరమని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు రేబాక మధుబాబు అన్నారు.గురువారం మండలం లోని తేగాడ లో గల కేజీబీవీలో విద్యార్థి నిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.మహిళల కోసం తన మంత్రి పదివినే త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ అని మహిళలందరూ,బాలికలందరు గుర్తించాలని కోరారు.నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తామన్నారు.కేజీబీవీలో క్విజ్ కాంపిటీషన్ నిర్వహించి,మొదటి,ద్వితీయ బహుమతలను విజేతలకు అందిస్తామన్నారు.నర్సీపట్నం నుండి డివియంసి సభ్యులు ఎం అప్పలరాజు,కార్యక్రమంలో గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారిణీ పద్మావతి,ప్రిన్సిపల్ డి.చం ద్రకళ,పిఈటీ ధనలక్ష్మి సిబ్బంది రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎం.భీమవరంలో 'జగనే ఎందుకు కావాలి'



కొయ్యూరు, నవంబర్23, ప్రభాతవార్త

మండలంలోని అతిమారుబూల మఠంభీ మవరం పంచాయితీలో గురువారం మం డల వైసిపినేతలు 'జగనే రాష్ట్రానికి సిఎం గా ఎందుకుకావాలి' 'పల్లెకు పోదాం' కార్య క్రమాలను నిర్వహించారు. ఎంపిపి బడుగురమేష్, వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు, మండల జెసిఎస్ కన్వీనర్ బండిసుధాకర్, సీనియర్‌నేతలు గాడిసత్యనారాయణ, యు.చీడిపాలెం సర్పంచ్ దడాలరమేష్, ఎం.భీమవరం సర్పంచ్ తాంగులసువర్ణ, ఉపసర్పంచ్ గొల్లోరిముక్త, కన్వీనర్లు కొండ్ల, రుక్మిణి, బందరు దొన్నుదొర, కిముడుసహదేవ్, పల్లాలగణపతిరెడ్డి, జర్తారాజుబాబు, గేలసోమరాజు, పాంగిజదీష్ తదితరులు పాల్గొని పార్టీజెండాను ఆవిష్కరించారు. అటుపై మాట్లా డుతూ ఎటువంటి వివక్ష లేకుండా అర్హులందరికీ సంక్షేమపథకాలను అందిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నడిపిస్తున్న జగన్‌ను మరలా సిఎంగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## అక్రమంగా కలపతరలిస్తున్న ఆటోపట్టివేత



కొయ్యూరు, నవంబర్23, ప్రభాతవార్త

మండలంలోని సోలాబు గ్రామసమీపంలో అక్రమంగా కలప తరలిస్తున్న ఒక ఆటో ను స్వాధీపర్చుకున్నట్టు కొయ్యూరు ఫారెస్టుసెక్షన్ ఆఫీసర్ సింహాద్రి, బీట్ ఆఫీసర్ రాకేష్ తెలిపారు. మండలం లోని కాకరపాడు సమీపం లోఉన్న సోలాబు నుండి అనకాపల్లి జిల్లా, గొలు గొండ మండలం పాతూరుకు ఆటోలో 8గన్నర జాతికలప దుంగలను పాతూరుకు చెందిన ఆటోలో గురు వారం ఉదయం తరలి స్తుండగా ఫారెస్టుఅధికారులు ఎఫ్ఎస్ఓ సింహాద్రి, సిబ్బంది రాకేష్, ఎబిఓ రాజ్‌కుమార్‌పట్టుకున్నట్టు వివరించారు. కాగా ఈ కలప విలువ సుమారు రూ.19వేలుగా అధికారులు వివరించారు.

## గడప గడపకూ మన ప్రభుత్వ

### ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్‌బాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి





రాజవొమ్మంగి, నవంబరు 23, ప్రభాతవార్త

ప్రజల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్ అన్నారు. గురువారం లోదొడ్డి గ్రామం నుండి పాకవెల్తి గ్రామం వరకూ రూ.1కోటి నిధులుతో నిర్మిస్తున్న బిటి రహదారి పనులను ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ప్రారంబించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అనంతబాబు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రహదారి సమస్యను తీర్చడం జరుగుతుందన్నారు. ప్రజలకు చేసే పనులకు మాత్రమే హామీలు ఇస్తామని ఎమ్మెల్సీ అన్నారు. లోదొడ్డిలో కల్తీకల్లు త్రాగి ఐదుగురు చనిపోయిన విషయం తెలిసిందే. వారి కుటుంబాల వారికి బూసరి బోదమ్మ, పోలిశెట్టి ఏసమ్మ, పొత్తూరి లోవ, కుడే గంగ, వేమా మంగమ్మలకు ఒకొక్కరికి రూ.3 లక్షలు సియంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు అందించారు. కిండంగి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని గిరిజనులు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు అర్జీని ఇవ్వడం జరిగింది. బట్టావారివీధి గ్రామంలో గిరిజనులు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు పూలమాలలు వేసి హారతులను ఇచ్చారు. బట్టావారివీధి గ్రామం కొండప్రాం తాన్ని చేరి ఉండటం వలన వర్షాకాలంలో కొండనీరు గ్రామాల్లోకి వచ్చి ఇబ్బందులు పడుతున్నామని, డ్రైయిన్ నిర్మించాలని గిరిజనులు అర్జీని ఇచ్చారు. వాతంగిలో రూ.63 లక్షలుతో నిర్మించిన గ్రామ సచివాలయ నూతన భవనం, రైతు బరోసా కేంద్రాలను ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ బాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ప్రారంబించారు. ప్రజలు సమక్షంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు, కేక్‌ను కట్ చేసి ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీకి, ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులకు అందించారు. అక్కడ నుండి వాతంగి గంగాలమ్మతల్లి ఆలయం వద్ద కార్యక్రమం జరిగింది. వాతంగి సర్పంచ్ బీమిరెడ్డి సుబ్బలక్ష్మి భర్త నాని ర్యాబిస్ వలన చనిపోవడం జరిగింది. సియం రిలీఫ్‌పండ్ నుండి రూ.2 లక్షలు చెక్కును సర్పంచ్‌కు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అందించారు. తదుపరి గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. గత నాలుగేళ్ళ పాలన అందించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఇంటింటా వివరించి సమస్యలను తెలుసుకున్నారు. ఎబికాలనీ, కొమరాపురం, వాతంగి, బట్టావారివీధి, లోదొడ్డి గ్రామాల్లో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు పూల మాలలను వేసి హారతులను ఇచ్చి ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు లోతా రామారావు, కొంగర మురళీకృష్ణ, కించు వెంకటలక్ష్మి, తొంటా ఆదిరాజు, మిరియాల సత్యవతి, మిరియాల గణిలక్ష్మి, వాతంగి ఉపసర్పంచ్ రాళ్ళగడ్డ అర్జున్, జుర్రా జాన్‌బాబు, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, ఆర్‌డబ్ల్యుయస్ ఏఇ సీతారాంనాయక్, మండల వ్యవసాయాధికారి రమేష్‌నాయుడు, ట్రైబుల్ వెల్ఫేర్ డిఇ గౌతమి, ఏఇ యాళ్ళ వీరభద్రరావు, విద్యుత్ ఏఇ చిన్నబాబు, హౌసింగ్ వర్క్ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసు, ఐసిడియస్ సిడిపిఓ యల్.దేవమణి, మండల విద్యాధికారి కె.తాతబ్బాయిదొర, బూసరి దేవుడు, రుంజా మరియ్యమ్మ, చేదులూరి అర్జు బాబు, మఠం నాగభూషణం, కోపూరి ఈశ్వరరావు, అంకం రవికుమార్, కనిగిరి వీరబాబు, కుడుముల రాజబాబు, మాడెం నాగేశ్వరరావు, శెట్టిపల్లి సత్తిబాబు, జుర్రా లక్ష్మయ్య,కతనపల్లి రాంబాబు, కొత్త రమేష్, పోసిన అప్పారావు, నాగులపల్లి కుశరాజు, కనిగిరి దుర్గాప్రసాద్, చింతలపూడి వెంకటరమణ, ముంగారి పొన్నాలు, యస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు పాల్గొన్నారు. రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీలాల్ ఆధ్వర్యంలో అడిషినల్ యస్.ఐ యం.యస్.ఎన్ రాజు పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.

## నేడు మూడు పంచాయతీల్లో బాబు ష్యూరిటీ .భవిష్యత్ గ్యారంటీ

### మండల అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు

రాజవొమ్మంగి, నవంబరు 23, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల చికిలింత, వంచంగి, మారేడుబాక పంచాయితీల్లో 24 తేదీ శుక్రవారం బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నియోజకవర్గ ఇన్‌చార్జి వంతల రాజేశ్వరి అధ్యక్షతన జరుగుతుందని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, టిడిపి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని టిడిపి ప్రధాన కార్యదర్శి ముపన్న కేశవ్ కోరుచున్నారు.

## వాలంటీర్లకున్న 'విలువ'కూడా తమకులేదా?

### సర్వసభ్యసమావేశంలో అ(ఉ)దరగొట్టిన చిట్టింపాడుసర్పంచ్ నూకాలమ్మ



కొయ్యూరు, నవంబర్23, ప్రభాతవార్త

గ్రామాల్లో గ్రామవాలంటీర్లకున్న విలువ కూడా తమకు లేదని, తమను ఎవరూ పట్టిం చుకున్న దాఖలాలు లేవని చిట్టిం పాడుసర్పంచ్ నేమానినూకాలమ్మ సంచ లనా త్మకమైన,ఆసక్తికరవ్యాఖ్యలు చేసారు. ఈ బుధవారం మండలపరిషత్ కార్యాయలంలో జరిగిన మండలపరిషత్ సర్వసభ్య సమావేశం లో ఈ సంఘటన చోటుచేసుకుంది. సమావేశం ప్రారంభమయ్యాక సభ్యులు తమ,తమ పంచాయితీల్లోని సమస్యలను చెబుతుండగా, చిట్టిం పాడు సర్పంచ్ నేమానినూకాలమ్మ లేచి మాట్లాడుతూ-గ్రామాల్లో నిర్మించుకున్న వ్యక్తిగత మరుగుదొడ్లకు ఇంతవరకు బిల్లులు మంజూరుచేయలేదని వాపోయారు. కాంట్రాక్టరు ద్వారా నిర్మితమైన మరుగుదొడ్లకు బిల్లులు మంజూరుచేసిన అధికారులు వ్యక్తిగతంగా ఎవరికివారు లబ్ధిదారులు నిర్మించు కున్న మరుగు దొడ్లకు బిల్లులు ఎందుకు మంజూరుచేయలేదని ప్రశ్నించారు. గ్రామాల్లో అంగనవాడి ద్వారా అందజే స్తున్న సేవలను కూడా సర్పంచులకు తెలియజేయడంలేదని, గ్రామాల్లో ఎవరికి ఏ సమస్యవచ్చినా డైరె క్టుగా వాలంటీర్లను సంప్రదిస్తున్నారు తప్పా తమ సర్పంచులను ఎవరూ పట్టించు కోవడం లేదని విచా రం, ఆగ్రహం కలగలిపి వ్యక్తంచేసారు. తమకు ఎలాగూ నిధులులేక, ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టలేక పోతున్నామనే భావన సర్పంచ్ నూకాలమ్మ వ్యక్తంచేస్తూ, ప్రజాసమస్యలు తీర్చలేని తాము బుద్ధిలేక సమావేశాలకు రావడంఅంటూ ఆగ్రహం వ్యక్తంచేసారు. సమస్యలు చెప్పడానికి తాము వస్తు న్నా, కొంతమంది అధికారులు మాత్రం గైర్హాజరవడం తమకు బాధను కలిగిస్తోందని సర్పం చ్ నూ కాలమ్మ ఆవేదన వ్యక్తంచేసారు. సర్పంచ్ నూకాలమ్మ ప్రశ్నలు సంధిస్తుండగా ఆసక్తిగా వినడమే సభికులవంతైంది.

## హైవేరోడ్డు కలపను తరలించిన ఫారెస్టు అధికారులు



కొయ్యూరు, నవంబర్23, ప్రభాతవార్త

ఎన్‌హెచ్516ఇ హైరోడ్డు నిర్మాణంతో మండలంలోని చింతాలమ్మఘాట్‌రోడ్డు వద్ద నరికివేస్తున్న భారీవృక్షాల కలపను ఫారెస్టుఅధికారులు కాకరపాడుదరి ఐటిడిఎకోలని వద్దగల తాత్కాలి కలపడి పోకు తరలిస్తున్నారు. గతకొంతకాలంగా సాగుతున్న హైరోడ్డు నిర్మాణపనుల వలన మండలంలోని చింతాలమ్మఘాట్‌రోడ్డులో భారీవృక్షాలను తొలగించక తప్పనిపరిస్తితి తెలిసిందే. అయితే తొలగించిన భారీవృక్షాల కలప పక్కదోవ పట్టకుండా ఫారెస్టుఅధికారులు నిఘా ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఇందులోభాగంగా గురువారం చింతాలమ్మఘాట్‌రోడ్డులో కలప తరలింపును ఫారెస్టుఅధికారులు సబ్‌డిఎఫ్ఓ ఎన్ఎస్‌బిరాజు, రేంజర్ కె.జగదీష్,సిబ్బంది కనిగిరి దుర్గాప్రసాద్ స్వయంగా తనిఖీచేసారు.

## 25న రాజవొమ్మంగిలో హిందూ సమ్మేళనం

### హిమాలయ ఉత్తరకాశీ సూర్యబాస్కరరేంద్ర సరస్వతీ స్వామీజీ



రాజవొమ్మంగి, నవంబరు 23, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో సమరసత ఫౌండేషన్ ఆద్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమం ఈనెల 25 తేదీ శనివారం జరుగుతుందని సమరసత డివిజన్ ధర్మప్రచారక్ చలుమర్తి విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమానికి హిమాలయ ఉత్తరకాశీ సూర్య బాస్కరరేంద్ర సరస్వతి స్వామీజీ వస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో భజనలు, కోలాటం, శోభాయాత్ర ఉంటుందని అన్నారు. మండలంలో అన్ని గ్రామాలు నుండి హిందూ బందువులు సాంప్రదాయ దుస్తులుతో రావాలని కోరుచున్నారు. దీక్షలను చేపట్టిన స్వాములు కూడా రావాలని ఆహ్వానిస్తున్నారు. మన మందరం కలిసి ఉందాం, కలుపుకుందాం, కలిసి మాట్లాడుకుందాం కలిసి నడుద్దాం ఇదే మన బలం, ఇదే మనధర్మం అని విశ్వనాద్‌రెడ్డి తెలియజేస్తున్నారు.

## నేడు వంచంగి మారేడుబాకల్లో ఫ్యామిలీ డాక్టరు

రాజవొమ్మంగి, నవంబరు 23, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వంచంగి, మారేడుబాక గ్రామాల్లో 24 తేదీ ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగుతుందని జెడ్డంగి పిహెచ్‌సి డా.యామిని ప్రియ తెలిపారు. వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డా.యామిని ప్రియ తెలియజేస్తున్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చోడవరం,నవంబర్23,ప్రభాతవార్త:

చోడవరం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల పలు గ్రామాల్లో శనివారం (25వతేదీన) విద్యుత్ సరఫ రాకు అంతరాయం ఏర్పడనున్నట్లు తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఈపిడిసిఎల్) నర్సీపట్నం ఈ.ఈ వి.డి.వి రామకృష్ణ తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న పలు చోట్ల లైన్లు మరమ్మత్తులు చేస్తున్నందున, ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు చోడవరం,పి.ఎస్.పేట, అంకుపాలెం,శ్రీరాంపట్నం, గౌరీపట్నం, గాంధీగ్రామం, నరస్రయ్యపేట, రేవళ్లు, లక్కవరం, దాము నాపల్లి, ఖండిపల్లి, మైచర్లపాలెం, లక్ష్మీపురం గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగు తుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు భార్య పద్మజ పై ఫోర్జరీ కేసు నమోదు

### -నకిలీ డాక్యుమెంట్స్‌తో స్థలాన్ని కాజేయాలని పన్నాగం - వైజాగ్ ప్రొఫైల్ ప్రతినిధిని మోసం చేసిన పద్మజ


### -ఐపిసి 420,464.468,471 కేసులు నమోదు చేసిన దువ్వాడ పోలీసులు

గాజువాక నవంబర్ 23,ప్రభాతవార్త

వైజాగ్ ప్రొఫైల్ సంస్థ ప్రతినిధి బండి సురేష్ కుమార్ స్థలాన్ని నకిలీ పత్రాలతో కాజేసేందుకు పన్నాగంతోపాటు, ఇవ్వకపోతే బెదిరింపులకు పాల్పడిన 86వ వార్డు కార్పోరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు భార్య లేళ్ళ పద్మజ పై గురువారం దువ్వాడ పోలీసులు ఫోర్జరీ కేసు నమోదు చేసారు. ఇందుకు సంబంధించి వివరాలు.........వడ్లపూడిగ్రామం గ్రీన్‌సిటీ విల్లా నెం.28లో నివాసం ఉంటున్న వైజాగ్ ప్రొఫైల్ ప్రతినిధి బండి సురేష్ కుమార్‌కు దువ్వాడ పోలీస్టేషన్ కు ఎదురుగా ప్రధాన రహదారికి దగ్గరలో కొంత స్థలం ఉంది. ఈ స్థలాన్ని కబ్జాకు పాల్పడి అనధికారికంగా గత కొంత కాలంగా అదే స్థలంలో ఫోర్జరీ సంతకాలతో నకిలీ పత్రాలను సృష్టించి ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకు నుంచి అనుమతులు పొందిన కార్పోరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు భార్య పద్మజ శ్రీ దుర్గాబార్ రెస్టారెంట్ అండ్ బార్‌ను నిర్వహిస్తున్నారు. అయితే ఈ విషయాన్ని తెలుసుకొన్న స్థల యజమాని బండి సురేష్‌కుమార్ స్థలాన్ని కాలీ చేయమని కోరగా తిరస్కరించడంతో దువ్వాడ పోలీసులతోపాటు, నగర కమీషనర్‌ను ఈ ఏడాది ఏప్రిల్ 13న, సెప్టెంబ్ 23న ఆశ్రయించారు. దీంతో పాటు ఎక్సైజ్ శాఖను ఆశ్రయించారు. స్థలాన్ని యాజమానికి అప్పజెప్పకుండా పద్మజ నకిలీ పత్రాలతో తనకు అద్దె రూపంలో లీజుకు ఇచ్చినట్లు కోర్టెక్కింది. స్థల యజమాని ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదు చేయగా ఎక్సైజ్‌శాఖ అధికారి వి.సుధీర్ తన సిబ్బందితో సెప్టెంబర్ 1తేదీన దార్యప్తు చేపట్టి పోర్జరీ సంతకంతో బార్‌కు లైసెన్స్ ను పొందినట్లు గుర్తించి, నిజాన్ని పై అధికారులకు తెలియజేసారు. నివేధిక ఆధారంగా విశాఖ ప్రోఅండ్ ఎక్సైజ్ కమీషనర్ డి.ఎస్.శ్రీకాంత్ రెడ్డి పద్మజ నిర్వహిస్తున్న శ్రీ దుర్గా రెస్టారెంట్ అండ్ బార్‌ను లైసెన్స్‌ను రద్దు చేసి బార్‌ను సీజ్ చేసారు. తిరిగి బార్ నిర్వాహనకు పద్మజ కోర్టునుంచి స్టేతీసుకురాగా అందులో సమర్పించిన పత్రాలు నకిలీవని తెలడంతో ఫిర్యాదు దారుడు న్యాయంకోసం దువ్వాడపోలీసులను ఆశ్రయించాడు. స్థల యాజమాని బండి సురేష్‌కుమార్ ఫిర్యాదు మేరకు ఐపిసి 420, 464,468,471 తదితర సెక్షన్‌లు వేసి కేసు నమోదు చేసామని, దర్యాప్తు చేపట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని దువ్వాడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. శ్రీనివాసరావు తెలిపారు.

## కొండరాజీవ్ క్షమాపణ చెప్పాలి

### జనసేన దక్షిణ ఇంఛార్జి శివ ప్రసాద్ రెడ్డి



విశాఖసిటీ,నవంబర్ 23, ప్రభాతవార్త

మత్స్యకారులకు జగనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఇస్తున్న సాయం పట్ల అనుచిత వ్యాఖ్యలను చేసిన వైసీపీ నాయకుడు కొండరాజీవ్ క్షమాపనలు చెప్పారని జనసేన పార్టీ విశాఖ దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్త పివి శివప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం డాబాగార్డెన్స్‌లో వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఆయన గురువారం మీడియా సమావేశం లో మాట్లాడారు. అగ్ని ప్రమాదం బాధితులకు ఆర్థిక సాయం ప్రకటించిన పవన్‌కళ్యాణ్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఫిషింగ్ హార్బర్‌లో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు బాధితులకు పవన్‌కళ్యాణ్ రూ 50 వేలు వంతున ఆర్థిక సాయం అందజేస్తారు అని తెలి పారు. బోటు యజమనులకు తీరని నష్టం కలిగిన నేపథ్యంలో వైసీపీ నేతల వ్యాఖ్యలు అన్యాయం అన్నారు. రాష్ట్రంలోని ఘటన జరిగినా జనసేన పార్టీ కి అంటగట్టడం వైసీపీ నేతలకు రివాజుగా వస్తుం ది అని ఆరోపించారు. యు ట్యూబర్ నాని పాత్ర వుందని దుష్ప్రచారం చేయడం అన్యాయం అన్నా రు. సజ్జల భార్గవ్ రెడ్డి, రామకృష్ణరెడ్డి తీరు మార్చు కోవాలి అని హెచ్చరించారు. జనసేన సాయాన్ని కొండరాజీవ్ ముష్టి అనడం అవివేకం అన్నారు. చిత్తశుద్ధి వుంటే వైసీపీ నేతలు స్వంత సొమ్ము ఇవ్వాలి అని హితవు పలికారు. కొండారాజీవ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 35వ వార్డు నేత బొగ్గుశ్రీను మాట్లాడుతూ రాజీవ్ కారుకూతలు ఎవరూ పట్టించుకోరు అని అన్నారు. పిల్లికి కూడా దానం చేయని కొండా కుటుంబ గురించి ప్రజలకు తెలుసు అన్నారు. ఈ సమావేశంలో జనసేన నేతలు గరికిన రవి, సతీష్, వానపల్లి నరేష్, మీర మహిళలు మంగ , తరుణ, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద ఘటనపై రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యుల విచారం



జగదాంబ, నవంబర్ 23, ప్రభాతవార్త

ఊహించని రీతిలో బుధవారం జరిగిన ముక్కుపచ్చలారని చిన్నారుల రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురైన వారికి విచారాన్ని వ్యక్తం చేస్తు ఆటోడ్రైవర్లు స్కూల్స్‌కు తీసుకువెళ్ళేటప్పుడు రోడు రూల్స్ పాటించి, అతి వేగంగా అతి తక్కువ వేగంతో నడపాలని ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రబార్ కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్‌కుమార్ సూచించారు. వాహనదారులు

## సంక్షేమమే తన ధ్యేయం .. అభివృద్ధి తన లక్ష్యం

### ఆంధ్రప్రదేశ్‌కు జగన్‌నే ఎందుకు కావాలంటే.. కార్యక్రమంలో ఎంవీవీ





ఆరిలోవ, నవంబర్ 23, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు ఎస్ఐజినగర్ 28వ సచివాలయం పరిధిలోగల శ్రీరామలింగేశ్వర కళ్యాణ మండపం దగ్గర మాజీ కార్పొరేటర్ , వార్డు ఇంచార్జు జగుపిల్ల అప్పలరాజు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎంవీవీ మాట్లాడుతూ మీ ఇంట్లో మంచి జరిగితేనే నన్ను గెలిపించమని ప్రజల్ని విజ్ఞప్తి చేసిన భారతదేశంలో ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని తెలియజేశారు. ప్రజల కష్టసుఖాల్లోని తోడుగా నిలబడే ఇలాంటి ముఖ్యమంత్రి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ అన్న ఎందుకు కావాలి అని వివరించారు. సంక్షేమమే తన ధ్యేయంగా .. అభివృద్ధి తన లక్ష్యంగా... పరిపాలిస్తున్న ఏకైకా ముఖ్యయంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. అనంతరం ఫారెస్టు రోడ్డు క్లియరెన్స్ మరియు సచివాలయ బిల్గింగు, తోటగరువు, శాంతినగర్ కొండవాలు ప్రాంతంలో రిటైనింగ్ వాల్స్ కోసం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చోక్కర శేఖర్, 28వ సచివాలయ కన్వీనర్లు భీజపు పైడిరాజు, చింతా శ్రీను, మడగల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అధారిటీ ఆఫ్ ఇండియాతో ఒప్పంద పత్రంపై ఆమోజాన్ సంతకం

విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

అంతర్గత జలమార్గాల ద్వారా కస్టమర్ ప్యాకేజీల రవాణా కు నాంది పలికేలా అమోజాన్ ఇండియా పోర్ట్‌లు, షిప్పింగ్ జలమార్గాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ని ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ ఆధారిటీ ఆఫ్ ఇండియా పై సంతకం చేశాయి. దీనితో భారతదేశంలో తన రవాణా విధానాన్ని బలోపేతం చేయడంలో తన దీర్ఘకాలిక నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ ఇన్‌ల్యాండ్ వాటర ట్రాన్స్‌పోర్టును ఉపయోగించిన దేశంలోనే మొట్టమొదటి ఇ-కామర్స్ కంపెనీగా అమెజాన్ ఇండియా అవతరించింది. ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అధారిటీ ఆఫ్ ఇండియా సహకారం అనేది అంతర్గత జలమార్గాలను సరసమైన స్థిరమైన రవాణా మార్గంగా ఎక్కువగా ఉపయోగించాలనే ప్రధాన మంత్రి దృష్టి కోణానికి అనుగుణంగా ఉంది ఐడబ్ల్యుఏఐ సంయుక్తంగా కంటెయినరైజ్డ్ కార్గో తరలింపును ప్రారంభించేందుకు జలమార్గాల వినియోగానికి నెట్‌వర్క్ ను రూపొందించేందుకు కలిసి పని చేస్తాయి. ఈకామార్స్ పరిశ్రమ కోసం పరస్పర ప్రయెజనకరమైన ప్రాజెక్టలను అన్వేషించుందుకు ప్రభుత్వ అధికారులతో కలిసి పనిచేయాలన్న అమెజాన్ ఇండియా నిబద్ధతకు ఇది బలం చేకూరుస్తుంది. ఇకామర్స కంపెనీలకు కొత్త అవకాశాలను తెరిచే పరివర్తనాత్మక ఆఫర్ ను అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉంది. లాజిస్టిక్స్ భవిష్యత్తును మార్చే మా గ్లోబల్ మిషనర్‌కు కట్టుబడి ఉన్నాము. ఆమెజాన్ ఇండియాలో ఆపరేషన్స్ విభాగం ఉపాధ్యక్షుడు అభినవ్ సింగ్పేర్కొన్నారు. అంతర్గాత జల రవాణాను వినియోగించుకోవడం ప్రారంభమైతే దేశంలోని రైలు గాలీ, నీరు ఉపరిత రవాణాతో సహా అన్ని రకాల రవాణా మార్గాలను ఉపయోగించుకోగలుగుతుంది వినియోగదారుల ప్యాకేజీలను వేగంగా తక్కువ ఖర్చుతో స్థిరమైన , మరింత విశ్వసనీయమైన డెలివరీని నిర్ధారిస్తూ అందించేందుకు అవకాశం కల్పించడం ద్వారా తన లక్షలాది మంద విక్రేతలకు విస్తృతంగా చేరువైంది.

## ఏపిలో పెద్ద ఎత్తున ఓట్లు తొలగించినందుకు జగన్ పై కేసులు పెట్టాలి

### ఓటు తీసేసినందుకు పరిహారంగా 5 లక్షలు ఇవ్వాలి -రాజ్యాంగం అర్టికల్ 326 కి తీవ్ర భంగం

### - జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు - తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాఖసిటీ,నవంబర్ 23, ప్రభాతవార్త

ఓటు హక్కు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లిం చాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. భారత రాజ్యాంగం కూడా ఓటు పరిరక్షణ ప్రాథమిక హక్కుగా ప్రస్తావిస్తుందన్నారు. ఇదే విషయమై వీజేఎష్ ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఓటమి పాలు అవుతాయని భయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనైతిక రాజకీయాలకు పాల్పడు తున్నారని అన్నారు. ఒక్క విశాఖ తూర్పు నియోజకవర్గం లోనే 40,000 ఓట్లు గల్లంతు అయ్యయని తెలిపారు. ఇదే పరిస్థితి రాష్ట్రవ్యాప్తంగా ఉందని ప్రజలందూ అప్రమత్తమే తమ ఓటు హక్కు ఉందో లేదో తనిఖీ చేసుకోవాలని సూచించారు. ఎవరికైనా ఓటు హక్కు లేకపోతే అధికారులు ఫారం సిక్స్ ద్వారా తిరిగి కొత్తగా ఓటును ఇస్తామని చెప్పుతున్నారని ఆయన తెలిపారు. కానీ ఆ విధంగా ఓటు హక్కు తీసుకోవద్దన్నారు. ఎప్పటి నుంచో ఉన్న మీ పాత ఓటు హక్కును కాదని తిరిగి కొత్తగా ఓటు హక్కు ఇవ్వడమేనని ప్రశ్నించారు. ఈ పరిస్థితులలో పాత ఓటు హక్కునైనా పురనరు ద్ధరించాలని లేదా డెత్ సర్టిఫికెట్ అయినా ఇవ్వాలని అధికారులకు డిమాండ్ చేయాలన్నారు. ఇదిలా ఉండగా ఏపిలో పెద్ద ఎత్తున ఓట్లు తొలగించినందుకు జగన్‌పై 124ఏ, 409 కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేసారున. ఈ క్రమంలో ఆయన తన పుట్టినరోజును జైలులో జరుపుకుంటారని వ్యాఖ్యానించారు. ప్రజల ఓట్లను తొలగించే అధికారం ఎవ్వరికీ లేదన్నారు.

## రైల్వేల ప్రైవేటీకరణ ఆపాలి

### రైల్వే స్టేషన్ ఎదుట సిఐటియు ధర్నా




విశాఖసిటీ,నవంబర్ 23, ప్రభాతవార్త

భారత రైల్వేల ప్రైవేటీకరణ తక్షణమే ఆపాలని సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విశాఖ రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వద్ద ధర్నా చేపట్టింది. ఈ ధర్నా నుద్దేశించి సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుఆర్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం భారతీయ రైల్వేని కారుచౌకగా అంబానీ , ఆధానీలాంటి కార్పొరేట్ శక్తులను కట్టబెట్టడాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రపంచంలోనే అత్యంత తక్కువ ధరకు ప్రయాణం కల్పించి గమ్యస్థానానికి చేర్చుతున్నది భారతీయ రైల్వే అని గుర్తుచేసారు. మోడీ గత 9 ఏళ్ళలో ఒక్క ప్రభుత్వరంగ సంస్థను కూడా ఏర్పాటు చేయకపోగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేసారు. 150 రైళ్ళను , రైల్వే ట్రాక్‌లు, రైల్వేస్టేషన్లు ఇప్పటికే మోడీ ప్రభుత్వం ఆధానీకి కట్టబెట్టడంతో అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. రైల్వే మూడు లక్షలకు పైచిలుకు ఖాళీ పోస్టులుంటే వాటిని భర్తీచేయకుండా నిరుద్యో యువతకు తీవ్ర మోసం చేస్తున్నారన్నారు. అత్యధిక విలువైన ఆస్తులు కలిగి ఉన్న రైల్వేస్థలాలు, కళ్యాణమండపాలు, పార్కులు, స్టేడియంలను సైతం కాజేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రపన్నిందన్నారు. రైల్వేలో ఇప్పటి వరకు తక్కువ ధరకు ప్రయాణమే కాకుండా ఉద్యోగాలు కల్పన, ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, మహిళా,వికలాంగుల కోటాలో ఉపాధి పొందుతున్న వారు రాయితీ పొందుతున్నవిద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి.జగన్, ఎం.సుబ్బారావు, నాయకులు వైరాజు, డి.కొండమ్మ, కె.పెంటారావు, ఒమి అప్పారావు, కె.సత్యన్నారాయణ,చంద్రమౌళి, యు.ఎస్ఎన్‌రాజు , కె.కుమారి ,ఎన్,ప్రకాశరావు,తదితరులు పాల్గొన్నారు.

## నేవీ ఆధ్వర్యంలో కంటి జబ్బులకు స్క్రీనింగ్ క్యాంప్

విశాఖసిటీ,నవంబర్ 23, ప్రభాతవార్త



నేవీ డే వేడుకల్లో భాగంగా శంకర్ ఫౌండేషన్ , ఐఎన్ ఎస్ ఏకశిలా ఆధ్వర్యంలో కంటి జబ్బులకు స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహిం చారు. సీఎమ్‌డీఈ సంజేయ్ ఆధానా, ఐఎన్ఎస్ ఏకశిలా కమాండింగ్ ఆఫీసర్ ప్రారం భించారు. ఈ శిబిరాన్నికి సుమారు 350మంది కి పైగా పాల్గొన్నారు. నేవీ డే వేడుకలల్లో బాగంగా ఇప్పటికే అనేక కార్యాక్రమాలు చేపట్టారు.

# శాస్త్రోక్తంగా శ్రీ అమ్మవారి రాట ముహూర్తం



విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లా భక్తుల ఇలవేల్పు ఆంధ్రుల ఆరాధ్యదైవం భక్తులకు సౌభాగ్యం ప్రదాయిని శ్రీ కనకమ హాలక్ష్మీ అమ్మవారి దేవస్ధానంలో జరుగు మార్గశిరమాసోత్స వముల సందర్భంగా ప్రతి సంవత్సరం కార్తీక శుద్ధ ఏకాదశిరోజున పందిర రాట వేసి మార్గశిరమాసోత్స వములకు శ్రీకారం చుట్టుట ఆనావా యితీగా వస్తున్నది ఈ సాంప్రదాయం ప్రకారం వేదమంత్రాల మధ్య మార్గశిరమాసోత్స వముల సంద ర్భంగా పందిరి రాట ఉత్స వం శాస్త్రోక్తంగా నిర్వహించుట జరిగింది. తదుపరి రాట కార్యక్రమంలో పాల్గొన్న స్ధానిక మహిళా భక్తులకు శ్రీ అమ్మవారి జాకెట్టు ముక్క తాంభూలం అమ్మవారి ప్రసాదం గాజులు పంపినీ చేయుట జరిగింది. నేటి నుంచి కనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిరమాసోత్స ములు అత్యంత వైభవంగా నిర్వహించుటకు విస్తృత ఏర్పాట్లు ప్రారంభించడమైనది ఈ రాట ముహూర్త కార్యక్రమంనకు విచ్చేసిన స్ధానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆలయ సాంప్రదాయం ప్రకారం శాస్త్రోక్తంగా నిర్వహించుట జరిగింది. అనంతరం అమ్మవారి దర్శనంచేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపకమిషనర్ కార్యనిర్వహణాధికారిణి కె శిరీష, ధర్మకర్తల మండలి ఛైర్‌పర్సన్ కె సింహాచలం దర్మకర్తలు బొడిలపాటి సత్యరూపవాణి, బి అనురాధ ఎస్ సతీష్, ఎన్ ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, ప్రత్యేక ఆహ్వానితులు జి ప్రకాష్ ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి కె తిరుమలేశ్వరరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ సిహెచ వి రమణ, సహాయ ఇంజనీరు కె ఎస్ ఎన్ మూర్తి, పర్యవేక్షకులు ఏ తిరుపతిరావు, ఎంవిరమణ, జివివిఎన ప్రసాద్ వేదపండితులు అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధంతోనే ప్రపంచ శాంతి

## -బౌద్ధ దమ్మచార్యులు నరసింహామూర్తి



విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

విశాఖ నగరంలో ఒక ఆదర్శ వివాహం జరిగింది. కులాంతర వివాహాలు ద్వారానే సమాజం లో కుల నిర్మూలన జరుగుతుంది అన్న బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగానే బయ్యే మల్లయ్య విజయలక్ష్మీ జ్యేష్ట కుమారుడు సిద్దార్ధకు సురభితో ఆదర్శ వివాహం జరిపించారు. సర్వోన్నత బుద్ధుడు ప్రభోధించిన బౌద్ధ మతం ద్వారానే ప్రపంచ శాంతి నెలకొంటుందని వివాహ కర్త బౌద్ధ దమ్మచార్యులు పి నరసింహామూర్తి ఎం. ఏ. బి ఈ డి (దుగ్గుదుర్రు కాకినాడ జిల్లా) అన్నారు. ఆయన ఉక్కు నగరం బౌద్ధ ధర్మంలో వివాహ మహోత్సవం ఆయన జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బౌద్ధ సంఘాలు చేసిన పోరాటాలు ద్వారా సాధించిన హక్కులు తెలుసుకుని అందరూ బౌద్ధం ఆచరించాలి అని కోరారు. భారత రాజ్యాంగ ఆచరించాలి అని కోరారు. సహాయ వివాహ కర్తగా భీమ గాన కళారత్న ఉపాసక గిడ్ల వీరప్రసాద్ వ్యవహరించారు. జై భీమ్ ఆర్కెస్ట్రా కళాకారులు ఎస్ ఫణి కుమార్ సునీల్ వీనుల విందైన సంగీతంతో పాటు ఆలపించారు. ఎస్సీ సమాజిక వర్గానికి చెందిన తాను తన కుమారు డ్ సిద్దార్ధకు కర్ణాటక రాష్ట్రం రాంచీ నగరానికి చెందిన సురభితో వివాహం జరిపించాము అన్నారు. ఈ వివాహ వేడుకల్లో ఏపీ అసెంబ్లీ ఎస్సీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ పాయికరావు పేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, పొడుగు వినయ్ కుమార్, ఆళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంగళవారం యూనిట్ సందడి



విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

మంగళవారం చిత్ర విజయోత్స వంలో భాగంగా విశాఖలోని ఓ హోటల్ ఆ చిత్ర యూనిట్ సభ్యులు గురువారం సందడి చేశారు. హీరోయిన్ ఆర్ ఎక్స్ 100 ఫేమ్ పాయల్ రాజ్‌పుత్ నటించిన మంగళవారం అనే సినిమా ఇటీవల విడుదలైంది ఈ చిత్రం విజయం సాధించినందుకు గాను యూనిట్ సభ్యులు విజయోత్సవ వేడుకలలో భాగంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈనేపథ్యంలో ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ మూవీగా ఈ సినిమా తెరకెక్కిందని తెలిపారు. సినిమాలో శైలజ పాత్ర పోషించేందుకు తొలుత సంకోచించినా తరువాత సాహసోపేతంగా చేశానని పేర్కొన్నారు. ఈ చిత్రాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చిత్ర దర్శకుడు అజయ్ భూపతి మాట్లాడుతూ ఆర్ఎక్స్ 100 సినిమా తరువాత మరలా ఈ చిత్రం ఘన విజయం సాధించిందని పేర్కొన్నారు. చిత్రం లో ప్రతి సన్నివేశం ప్రెక్షకులను ఆకట్టుకుందని తెలిపారు. ఆఖరి 40నిమిషాలు ఎంతో ఉత్కంఠగా ఉంటుందన్నారు. ఈ చిత్రం విజయవంతం కావడానికి హీరోయిన్ పాయల్ ప్రధాన కారణం కాగా చిత్ర కథనం కూడా కీలకపాత్ర పోషించిందని వివరించారు. మంగళవారం చిత్రం పార్ట్ 2 కూడా త్వరలో షూటింగ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. చిత్ర నటుడు శ్రీతేజ మాట్లాడుతూ సినిమాలో ప్రతి సన్నివేశం ప్రేక్షకులకు ఆకట్టుకున్నాయిని అందుకే ప్రతి ఒక్కరు చాలా ఎంజాయ్ చేస్తూ మూవీ సక్సెస్ చేశారన్నారు. ఈ సమావేశంలో చిత్రం హీరో శరవన్ రెడ్డి నటుడు శ్రీతేజ, హాస్యనటుడు లక్ష్మణ్ నిర్మాత సురేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ప్లాంట్ ఏర్పాటు కోసం కర్ణాటక ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం

విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

మేక్ ఇన్ ఇండియా నిబద్ధతకు కట్టుబడి అందరికీ మాస్ హ్యాపీ నెస్ తీసుకురావాలనే లక్ష్యం తో టయోటా కిర్లోస్కర్ మోటర్ కర్ణాటక ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది తాజా పెట్టుబడుల ద్వారా దేశంలో ప్రస్తుత కార్యకలాపాలను మరింతగా విస్తరించనుంది. దాదాపు రూ. 3,300 కోట్ల పెట్టుబడులు ఎంఓయు లో భాగంగా పెట్టనున్నారు. ఈకొత్త ప్లాంట్ ఏర్పాటు తో తమ సామర్థ్యాన్ని పెంచుకోవటం తో పాటుగా అందరికీ మొబిలిటీ ని సృష్టించడానికి కొత్త సాంకేతికతలను పరిచయం చేయడంతో స్థానిక ఉత్పాదక పర్యావరణ వ్యవస్థకు గణనీయమైన ప్రోత్ఆమం లభిస్తుంది. ఇది భారతదేశంలోని కంపెనీ మూడవ ప్లాంట్ ఇది కార్నాటకలోని బెంగుళూరు సమీపంలోన ఇబిదాడిలో ఉంది. ఈకార్యక్రమంలో టయోటా కిర్లోస్కర్ మోటర్ ఇతర టాప్ ఎగ్జిక్యూటివ్‌లు పాల్గొన్నారు.

# పథకాల పేరుతో జగన్‌రెడ్డి మడమతిప్పారు.



విశాఖసిటీ,నవంబర్ 23, ప్రభాతవార్త

పెదలను వైఎస్ఆర్ కళ్యాణమస్తు , వైఎస్ఆర్ షాదీ తోఫా పేరుతో ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి వంచించారని తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ అన్నారు. వివాహం చేసుకున్న అర్హులకు గురువారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ బటన్ నొక్కి నిధులు విడుదల చేయడం పై నజీర్ స్పందిస్తూ కేవలం 10,511 జంటలకు మాత్రమే నిధులు విడుదల చేయడం ఎంతమాత్రం సరికాద న్నారు. పాదాయాత్రలో ఇచ్చి హామి తుంగలోకి తొక్కి పేదలను మోసగించిన జగన్ మరోసారి మాట తప్పారని, మడమ తిప్పారని ఎద్దేవా చేసారు. తెలుగుదేశం ప్రభుత్వం లో ఎటువంటి విద్యా ర్హతగా లేకున్నా పేదలందరికీ పెళ్లికానుక అందజేసిన సంగతి గుర్తు చేశారు. వివిధ నిబంధనలు పెట్టి కేవలం 10,511 జంటలకు మాత్రమే నిధులు విడుదల చేసి అనేక పేదకుటుంబాలకు మొండి చెయ్యి చూపించారని నజీర్ విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలుచేయకుండా మాటతప్పి మడమతిప్పిన జగన్ వంటి మోసగాడిని రాబోయే ఎన్నికలల్లో ప్రజలు తిరస్కరిచడానికి సిద్ధంగా ఉన్నారని నజీర్ తెలిపారు.

# జగన్‌పాలనలో ఎక్కువ మంది నష్టపోయింది విద్యార్థులే



విశాఖసిటీ,నవంబర్ 23, ప్రభాతవార్త

జగన్‌పాలనలో ఎక్కువ నష్టపోయింది విద్యా ర్థులే అని రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ప్రణవ్‌గోపాల్ అన్నారు. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి మేలుకో భవిష్యత్ కాపాడుకో కార్య క్రమం ద్వారా విద్య సంస్థలు వద్ద వివిధ అవగా హన కార్యక్రమం చేపడతాం అని అన్నారు. డిసెంబర్ 7 వ తేదీన సీఎం జగన్ విద్యా ర్థులకు చేసిన మోసం పై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లు లో ఫిర్యాదు చేస్తాం అని జగన్ పాలన లో అధిక శాతం నష్టపోయింది విద్యార్థులే అని విద్యవ్య వస్థ లో ప్రయోగాలు చేసి వ్యవస్థను భ్రష్టుపట్టించారని ఆయన దుయ్యబట్టారు. జగన్ విద్యార్థు పాలిట మేనమామ కాదు అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యార్థుల తల్లులను మోసం చేసిన ఘనుడు జగన్ అని అన్నారు. జైట్యాస్ పేరు తో జగన్ కోట్లలో అవినీతి పాల్పడ్డారు. విద్యా లో నీతిఅయోగ్ ర్యాం కింగ్స్ లో గతం లో మన రాష్ట్రం 3 వ స్థానంలో ఉంటే వైసీపీ హయంలో 19 వ స్థానం కి పడిపోయింది అని చెప్పారు. వైసీపీ పాలన లో 120 విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు అని అన్నారు. జగన్‌కు దోచుకువడం దాచుకోవడం తప్ప మరొకటి లేదని తెలిపారు. జగన్ స్కీములు పెట్టి స్కాములు చేస్తున్నారు అని సమావేశంలో జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు రత్నకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ వుండని ప్రాంతాలు

గోపాలపట్నం, నవంబరు 23, ప్రభాతవార్తః

సింహాచలం 132కెవి/33కెవి సబ్‌స్టేషన్‌లో నిర్వహణాపనులు చేపడుతున్న నేపథ్యంలో శు క్రవారం వివిద ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఆపరేషన్ జోన్ 3 ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు గోపాలపట్నం, బుచ్చిరాజుపాలెం, ఇందిరానగర్, లక్ష్మీనగర్, బాజీజంక్షన్, శ్రీరాంనగర్, రైల్వేస్టేషన్ రోడ్డు, ఎన్ఎడి, ఎపిఎస్ఇబి కాలనీ, కొత్తపాలెం, చంద్రనగర్, ఎల్లపువానిపాలెం తదితర ప్రాంతాలలో విద్యుత్ నిలిచిపోనుందని, వినియోగదారులు గమనించి విద్యుత్‌శాఖాధికారులకు సహకరించాలని కోరారు.

# మాట తప్పని నాయకుడు ఆడారి ఆనంద్‌కుమార్

## -అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆనంద్‌కుమార్ సోదరి పిల్లా రమాకుమారి





విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆదేశాల మేరకు గురువారం 59వ వార్డు లో కార్పొరేటర్ పుర్రె పూర్ణ సురేష్ వార్డు అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో గణపతి నగర్ లో రోడ్డు కాలువల నిర్మాణానికి 16.25లక్షలతో ....ములగాడ కాలనీలో రోడ్లు కాలువల నిర్మాణానికి 17.80లక్షలతో ,ములగాడ హౌసింగ్ కాలనీ ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీలో తారు రోడ్డు నిర్మాణానికి 16.25లక్షలతో యలమంచిలి మున్సిపల్ ఛైర్మన్ వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ సోదరి పిల్లా రమాకుమారి ముఖ్య అతిధిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చెప్పిన మాటను తప్పకుండా ఆచరించి పనులు చేసి చూపే నాయకుడు మీ ఆడారి ఆనంద్‌కుమార్ అని ఆమె అన్నారు. ఒక అవకాశం ఇచ్చి ఆడారి ఆనంద్‌కుమార్ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే మీ భవిష్యత్తు మారుతుందని ఆమె హామీ ఇచ్చారు. పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ రాకముందు వచ్చిన తర్వాత నియోజకవర్గం లో వచ్చిన మార్పును మీరే గమనించాలని ప్రజలకు సూచించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తో నేరుగా మాట్లాడి పనులు చేయించుకోగలిగే సత్తా ఉన్న నాయకుడు మీ ఆడారి ఆనంద్‌కుమార్ ని అమె అభిప్రా యపడ్డారు. ఈకార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, వైయస్సార్ టి యు సి అధ్యక్షులు సోమాదుల సురేష్, 63వ వార్డు ఇంచార్జి పిలక రామ్మోహన్‌రెడ్డి సచివాలయ కన్వీనర్లు కుంచరావు భూపతి అప్పలరాజు, పోతురాజు సీనియర్ నాయకులు పెంటారావు గాలి సన్యాసిరావు నర్సింగ్ యాదవ్ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గృహ సారథులు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర మంత్రులు దోపిడీ దొంగలు

## -టీడీపీ నాయకులు బుద్ధ నాగజగదీష్



అగనంపూడి, నవంబర్ 23, ప్రభాతవార్త

సామాజిక బస్సు యాత్ర జనాలు లేక శిబిరాలు అన్ని విలవిల పోతున్నాయని దీన్ని చూసి ఉత్తరాంధ్ర మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సిదరి అప్పల రాజు, చెల్లిబోయిన వేణుగోపాల్, గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి స్పీకర్ తమ్మినేని సీతారాం ఉత్తరాంధ్రా సామంత రాజు వై. వి. సబ్బారెడ్డి మతి భ్రమించి జగన్‌పై ఉన్న పిచ్చి పరాకాష్టకు చేరడంతో వీరు ఏం మాట్లాడుతున్నారో తెలియని గందరగోళంలో ఉన్నారని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ మంత్రులపై విరుచుకుపడ్డారు. ఉత్తరాంధ్ర మాజీ సామంత రాజు విజయసాయిరెడ్డి ప్రస్తుత సామంత రాజు వై వి సుబ్బారెడ్డి ఉత్తరాంధ్ర మంత్రలంతా ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఉత్తరాంధ్ర మంత్రులంతా ఏమీ చేయకుండానే పేదల భూములు ప్రభుత్వం భూములను ప్రకృతి వనరులు ఇసుక మట్టి గ్రావెల్ గనులు బినామీ పేర్లతో ఆలీబాబా 40 దొంగలు మాదిరిగా దోపిడీ ముఠాగా తయారయ్యా బిల్డ్ ఏపీ పేరుతో ఉత్తరాంధ్రను దోచుకున్నారని మండిపడ్డారు. 2019కి ముందు ఎన్నికల్లో జగన్ అనే వ్యక్తి అబద్ధాలతో అన్ని వార్గల ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చి వారందరికి మొండి చేయి చూపించి అతని నిజస్వరూపాన్ని బయటపడిందని ఇక జగన్‌రెడ్డిని నమ్మే పరిస్థితి లేదు కాబట్టే సభలకు జనాలు తరలించిన వారి సభల్లో ఇమడలేక తిరిగి వెళ్ళిపోతున్న ప్రజలను పోలీసులతో నిర్బదించిన బలవంతంగా తోసుకొని మరీ వెళ్ళిపోతున్నారని జగన్‌రెడ్డి పాలనపై ప్రజలు విసుగెత్తి పోయి బై బై జగన్ అని వెళ్ళిపోతున్నారని వ్యాఖ్యనించారు. ప్రతి సంవత్సరం జనవరిలో నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని చెప్పిన పెద్దమనిషి నేటికీ ప్రకటించలేదని , గత సంవత్సరం డిసెంబర్లో 10416 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చిన ఒక్క ఉద్యోగ నియమకం చేపట్టలేదని ఇది జగన్ రెడ్డి అసమర్థతకు నిదర్శనమని అన్నారు. ఇటువంటి వ్యక్తి ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా చెప్పడం కంటే చంచలగూడ జైల్లో ఉండటమే మంచిదని ఎద్దేవా చేశారు. ఉత్తరారధ్ర రైతాంగం కరువుతో ఆలమటిస్తుంటే ఒక్క జిల్లాను మంత్రులు సందర్శించిన దాఖలు లేవని పంట నష్టం విషయం కూడా అధికారులను అడిగితెలుసుకోలేదని ఎన్నికల సమీపిస్తున్న వేళ ఇదే ఆఖరి ఎన్నికలని దోచుకోవడం దాచుకోవడానికి సమయం కేటాయిస్తున్నారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒకటి కూడా నెవవేర్చుకుంటా నవరత్నాలు నవ మోసాలుగా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఒక రత్నం కూడా వెలగలేదని అసలు మంత్రులకు వారు శాఖలపైనే అవగాహన లేదని వారికి నిధులు మంజూరు చేసే అధికారం కూడా లేదని జగన్‌రెడ్డి ఆదేశాలతో ప్రతిపక్షాలపై విమర్శలకే తప్ప వీరు ఎందుకు పనికిరారు అని అన్నారు. గత సంవత్సరం గోబుల్ ఇన్వెస్ట్మెంట్ పెట్టి ప్రజాధనాన్ని 238కోట్లు ఖర్చు పెట్టిన ఒక్క పరిశ్రమలు కూడా మంత్రుల వాటాల భరించలేక పారిశ్రామికవేత్తలు అందరూ కూడా తెలంగాణ కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలకు తరలిపోయిన ఈ మంత్రుల్లో చలనం లేదని ఇటువంటివారు ఈరాష్ట్రానికి పట్టిన శని అని వచ్చే ఎన్ని కల్లో వీరందరూ కూడా ఇంట్లోనే కూర్చోవలసి ఉంటుందని నాగ జగదీష్ జోష్యం చెప్పారు. ఈ సమావే శంలో జిల్లా అధికార ప్రతినిధి కరిమిశెట్టి నర్సింగరావు జిల్లా పార్లమెంట్ కార్యదర్శి బోడి వెంకట్రావు పాల్గొన్నారు.

# ఎండోస్కోపిక్ సర్జరీపై జిమ్సర్‌లో శిక్షణ



విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) వైద్య కళాశాల లోని స్కిల్ ల్యాబ్ ఆధ్వర్యం లో ఎండోట్రైనర్ పేరిట ఎండోస్కోపిక్ శస్త్రచికిత్స విధానాలపై గురు వారం నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు జిమ్సర్ ప్రోవైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ బి గీతాంజలి ముఖ్య అతిధిగా హాజరై దిశానిర్దేశం చేశారు. వైద్యరంగంలో వస్తున్న సాంకేతిక మార్పులపై అవగాహన పెరగడానికి ఈ తరహా శిక్షణ ఉపయోగపడగలదన్నారు. జిమ్సర్ డీన్ డాక్టర్ ఎస్ పి రావు వైద్య కళాశాలలోని నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. వివిధ వైద్య కళాశాలల నుంచి జూనియర్ రెసిడెంట్ వైద్యులు శాస్త్ర చికిత్సను బోధించే వైద్య నిపుణులు పాల్గొన్నారు.

# గీతం విద్యార్థుల వినూత్న ఆవిష్కరణల ప్రదర్శన



విశాఖపట్నం, నవంబర 23, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ లోని ఇంజనీర్ విద్యార్థుల నూతన ఆవిష్కరణలను మేకర్స్ స్పేస్ పేరిట గురువారం ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. గీతం వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ కోచ్ బి రాజ్‌కుమార్ మార్గదర్శకంలో వివిధ ఇంజనీరింగ విభాగాల విద్యార్థులు తమ ఆలోచనలకు ఆవిష్కరణల రూపం ఇచ్చారు. స్మార్ట్ హెల్మెట్ రోబోఐ వంటి సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సెక్యూరిటీ సిస్టమ్ వంటివి ప్రదర్శనగా ఉంచారు గీతం ప్రొవైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్లు ప్రొఫెసర్ సి విజయశేఖర్, ప్రొఫెసర్ రామశాస్త్రీ డైరెక్టర్ ప్రొఫెసర్ నాగేంద్రప్రసాద్ తదితరులు హాజరై విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా గీతం ప్రొవైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై గౌతమ్‌రావు మాట్లాడుతూ విద్యార్థులలో స్టార్టప్ ఆలోచనలను ప్రోత్సహిం చడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ (విడిసి) ద్వారా పలు కార్యక్రమా లను నిర్వహిస్తోందని తెలిపారు. విద్యార్థులు స్టార్టప్ ఏర్పాటుపై దృష్టి సారించాలని ప్రభుత్వంతో పాటు పలు పారిశ్రామిక సంస్థలు అందిస్తున్న ప్రోత్సాహాలను ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పలువురు ఇంజనీరింగ్ విభాగం అధిపతులు పాల్గొన్నారు.

# కృష్ణ కాలేజీలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం



విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

డాక్టర్ వివిఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో అధ్యాపకుల వృత్తిపరమైన అభివృద్ధిని పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన 6రోజుల ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రాం విజయానికి మెట్టు ఆంగ్ల భాష పై పట్టు సాధించడం వృత్తి స్థలం నుంచి ప్రపంచ వేదిక వరకూ అనే అంశంపై విజయవంతం పూర్తి చేసినందుకు గుర్తుగా వీడ్కోలు సభ వైభవంగా ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయబాబు మాట్లాడుతూ అధ్యాపకులు భోదనా రంగంలో ప్రస్తుత పరిణామాల పోకడలను తెలుసుకునేలా చేయడంలో ఇటువంటి కార్యక్రమాల కీలక పాత్రను నొక్కి చెప్పారు కార్యక్రమాన్ని ఎంతో సమర్థవంతంగా నడిపించినందకు ఆంగ్ల అధ్యాపకులను అభినందించడమే కాకుండా భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాల కోసం వినూత్న ఆలోచనలను రూపొందిచడాన్ని కొనసాగించమని వారిని ప్రోత్స హించారు. సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. బి సీతాలక్ష్మి మాట్లాడుతూ భవిష్యత్తులో కళాశాల ఎం ప్లస్ ప్లస్ గ్రేడ్ ను తప్పక సాధిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మరో విశిష్ట అతిథి ఎస్ కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా సిహెచ కేశవరావు, డా॥ ఐ విజయబాబు మార్గనిర్దేశ నంలో కళాశాల విజయపథంలో సంపన్నమైన దూసుకుపోతోందని ఆయన క్రియాశీలక నాయకత్వాన్ని దూరదృష్టితో కూడిన నైపుణ్యాలను అభినందించారు. వృత్తిపరమైన అభివృద్ధి పట్ల వారి నిబద్ధతను గుర్తిస్తూ ఆంకితభావంతో పనిచేసిన అధ్యాపకులు ఆర్టిసిపేషన్ సర్టిఫికేట్ లను జారీ చేయడం తో వేడుక ముగిసింది ఈ వేడుక అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం విజయాన్ని ప్రతిబింబించే క్షణం మాత్రమే కాకుండా డాక్టర్ వివిఎస కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అకడమిక్ ఎక్సలెన్స్‌లో భవిష్యత్తు ప్రయత్నాలకు ప్రేరణగా కూడా ఉపయోగపడింది అని పాల్గొన్న అధ్యాపకులు అభిప్రాయపడ్డారు.

# రైతులకు ఆర్ధికంగా బలోపేతం చేయడమే విశాఖ డెయిరీ లక్ష్యం





విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

గురువారం విశాఖ డైరీ సబ్బవరం యూనిట్ పరిధిలో ల గుల్లేపల్లి బల్క్ కూలింగ సెంటర్ పరిధిలోని బోధి వలస గ్రామంలోని పాల ఉత్పత్తిదారులు ఆర్ధికాభివృద్ధి చెందుట కొరకు పాల ఉత్పత్తి పెరుగుటకు కేవలం ఆడదూడలు మాత్రమే పుట్టుటకు విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ ఆదేశాలు మేరకు సక్సెస్ సెమెన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార యక్రమంలో విశాఖ డైరీ మాజీ చైర్మన్ స్వర్గీయ ఆడారి తులసిరావు కుమార్తె విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ సోదరి ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ విశాఖ డైరీ బోర్డు డైరెక్టర్ పిల్లా రమాకుమారి ముఖ్య అతిధిగా పాల్గొని ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులను ఆర్ధికంగా బలోపేతం చేయడమే విశాఖ డెయిరి లక్ష్యం అని అన్నారు. రైతుల నష్టపోకూడదని మన స్వర్గీయ చైర్మన్ ఆడారి తులసిరావు ఈ సెమెన్ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఆడారి తులసిరావు మిమ్మల్ని ఏ విధంగా చూసేకున్నారో అదేవిధంగా చైర్మన్ ఆనంద్‌కుమార్ కూడా చూసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సెక్సెస్ సెమెన్ ఆవులకు వేయడం వలన 35నుంచి 40లీటర్లు వరకు ఆవులు పాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈసెమెన్ వినియోగించడం వలన 10 ఆవులుకు 9ఆడ పెయ్యలే పుడతాయని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ సెమెన్ వినియోగించడం వలన సంతతి పెరిగి మంచి బ్రీడ్ కలిగిన ఆవులు ఇకపై మన దగ్గరే ఉంటాయని అన్నారు. రైతుల సౌకరా ర్యర్థం వైద్యులను పెట్టి నిరంతరం పర్యవేక్షించడంతోపాటు ఈ సెమెన్ ద్వారా పుట్టిన దూడల పెంపకడం విషయంలో రైతులకు కూడా ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సాధారణంగా 10నుంచి 15కేజీలుతో పుట్టే దూడలు ఈ సెమెన్ వినియోగించడం వలన 20నుంచి 30కేజీల వరకు పుడుతుందని ఆమె తెలియజేశారు. ఈపద్ధతిని అందరూ అందిపుచ్చుకొని ఆర్థికంగా బలోపేతం అవ్వాలన్నదే మా ఉద్దేశం అని తెలియజేశారు. ఆవులకు దూడలకు కావలసిన పీడింగ్ మందులను విశాఖ డైరీ ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. విశాఖ డైరీ ద్వారా గతంలో కేవలం పాలు మాత్రమే సరఫరా చేసే వారమని ఇప్పుడు ఎన్నో రకాల ఆహార ఉత్పత్తులను కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అన్నారు తద్వారా వచ్చిన లాభాన్ని రైతులకు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. విశాఖ డైరీ సిబ్బంది మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటారని ఏ ఇబ్బంది వచ్చినా తెలియజేయవచ్చని తెలిపారు. ఈసందర్భంగా కార్యక్రమానికి వచ్చిన రైతులకు ఆమె మినలర్ మిక్సర్ ను అందజేశారు. ఈకార్యక్రమంలో విశాఖ డైరీ బోర్డు డైరెక్టర్ సరగడం శంకర్, ట్రైనింగ్ సెంటర్ జనరల్ మేనేజర్ ప్రసాద్, ఫీల్డ్ జనరల్ మేనేజర్ పాండ్య రాజన్, పాల ఉత్పత్తిదారులు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 25నుంచి విశాలాంధ్ర పుస్తక మహోత్సవం

## -ప్రదర్శనలో 40వేల పుస్తకాలు, 10శాతం రాయితీ



విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

అభ్యుదయ, ప్రగతిశీల, విజ్ఞానదాయకమైన సాహిత్యాన్నీ సామాన్య ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ఈనెల 25నుంచి విశాలాంధ్ర బుక్ హౌస్ ఆధ్వర్యంలో విశాఖ 22న పుస్తక మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టర్నర్ చౌల్ట్రీలో ఈకార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున , మేయర్ గొలగాని హరివెంకటకుమారి, డీఈవో ఎల్ చంద్రకళ, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి ప్రారంభిస్తారని గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు ఈనేపథ్యంలో బుక్క్ హౌస్ మేనేజర్ సీపీ రాజు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు, అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు వెల్లడించారు. ఈప్రదర్శన డిసెంబర్ 15వరకు కొనసాగుతుందని ప్రజల్లో పుస్తక పఠనం పట్ల మక్కువ పెంచేలా విశాలాంధ్ర సంస్థ కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు. సుమారు 40వేల రకాలు పుస్తకాలు అందుబాటుల్లో ఉంటాయని అన్ని పుస్తకాలపైనా 10శాతం రాయితీ ఉంటుందన్నారు. ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నేటి నుండి అయ్యప్ప మహాసంగమం ప్రారంభం

## -శబరిమలను తలపించేరీతిలో మండపాలు ఏర్పాటు



జగదాంబ, నవంబర్ 23, ప్రభాతవార్త

శ్రీపూర్ణ పుష్కల అయ్యప్ప సేవా ట్రస్టు, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచారసభ పర్యవేక్షణలో నేటినుండి ఎయు గ్రౌండ్‌లో అయ్యప్ప మహాసంగమం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి సంబం ధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. 24వ తేదీన స్థల శుద్ధి,గోపూజ కార్యక్రమం, 25న ఉదయం 5.30 గంటలకు గణపతి హోమంతో ప్రత్యేక పూజలు ప్రారంభం అవుతాయి. సాయంత్రం 6 గంటలకు విలక్ పూజా మహోత్సవం, 26తెల్లవారుజాము వరకు రళ నుంచి వచ్చిన మేల్‌శాంతిలు, తంత్రిలు మళయాళంలో ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. 26తెల్లవారుజామున గణపతి హోమంతో పూజలు ప్రారంభమవుతాయి. శబరిమలను తలపించే రీతిలో మండపాలు ఏర్పాటు చేసారు.

# భగవాన్ శ్రీసత్యసాయిబాబా 98వ జయంతి



జగదాంబ, నవంబర్ 23, ప్రభాతవార్త

భగవాన్ శ్రీసత్యసాయిబాబా 98వ జయంతి వేడుకలు కెవి శర్మ ఆధ్వర్యంలో వన్‌టౌన్‌లో గల శ్రీస్వామి వివేకానందసంస్థలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వివేకానంద సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్‌జహీర్ అహ్మద్ పాల్గొని సత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్, బృందం సభ్యులు మాట్లాడుతూ సాయిబాబా పుట్టపర్తిలో జన్మించి, 14 సంవత్సరాలవయసులోనే భక్తిమార ఓట , సేవామార్గంలో పుట్టపర్తిగ్రామ ప్రజలకు తాగునీటి సమస్యనుతీర్చి గుండెసంబంధిత రోగులకు ఆసుపత్రులను కట్టించి మెరుగైన వైద్యాన్ని అందించారన్నారు. ఈ కార్యక్రమంలో బెయిడ్, నందూరిరామకృష్ణ, ఎన్.ఎల్.రాథోడ్, వి. నారాయణ, డిఎస్ వర్మ, రాజ్‌కుమార్, రాఘవేం ద్రమిశ్రా, కపిల్ అగర్వాల్, రవిశంకర్, సుమిత్, చక్రబొర్తి, కె.వి. శర్మ తదితరులు పాల్గొన్నారు.


ఇండియన్ బ్యాంక్ — विशाखपट्टनम / విశాఖపట్నం శాఖ
30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్.0891-2568910

**స్వాధీనత ప్రకటన**

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు & తనఖాదారులు : 1. శ్రీ జక్కుల అఖండరావు,** తండ్రి : సుబ్రహ్మణ్యం, జిఎఫ్-1, క్రింది అంతస్తు, ప్లాట్ నెం.63, డాక్టర్స్ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. **2. శ్రీమతి జక్కుల అనురాధ,** భర్త : జక్కుల అఖండరావు, జిఎఫ్-1, క్రింది అంతస్తు, ప్లాట్ నెం.63, డాక్టర్స్ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.1,17,71,092/-** (అక్షరాల ఒక కోటి పదిహేడు లక్షల డెబ్బై ఒక్క వేల తొంబై రెండు రూపాయలు మాత్రమే) మరియు అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీ మరియు డిమాండ్ నోటీసు తేదీ నుండి ఈ తేదీ వరకు ఛార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.15-09-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.22-11-2023న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.21.11.2023 నాటికి రూ.1,20,90,784/-** (అక్షరాల ఒక కోటి ఇరవై లక్షల తొంభై వేల ఏడు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీ లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**తనఖా ఆస్తుల - షెడ్యూలు**

విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలో [illegible] నెం.2/[illegible] ప్లాట్ నెం.63 [illegible] చ.మీ. [illegible] మొదటి [illegible] నందు [illegible] ప్లాట్ [illegible] నెం.5[illegible] మీ॥లు [illegible] మొదటి అంతస్తు [illegible] ఓపెన్ స్పేస్ [illegible]

డిపాజిట్ టైటిల్ డీడ్స్ యొక్క మెమొరాండం ప్రకారం ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం బ్రాంచ్ తరఫున విశాఖపట్నం [illegible] ద్వారా తేది.16.11.2019న రిజిస్టర్ కాబడిన దాఖలా నెం.8390/2019.

తేది : 22-11-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ

## ప్రభుత్వం చేస్తున్న మంచిని గుర్తించండి

### ఆర్ఓఎఫ్ ఆర్,డి పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు,నవంబర్23,ప్రభాతవార్త

గిరిజన రైతులకు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచిని గుర్తించాలని 2024లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు మండలంలో ఆర్ఓఎఫ్ ఆర్, వ్యవసాయ భూమి మంజూరు పత్రం (డి పట్టా)లను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 54 మంది గిరిజన రైతులకు 30 ఎకరాల భూమిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇదివరకు రైతు భరోసా కావాలంటే మన జిరాయితీ పట్టా ఉంటేనే ఇచ్చే వారని కానీ నేడు ఆర్వో ఎఫ్ఆర్ పట్టాలకు, డి పట్టాలకు కూడా జగనన్న ప్రభుత్వంలో రైతు భరోసా ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అన్నదాతలు బాగుండాలని, పేద రైతులు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలన్న ఉద్దేశంతోనే ఆర్వో ఎఫ్ఆర్ పట్టాలు, డీపట్టాల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఎంతో కాలంగా తాము సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇప్పించాలని అనేక ప్రభుత్వాలను వేడుకున్నా పట్టించుకోని పరిస్థితుల నుంచి ఈరోజు గిరిజన రైతులు తమ పోరాట స్ఫూర్తిని జగన్మోహన్ రెడ్డి నిజం చేస్తూ వారు అడగకుండానే ఆర్వో ఎఫ్ ఆర్, డి పట్టాలను పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయాన్ని పునరుద్ఘాటించారు. ప్రజల అవసరమేంటో గుర్తించిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అన్నారు. అందుకే అన్ని వర్గాల వారికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మేలును మంచితనాన్ని గుర్తించి జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, ఎంపీపీ సొనారి రత్నకుమారి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మినుముల సరస్వతి, ఏఎంసీ చైర్మన్ కూతంగి సూరిబాబు, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్న దొర, ఏఎంసీ సభ్యులు లకే సత్యవతి, డిఏసి సభ్యులు మినుముల కన్నాపాత్రుడు,సర్పంచులు గబ్బాడి చిట్టిబాబు, కుర్రబోయిన సన్నిబాబు, గొల్లూరి నీలకంఠం, ముచ్చల మీనా, లకే పార్వతమ్మ, బోయిన చిట్టిబాబు, వణుగు బసవన్న దొర, ఎంపిటిసిలు లకే రామకృష్ణ పాత్రుడు, కుంతూరు నరసింహమూర్తి, సీనియర్ నాయకులు మోద బాబురావు, పసుపుల సత్యానారాయణ, గల్లేలి లింగమూర్తి, ముదిలి సుదర్శన్, సొనారి రమణమూర్తి, గబ్బాడి రాజారావు, గల్లేలి లింగమూర్తి, సమరెడ్డి ఊర్వశీరాణి, కుంతూరు బొంజి బాబు, పాంగి ఆనంద్, పలాస రామారావు, సోమెల స్వామి, సోమల కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## రూ.1 కోటి 76 లక్షల కళ్యాణమస్తు ఆర్థిక సాయం విడుదల



పాడేరు, నవంబర్23, ప్రభాతవార్త

జిల్లాలో ఈ ఏడాది జూలై–సెప్టెంబరు త్రైమాసికంలో వివాహం చేసుకున్న 177 జంటలకు రూ.1కోటి 76 లక్షల 30 వేల కళ్యాణ మస్తు, వైఎస్సార్ షాదీ తోఫా ఆర్థిక సహాయాన్ని లబ్దిదారుల ఖాతాలకు ప్రభుత్వ జమ చేసింది. గురువారం తాడేపల్లి ముఖ్యమంత్రిక్యాంపు కార్యాలయం నుండి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాలకు ఆర్థిక సహాయం జమ చేయు కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్య లక్ష్మి, వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతులు (ఎ) సామాజిక వర్గానికి ఇద్దరకు రూ.1లక్ష, బిసి (బి) వర్గానికి 5గురికి రూ.3 లక్షలు, బిసి (డి) నలుగురికి రూ.2 లక్షలు, ఎస్సీలు నలుగురుకి రూ.4 లక్షల 40 వేలు, 162 మంది ఎస్టీలకు రూ.1 కోటి 66 లక్షల 60 వేలను ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి పేదలకు మంచి చేయాలని సంకల్పంతో పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. లబ్దిదారులు కళ్యాణమస్తు, షాదీ తోఫా ఆర్థిక సహాయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్దిదారులతో మాట్లాడుతూ ఎక్కడ నుండి వచ్చారని అడిగి తెలుసు కున్నారు. అనంతరం నూతన వధూవరులకు నమూనా చెక్కును పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, డిఆర్‌డిఏ పిడి వి.మురళి, వెలుగు ఎపి ఎంలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సుగంధ ద్రవ్య పంటలపై శిక్షణ



పాడేరు, నవంబర్ 23,ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలు మేరకు స్పైసెస్ బోర్డు ఆధ్వర్యంలో వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులకు మిరియాలు, పసుపు, అల్లం, దాల్చినచెక్క, ఇతర సుగంధ ద్రవ్య పం టల గూర్చి అరకు గిరిజన భవన్‌లో గురువారం శిక్షణా కార్యక్ర ం నిర్వహించారు. శిక్షణలో భాగంగా వ్యవసాయ పద్ధతులు, పంటక ముందు వినియోగించే సాంకేతిక పద్దతులు సుగంధ ద్రవ్యాల నాణ్యత మెరుగుదల పద్దతులు, గ్రేడింగ్, క్షేత్ర స్థాయిలో సమస్యల పరిష్కారం తదితర అంశాలపై శిక్షణను ఇచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.బి.ఎస్.నంద్, స్పైసెస్ బోర్డ్ సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ బి.కళ్యాణి, చింతపల్లి ఉద్యాన పరిశోధన కేంద్రం సైంటిస్ట్ డా.వి.శివ కుమార్, డిఎటిటి సైంటిస్ట్ డా.వెంకట్ రావులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన, సచివాలయ శాఖల సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## 4లక్షల సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



నర్సీపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

నాతవరం మండల జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స భర్త అయిన వైసిపి సీనియర్ నాయకులు కాపారపు వెంకటరమణ ఏప్రిల్ నెలలో పార్టీ కార్యక్రమాల్లో ఉండగా గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. పార్టీలో క్రియాశీల నాయకుడిగా సుదీర్ఘకాలం నుండి తన విలువైన సేవలను అందించడం జరిగింది. వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టి ఉమాశంకర్ గణేష్ కు వివరించడంతో ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.4లక్షలను మంజూరు చేయించారు. ఈ మేరకు గురువారం చెక్కును అప్పలనర్స కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాతవరం ఎంపిపి సాగిన లక్ష్మణమూర్తి, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దుగ్గాడలో నూతన ఆలయం ప్రారంభం



నర్సీపట్నం, నవంబర్ 23,ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం దుగ్గాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన మాదాలమ్మ ఆలయాన్ని గురువారం నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో 10లక్షల నిధులతో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు తెలిపారు. నర్సీపట్నం ఎంపిపి సుర్ల రాజేశ్వరి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మనసున్న మారాజు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ


### చిరు వ్యాపారుల యోగ క్షేమాలు తెలుసుకున్న ఎమ్మెల్యే



అరకులోయ, నవంబర్ 23, ప్రభాతవార్త

అరకులోయ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ మనసున్న మారాజు, కష్ట సుఖాల్లో పాలుపంచుకునే ప్రజా నాయకుడని స్థానిక చిరు వ్యాపారులు కొనియాడారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తన మార్నింగ్ వాక్‌లో భాగంగా ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులతో కలిసి అరకు ప్రధాన రహదారిలో ఉన్న వ్యాపారస్తులు, చిరు వ్యాపారులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే అరకులోయకు విచ్చేసిన పర్యాటకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వం లక్ష్యమన్నారు. గిరిజనుల ఆర్థిక అభివృద్ధి కొరకు తన వంతు కృషి జరుగుతున్నట్లు తెలిపారు. గిరిజన చిరు వ్యాపారులకు తమ వంతు సహాయం ఎల్లవేళలా ఉంటుందని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే తమపై చూపించిన ప్రేమ సురాగాలకు, ఆప్యాయతకు చిరు వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తూ కొనియాడారు. ఇంతలా అందరి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, అందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకునే మనస్తత్వం కలిగిన ఎమ్మెల్యేను మునుపెన్నడూ చూడలేదన్నారు. వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## గౌరీపట్నంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలి



చోడవరం, నవంబర్ 23, ప్రభాతవార్త

చోడవరం మండలం గౌరీపట్నం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ అధ్యక్షతన గురువారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి, మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి , అభ్యులు మీ నాలకం – జగనే మా నమ్మకం, నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమంలో ధర్మశ్రీ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వారి నాయకత్వములో అనేక సంక్షేమ పథకాలు,అనేక అభివృద్ధి పనులు చేస్తూ ప్రజలని అభివృద్ధిపథంలో తీర్చిదిద్దారన్నారు. అలాగే పేద ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని, అందువలనే ఆంధ్రప్రదేశ్ కి జగనే మళ్లీ కావాలి అని ప్రజలు అందరూ సంతోషంతో కోరుకుంటున్నారని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపిటీసీలు, గ్రామ సచివాలయం సిబ్బంది,గ్రామ వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.8.55 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

### జగనన్న ప్రభుత్వంలో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యం : జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, నవంబర్ 23, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలంలో రూ.8.55 కోట్లతో నిర్మాణం చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర గురువారం శంకుస్థాపన చేశారు. బుంగాపుట్ నుంచి పులి జల్మ వరకు రూ.5.20 కోట్లతోనూ దోడుపుట్ బీటీ రోడ్డు నుంచి బీటి చంప వరకు రూ3.20 కోట్లతోనూ పనసపుట్‌లో మరో రూ.15 లక్షలతోనూ మట్టి రోడ్డు నిర్మాణ పనులకు సుభద్ర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ సంక్షేమ పథకాల రూపంలో సంపదను పంచుతూ పోతున్నారే తప్ప అభివృద్ధి చేయడం లేదనే వారందరూ గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధిని ఒకసారి చూసి మాట్లాడాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి గిరిజన ప్రాంతంలో మౌలిక వసతులు కల్పనకు ఎంత ప్రాధాన్యమిచ్చిందనే అంశాన్ని గత టిడిపి పాలనకు ప్రస్తుత వైయస్సార్సీపి పాలనలో జరిగినటువంటిఅభివృద్ధి కార్యక్రమాలకు ఒకసారి బేరీజు వేస్తే స్పష్టమైన అవగాహన విమర్శించే వాళ్ళందరికీ వస్తుందన్నారు. గిరిజనులంతా తరతరాలుగా విద్యా, వైద్య సదుపాయాలు కల్పించాలని చేస్తున్న పోరాటాన్ని గుర్తు చేస్తూ ఆ పోరాట స్ఫూర్తిని నిజం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈరోజు పాడేరు ఐటిడిఏ పరిధిలో వేల కోట్ల రూపాయలు వెచ్చించి పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, నూతన పాఠశాల నిర్మాణం, ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడం, పౌష్టికాహారం అందించడం చేస్తున్నారన్నారు. ప్రతి పంచాయతీలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్ నెస్ సెంటర్ నిర్మాణాలు శరవేగంగా జరిగాయన్నారు. ఇంకా కొన్నిచోట్ల జరగాల్సి ఉందని చెప్పారు. పాఠశాలల నిర్మాణం గానీ సచివాలయం నిర్మాణం గానీ ఆర్బికేలు, వెల్నెస్ సెంటర్లు నిర్మాణం ఇవన్నీ అభివృద్ధి కిందకు వస్తాయన్న విషయాన్ని మరిచి ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారం చేస్తున్న వాళ్ళందరూ కళ్ళు తెరిచి చూడాలని చెప్పారు. మిషన్ కనెక్ట్ పాడేరులో భాగంగా ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని ఉమ్మడి విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున రూపొందిం చిన నమూనా ఆధారంగా ఈరోజు కూడా ఇప్పటికీ రహదారి లేని గ్రామాలకు ఆ సౌకర్యం కల్పించే విధంగా చక చక పనులు జరుగుతున్నాయన్నారు. ఇది రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఐటీడీఏ పరిధి లోనే జరు గుతున్నాయన్నారు. ముంచంగిపుట్టు మండలంలో ప్రతి గ్రామానికి కరెక్టవిటీ ఉండేవిధంగా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. బుంగాపుట్ నుంచి పులి జల్మ వరకు దోడుపుట్ బిటి రోడ్డు నుంచి బీటిచంప వరకు రూ.8.55 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణం చేసుకునేందుకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిం చడం జరిగిందని చెప్పారు. ఇది కాకుండా పనసపుట్టులో మరో రూ.15 లక్షలతో మరో మట్టి రోడ్డు వేయబోతున్నట్లు చెప్పారు. ఇవి మాత్రమే కాకుండా బుంగాపుట్టు, బూచిపుట్టు, దారెలా, జోలాపుట్టు, కుమ్మడ తదితర పంచాయతీల్లో ఉన్న మారుమూల గ్రామాలకు కూడా త్వరలో రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాటి నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని వెల్లడించారు.

### వాస్తవాలు దాచేస్తూ గిరిజనులు మోసం చేస్తున్న టిడిపి నేతలు

ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలానికి చెందిన కొందరు టిడిపి నేతలు వాస్తవాలను దాచిపెట్టి గిరిజనులకు తప్పుడు సమాచారం ఇచ్చి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. తాను జడ్పీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి ఏజెన్సీ ప్రాంతంలో డోలి మోతలు అరికట్టాలని ఉద్దేశంతో ప్రతి గ్రామానికి కనెక్టివిటీ ఉండేలా రహదారి సౌకర్యం కల్పించే విధంగా నిరంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చర్చించడం క్రమక్రమంగా ఒక్కొక్క రహదారి మంజూరు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. కానీ కొందరు టిడిపి నేతలు అమాయక గిరిజనులకు తప్పుడు సమాచారం ఇచ్చి పబ్బం గడుపుకోవాలని ప్రయత్నం చేస్తున్న విషయం మరోసారి స్పష్టమైనదన్నారు. రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన వాటిలో బీటి చంప రహదారి నిర్మాణానికి ఈనెల 10వ తేదీన నిధులు మంజూరు అయ్యాయని ఆ సమయంలో జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ ఎన్నిక ఆ మరుసటి రోజు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఉండడం... కొన్ని వ్యక్తిగత పనులు వలన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం కాస్త ఆలస్యమైందని ఈ క్రమంలో కొందరు టిడిపి నాయకులు వారి చిల్లరతనాన్ని బయట పెట్టుకున్నారన్నారు. బీటిచంప బీటీ రోడ్డుకు తానే నిధులు తెచ్చానని అక్కడ గిరిజనులను నమ్మించి రాజకీయం చేసే కార్యక్రమం చేపట్టారన్నారు. పాపం అమాయక గిరిజనులు ఎవరు ఏది చెప్పినా అదే నిజమని నమ్మే పరిస్థితి ఉందని అందుకే టిడిపి నేతలు చెప్పినదాన్ని వాళ్లు నమ్మగలిగారని చెప్పారు. తాను నిరంతరం కలెక్టర్ గారితోనూ ప్రభుత్వంతోనూ చర్చించి ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే.. జడ్పీ చైర్‌పర్సన్ ఉన్నా ఇక్కడ రోడ్డు మంజూరు చేయించలేకపోయారని తానే ఈ రోడ్డును మంజూరు చేయించాననే టీడీపీ నేతల ప్రచారం ప్రజలంతా ఈ నాలుగు రోజులుగా గమనించారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాడే అబద్ధాలు ఆడతారు అనుకుంటే కింద స్థాయి క్యాడర్ కూడా దానికి మించినట్లు ఉన్నారని అనేందుకు ఈ ఘటన ఒకటే సాక్ష్యమన్నారు. నిధులు మంజూరు చేయించిన వ్యక్తులు ఎందుకు కొబ్బరికాయ కొట్టి పనులు చేయించుకోలేకపోయారో చెప్పాలన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి తప్పుడు మాటలు తప్పుడు ప్రచారాలు చేసి 2024లో ఓట్లను గుంజుకోవాలని చూస్తున్నారని సుభద్ర చెప్పారు. పేదల పక్షాన నిలిచేది కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒకటేనని పేర్కొన్నారు. జర్రెల నొబీనా, దోడుపుట్టు సర్పంచ్ వసంత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి, పార్టీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రమేష్, మాకవరం సర్పంచ్ గంగాధరం, జోలాపుట్టు సర్పంచ్ నీలకంఠం, జోలాపుట్టు ఎంపీటీసీ కమల, జర్రెల సర్పంచ్ భాగ్య, ఏనుగురాయి సర్పంచ్ సిరిగం నర్సింగరావు, సీనియర్ నాయకుడు అర్జున్, తిరుపతి, దామోదరం గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉజ్వల భవితకు సీఎం జగన్ చాలా అవసరం


### జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామరావు -గోపాలపట్నంలో ఘనంగా ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం



పాయకరావుపేట, నవంబర్ 22, ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్ర ఉజ్వల భవితకు సీఎం జగన్ మోహన్ రెడ్డి చాలా అవసరమని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, మండల వైఎస్ ఆర్సిపి అధ్యక్షులు చిక్కాల రామరావు ఉద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా మండలంలోని గోపాలపట్నం గ్రామంలో సర్పంచ్ పన్నీరు పాపారావు ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన అధ్యక్షోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా చిక్కాల పార్టీ శ్రేణులతో కలిసి లబ్దిదారుల సంక్షేమ శిలాఫలకంతో పాటు పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకానికి ప్రధానంగా మహిళలకు నామకరణం చేయడం ద్వారా ముఖ్యమంత్రి మహిళా పక్షపాతిగా రాష్ట్ర చరిత్రలో నిలిచారని ప్రస్తుతించారు. ఇందులో భాగంగానే సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకం ద్వారా మండలంలోని గోపాలపట్నం సచివాలయనికి రూ.21.76 కోట్ల విలువ కాగల పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసిన విషయాన్ని మండల వైసీపీ అధ్యక్షులు చిక్కాల రామారావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, జెడ్పీటీసి లంకా సూర్యనారాయణ, వైసిపి జిల్లా పబ్లిక్ వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, మండల వైసీపీ నాయకులు పాయకరావుపేట వైస్ సర్పంచ్ జగత శ్రీనివాసరావు తదితర నాయకులు తమ ప్రసంగంలో ఆంధ్ర ప్రదేశ్ కు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలి అనే అంశంపై సభికులకు కూలంకుషంగా విశదీకరించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రమాల సర్పంచ్‌లు, ఎంపీటీసిలు, ఆ పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా సత్య సాయి జన్మదిన వేడుకలు



మాడుగుల, నవంబర్ 23, ప్రభాతవార్త

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 98వ జన్మదిన వేడుకలు గురువారం మాడుగులలో ఘనంగా నిర్వహించారు. గత వారం రోజుల నుంచి జన్మదిన వారోత్సవాలు మాడుగుల సాయి సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా గురువారం ముగింపు ఉత్సవాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఉదయం నగర సంకీర్తనతో ఉత్సవ ప్రారంభించారు. అనంతరం పతాకావిష్కరణ మృత్యుంజయ హోమం సాయి సత్యవ్రతలు అన్నదాన కార్యక్రమం పల్లకి సేవ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించి రాత్రి నామ సంకీర్తనతో ఉత్సవాలు ముగించారు. మాడుగుల సమితి పూర్వపు కన్వీనర్ పి శ్రీనివాసరావు, ప్రస్తుత కన్వీనర్ కొప్పోజి శ్రీనివాసరావు, మండల ఇంచార్జి పి బలరాం, సమితి ప్రతినిధులు రాజుకొండ సరస్వతి పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో ఎన్నో లాభాలు



మాడుగుల, నవంబర్ 23, ప్రభాతవార్త

మాడుగుల మండలంలో వ్యవసాయ శాఖ విభాగంలో గురువారం ప్రకృతి వ్యవసాయం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంఎల్‌వో ఆర్.వి.స్వామినాయుడు సమక్షంలో వీర నారాయణం గ్రామంలో వరిలో పంట కోత ప్రయోగం 5ఐ5లో ఎలా చేయాలి అనే అంశంపై ట్రైనింగ్ ప్రాక్టికల్‌గా చేసి చూపించడం జరిగింది. కెమికల్‌తో పండించిన పంటలు, ప్రకృతి వ్యవసాయంలో నవదాన్యలు వేసి జీవామ్రతాలు, కషాయాలు ఉపయోగించి ఖర్చు తగ్గించుకొని మించి నాన్యమైన అధికదిగుబడి 5ఐ5లో వచ్చిన దిగుబడి ఒక ఎకరానికి ఎన్ని కేజీలు, ఎన్నిబస్తాలు వస్తాయె తెలుస్తుంది. దీనివలన రైతులకు రసాయన వ్యవసాయానికి, ప్రకృతి వ్యవసాయానికి వ్యత్యాసం తెలుసుకోని రైతులు ఖర్చుతగ్గించుకోని, బూమిని సారవంతం చేసుకుని అధికదిగుబడి సాధించడానికి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. మండలంలో 10 పంటకోత ప్రయోగాలు టార్గెట్ చేయవలసి ఉందన్నారు పంటకోత ప్రయోగాలు, శిక్షకుడు ఎంపీ నాగేశ్వరరావు, మండలయాంకర్, గండి శ్రీనివాసరావు, యునిట్ ఇన్చార్జిలు, ఐసిఆర్‌పిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీఎం జగన్ పాలనలో సచివాలయ వ్యవస్థకు మహర్దశ

### పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు



పాయకరావుపేట, నవంబర్ 23, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో గ్రామీణ ప్రాం తాల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో సచివాలయ వ్యవస్థకు మహర్ధశ పట్టిందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబు రావు అన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, మండల వైఎస్ఆర్సి పి అధ్యక్షులు చిక్కాల రామరావు అధ్యక్షతన మండలంలోని గోపాల పట్నంలో గురువారం జరిగిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఆయన అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆ గ్రామ సచివాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే బాబురావు గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు తెన్నుల గురించి సర్పంచ్ పన్నీర్ పాపారావు సహా పార్టీ నాయకులతో కొద్దిసేపు చర్చించారు. రాష్ట్రాని కి ఉజ్వల భవిష్యత్తు కావాలంటే మరలా జగన్మోహన్రెడ్డి సీఎం కావలసిన అవసరం చాలా ఉన్నదని ఎమ్మెల్యే బాబురావు నొక్కి వక్కాణించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిక్కాల రామరావు తమ ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే అంశంపై సభికులకు వివరించారు. ఎంపీపీ ఇసరపు పార్వతి తాతా రావు, జెడ్పీటీసి లంకా సూర్యనారాయణ, వైసిపి జిల్లా పబ్లిక్ వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, మండల వైసీపీ నాయకులు పాయకరావుపేట వైస్ సర్పంచ్ జగత శ్రీనివాసరావు, పిఏసిఎస్ చైర్పర్సన్ దేవరపు రాజేష్ ఖన్నా, గోపాలపట్నం సర్పంచ్ పన్నీరు పాపారావు సహా సర్పంచ్‌లు, గెడ్డమూరి నీలవేణి శ్రీనివాసరావు, పందిరి దర్మాజి, ఎంపీటీసిలు కోంతం నరేష్, పల్యాలా లచ్చన్న యాగదాసు శ్రీదేవి శేఖర్, ఆ పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## స్కూలు విద్యార్థులను తీసుకుపోతున్న ఆటోలు నిబంధనలను పాటించాలి

### నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

మాధవధార, నవంబర్ 23, ప్రభాతవార్త

స్కూలు విద్యార్థులను తీసుకుపోతున్న ఆటోలు తప్పని సరిగా నిబంధనలను పాటించాలని డి.టి.సి రాజ రత్నం తెలియజేశారు. ఆటో నడిపే డ్రైవర్లు 6 స్కూలు విద్యార్థులను మాత్రమే తీసుకోనిపోవాలని అంత కంటే ఎక్కువ మందిని తీసుకుపోరాదు. ఆటోకు పర్మిట్, ఇన్సురెన్స్, ఫిట్నెస్ సర్టిఫికేట్లు చెల్లుబాటులో ఉన్న పత్రములు కలిగి ఉండాలి. ఇప్పటికే ప్రత్యేక తనిఖీలు చేపట్టి నిబంధనలను పాటించకుండా, అధికంగా స్కూలు విద్యార్థులను తీసుకుపోతున్న 28 ఆటోలపై కేసులు నమోదు చేయడం జరిగింది. స్కూలు విద్యా ర్థుల తల్లిదండ్రులు కూడా ఆటోలో 6 కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే ఆ ఆటోలలో తమ పిల్లలను పం పకూడదని వేరే ఆటోలో వారిని పంపాలని, అలాగే తల్లిదండ్రులు వారి పిల్లలను స్కూలుకు సకాలంలో పంపాలి. తల్లిదండ్రులు ఆలస్యం చేయడం వలన ఆటో డ్రైవర్లు ఆలస్యం అవుతుందని, వేగంగా వాహ నాన్ని నడపడం వలన ప్రమాదాల బారిన పడటం జరుగుతుందని, కనుక తల్లిదండ్రులు వారిని పిల్లలను సమయానికి ముందే వారిని తయారు. చేసి పంపాలని తెలియజేయదమైనది. అలాగే ఎవ్వరైనా ఆటోలలో అధిక ప్యాసింజర్లను ఎక్కించిన, పరిమితికి మించి స్కూలు విద్యార్థులను తీసుకుపోయిన, ప్రమాద కరమైన రీతిలో ప్రయాణీకులను ఎక్కించిన, నడిపిన వారి వాహనాలను సీజు చేస్తామని తెలిపారు. కనుక అందరూ ఇది గమనించి నిబంధనలను పాటించాలని తెలిపారు. స్కూలు ఆటోలు, బస్సులపై ఈ తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

### ఆటో డ్రైవర్లు నిబంధనలను పాటించాలి



మాధవధార, నవంబర్ 23, ప్రభాతవార్త

గంభీరం, హనుమంతువాక కూడళ్ళ వద్ద ఆటో డ్రైవర్ల కు రోడ్డు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్ర మం చేపట్టడం జరిగింది. అలాగే నిబంధనలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహన తనిఖీ అధికార్లు హరి ప్రసాద్ రావు ఎస్.శ్రీనివాస యాదవ్, ఎస్.ఐ రాజు పాల్గొన్నారు. అలాగే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి స్కూలు ఆటోలు, బస్సులపై తనిఖీలు నిర్వహించి నిబంధనలను ప్రాటించని 8 ఆటోలపై కేసులు నమోదు చేయడం జరిగిందని స్కూలు ఆటోలు,బస్సులపై ఈ తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

## బిజెపి పూర్వ వైభవానికి కృషి చేయండి

### సిన్సియర్ కార్యకర్తలకు త్వరలో నామినేటెడ్ పోస్టులు


### -కేంద్ర పథకాలు ప్రజలకు వివరించండి : జిల్లా ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు



మాడుగుల, నవంబరు 23, ప్రభాతవార్త

బిజెపికి కంచుకోటగా ఉండే మాడుగులలో పార్టీ పూర్వ వైభవానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా బిజెపి ఇన్చార్జి కర్రి చిట్టిబాబు విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం మాడుగుల పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మాడుగుల పేరు మారుమోగేదని అదే పరిస్థితిని మరల తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రజల మధ్యలో తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని తద్వారా గ్రామాలలో పట్టు సాధించాలని కోరారు. కేంద్ర పథకాలను వైసిపి ప్రభుత్వం రంగులు వేసుకొని తమ పథకాలుగా చెప్పుకుంటుందని వాటి గురించి కూడా ప్రజలకు వివరించాలని సూచించారు ఈరోజు కేంద్ర ప్రభుత్వం ప్రజల స్వయం సమృద్ధికి మహిళల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేస్తుందని వాటిని లబ్ధిదారులకు అదే విధంగా చొరవ చూపాలన్నారు. టిడిపి వైసిపి దొందు దొందేనని రెండు అవినీతిమయమని చెబుతూ మచ్చలేని పరిపాలన మచ్చలేని నాయకత్వం బిజెపికి సొంతమని, నిబద్ధత కలిగిన నాయకులు బిజెపిలో ఉన్నారని చెప్పారు. కాబట్టి ప్రతి కార్యకర్త ఇప్పటినుంచి అయినా సరే కష్టపడి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని బలోపేతం చేయాలని కోరారు. అలాగే పార్టీని అవినీతి రహిత పార్టీగా తీర్చిదిద్దాలని మోడీ ఆశయమని ఆ దిశగా ముందుకు సాగుతున్నారని చెబుతూ కార్యకర్తలు నిరుత్సాహం పడకుండా వారిలో నూతన ఉత్తేజం తెచ్చేందుకు సీనియర్ సిన్సియర్ కార్యకర్తలకు నామినేటెడ్ పోస్ట్ అందించాలని పార్టీ భావిస్తుందన్నారు త్వరలో ఈ కార్యక్రమం చేపట్టి అవకాశం ఉందని అని చెప్పారు. ఈనెల 25న అనకాపల్లి వస్తున్న రాష్ట్ర అధ్యక్షురాలు పరమేశ్వరి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు గుండూరు అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈర్ల శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ నిస్వార్ధ జీవితానికి బిజెపి కార్యకర్తలు నిదర్శనమని, పార్టీ స్థాపించి 40 సంవత్సరాలు దాటిన రాష్ట్రంలో అధికారం చేపట్టకలేకపోయినా ఒక సిద్ధాంతం కోసం జాతీయవాదంతో క్రమశిక్షణ కార్యకర్తలు బిజెపిలో ఉన్నారని చెప్పారు ఈ నేపథ్యంలో ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కార్యకర్తలకు మంచి రోజులు వస్తున్నాయని నిరాశ పడవద్దని కోరారు. బిజెపికి పట్టుకొమ్మలా ఉండే మాడుగుల మరల వచ్చే విధంగా ఇక్కడ గల సీనియర్ నాయకులు సలహాలు సూచనలు పాటిస్తూ కార్యకర్తలు ముందుకు వెళ్లాలని కోరారు. ఈనెల 25న అనకాపల్లిలో జరగనున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి సభను విజయవంతం చేయాలని కోరారు. విశాఖ జిల్లా బిజెపి ఇన్చార్జి పుట్ట గంగయ్య, నియోజకవర్గ ఇన్చార్జి మేడపాటి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు దంగేటి సూర్యారావు, నియోజకవర్గం విస్తారక్ అంబేద్కర్, మండల ప్రధాన కార్యదర్శి మట్టా కొండబాబు, పార్టీ నాయకులు జి జగన్నాథరావు, లక్ష్మణ్, ఎస్ వెంకట్ రాజు, పి నానాజీ, కోసూరు అప్పారావు, మండల సతీష్, ఎస్ గంగాధర్, నాయుడు, పాచిలి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


## ఉపమాక వెంకన్నకు ప్రత్యేక పూజలు



నక్కపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం తెల్లవారుజామున నాలుగుగంటలకు ప్రత్యేక పూజలు, అభిషేకములు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాదా చార్యులు, అర్చకులు కృష్ణా చార్యులు, శేష చార్యులు, పూజలు చేశారు. అనంతరం కొండపైన దిగువున గల ఆలయాలలోనూ పూజలు జరిపారు. దర్శనలకు విశాఖ, తుగో జిల్లాలను భక్తులు భారీగా వచ్చారు. లైన్లు కిటకిట లడాయి..భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అట్టహాసంగా సత్య సాయి బాబా పుట్టినరోజు వేడుకలు.... తరలి వచ్చిన భక్తులు



నక్కపల్లి,నవంబర్ 22, ప్రభాతవార్త

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 98వ జన్మదిన వేడుకలు నక్కపల్లి పట్టణంలోని భజన ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే అద్దాల వీధి పలివెల వీధి ఆనుకుని ఉన్న బాబా పీఠం వద్ద ప్రత్యేక కేక్ కట్ చేసి విశ్వశాంతి కోసం ప్రార్థన నిర్వహించారు. తెల్లవారుజామున పురవీధుల్లో నగర సంకీర్తన నిర్వహించిన అనంతరం పెద్ద ఎత్తున వేలాది మందికి అన్న సమారాధన నిర్వహించారు. నక్కపల్లి భజన మండలి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో పలువురు ప్రముఖులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## సీఎం క్యాంపు ఏర్పాటుకు..

7వ పేజీ తరువాయి..

వసతులు ఏర్పాటు చేశారు. ఈ మేరకు ప్రభుత్వం నియమించిన ముగ్గురు అధికార్ల హైపవర్ కమిటీ తో భవనాలు, వసతి ఏర్పాటు చేశారు. రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికార్లు, ఆయా శాఖలకు భవనాలు, వసతులు ప్రభుత్వ కేటాయిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. మిలీనియం టవర్స్ లో ఏ, బీ బ్లాకుల్లో 35 నుంచి 40 ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, వసతి కేటాయించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భాగంగా విశాఖలో సమీక్షించడానికి ప్రభుత్వం ఈ భవనాలను కేటాయిస్తూ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. సొంత భవనాలు, స్థలాలు లేని శాఖలకు మిలీనియం టవర్స్ లో కేటాయించారు. విశాఖ పర్యటనలో మంత్రులు, ఉన్నతాధికార్లు, అధికార్లు కోసం క్యాంప్ కార్యాలయాలను మిలీనియం టవర్స్ లో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. శాఖల వారీగా ఎవరెవరికి ఎక్కడ అన్న వివరాలను ప్రభుత్వం జీవోలో పేర్కొన్నారు.

## 7.11కోట్ల నష్టపరిహారం ఫిషింగ్ బోట్స్ అగ్ని ప్రమాద బాధితులకు చెక్స్ అందజేత

విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

విశాఖ ఫిషింగ్ హార్బర్ లో జరిగిన బోట్స్ అగ్ని ప్రమాదంలో మొత్తం 49మది బాధిత కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి తక్షణమే స్పందించి 7.11కోట్ల రూపాయలు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించారు. గురువారం చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఉత్తరాంధ్ర వైస్సార్సీపీ రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి మత్స్యశాఖ మంత్రి సిదిరి అప్పలరాజు, పర్యాటక శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీ ఎంవీవి వెంకటరమణ, విశాఖ ఎంపీ ఎంవీవి సత్యనారాయణ,ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి బడుకొండ అప్పలనాయుడు, జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ డీసీసీబీ చైర్మన్ వైస్సార్సీపీ విశాఖ సిటీ ప్రెసిడెంట్ కోలా గురువులు ఫిషరీస్ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ పేర్ల విజయచందర్ ఏపీ మెకనైజ్డ్ బోట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వాసుపల్లి జానకిరామ్ రెవెన్యూ సిబ్బంది ఆర్‌డిఓ హుస్సేన్ సాహెబ్, డీటీ చేతన్, ఫిషరీస్ అధికారులు, జేడీ విజయ, ఎఫ్‌డిఓ విజయ్, ఆశాజ్యోతి అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బోట్ ఓనర్స్ వారి కుటుంబ సభ్యులు కళాసీలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణమస్తు, షాదీతోఫాతో వధువు తల్లిదండ్రులకు ఆర్థిక చేయూత

7వ పేజీ తరువాయి..

తల్లిదండ్రులను ఆర్థికంగా ఆదుకోవడమేకు పథకం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. సామాజిక మార్పులో ఇది ఒక విప్లవాత్మక పాత్రను పోషిస్తుందని చెప్పారు.ఈ పథకాల కింద బీసీ కుటుంబాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల ఆడపిల్లలు వివాహార్హతకు ఈ పథకం అందనే విధంగా జరిగిందని, ఇది ఎంతోసహాయంగా ఉంటుందని కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున తెలిపారు. ఈ సమావేశంలో కంచరపాలెంకు చెందిన పితాని ప్రశాంతి,వైఎస్సార్ కళ్యాణమస్తు ఆర్థిక సహాయం అందడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రితోతనమనోగతాన్ని పంచుకున్నారు. మూడు మాసాల క్రితమే తనకు వివాహం అయ్యిందని, చివాలయ సిబ్బంది ద్వారాఈ పథకం గురించి తెల్సుకుని దరఖాస్తు చేసుకోవడంతో వైఎస్సార్ కళ్యాణమస్తు కింద తనకు రూ.50 వేలు మంజూరైనట్లు తెలిపారు.తమది చాలా పేద కుటుంబం అని ఆర్థికంగా వెన్నుదన్నుగా ఉండే తన తండ్రి గత ఏడాది జనవరిలో మృతి చెందారని ఇటువంటిపరిస్థితిల్లో ఏ ఆధారంలేని తమ తల్లికి రూ.2,750 వితంతు పింఛ తమ ప్రభుత్వం వలన అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నగరాల సంక్షేమాభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ పి.సుజాత సత్యనారాయణ, రాష్ట్ర యాత సంక్షేమ అభివృద్ధి సంస్థ ఛైర్‌పర్సన్ పి.సుజా తనూకరాజా, రాష్ట్ర కాళింగ సంక్షేమాభివృద్ధి సంస్థ డైరెక్టర్ బి.పద్మావతి, మహిళాశిశు సంక్షేమాభివృద్ధి ఉత్తరాంధ్ర రీజియన్ ఛైర్‌పర్సన్ పి.చిన్నతల్లి వెంటాలప్సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు కె.రామారావు, డిఆర్‌డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్.శోభారాణి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎస్.జ్యోతిమాధవి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు జె.మాధవి, గ్రామ,వార్డు సచివాలయాల జిల్లా కన్వర్జిపూర్తిమదేవి, ఇతర అధికారులు, వధూవరులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పుడు డీఎస్సీ...ఇంకెప్పుడు నోటిఫికేషన్ జగనన్న...?

7వ పేజీ తరువాయి..

ముందు రాష్ట్రంలో 23వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. తాము అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ అన్నారు.....! ఆ తర్వాత ఏడాదికి ఒక డీఎస్సీ అన్నారు...! గిరిజన యువతకు ప్రత్యేక డీఎస్సీ అన్నారు...!మీకు అసలు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చే ఆలోచన ఉందా..? లేక ఇది కూడా మీ మ్యానిఫెస్టోలో రాలిపోయే రత్నం గానే మిగిలిపోతుందా..? ఉద్యోగాల నియామక ప్రక్రియ ఆలస్య మవ్వే కొద్దీ కొందరు నిరుద్యోగులకు వయసు రీత్యా అనర్హులవుతున్నారనే సంగతి గాలికొదిలేసి నిరుద్యో గుల జీవితాలతో ఆడుకుంటున్నారు. ఉద్యోగం కోసం వేలాది మంది నిరుద్యోగులు రోడెక్కి ఉద్యమాలు చేస్తున్న మీలో చలనం లేదు అని అన్నారు. నిరుద్యోగుల సహనాన్ని పరీక్షించవద్దు జగన్మోహన్‌రెడ్డి 2014లో...9,061పోస్టులతో...2018లో....7,729పోస్టులతో.....మెగా డిఎస్‌సి లు ప్రకటించి వేలాది మంది నిరుద్యోగుల కుటుంబాలలో వెలుగులు నింపిన ఘనత నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుంది....రాష్ట్రంలోని నిరుద్యోగులు ముఖ్యంగా డీఎస్సీ అభ్యర్థులు అధైర్య పడాల్సిన అవసరం లేదు అన్నారు. 2024లో రానున్నది చంద్రన్న పాలనే...రాష్ట్రంలో అన్ని శాఖల్లో బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేసి మళ్లీ మీ కుటుంబాలలో వెలుగులు నింపేది కూడా చంద్రన్న ప్రభుత్వమే అని తెలిపారు.

## అప్పన్న సన్నిధిలో భారత క్రికెటర్లు

సింహాచలం నవంబర్ 23 ప్రభాతవార్త



భారత క్రికెట్ జట్టు సభ్యులు వాషింగ్ టన్ సుందర్, తిలక్ వర్మ బృందం గురువారం సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి వారి దర్శించుకున్నారు. ఈఓ ఎస్. శ్రీనివాసమూర్తి ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు పరివారం క్రికెటర్లకు సంప్రదాయంగా స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకున్న క్రికెటర్లు స్వామివారిని ప్రార్థించుకున్నారు. అంతరాలయం లో అర్చకులు వీరి పేరున అర్చన చేశారు. అర్చకులు గోవింద నామస్మరణ చేయగా క్రికెటర్లు శ్రుతి కలిపారు. గోదావిడి సన్నిధిలో వారలచ్చారు. క్రికెటర్లు వేద మండపంలో ఆశీనులను చేసి నాదస్వర వాయిద్యాలు వేదపండితులు మంత్రోచ్ఛరణల నడుమ అర్చకులు ఆశీర్వాదం చేశారు. స్వామివారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలను, క్షేత్ర మహాత్మ్యం పుస్తకాలను, ఈఓ. క్రికెటర్లకు అందజేశారు. అనంతరం అంతరాలయంలో ఆలయ శిఖర దర్శనం చేసుకున్నారు. ధ్వజస్తంభం వద్ద క్రికెటర్లు సాష్టాంగ ప్రణామం చేసుకున్నారు. అధికారులు ,ఉద్యోగులు క్రికెటర్లతో ఫోటోలు దిగారు. క్రికెటర్లు బృందం నగరానికి చెందిన మాజీ క్రికెటర్ గౌరీశంకర్ ఉన్నారు.

## ఉత్కంఠ పోరులో....

విశాఖసిటీ,నవంబర్ 23, ప్రభాతవార్త

భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య పోతినమల్లయ్యపాలెంలోని ఏసీఏ- వీడీసీఏ స్టేడియంలో జరిగిన టీ20 మ్యాచ్‌లో టీమ్ ఇండియా విజయం సాధించింది. ఈ విజయంతో క్రీడాభిమానుల్లో మరింత ఉత్సాహం నెల కొంది. విశాఖ వేదికగా ఉత్కంఠభరితంగా సాగిన తొలి టీ20లో టీమ్ ఇం డియా రెండు వికెట్ల తేడాతో విజ యం సాధించింది. చివరి బంతికి రింకుసింగ్ సిక్స్ బాది జట్టుకు విజయాన్ని అందించాడు. కొద్దిరోజులక్రితం జరిగిన వరల్డ్ కప్ ఫైనల్‌లో విజేతగా నిలిచిన ఆస్ట్రేలియా జట్టు ఆత్మవిశ్వాసం తో బరిలో దిగింది. టాస్ గెలిచిన భారత్ బౌలింగ్ ఎంచుకుంది దీంతో ఆస్ట్రేలియా బ్యాటర్లు చెలరేగిపోయారు. భారత్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. వన్‌డౌన్‌బ్యాటర్ ఇంగ్లిస్ 110 పరుగులు చేయడంతో టీమ్ 20లలో తొలి సెంచరీ నమోదు చేసుకొగా స్టీవెన్ స్మిత్ సైతం 52 పరుగులు తీయడంతో హాఫ్ సెంచరీతో రాణించారు. దీంతో నిర్ణీత ఓవర్లలో ఆస్ట్రేలియా 3 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసింది. ఓపెనర్లు స్టీవ్ స్మిత్ , మ్యాథ్యూ షార్ట్ ఖతారంభం చేశారు. 4.4 ఓవర్లలో తొలివికెట్‌కు 31 పరుగులు జోడిం చారు. ఈ క్రమంలో 13 పరుగులు చేసిన షార్ట్‌ను రవి బిష్ణోయ్ క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత టీమిండియా బౌలర్ల కష్టాలు మరింత పెరిగాయి. వన్ డౌన్‌లో వచ్చిన జోష్ ఇంగ్లిస్ వీర విహారం చేశాడు. సిక్సులు, ఫోర్లతో టీమిండియా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో 47 బంతుల్లోనే జోష్ ఇంగ్లిస్ సెంచరీ చేయడం గమనార్హం మరోవైపు ఇంగ్లిస్‌కు జతగా ఓపెనర్‌గా వచ్చిన స్టీవ్ స్మిత్ సైతం సత్తా చాటాడు.41 బంతుల్లో 52 రన్స్ చేసిన స్మిత్ రనౌట్ అయ్యాడు. రెండో వికెట్‌కు వీరిద్దరూ 130 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. జోస్ ఇంగ్లిస్ ప్రసిద్ద్ కృష్ణ బౌలింగ్‌లో జైశ్వాల్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు, ఆ తరువాత వచ్చిన టిమ్ డేవిడ్ కూడా బ్యాట్ ఝులిపిండంతో ఆస్ట్రేలియా 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసింది టీమిండియా బౌలర్లలలో రవిబిష్టోయ్, ప్రసిద్ద్ కృష్ణ భారీగా పరుగులు సమర్పించుకున్నారు. షార్ట్ వికెట్ తీసి తొలి బ్రేక్ ఇచ్చిన బిష్ణోయ్ నాలుగు ఓవర్లలోనే 54 పరుగులు ఇచ్చుకున్నాడు. ముఖ్యంగా జోస్ ఇంగ్లిస్ రవి బిష్ణోయ్‌ను టార్గెట్ చేస్తూ రెచ్చిపోయాడు, సిక్సులు, ఫోర్లతో విరుచుకుపడ్డారు. దీంతో రవి బిష్ణోయ్ తన ఆఖరి ఓవర్లో ఏకంగా 21 పరుగులు ఇచ్చుకున్నారు.

### టీమ్‌ఇండియాకు 209 పరుగుల లక్ష్యం....

తరువాత బరిలో దిగిన టీమ్‌ఇండియా తొలి ఓవర్లోనే వికెట్ కోల్పోయింది. రుతురాజ్ గైక్వాడ్ ఒక్క బంతికి ఎదుర్కొకుండానే రన్‌ట్ అయ్యాడు. యశస్వి జైస్వాల్ దూకుడుగా ఆడే క్రమంలో 8 బంతుల్లో 21 రన్‌లు కొట్టి ఔటయ్యాడు. 3 ఓవర్లకు స్కోరు 25పరుగులు కాగా రెండు వికెట్లు పడిపోయాయి. 4 ఓవర్లకు 34 పరుగులు వచ్చాయి. సూర్యదూకుడుగా ఆడాడు సీన్ అబాట్ వేసిన ఐదో ఓవర్‌లో ఓ సిక్స్, ఫోర్ బాదాడు. ఇషాన్ కిషన్ (13) కూడా ఓ సిక్స్, ఫోర్ బాదాడు ఇషాన్ కిషన్ కూడా ఓ సిక్స్ కొట్టాడు. 5వ ఓవర్లలో 54 పరు గులు తీసారు. ఆరో ఓవర్‌లో 9 పరుగులు చేసారు. 7 ఓవర్లకు స్కోరు 69 తీసారు. ఇషాన్ కిషన్ దూకుడు పెంచాడు తన్వీర్ సంఘావేసిన తొమ్మిదో ఓవర్‌లో మొదటి మూడు బంతులకు వరుసగా 4,6,6, బాదాడు. 9 ఓవర్లకు స్కోరు 98కి సూర్య కుమార్ (38) ఇషాన్ (36) పరుగులు చేసారు. 209 పరుగుల లక్ష్యం చేదించేందుకు టీమ్ ఇండియా నిలకడగా ఆడింది. 10 ఓవర్లు ముగిసేసరికి రెండు వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసింది. 13వ వావర్‌లో స్కోరు 135, 14 వ వావర్‌లో 144 పరుగులు చేసారు. 17వ వావర్‌లో కూడా సూర్యకుమార్ దూకుడు కొనసాగించారు. 42 బంతుల్లో 9 పోర్లు,4 సిక్స్‌లు కొట్టి వెనుదిరిగాడు. చివరికి 6 బంతులలో ఏడు పరుగులు చేయ్యాల్సి వచ్చింది. నాథన్ ఎలిస్ వేసిన 19 ఓవర్ లో ఏడుపరుగులు రాగా రింకు సింగ్ (17) ఐదో బంతికి ఫోర్ బాదాడు. 19 ఓవర్లకు స్కోరు 202 పరుగులుకాగా 5 వికెట్లు కోల్పోయారు. ఆక్షర్ పటేల్ (2) పరుగులతో ఉండగా భారత్ విజయానికి 6 బంతులలో ఏడు పరుగులు అవసరమైంది. సీన్ అబాట్ వేసిన చివరి ఓవర్లో మూడో బంతికి అక్షర్ పటేల్ (2) తర్వాతి బంతికి రవి బిష్ణోయ్(0) రనౌట్ అయ్యాడు. అబాట్ వేసిన 19.5 బంతికి అర్ష్‌దీప్ సింగ్ (0) రనౌట్ అయ్యాడు. భారత్ విజయానికి ఒక బంతికి ఒక పరుగు అవసరం చివరి బంతికి రింకు సింగ్ (28) సిక్స్ బాది జట్టుకు విజయాన్ని అందించాడు.

## నవజాత శిశువుల జననం పై అవగాహన :డా.కుప్పిలి సురేష్ బాబు



పీఎం పాలెం, నవంబర్ 23, ప్రభాతవార్త

నెలలు నిండకుండా తక్కువ బరువుతో జన్మించిన శిశువులను నవజాత శిశువులు అంటారు. జనరల్‌గా గర్భవతి కాలం 40 వారాలు కాని కొంతమంది 37 వారాలు లోపుని పుట్టిన పిల్లలను నవజాత శిశువులు అంటారు. ప్రతి సం.15 మిలియన్ల పిల్లలు నెలలు నిండకుండా జన్మిస్తున్నారు. నెలలు నిండకుండా పుట్టే పిల్లలో ఉంటే 23 నుండి 37 వారాల మధ్యన పుట్టే పిల్లలు అందరిని ప్రీమెచ్యూర్ బేబీస్ గానే పరిగణిస్తారు. సాధారణంగా పిల్లలు పుట్టిన వెంటనే 2.8కిలో గ్రామ కేజీ వెయిట్ ఉంటారు వీరిని లోబర్త్ వైట్ బేబీస్‌గా పిలుస్తారు. అలాగే 1.5 కిలో వెయిట్ ఉన్న బేబీస్‌ని వెరీలో బర్త్ వెయిట్ బేబీస్ అంటారు. ఇంకా ఒక కేజీ కన్నా తక్కువగా పుట్టిన పిల్లలను నెక్స్ట్ ఎక్స్ట్రీమ్లీలో బర్థే బేబీస్ అంటారు. కారణాలు ఏమనగా 16 సం.కే పెళ్లి అవ్వడం లేదా 35 సం.లు తర్వాత పిల్లలను కనడం, కవల పిల్లలను కనే వారిలోనూ పిల్లలను కొన్ని రకాల ఆరోగ్య కారణాల వలన, శిశువు ఎదుగుదల లోపం ఏర్పడి నెలలు నిండకుండా పిల్లలు పుడతారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయము ఇటువంటి పిల్లలను కనే ఆవకాశం ఉన్న గర్భిణీలకు ముందుగానే ఆస్పత్రిలో చేర్పించి ప్రసవం జరిగేటట్లు చూడాలి, అలాగే తల్లికి కిడ్నీ గాని గుండె గాని షుగర్ వ్యాధులు గాని ఉండడం వలన గర్భంతో ఉన్నప్పుడు బీపీ పెరగడం వలన బేబీలు జెనెటిక్ ప్రాబ్లమ్స్ ఉన్నప్పుడు లక్షణాలు ఏమనగా నవజాత శిశువుల్లో ఎక్కువగా శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు నరాలు మెదడుకు సంబంధించిన జబ్బులు, సరిగ్గా ఫీడింగ్ తీసుకోకపోవడం నివారణ చికిత్స ఎలా అనగా ఇటువంటి పిల్లలు పుట్టే అవకాశం ఉన్న గర్భిణీలు పూర్తిగా డాక్టర్ సంరక్షణలో ఉండాలి. ఒకవేళ ఎవరికైనా ఈ ప్రీమెచ్యూర్ బేబీస్ పుడితే తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని గర్భస్థతల్లులు తీసుకోవలసిన జాగ్రత్తలు, తల్లి బిడ్డలు ఏ విధంగా సంరక్షించాల అనేది తెలియజేయాలని ఇలాంటి బేబీలను పిల్లల వైద్యుని పర్యవేక్షణలో చికిత్స అవసరం, ఎన్ఐసీయూలో పెట్టి పూర్తిగా క్షణక్షణం మోనిటరింగ్ చేయాలి. ఇంకా తల్లిపాలే పట్టాలి దానివల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగును, ఇప్పుడు ఈప్రీ మెచ్యూర్ బేబీస్‌ని సంరక్షించుటకు అత్యాధునిక వైద్య సౌకర్యాలు ఉన్నాయని పై విధంగా సమాజ సుస్థిర అభివృద్ధిలో భాగంగా ది పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ -సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్‌బాబుపై విధంగా అవగాహనను కల్పించారు.

## ఆశా కార్యకర్తల శిక్షణా కార్యక్రమం



పీఎం పాలెం, నవంబర్ 23, ప్రభాతవార్త

పైనాపిల్ కోలనీ, మహిళా ప్రాంగణం నందు జరుగుచున్న ఆశా కార్యకర్తల శిక్షణా కార్యక్రమానికి డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో పని చేస్తున్న ఆశా కార్యకర్తలు ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా మాతా, శిశు సంరక్షణ చర్యలు చేపట్టవలెనని, మాతా, శిశు మరణాలు తగ్గించడంలో కీలక పాత్ర వహించవలెనని తెలియచేశారు. 12 వారాలలోపు గర్బిణులను నమోదు చేయాలని, లేదా గర్భిణీగా గుర్తించిన వెంటనే సాధ్యమైనంత త్వరగా ఎఎన్‌సి నమోదు చేసి వారికి అందవలసిన సేవలు అనగా ఐరన్ ఫోలిక్ మాత్రలు, టి.టి., వ్యాది నిరోధక టీకాలు మొదలగు సేవలు అందేలా చూడాలని ఆదేశించారు. హై రిస్క్ గర్భిణీలను గుర్తించి డాక్టర్ సలహా పొందాలని, ఆశా కార్యకర్తలందరూ కూడా ఇంటింటి సందర్శన చేసి అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి అవగాహన కల్పించాలని తెలియచేశారు. హైరిస్క్ గర్భవతులు, రక్తహీనత గలవారిని గుర్తించి, ఐరన్ సుక్రోజ్ చికిత్స అంద చేయవలెనని తెలియచేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు జరిగేలా ప్రోత్సహించవలెనని, మాతృ, శిశు మరణాలు సంబవించకుండా చర్యలు తీసుకోవాలని తెలియచేశారు. 5% ఉచిత స్కాన్‌లో భాగంగా ప్రతీ స్కానింగ్ కేంద్రం నందు గర్భిణీ స్త్రీకి ఉచితంగా స్కానింగ్ చేయించవచ్చు అని తెలియచేశారు. అత్యవసర సమయాలలో 108 వాహనములో గర్భవతులకు దగ్గరలో గల సామాజిక ఆరోగ్య కేంద్రమునకు గాని, ప్రాంతీయ ఆసుపత్రికి గాని రిఫర్ చేయమని తెలియచేశారు. 104, 102 వాహనాల సేవలు గర్భిణుల విషయంలో వినియోగించాలని తెలియచేశారు. జిల్లా మలేరియా అధికారి వారు మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా వంటి సీజనల్ వ్యాదులపై అవగాహన కార్యక్రమాలు చేపట్టవలెనని మలేరియా, డెంగ్యు నిర్ధారణ ప్రాంతములలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టవలెనని తెలియచేశారు. జిల్లా విస్తరణ మీడియా అధికారి, బి.నాగేశ్వరరావు వారు మాట్లాడుతూ జిల్లాలో పిసి, పిఎన్‌డిటి లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం అని తెలియచేస్తూ అన్ని ప్రైవేటు, గవర్నమెంట్ ఆసుపత్రుల యందు స్కాన్ కేంద్రాల టిఫ్ఫా స్కాన్ యందు లింగ నిర్ధారణ చేయరాదని, ఒకవేళ ఏదైనా కేంద్రం నందు లింగ నిర్ధారణ చేసినట్లు తెలిసినచో చట్ట రీత్యా శిక్షార్హులని, ఈ విషయాన్ని వెంటనే జిల్లా అధికారి వారికి తెలియచేయాలని, జిల్లా కలెక్టర్ చైర్మన్ అని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు సెక్రటరీ అని మిగతా అధికారులు మెంబెర్స్‌గా గలరని ఈ కమిటీ సమావేశం 2 నెలలకోసారి జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన జరుగుతుందని తెలియచేశారు. మన జిల్లాలో 1000 మంది పురుషులకు 948 మంది మాత్రమే స్త్రీలు కలరని, ఇది సమానంగా ఉండేలా చూడాలని, ఇది మిగతా లైన్ డిపార్ట్మెంట్స్ (ఐసిడిఎస్ దిశ పోలీస్, ఎడ్యుకేషన్, పంచాయత్ రాజ్) వారితో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకుని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియచేశారు. డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, మణికుమారి, శిక్షణ సిబ్బంది, నాగభూషణం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ఎందుకు ముఖ్యమంత్రి కావాలి కార్యక్రమం

పెదబయలు, నవంబర్ 23, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌కు మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అనే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అరకువేలీ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ రాష్ట్రానికి వైస్ జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలి అన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వంతాల ఆనందరావు జెసిస్ మండల కన్వీనర్ గంపరాయి అజయ్ కుమార్ జడ్పీటీసీ సభ్యులు కూడా బొంజు బాబు, ఎంపీపీ బోండా వరహాలమ్మ, వైస్ ఎంపీపీ కొర్రా రాజుబాబు, వైస్సార్సీపీ సేవాదళ్ అల్లూరి జిల్లా అధ్యక్షులు బోండా అప్పలరాజు, మాజీ జడ్పీటీసీ సభ్యులు కొంట్టా సూర్యనారాయణ, స్థానిక సర్పంచ్ పూజ్జరి లోవిదాసు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఎస్టి కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

### 30గం.ల నిరసన నిరాహార దీక్ష ప్రారంభించిన ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్



అరకులోయ, నంబర్ 23, ప్రభాతవార్త

అరకువేలి మండలం పెదలబుడు, పద్మాపురం, సుంకరమెట్ట పంచాయితీలో జారీ చేసిన నకిలీ ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు రద్దు చేయాలని, వీటిని మంజూరు చేసిన రెవెన్యూ అధికారి, సిబ్బంది పైన చర్యలు తీసుకోవాలని, అలాగే నకిలీ కుల ధృవీకరణ పత్రాలు పొందిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అరకులోయ మండల కేంద్రంలో ఆదివాసి గిరిజన సంఘం అరకులోయ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు జి.బుజ్జిబాబు అధ్యక్షతన 30గంటల నిరసన నిరాహార దీక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు సుంకరమెట్ట సర్పంచ్ జి.చిన్నబాబు మాట్లాడుతూ మండలంలో నకిలీ కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుంకర మెట్ట పంచాయతీ బంగ్లా వలస గిరిజననులపై వేధింపులు ఆపాలని అన్నారు. నకిలీ కుల ధృవీకరణ పత్రం జారీపై సబ్ కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు, కుల పెద్దలతో బహిరంగ విచారణ జరిపించాలన్నారు. బోగస్ ఎస్టి సర్టిఫికెట్ జారీ చేసిన అధికారులతో విచారణ చేయిస్తే, వాస్తవాలు బయటకు రావని అన్నారు. ఆదివాసులకు అండగా ఉండాల్సిన అధికారులే ఇటువంటి దురాగతానికి పాల్పడటం చాలా దారుణమన్నారు. గతంలో నకిలీ ఎస్టీ సర్టిఫికెట్ పొందిన పిట్టల రాంబాబు పైన ఎటువంటి చర్యలు తీసుకొన్నారో బహిర్గతం చేయాలని, ఒరిస్సా నుండి వలస వచ్చి అరకువాలీ టౌన్‌లో ఎస్టీ సర్టిఫికెట్ పొంది గిరిజనులకు రావాల్సిన పథకాలు, ఉద్యోగాలు పొందుతున్నారని చెప్పారు. ఇలా మండల వ్యాప్తంగా అనేక మంది నకిలీ సర్టిఫికెట్ పొంది ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. దీని పైన సమగ్ర విచారణ చేపట్టమని గతంలో జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవోకు ఫిర్యాదు చేసినా, అరకు వేలి తహశీల్దార్‌పై సమగ్ర విచారణ చర్య తీసుకోలేదని, సుంకరమెట్ట పంచాయతీ బంగ్లా వలస గ్రామంలో నకిలీ ఎస్టి కులాద్రివీకరణ పత్రంపై ఆదివాసులు ఫిర్యాదు చేస్తే క్రింది స్థాయి అధికారులకు పంపించి తూతుమంత్రంగా విచారణ జరిపి నకిలీ గిరిజనులకు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ విషయమై ఆదివాసి ప్రజా ప్రతినిధులు, ఎంపీ, ఎమ్మెల్యేలు జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు ఎందుకు స్పందించడం లేదని, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.జగన్నాథం, పి.నానిబబు, కె.బుజ్జిబాబు, కె.అప్పన్న, జి.సత్యారావు, కె.చిట్టిబాబు, కె.బోంజు, పి.అంజిరావు, అమర్ సాయి, భవానీ, చిన్నమి, రత్నలమ్మ, జానకి తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వివాహిత మృతి

7వ పేజీ తరువాయి..

రైల్వేస్టేషన్ వద్ద కళ్యాణిని భర్త రాంబాబు దించి తిరిగి వెళ్ళిపోయినట్టుగా సమాచారం. ఈ సమయం లో కళ్యాణి తన తల్లిదండ్రులతో వీడియో కాల్ మాట్లాడినట్టు తెలుస్తుంది. అయితే కొద్ధి సమయంలోనే కళ్యాణి రైలు ట్రాకుపై విగతజీవిగా పడివుండడాన్ని స్థానికులు చూసి పోలీసులకు సమాచారమందిం చారు. జిఆర్‌పిఎఫ్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ నాయుడు ఆధ్వర్యంలో ఎస్సై శ్రీనివాసరావు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. కాగా మృతదేహం పడివున్న తీరు బట్టి కళ్యాణి ఆత్మహత్యకు పాల్పడినట్టుగా తెలుస్తుంది. ప్రమాదవశాత్తు పడిపోతే మృతదేహం శరీర భాగాలు ఒకే దగ్గర వుండేవి కావన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనప్పటికి వివాహమయ్యి సరిగ్గా నెల రోజులు పూర్తయ్యేసరికి విగతజీవిగా మారిన కళ్యాణిని చూసి బంధువులు కన్నీట పర్యంతమయ్యారు.

## పర్యాటక ఆకర్షణగా లోగో రూపొందించండి

### సంస్కృతి, వారసత్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఫోటోగ్రఫీ పోటీ : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు,నవంబర్ 23, ప్రభాతవార్త

అరకు-లంబసింగి వారసత్వం, అద్భుతమైన ప్రకృతి దృశ్యాలు మన జిల్లాకే స్వంతమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. గురు వారం కలక్టర్ చాంబర్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో అరకు, లంబసింగి అందాలకు సంబంధించి నిర్వహించనున్న ట్యాగ్ లైన్ లోగో, ఫోటో ఫోటీల గోడ పత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అరకు-లంబసింగి వారసత్వం, అద్భుతమైన ప్రకృతి దృశ్యాలు ప్రస్ఫుటించే విధంగా, పర్యాటకులను ఆకర్షించే విధంగా లోగోను, ట్యాగ్ లైన్ తయారు చేసి ఫోటీలకు పంపాలని తెలిపారు. సృజనాత్మక వ్యక్తులు ఈ పోటీలో పాల్గొని లోగో ట్యాగ్ లైన్ సారాంశాన్ని క్లుప్తంగా వివరించాలన్నారు. ఫోటీలో పాల్గొనేవారు అరకు-లంబసింగి అందం, సాంస్కృతిక వారసత్వం, సాదర ఆతిథ్యం సహజత్వం ప్రతిబింబించే లోగో, ట్యాగ్‌లైన్‌ని రూపొందించాలని కోరారు. ఫోటీలో పాల్గొనేవారు ఒక లోగో డిజైన్ ఒక ట్యాగ్‌లైన్‌ని మాత్ర మే సమర్పించాలని, లోగో డిజైన్‌లు హై-రిజల్యూషన్ డిజిటల్ ఫార్మాట్‌లో ఉండాలని ట్యాగ్‌లైన్‌లను టెక్స్ట్ డాక్యుమెంట్ లేదా పీడీఎఫ్‌లో అనే అడ్రస్‌కు డిసెంబర్ 25 లోగా ఇమెయిల్ ద్వారా పంపాలని కలెక్టర్ వివరించారు. ఫోటీలో పాల్గొనేవారు వారి పూర్తి పేరు, సంప్రదింపు సమాచారం, లోగో ట్యాగ్‌లైన్ వెనుక సంక్షిప్త సమాచారం (గరిష్టంగా 200 పదాలు) సమర్పించాలన్నారు. ఫోటీలో పాల్గొనదలచిన జిల్లాయేతరులు చైర్మన్ జిల్లా పర్యాటక మండలి, ఎఎస్సార్ జిల్లా ఎ/నెం.329202010047969కు రూ.500లు నిర్ణీత పీజు చెల్లించాలని, జిల్లాలో నివసిస్తున్న వారు ఎటువంటి పీజు చెల్లించకుండా ఉచితంగా పాల్గొనవచ్చన్నారు. లోగో, ట్యాగ్‌లైన్ ఏపీ టూరిజం వారిచే నియమించబడిన ప్యానెల్ ద్వారా నిర్ణయించబడుతుందన్నారు. గెలుపొందిన లోగో, ట్యాగ్‌లైన్ దారుకు రూ.25 వేల నగదు బహుమతి ఉంటుందని, మొదటి ముగ్గురు విజేతలకు ప్రశంసా పత్రాలు అందించటం జరుగుతుందని తెలిపారు. విజేతలకు ఇమెయిల్ ద్వారా తెలియజేయడమే కాకుండా ఫలితాలను అరకు టూరిజం వెబ్‌సైట్‌లో కూడా ప్రకటిస్తామన్నారు. అదేవిధంగా అందం, సంస్కృతి వారసత్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఫోటోగ్రఫీ పోటీలకు ఫోటోలు పంపాలని, ఔత్సాహిక ప్రతిభావంతులైన ఫోటోగ్రాఫర్లను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ నిర్వహిస్తున్న ఈ రెండు ఫోటీలకు అన్ని స్థాయిల ఔత్సాహిక, ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్‌లు పాల్గొని విభిన్న అంశాలను ఫోటోగ్రఫీలో ప్రదర్శించ వచ్చాన్నారు. ఈ పోటీలు వన్యప్రాణులు, ప్రకృతి, వ్యక్తులు, సంస్కృతి, జీవనశైలి, ట్రావెలర్, లెన్స్ ద్వారా అరకు, లంబసింగి గమ్యస్థానం గుండా వారి ప్రయాణం, కథను చెప్పే ఫోటోలు అనే మూడు అంశాలలో ఉంటుందన్నారు. ఫోటోగ్రఫి ఫోటీలలో పాల్గొనేవారు గరిష్టంగా ఐదు ఫోటోగ్రాఫ్‌లను సమర్పించవచ్చని, ఫోటోలు తప్పనిసరిగా డిజిటల్ ఫార్మాట్‌లో మించకూడదన్నారు. నాణ్యత కోసం అధిక-రిజల్యూషన్ చిత్రాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫోటోగ్రావ్‌లను 2024 జనవరి నాలుగవ తేదీ లోగా ఇమెయిల్ ద్వారా పంపాలన్నారు. ఫోటీలో పాల్గొనదలచిన జిల్లాయేతరులు చైర్మన్ జిల్లా పర్యాటక మండలి, జిల్లా నెం.329202010047969కు రూ.500లు నిర్ణీత ఫీజు చెల్లించాలని, జిల్లాలో నివసిస్తున్న వారు ఎటువంటి ఫీజు చెల్లించకుండా ఉచితంగా పాల్గొనవచ్చన్నారు. ఈ ఫోటీలో గెలుపొందిన మొదటి బహుమతికి రూ.25 వేలు, రెండవ బహుమతికి రూ.15 వేలు, మూడవ బహుమతికి రూ.10 వేలు అందించటం జరుగుతుందని, తదుపరి పది మందికి ప్రశంసా పత్రాలు అందిస్తామని వివరించారు. మరిన్ని వివరాలకు ఐటిడిఎ టూరిజం వెబ్ సైట్‌ను సందర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమలో స్వదేశ్ దర్శన్ 2.0 ప్రాజెక్ట్ కన్సల్టెంట్ డి.హరిహర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ యువతతోనే ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగం భర్తీ చేయాలి

### డైరెక్టర్‌కి వినతిపత్రాన్ని సమర్పించిన పి.అప్పల నర్స



పాడేరు,నవంబర్23, ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక ఆదివాసి యువకులతోనే ఉద్యోగం భర్తీ చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి అప్పలనర్స గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్‌కి వినతిపత్రం అందజేసినట్టు పేర్కొన్నారు. విశాఖపట్నం గిరిజన సాంస్కృతిక పరిశోధన మిషన్ కార్యాలయంలో సంక్షేమ శాఖ డైరెక్టర్ జె.వెంకట మురళిని గిరిజన సంఘం ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రాన్ని అందించినట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో 100% ఉద్యోగ రిజర్వేషన్ జీవో నెంబర్ 3ని సుప్రీంకోర్టు రద్దు చేసినప్పటికీ ఐదో షెడ్యూల్ స్ఫూర్తి ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజ నేతరులకు ఉద్యోగాల పేరుతో వలసలను ప్రోత్సహించడం గిరిజన హక్కులు చట్టాలను ఉల్లంఘించడమేనని డైరెక్టర్‌కి వివరించారు. గురుకులం, ఏకలవ్య పాఠశాలతో పాటు ఇటీవల కాలంలో ఐసిడిఎస్ డిపార్ట్మెంట్లో భర్తీకి ప్రకటించిన 22 ఉద్యోగాలలో స్థానిక ఆదివాసులకు ఒక్క పోస్టు కూడా కేటాయించలేదని డైరెక్టర్‌కి పి.అప్పలనర్స తెలిపారు. గిరిజన సలహా మండలి తీర్మానం ప్రకారం ఐదో షెడ్యూల్ క్లాస్ టు ద్వారా ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ యువతకు 100 శాతం రిజర్వేషన్ కల్పించడానికి చట్టబద్ధత ఇవ్వచ్చునని అన్నారు. వందలాది మంది ఆదివాసీ డీఎస్సీ అభ్యర్థులు ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని ప్రత్యేక గిరిజన డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని కోరారు. ఆదివాసి మాతృభాష నేటివ్ స్పీకర్స్‌కు టైం స్కేల్ ప్రకారం రూ.32000 జీతాలు చెల్లించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ మాతృ భాష బోధిస్తున్న నేటివ్ స్పీకర్స్ భాష (వాలంటీర్లకు) తక్షణమే టైం స్కేల్ జీతాలు చెల్లించాలని డైరెక్టర్కి విజ్ఞప్తి చేశారు. డైరెక్టర్ స్పందిస్తూ ఆదివాసీ యువతకు వందశాతం ఉద్యోగ రిజర్వేషన్ ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో ఏజెన్సీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఉల్లంఘన జరుగుతున్న విషయాన్ని గమనంలో పెట్టుకొని అన్ని శాఖల వారికి రూల్ అఫ్ రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. నూరు శాతం రిజర్వేషన్ పై సుప్రీం కోర్టులో పెండింగ్ ఉందని, ప్రభుత్వం నిర్ణయం బట్టి ముందుకు వెళ్తామన్నారు. ఆదివాసీ నేటివ్ స్పీకర్స్‌కు జీతలు పెంచడానికి సుముఖతను వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నేటివ్ స్పీకర్స్ రాష్ట్ర నాయకులు కొర్ర సర్బునాయుడు, సతీష్, చంద్రయ్య వీరయ్య, కుమారి, గౌరీ, ఐశ్వర్య, కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార సభను విజయవంతం చేయడం



ముంచంగిపుట్టు, నవంబర్ 23, ప్రభాతవార్త

బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా బీఎస్పీ అరకు అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో కుమడ పంచాయితీలో కుమాడ కేంద్రంగా బహుజన రాజ్యాధికార సభను విజయవంతం చేయడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు హాజరయి నోట్ల రాజ్యాన్ని కులదొయ్యండి! ఓట్ల రాజ్యాన్ని గెలిపించండి! అనే నినాదాలతో మన ప్రాంతంలో ఆదివాసులు మోస్తున్న ఈ జెండాలు గూర్చి వివరనలో భాగంగా బిజెపి ఒక బ్రాహ్మణ వాద పార్టీగా కాంగ్రెస్ పార్టీ బ్రాహ్మణ ఇతర అగ్రకుల పార్టీగా కమ్మా, రెడ్డి కులాల ఆధిపత్యంలో నడుస్తున్న టిడిపి, వైసిపి లాంటి పార్టీలన్నీ మనువాద పార్టీలే 10 శాతం మైన లేని ఈ కులాలు గత 76 ఏళ్లుగా మన ఓట్లతో అందలమెక్కి అన్ని అవకాశాలను వనరులను అనుభవిస్తున్నారు. 85%గా ఉన్న మనం కడుతున్న పన్నుల ద్వారా సమకూలీన ఆదాయాన్ని సంక్షేమం పేరుతో ఓట్ల పథకాల రూపంలో బహుజనులకు పంచి వాళ్ళ సొంత జేబుల్లో నుండి ఇచ్చినట్టుగా టెంపర్ తనంతో ఈ దగాకూరు పార్టీ నాయకులు మనల్ని మోసగిస్తూ చైతన్యం లేకుండా చేస్తున్నారు. బాబాసాహెబ్ తన జీవితకాలమంతా పోరాడి మనకోసం రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను నిరాకరిస్తూ ఏకంగా రాజ్యాంగాన్ని మార్చుటకు సిద్ధపడుతున్న బిజెపికి కొమ్ముకాస్తూ అది తన అంటే తందానా అంటున్నా ఈ వైసీపీ, టిడిపి పార్టీల అధికారం ఇంకెన్నాళ్లు పరిశ్రమలు, వ్యవసాయం చివరకు సహజ వనరులను అడవులను సైతం తమ మిత్రులైన అదాని, అంబనీలకు దోచిపెట్టి రైతులు రైతు కూలీలు కార్మికుల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నారు. ఉపాధి లేక నిరుద్యోగంతో, పేదరికంతో, ఆకలితో, యువతరం, అశాంతితో అల్లాడిపోతున్నారు ఎన్ని సమస్యలతో సతమాతమవుతున్న బహుజనుల జీవితాల్లో వెలుగు నింపగలిగే శక్తి కేవలం బహుజనలచే స్థాపించబడిన బహుజన్ సమాజ్ పార్టీకి మాత్రమే ఉంది. వీటిని పరిష్కరించగల నేర్పు ఓర్పు బీఎస్పీకే సాధ్యం. బహు జనలచే స్థాపించబడిన బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి రావలసిన ఆవశ్యకతను గుర్తించి అందుకోసం మనమంతా ఏకతాటిపై నిలిచి ఓట్లను అమ్ముకోకుండా బీఎస్పీకే ఓటు వేసి బహుజన రాజ్య స్థాపనకు జరుగుతున్న ఉద్యమంలో భాగస్వాములు కావాలని వివరణ ఇచ్చారు. ఎక్స్ ఎమ్మెల్యే. ఎందుకు మనం ఈ 76 ఏళ్లుగా ఓట్లు వేస్తూనే ఉన్నాం పేదరికం అలానే ఉంది. పేదరికం ఉండడానికి కారణం ఏమిటి పేదరికం నుండి విముక్తికి మార్గం బీఎస్పీ ఒక్కటే. టిడిపి, వైసిపి, కాంగ్రెస్, జనసేన, బిజెపి పార్టీ జెండాలకు ఓట్లు వేస్తే ఆ జెండా యజమానులు వాళ్ల కుటుంబాలు ఆ పార్టీలో పని చేస్తున్న దళారిలా ఆస్తి పెరుగుతుంది కానీ ఆ పార్టీలకు ఓట్లు వేసిన ఓటరు బ్రతుకు పేదరికమే కాబట్టి ఆ పార్టీ లకు ఓట్లు వేసినందుకు ఈ 90% మంది బహుజనులకు శాపం తగిలింది. ఆ పార్టీ జెండాలు మోసినందుకు పాపం తగిలింది. కాబట్టి మనం ఇప్పటికీ పేదవాళ్లు గానే ఉన్నాం ఇప్పటికైనా ఈ బహుజనులు నీలి జెండా పట్టుకుని ఏను గుర్తుపై ఓటు వేసి బహుజన్ సమాజ్ పార్టీని దేశంలో ప్రధాన మంత్రిలను రాష్ట్రంలో ముఖ్యమంత్రిలను చేసి అధికారం చేజీకించుకున్నప్పుడే ఈ నూటికి 90 శాతం మంది ఈ బహుజనులకు విముక్తి దొరుకుతుంది. 90% మంది బహుజనుల పేదరికానికి, దుఃఖానికి, ఆకలికి, అవిద్యకు, సరైన వైద్యానికి, జ్ఞానానికి దూరంగా ఉండడానికి కారణం బీఎస్పీ పార్టీకి ఓటు వేయకపోవడం మూలంగానే. కాబట్టి ఇప్పటికైనా మేలుకొని నీలి జెండా పట్టుకొని పల్లె పల్లె కదలి చీమలదండులై కదిలి ఏనుగుర్తుపై ఓటు వేసి బహుజన సమాజ్ పార్టీని అధికారం దిశగా తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తూ. ఈ సమావేశంలోనే ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి కంకణం కట్టుకొని వైసిపి కార్యకర్తలు 20 మంది పార్టీలో వచ్చి జాయినింగ్ అవ్వవ్వడం జరిగింది. ఈ సమావేశానికి అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీగం దెముడ్లు నాయుడు, జిల్లా ఇన్చార్జి వంతిని మాధవరావు గారు, జిల్లా కోశాధికారి సికరి చిన్నయ్య దోర, అరకు అసెంబ్లీ అధ్యక్షులు నాయుడు మన్మధరావు, అసెంబ్లీ ఉపాధ్యక్షులు వల్లంగి వెంకటేశ్వరరావు, అసెంబ్లీ కోశాధికారి కొర్ర రాజబాబు, అరకు అసెంబ్లీ కన్వీనర్ వంతల బలరాం, ముచ్చంగిపుట్టు మండల అధ్యక్షులు కిరసాని మోష్య, ముచ్చంగిపుట్టు మండల కోశాధికారి కొయిలంగి నర్సింగ్, ముచ్చంగిపుట్టు కార్యవర్గ సభ్యులు వంతల చిట్టిబాబు, కార్యవర్గ సభ్యులు రాంబాబు అలాగే పెదబయలు మండల ఉపాధ్యక్షులు పాంగి తవుడుబాబు, పెదబయలు మండల ప్రధాన కార్యదర్శి కొర్ర లక్ష్మణరావు, కార్యవర్గ సభ్యులు కొర్ర వెంకట్రావు, అలాగే రూడకోట మాజీ సర్పంచ్‌కి మూడు కన్నయ్య, అలాగే మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయడం జరిగింది. ఓట్లు మావి సీట్లు మీవా!! సెలవు ఇకపై చెల్లవు!! మనువాదు జండాలకు ఓట్లేస్తే శాపము! ఆ జెండాలు మోస్తే పాపము! ఆదివాసులకు అండ!! బిఎస్పి జెండా! భారత రాజ్యాంగాన్ని రక్షణకై! బిఎస్పికి ఓటు వేయండి! జై భీమ్? జై భారత్?

## నేడు అయోధ్యనగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, నవంబర్ 23, ప్రభాతవార్త

24 శుక్రవారం ఉదయం 9గం. నుండి మధ్యాహ్నం 3గం. వరకు మధురవాడ సబ్ స్టేషన్ నందు గల 11కెవి హిల్-1 ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం అయోధ్యనగర్, ఆర్‌టిసి కాలనీ, మానం ఆంజనేయల కాలనీ, తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు, ఎక్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్-3 విశాఖ పట్నం తెలిపారు.

## రాష్ట్ర మైనార్టీ మోర్చా ఎగ్జిక్యూటివ్ నెంబర్‌గా టి.ప్రదీప్ కుమార్



పీఎం పాలెం, నవంబర్ 23, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన అనంతరం నూతనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ మోర్చా ఎగ్జిక్యూటివ్ నెంబర్‌గా బాధ్యతలు ఇవ్వడం జరిగింది కాబట్టి బాధ్యతలు ఇచ్చినటువంటి రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ బాజీకి అలాగే విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్రకి అలాగే విశాఖపట్నం ఇంచార్జ్ అయిన పుట్ట గంగయ్యకి, పీవిఎన్ మాధవ్‌కి పెనుమత్స, విష్ణు కుమార్ రాజుకి కాశీ విశ్వనాథ రాజుకి ఎస్‌విఎస్ ప్రకాష్ రెడ్డికి మైనార్టీ మోర్చా సీనియర్ నాయకులు ఓ.ఆల్బట్టికి హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసుకుంటున్నానని అలాగే పార్టీలో 2013 నుంచి బాధ్యతలు చేపడుతూ అనేక బాధ్యతలు ఇచ్చినటువంటి భారతీయ జనతా పార్టీకి నేనెప్పుడూ కూడా రుణపడి ఉంటానని పార్టీకి తెలియజేసుకుంటున్నానని పార్టీ నాకు ఇచ్చినటువంటి బాధ్యతను బట్టి ఆ బాధ్యత ఖచ్చితంగా మైనారిటీలకు సంబంధించినటువంటి సమస్యలపైన ముస్లిం మైనారిటీ క్రిస్టియన్ మైనారిటీ సిక్కులు బౌద్ధులు జైనులు పార్సిల్ సంబంధించినటువంటి సమస్యల పైన కచ్చితంగా నేను స్పందిస్తానని చెప్పి తెలియజేసుకుంటూ ఇట్లు భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ మైనార్టీ మోర్చ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాతపూడి ప్రదీప్ కుమార్ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానన్నారు.

## కూనం నేని ప్రచారంలో ఎటపాక సిపిఐ బృందం



ఎటపాక, నవంబర్ 23, ప్రభాతవార్త

కాంగ్రెస్ సిపిఐ బల పరచిన కొత్త గూడెం ఎమ్మెల్యే సిపిఐ అభ్యర్థి కూనం నేని సాంబశివరావుని గెలిపించేందుకు ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ఎటపాక సిపిఐ బృందం ఎన్ని కల ప్రచారంలో పాల్గొన్నారు. 30న జరిగే సర్వత్రిక ఎన్నికల్లో సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనం నేనిని అత్యధిక మెజార్టీతో గెలియించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎపి అల్లూరి జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ, సర్పంచ్ గడ్డం భద్రమ్మ, సిపిఐ బృందం రంగమ్మ, దుర్గా, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రం ప్రారంభం



పెదబయలు, నవంబర్ 23, ప్రభాతవార్త

రైతు భరోసా కేంద్రం ప్రారంభించిన చెట్టి పాల్గుణ పెద బయలు మండలం సీకారి పంచాయితీ సచివాలయం పరిధిలో రైతు భరోసా కేంద్రం ఎంఎల్ఏ పాల్గుణ ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ గ్రామాలో రైతులకు అనువైన పథకాలు అందించి రైతులకు రైతు భరోసా, రైతులకు అనువైన సమయంలో విత్తనాలు అందిస్తున్నారన్నారు. స్థానిక సర్పంచ్ గులేల్లి కృష్ణారావు ఎంపీటీసీ సభ్యులు వంతాల ఆనందరావు ఎంపీపీ బోండా వరహాలమ్మ జడ్పీటీసీ సభ్యులు కూడా బొంజుబాబు ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ వనాలభ సన్యాసి వైస్ ఎంపీపీ కొర్రా రాజుబాబు మండల పోలింగ్ భూత్ కన్వినర్ కొర్రా కనకరాజు మండల జెసిస్ కన్వీనర్ గంపరాయి అజయ్‌కుమార్ ఆరాడాకోట్ట సర్పంచ్ రూడా మత్యలింగం గోమంగి మాజీ సర్పంచ్ పాంగి సింహాచలం మాజీ జడ్పీటీసీ కొంట్టా సూర్యనారాయణ ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ వనాలభ సన్యాసి పిఏసిస్ డైరెక్టర్ లవాబు సుబ్బారావు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్ మండల అభిరుది అధికారి విగింగన్స్ సర్కిల్ ఆఫీసర్ సత్యనారాయణ వార్డు సభ్యులు కాజురామ్, జీటో పాల్గొన్నారు.

## అంగన్వాడీ నాడు కార్యర్తలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం



పెదబయలు, నవంబర్ 23, ప్రభాతవార్త

స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం అంగన్వాడీ నాడు కార్యర్తలకు నేడు అభివృద్ధి కమిటీలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాజరైన పిడి సూర్యకుమారి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో నాడు నేడు నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని ఆ నిధులు అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పనకు అభివృద్ధి కమిటీలు ఆధ్వర్యంలో ఖర్చు చెయ్యాలని పేర్కొన్నారు. పాఠశాల కేంద్రానికి మరమ్మతులు (తాగునీరు మరుగుదొడ్డు రన్నింగ్ వాటర్ సదుపాయాలు విద్యుత్ సదుపాయం కల్పించుటకు గోడపై పిల్లలకు కావలసిన బొమ్మలు వేయించుట జరిపించాలి. అందులో ప్రజలు భాగస్వామ్యం ఎంతైనా అవసరం ఉంటున్నారు. ప్రీస్కూల్ పిల్లలు ఉండే కేంద్రంలో సమీపంలో గల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కమిటీ సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. నాడు నేడు నిధులు జాయింట్ అకౌంట్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అంగన్వాడీ భవనాల మరమ్మతులకు రివాల్వింగ్ ఫండ్‌లో ఇటువని నిదారోపణలు రాకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారిని అనంతగిరి ప్రాజెక్ట్ అధికారిని సిహెచ్ సంతోషిని స్థానిక ప్రాజెక్ట్ అధికారిని రాజేశ్వరి మండల విద్యాశాఖాధికారి కొమ్ము కృష్ణమూర్తి సూపరింటెండెంట్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో 350 లబ్దిదారులకు రూ.2.14 కోట్ల

## వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా : జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి



అనకాపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త

జిల్లాలో వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా ద్వారా 350 జంటలకు ఆర్థిక సాయంగా రూ.2 కోట్ల 14 లక్షల 25 వేలు ఇస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి తెలిపారు. గురువారం కలక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె లబ్ధిదారులకు మెగా చెక్కు అంద జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలోని ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం కల్పిస్తున్న కళ్యాణమస్తును వినియోగించుకోవాలని కోరారు. అంతకుముందు వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా అర్హులైన జంటలకు ముఖ్యమంత్రి ఆర్థిక సాయం అందించే కార్యక్రమాన్ని కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో పిడి డైజీ, సాంఘిక సంక్షేమశాఖ డిడి అజయ్ బాబు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా స్త్రీ శిశు అభివృద్ధి అధికారి కె.అనంతలక్ష్మి

అనకాపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త

ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి నర్సీపట్నం, అనకాపల్లి డివిజన్లలో గల ఐసిడిఎస్ ప్రాజెక్టులలో ఏర్పడిన అంగన్వాడీ కార్యకర్త, మినీ అంగన్వాడీ కార్యకర్త, సహాయకులు ఉద్యోగాలకు ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు లేనందున ఖాళీలను ఒసిలతో భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి అధికారి కే.అనంతలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి డివిజన్లో కార్యకర్త పోస్టులు3 ఆయాలు 37 మినీ కార్యకర్త 8 మొత్తం 48 పోస్టులు ఉన్నాయని చెప్పారు. నర్సీపట్నం డివిజన్లో కార్యకర్త పోస్టుల ఆరు ఆయాలు 17 మినీ కార్యకర్త ఒకటి మొత్తం 24 పోస్టులు ఉన్నాయన్నారు. ఈ ఏడాది జూలై 1 నాటికి 21సం.లు నిండి 35సం.లు పూర్తి కాని వయస్సు కలిగి 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని వివరించారు. అర్హతలు ప్రాధాన్యతలు కలిగి స్థానిక గ్రామ నివాసులైన వివాహిత స్త్రీ అభ్యర్థులు అర్హులని చెప్పారు. ఈనెల 24 తేదీ నుండి డిసెంబరు 4వతేది సాయంత్రం 5గం.ల లోగా సంబంధిత శిశు అభివృద్ధి పథకపు అధికారి, ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయమునకు నేరుగా గాని, రిజిస్టర్ పోస్ట్ ద్వారా గాని కార్యాలయ పని దినములలో మాత్రమే అందజేయాలని చెప్పారు. కావున అర్హతలు ఆసక్తిగల స్త్రీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా ఆమె కోరారు.

## గాజువాకలో ఎయిమ్ సంస్థ ప్రారంభం

### స్వయం ఉపాధితో ముందుకు సాగితే యువతకు ఉజ్వల భవిష్యత్ -గాజువాక వైసిపి ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి



గాజువాక, నవంబర్23,ప్రభాతవార్త

సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వాలపైనే ఆధారపడకుండా, స్వయం ఉపాధితో ముందుకు సాగితే యువతకు ఉజ్వల భవిష్యత్ చేకూరుతుందని గాజువాక వైసిపి ఇన్‌ఛార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి అన్నారు. పాత గాజువాక జంక్షన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎయిమ్ కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని గురువారం దేవన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న గాజువాకలో ఎయిమ్ సంస్థ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సంస్థ ద్వారా నిరుద్యోగులకు అత్యుత్తమ శిక్షణిచ్చి తద్వారా వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు లభించేవిధంగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. గౌరవ అతిథిగా హాజరైన సింహచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఇప్పటికే సదరు సంస్థ ఎనికే మంది యువతకు కంప్యూటర్ రంగంలో శిక్షణ ఇస్తుందన్నారు. లాభాపేక్ష లేకుండా నామమాత్రపు ఫీజులతో యువతి,యువకులకు అవసరమైన కోర్సుల్లో శిక్షణ అందించాలని కోరారు. సంస్థ ఎండీ గిరి, డైరెక్టర్ కనక మహాలక్ష్మి,సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగ వైకుంఠ ఏకాదశి పూజలు



గాజువాక,నవంబర్ 23,ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు లక్ష్మీపురంలో గల శ్రీశ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు గురువారం అత్యంత వైభవంగ నిర్వహించారు. స్వామి వారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ ప్రతినిధులు దర్శనం కల్పించారు. ఉదయం 4గంటలకు స్వామి వారికి బంగారు ఆభరణాలు, విశేషపూలతో సర్వాంగా సుందరంగా అలంకరించారు. అదే విధంగా అభిషేకాలు, గోత్రనామాలతో పూజలు చేపట్టారు. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేయటంతో ఎటవంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ పెద్దలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అదే విధంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు దీపాలు వెలిగించేందుకు గాను ఏర్పాట్లు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజే శారు. పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా భగవాన్ శ్రీ సత్యసాయిబాబా పుట్టినరోజు వేడుకలు



గాజువాక,నవంబర్ 23,ప్రభాతవార్త

గాజువాక వడ్లపూడిలో శ్రీ సాయిబాబా పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు జ్యోతి దంపతులు పూజ భజనలో పాల్గొని హారతి ఇచ్చారు. అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ శ్రీ సత్యసాయిబాబా పుట్టపర్తిలో ఆశ్రమం నెలకొల్పి ఎంతో మంది పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించారని, డిగ్రీ డాక్టరేట్ పొందినటువంటి వారందరికీ రాష్ట్రపతి ముర్ము, గవర్నర్ చేతుల మీదుగా పట్టాలు అందజేసారని అన్నారు. ఉచితంగా ఉన్నత వైద్యం అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కన్వీనర్ రాంబాబు, శ్రీరామ్మూర్తి, బొండా యల్లాజీరావు, అశోక్ రాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం...అభివృద్ధి...వైకాపాతోనే



గాజువాక,నవంబర్ 23, ప్రభాతవార్త

అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉండడానికి ముఖ్యమంత్రి జగన్ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధే కారణమని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం 65వ వార్డు, భానోజీ తోట సచివాలయం పరిధిలో వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాగిరెడ్డి పాల్గొన్నారు. తొలుత సచివాలయంలో డిజిటల్ బోర్డును ఆవిష్కరణ చేసి అనంతరం జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ ఏ రాష్ట్రంలోనూ జరగని అభివృద్ధి ఏపీలో జరిగిందంటే కేవలం జగన్మోహన్ రెడ్డి చేస్తున్న పారదర్శక పాలన వలనేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధర్మాల శ్రీనివాస్, నాయకులు మద్దాల అప్పారావు, లోకనాథం, మంగునాయుడు, ఇరోతి గణేష్, జుత్తు లక్ష్మీ, సింగంపల్లి దేముడు, గొల్లపల్లి రాంబాబు, ఎన్వీ రమణ, పుష్ప, షాజన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ సంక్షేమ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం



గాజువాక, నవంబర్ 23, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సంక్షేమ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరిచిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అని, 2024లో మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. వార్డు అధ్యక్షులు కోమటి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బొడ్డ గోవిందా, జెసిఎస్ మండల కన్వీనర్లు వాడపల్లి రామచంద్రరాజు, జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, సచివాలయం కన్వీనర్ దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, కోమటి రమాదేవి, జెర్రిపోతుల ఈశ్వరరావు, ఎస్ పాపారావు, వి.ఈశ్వర్‌రావు, హరీష్ వర్మ,చొప్ప శ్రీను, చట్టి రాము, కర్రీ వెంకటేష్, కే.మనోహర్, వాంద్రాశి సన్యాసిరావు, పాలిశెట్టి శ్రీనివాస్, కర్ణం లక్ష్మి, కాంద్రేగుల కనక, ప్రగడ గోవిందరాజులు ఆర్పీలు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో వృద్ధులకు రగ్గులు, బియ్యం పంపిణీ



అరకులోయ, నవంబర్ 23, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని పింపుల్ గుడ, బొండం గుడ గ్రామాల్లో గురువారం జె.ఎస్.పి ఫౌండేషన్ ఫౌండర్లు సాయి, మౌలిక, సూర్యనారాయణ, శకుంతల వృద్ధులకు రగ్గులు, బియ్యంను అరకు నియోజకవర్గం వైస్సార్సీపీ సీనియర్ నేత సమర్ది రఘునాథ్, పద్మపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టేలి సుస్మిత, సీనియర్ నాయకులు పెట్టేలి శుక్రల చేతుల మీదుగా అందజేశారు. అలాగే గ్రామాల్లోని చిన్న పిల్లలకు చాక్లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెఎస్‌పి నిర్వాహకులు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో భాగంగా గిరిజన గ్రామాల్లో వృద్ధులకు రంగులను, బియ్యంను పంపిణీ చేసినట్లు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వారు స్పష్టం చేశారు. పద్మాపురం వార్డ్ సభ్యులు బురిడీ దేముడు, గ్రామ నాయుడు రఘు కుర్మన్న, రామస్వామి పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు



యలమంచిలి, నవంబర్ 23, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు డీఎస్పీ సత్యనారాయణ విలేకరుల సమావేశంలో తెలిపారు. యలమంచిలి పట్టణంలో టౌన్ పోలీస్ స్టేషన్‌లో డిఎస్పి సత్యనారాయణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యలమంచిలి పట్టణంలో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్నదని దీనిని అదుపులోకి తెచ్చేందుకు సిఐగా ఫోర్ పట్టణ ఎస్సై పాపినాయుడు ట్రాఫిక్ ఎస్ఎల్‌తో చర్చించి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని మైనర్లకు ద్విచక్ర వాహనాలు కార్లు ఇచ్చిన ఎడల వారు ప్రమాదానికి గురైతే ఆ బాధ్యత వారి తల్లిదండ్రులకు బండి యజమానులే బాధ్యత వహించాలని వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు మైనర్లకు ఎటువంటి పరిస్థితుల్లోనే డ్రైవింగ్‌కి వాహనాలు ఇవ్వరాదని సూచించారు. ఇలా ఎవరైనా పోలీసులకు చిక్కినచో కేసు నమోదు చేస్తామని కఠినంగా వ్యవహరిస్తామని కూడా తెలిపారు. యలమంచిలి పట్టణంలో గంజాయి వాడకం యువత ఎక్కువగా బానిసవుతున్న దృశ్య దీనిపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ప్రత్యేక మెగా కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరికైనా ఎక్కడైనా ఎటువంటి సమాచారం ఉందో పోలీస్ అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని అలా మద్యం సేవించనచో కఠినంగా శిక్షించబడతారని కూడా తెలిపారు. యలమంచిలి పట్టణంలో ప్రధానంగా గ్రామీణ బ్యాంకు దగ్గరలో ప్రభుత్వం మద్యం దుకాణం వల్ల పక్కనే అడ్డుగా వాగ్దేవి కాలేజ్ గర్ల్స్ హాస్టల్ ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని డిఎస్పి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగా దీనిపై తక్షణమే స్పందించిన డి.ఎస్.పి ఉన్నత అధికారులతో మాట్లాడి సాధ్యమంత త్వరలోనే అక్కడి నుంచి షాపును వేరే చోటకి తరలించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. సిఐ గఫూర్ పట్టణ ఎస్సై పాపి నాయుడు రూరల్ ఎస్సై సన్నీ బాబు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం

యలమంచిలి, నవంబర్ 23, ప్రభాతవార్త



యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏటికొప్పాక సచి వాలయం టూలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్ర మంలో ఎంపీపీ బోదుపు గోవింద్ జడ్పిటిసి సేనాపతి సంధ్యా రాము పాల్గొన్నారు. ఎంపీపీ బోదుపు గోవింద్ సంక్షేమ పథకాలు డిజిటల్ బోర్డుని ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా యలమంచిలి మండలం ఏటికప్పాక గ్రామంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని పేద మధ్యతరగతి కుటుంబాలు జగనన్న సంకేం పథకాలతో అభివృద్ధి అవ్వాలని వాళ్ళ ముఖంలో చిరునవ్వును చూస్తున్నామని గత టిడిపి ప్రభుత్వానికి మన ప్రభుత్వం మనందరి ప్రభుత్వం జగనన్న ప్రభుత్వానికి తేడాని గుర్తించాలని మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అవుతే ఈ సంక్షేమ పథకాలు తర్వాత కూడా కొనసాగుతాయని చెప్పారు. ఎంపీపీ బోదుపు గోవింద్ మాట్లాడుతూ ఒక సచివాలయం టూ పరిధిలో 50 కోట్లకు పైగా సంక్షేమ పథకాలు ఇవ్వడం జరిగిందని చెప్పడం జరిగింది తర్వాత జెండా ఆవిష్కరించి నైటు గ్రామంలో బస్సు చేయడం జరిగింది కార్యకర్తల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షులు కొల్లి త్రినాథ ఎంపీడీవో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ప్రతాప్ బాబు వైసిపి నాయకులు కారణం రవి ఎంపీటీసీ నాగిరెడ్డి అచ్చి నాయు దుకన్వీనర్లు ఇన్చార్జ్ శ్రీనివాసరావు వైసీపీ నాయకులు వి.బంగారు బాబు దిమిలి రమణబాబు పెదపూడికుమారి జడ్పీస్కూల్ చైర్మన్ దేవరపల్లి రమణ ఎంపీపీ స్కూల్ చైర్మన్ మల్లేటి ప్రసాదు వార్డ్మెంబర్లు ఎర్రం శెట్టి రమణ ఇసరపు శీను జామి వెంకట్ రమణ కొత్తవల శీను ఎడ్ల అప్పారావు ఎక్స్ జడ్పీ స్కూల్ చైర్మన్ నాగిరెడ్డి సత్యనారాయణ మైలారి కుంచ శ్రీను బొడ్డ శీను గోవిందు అన్నం వెంకినాయుడు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వాలంటరీలు సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన



యలమంచిలి, నవంబర్ 23, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో పరవాడ డిఎస్పి సత్యనారాయణ యలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ ఆదేశాలతో పట్టణంలో గల ప్రైవేట్ స్కూల్ బస్సులు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ ఎస్సై పాపినాయుడు, ఏఎస్ఐ నాయుడుబాబు డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ నిబంధనలను పాటించకపోవడం వల్ల జరిగే నష్టాలను వివరించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు సూచనలు చేశారు ఎక్కువ మంది పిల్లలను ఆటోలో ఎక్కించుకోరాదని వెనకవైపును డ్రైవర్ సీట్ పక్కన పిల్లలను కూర్చోబెట్టుకోరాదని సూచించారు. రాబోయే రోజుల్లో స్పెషల్ డ్రైవ్ కూడా చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. పట్టణంలో గల భాష్యం శ్రీ చైతన్య ప్రైవేట్ స్కూల్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మాట ఇస్తే మాటపై నిలబడే ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి

### మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు



మునగపాక,నవంబర్ 23, ప్రభాతవార్త

మాట ఇస్తే మాటపై నిలబడే ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆడారి అచ్చియ్య నాయుడు అన్నారు. మండల కేంద్రమైన మునగపాక సచివాలయం-2 పరిధిలోని, తిమ్మరాజుపేట గ్రామంలో గడపగడపకు బుధవారం ఆంధ్రకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2019లో సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఆయన హామీ ఇచ్చిన నవరత్న పథకాలను 90% మేరకు నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. గతంలో 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా పదవిని చేపట్టి ఆంధ్రప్రదేశ్‌ను అధోగతి పాలు చేసిన నాయకుడు చంద్రబాబు అన్నారు. డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీ, బ్యాంకుల్లో ఉన్న బంగారం రుణమాఫీ, నిరుద్యోగులు నెల నెల రెండు వేల నిరుద్యోగ భృతి అని హామీ ఇచ్చి గాలికి వదిలిన నాయకుడు చంద్రబాబు అన్నారు. 2024 ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకునేందుకు చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ సిద్ధమయ్యారన్నారు. వారి మాటలు నమ్మి తెలుగుదేశం, జనసేనకు ఓటు వేస్తే రాష్ట్రం అన్ని విధాల నష్టపోతుందన్నారు. కావున అభివృద్ధి కోసం మరల జగన్నే సీఎం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పెంటకోట స్వామి సత్యనారాయణ, యలమం చిలి మార్కెట్ కమిటీ చైర్మన్ పిల్లి కనకమహాలక్ష్మి అప్పారావు, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు టెక్కలి వీరకొండరావు, మునగపాక పిఏసిఎస్ పర్సన్ ఇంచార్జ్ కొనపల్లి రామ్మోహన్రావు, మండల పార్టీ కన్వీనర్ పొలిమేర గణేష్, గ్రామ సర్పంచ్ భీమీశెట్టి మంగలక్ష్మి కృష్ణారావు, గ్రామ ఉపసర్పంచ్, మండలం బీసీ సెల్ అధ్యక్షులు కాండ్రేగులు జగన్ ఎంపీటీసీ శరగడం అప్పల నరసమ్మ, గ్రామశాఖ అధ్యక్షులు ఆడారి వెంకట్ గణేష్, సచివాలయం కన్వీనర్లు శరగడం నూకరత్నం, శరగడం జగన్నాథ రావు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మందా రాము, గృహసారధులు, వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

## బాల కార్మికుల చేత వెట్టిచాకిరి చేయిస్తే చర్యలు తప్పవు

హుకుంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త

హోటల్లో దుకాణాలలో బాల కార్మికుల చేత వెట్టిచాకిరి చేయిస్తే చర్యలు తప్పవని కార్మిక శాఖ జిల్లా ఇన్చార్జ్ పి.సుజాత హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ కమిషనర్ ఏపీ విజయవాడ వారి ఆదేశాల మేరకు ఈనెల 20వ తేదీ నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు బాల కార్మికుల తనిఖీ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడుతూ, పాడుతూ చదువుకునే వయస్సు పిల్లలకు కార్మికులుగా తయారుచేసి హోటల్‌లలో దుకాణాలలో వినియోగించుకుని వెట్టిచాకరి చేయిస్తున్నారని ఆటువంటి వారిపై చర్యలు తప్పవు అన్నారు. గురువారం స్థానిక మండల కేంద్రంలో ప్రత్యేకతనికి నిర్వహించమన్నారు. ఈ తనిఖీలలో కొంతమంది. బాల కార్మికులు హోటల్‌లో పనిచేస్తున్నట్టుగా గుర్తించి హోటల్ యజమానిపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. మండల పరిధిలో గల దుకాణాలలో గాని హోటల్లో గాని బాల కార్మికుల చేత పనులు చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారినీ బాలచంద్రామణి దేవి, స్థానిక పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ జలంధర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హాసిన తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలి



హుకుంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త

అల్లూరు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి సర్పంచులు పోలీస్ శాఖతో సహాయ సహకారాలు అందించాలని డిఐ జి హరికృష్ణ కోరారు. మండల కేంద్రంలో గల స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం సర్పంచ్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా చేయడానికి సర్పంచ్‌ల అవసరం కావాలని ఆయన కోరారు. గ్రామాలలో సర్పంచ్ పరిధిలో ఎవరైనా గంజాయి మొక్కలు నాటినట్లయితే వాటిని నిరోధించడానికి వారికి అవగాహన కల్పించి వినట్లయితే పోలీస్ శాఖకు సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా గంజాయిని మైదాన ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తు పట్టుబడిన వారి పేర్లను నమోదు చేయాలని తెలిపారు. విద్యార్థులు ఎక్కువగా గంజాయికి బానిసై మత్తులో తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అటువంటి వారికి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గంజాయికి దూరంగా ఉండేటట్టు చర్యలు చేపడతామన్నారు. మారుమూల గ్రామాలలో గిరిజనులు గంజాయి పంటలకు బదులుగా అంతర్ పంటలగు రాజమ చిక్కుళ్ళు, మిరియాలు, కాఫీలు, వంటివి పంటలు పండించి ఆర్థిక లాభాలు పొందాలని ఆయన పేర్కొన్నారు. అంతర్ పంటలకు కావలసిన విత్తనాలు స్థానిక ఐటీడీఏలలో దొరుకుతుందని ఎవరికైనా విత్తనాలు కావలసినప్పుడు పోలీసు శాఖతో సంప్రదించి విత్తనాలు పొందాలని తెలిపారు. గంజాయి మత్తుకు బానిసలైన విద్యార్థులకు, గంజాయి పంటలు నిరోధించడానికి సర్పంచ్‌ల పాత్ర ఎంతో అవసరమని కావున సర్పంచులు తమవంతు సహకారాలు అందించి గంజాయి రహిత జిల్లాగా తయారు చేయడానికి సర్పంచుల కృషి అవసరమని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తుషల్ షిన్ హా, ఏఎస్ పి ధీరాజ్, ఎస్సై సతీష్ తదితరులు పాల్గొన్నారు.


## గంజాయి నిర్మూలనకు అన్నిశాఖలు సహకరించాలి : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా




పాడేరు, నవంబర్ 23, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ అధ్యక్షతన జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎన్‌డిపిఎస్ కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కమిటీలో పోలీస్ శాఖతో పాటు అటవీశాఖ, ఆర్టీసి, విద్యాశాఖ, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ మీటింగ్‌లో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా మాట్లాడుతూ గంజాయి సాగుపై రవాణా అరికట్టడానికి అన్ని శాఖల అధికారులు సహకరించాలని ఎస్పీ కోరారు. ముఖ్యంగా ప్రక్క రాష్ట్రం ఒడిశా నుండి గంజాయి అల్లూరి సీతారామరాజు జిల్లా గుండా ఇతర ప్రాంతాలకు రవాణా జరుగుతుందని దీన్ని అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి సాగు నిర్మూలించాలని, అల్లూరి జిల్లాలో యువతీ యువకులు, విద్యార్థులు బానిస కాకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కో-ఆర్డినేషన్ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. గంజాయిపై విద్యార్థుల్లో విద్యాశాఖ అవగాహన తీసుకురావాలన్నారు. గంజాయి నిర్మూలనకు దానిపై అవగాహనా కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ఎవరికైనా గంజాయి సాగు కోసం గాని, రవాణా కోసం గాని సమాచారం తెలిసినట్లయితే ఎన్‌డిపిఎస్ సెల్ ఫోన్ నెంబర్ 9381123100కు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ హామీ ఇచ్చారు. అడిషనల్ యస్.పి.అనిల్ కుమార్, ఎస్ఈబి జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, డిఎస్బీ ఇన్స్‌పెక్టర్ ఎల్.హిమగిరి, డిఎఫ్ఓ వినోద్ కుమార్, విద్యాశాఖ సూపరింటెండెంట్ కే.చక్రధర్ రావు, ఆర్టీసి అధికారి బిఆర్‌వి ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రజల ముంగిటకే ప్రభుత్వ పాలన : నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. గురువారం నర్సీపట్నం మండలం వేములపూడి పంచాయతీలో రూ.43.60లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాలను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ముంగిటకే పాలన అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రతీ 2వేల జనాభా కలిగిన ప్రాంతంలో ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, తద్వారా ప్రజల ముంగిటకే ప్రభుత్వం సేవలు అందుతున్నాయన్నారు. రైతుల సౌకర్యార్థం గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను నిర్మించడం జరిగిందని, ఆ కేంద్రాల్లో రైతులకు సంబంధించిన అన్ని సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఎంపిపి సుర్ల రాజేశ్వరి, సీనియర్ నాయకులు బోళెం నరసింహమూర్తి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్యనారాయణస్వామి వ్రతములు



నర్సీపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టంలోని శ్రీరమాస మేత సత్యనారాయస్వామి వారి దేవస్థానంలో గురువారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. కార్తీక మాసం తొలి ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పెరవిల్లి భద్రాచల రామం ఆధ్వర్యంలో దంపతులతో శాస్త్రోక్తంగా వ్రతాలు చేయించారు. మొదటి వ్రతం ఉదయం 6 గంటలకు నిర్వహించగా రెండో వ్రతం 9.30 వ్రతం నిర్వహించారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

# అర్హత కలిగిన మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ



మక్కువ, నవంబర్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉన్న హెచ్‌పి గ్యాస్ గొడౌన్ ఆవరణలో అర్హత కలిగిన మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ జరిగింది. మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి ప్రసాదరావు నాయుడు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 120 మందికి ఈ ఉచిత గ్యాస్ కనెక్షన్‌లను మామిడి ప్రసాదరావు నాయుడు పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిరుపేదలు, తెల్లరేషన్‌కార్డు కలిగిన మహిళలలకు ప్రధానమంత్రి ఉజ్వలయోజన పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్‌లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఈ పథకాన్ని సక్రమంగా వినియోగించుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అరుకు పార్లమెంటు వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ పి.మల్లేశ్వరరావు, మండల టీడీపీ ప్రదాన కార్యదర్శి గౌరీశంకరరావు, వివిధ గ్రామాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి



గుర్ల, నవంబర్ 23 ప్రభాతవార్త

ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడు ఒక్కరి వల్లే సాధ్యపడుతుందని జిల్లా టిఎన్‌టియు ఉపాధ్యక్షుడు గొర్లె రామునాయుడు పేర్కొన్నారు. గురువారం గుజ్జింగివలస గ్రామంలో బాగు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో కార్యకర్తలతో పర్యటించి అక్కడ ప్రజలతో మాట్లాడి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అందజేయనున్న పథకాలు బాండ్లు అందజేశారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు అధికారంలోకి రాగానే అందజేయనునన పథకాలపై ప్రజలకు వివరించారు. జగన్ పరిపాలన వల్ల ప్రజలు విసుగు చెందారని, చంద్రబాబు పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు శ్రేయస్సే కోసం చంద్రన్న సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బూడి ఆదినారాయణ, సిరుగుడి కనకయ్య, దూబ ఆదినారాయణ, అట్టాడ చిన్న, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన పశుసంవర్ధకశాఖ



మక్కువ, నవంబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని మార్కొండపుట్టి పంచాయతీ పెదమాశిల గ్రామంలో గురువారం ఉచితంగా పశువులకు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. మండల పశువైద్యాధికారి కె.పొలందొర సుమారు 50 పశువులకు కృత్రిమ గర్భదారణ చేసి గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించారు. వంద జీవాలకు నట్టు వ్యాధి రాకుండా మందులు పంపిణీ చేశారు. పశువులు ఉన్న రైతులకు ఆరోగ్య సురక్ష కార్డులను అందించాలని సిబ్బందికి సూచించారు. శీతాకాలంలో పశువులను గురించి పశు విజ్ఞాన సదస్సును నిర్వహించి పశు యజమానులకు అవగాహన కల్పించారు. పశువులకు వచ్చే వ్యాధుల పట్ల అజాగ్రత్తగా వ్యవహరించకుండా వెంటనే తమ సిబ్బందికి తెలియజేయాలని టీకాలు నట్ట నివారణ మందులను తప్పకుండా వాడాలన్నారను. అనంతరం పశువులకు అవసరమైన మందులను స్థానిక ఎంపిటిసి బాగ్యలక్ష్మి చేతుల మీదుగా రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో విఎఎ సాయిలక్ష్మి, గోపాలమిత్ర కుప్పిలి సోమశేఖర్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసిపి ప్రభుత్వాన్ని గెలిపించాలి



దత్తిరాజేరు, నవంబర్ 23 ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఓటేసి గెలిపించుకోవాలని ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి అన్నారు. ఇంగిలాపల్లి సచివాలయం వద్ద ఆంధ్ర రాష్ట్రానికి జగనే కావాలి అనే కార్యక్రమం గురువారం నిర్వహించారు. వైసిపి జెండాను మండల పార్టీ అధ్యక్షుడు రాపాక కృష్ణార్జున ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించడం జరిగిందన్నారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గార్బపు విజయలక్ష్మి, వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యఓఉడు రాపాక కృష్ణమూర్తి, జెసిఎస్ కన్వీనర్ మహాదవ ఫణీంద్ర, టెలికం బోర్డు డైరెక్టర్ దత్తి చిరంజీవి, సచివాలయం కన్వీనర్లు శ్రీనివాసరావు, సత్తిబాబు, శ్రీను, కోఆపరేటివ్ డైరెక్టర్ చుక్క మురళీ, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చంద్రబాబును ఆశీర్వదించండి



గరివిడి, నవంబర్ 23 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఆశీర్వదించాలని జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున ప్రజానీకానికి కోరారు. చంద్రబాబు మిని మేనిఫెస్టో ద్వారా మహిళల జీవనస్థితి మారుతుందని ఆయన పేర్కొన్నారు. గరివిడి పట్టణంలో టీడిపీ కాలనీలలో బాబు షూరిటీ, భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇంటింటికి వెళ్ళి మినీ మేనిఫెస్టో ప్రతులను అందించారు. చంద్రబాబునాయుడుకి అండగా ఉండాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్, రానున్న తరాల జీవితాలు మెరుగుకు చంద్రబాబునాయుడు అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టీడీపీ అధ్యక్షుడు సారిపాక సురేష్, కార్యదర్శి యజ్జపురపు సత్యం, తూతు శ్రీను, ముదునూరు వెంకటపతిరాజు, కుమారపు రమణ, గొట్టి ముక్కల సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

# డీపీఎల్ స్కూల్లో వ్యాసరచన పోటీలు



శృంగవరపుకోట, నవంబర్ 23 ప్రభాతవార్త

ఎస్.కోట శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మండలంలోని భవానీనగర్ డీపీఎల్ స్కూల్లో గురువారం ఆచార్య దేవోభవ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్లో తొమ్మిదోతరగతి చదువుతున్న గల్లా వేద అనే విద్యార్థిని ఆంగ్ల మాధ్యమ విభాగంలో మండల స్థాయిలో మొదటి బహుమతి సాధించి ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా సమితి నిర్వాహకులు గల్లా వేదని ఆశీర్వదించి జాపికను, ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు పాఠశాల విద్యార్థిని సాధించిన ఘనతను డీపీఎల్ స్కూల్ అధినేత డాక్టర్ వరలక్ష్మి, పాఠశాల ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్, పాఠశాల ముఖ్య సహాధారు రాజాబాబు ఈ సందర్భంగా వేదని ఆమె తల్లిదండ్రులను అభినందించి సత్కరించారు. తమ పిల్లలను చదువుతో పాటు అన్ని రంగాలలో ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యానికి ప్రిన్సిపల్, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# 300 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్‌లు పంపిణీ



సాలూరు, నవంబర్ 23 ప్రభాతవార్త

శ్రీ భగవాన్ సత్యసాయిబాబా జన్మదిన సందర్భంగా గురువారం ఉదయం సాలూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సత్యసాయి లయన్స్‌క్లబ్ వారు మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి బి.రాజకుమార్, ప్రభుత్వ హైస్కూల్ హెచ్ఎం బి.అప్పలనాయుడు, లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ రంభ రజనీకాంత్ చేతుల మీదుగా సుమారు 300 మంది విద్యార్థులకు పెన్‌లు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ శ్రీ భగవాన్ సత్యసాయి బాబా స్ఫూర్తిగా విద్యార్థులు కలిగి ఉండాలని, బాగా చదువుకుని పుట్టిన ఊరుకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. లయన్స్‌క్లబ్ కార్యదర్శి కె.సత్యనారాయణ, ట్రెజరర్ చిప్పాడ ప్రసాదరావు, సభ్యులు కొల్లి గిరిబాబు, ఎం.ఎ.రాజు, గౌరీశంకర్, సంతోష్‌కుమార్, సతీష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.కోటలో ట్రాఫిక్ సమస్యలు



శృంగవరపుకోట, నవంబర్ 23 ప్రభాతవార్త

ఎస్.కోట పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. దేవీబొమ్మ జంక్షన్ నుంచి వన్‌వే‌ట్రాఫిక్ జంక్షన్ వరకు ఎక్కువగా ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ రహదారిలో రోడ్డుకు ఇరువైపులా వ్యాపార షాపులు ఎక్కువగా ఉన్నాయి. షాపులకు ఎదురుగా నిత్యం పలు వాహనాలు నిలిపివేయడంతో రద్దీ పెరిగి ట్రాఫిక్ సమస్య ఏర్పడి వచ్చే పోయే వాహనాల రాకపోకలు అంతరాయం ఏర్పడుతుంది. ఈ రహదారి ఇటు దర్మవరం అటు జామి మీదుగా విజయనగరం వెళ్ళి ప్రదాన రహదారి కావడంతో ట్రాఫిక్ సమస్యలు అధికమవుతున్నాయి. నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా పోలీసులు స్పందించి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

# వైఎస్సార్ కల్యాణమస్తు నాలుగవ విడత నిధులు విడుదల



పార్వతీపురం, నవంబర్ 23 ప్రభాతవార్త

వైఎస్సార్ కల్యాణమస్తు నాల్గోవిడత నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 697మంది దంపతులకు మంజూరైన నాలుగు కోట్ల తొంబయిదు లక్షల నలబై ఐదు వేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర నిశాంత్‌కుమార్, అధికారులు లబ్ధిదారులు వర్చువల్‌గా హాజరయ్యారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మీట నొక్కి డబ్బులను నేరుగా లబ్దిదారుల ఖాతాలలోనికి జమ చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోదించేందుకు, మహిళలకు కనీస విద్యనందించేందుకు కల్యాణమస్తు కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించేందుకు అమ్మఒడి, నాడు నేడు వంటి కార్యక్రమాలు, వారి వివాహాన్ని గౌర ప్రదంగా జరిపించేందుకు ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనార్టీలు, ద్వివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు వైఎస్సార్ కల్యాణమస్తు ద్వారా ముస్లిం మైనారిటీ వర్గాల ఆడపిల్లలకు వైఎస్సార్ షాదీ తోఫా ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్‌కు స్థలం కేటాయింపు



గరుగుబిల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త

ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్‌కు అవసరమైన దాదాపు ఐదు ఎకరాలను మండల తహశీల్దార్ కార్యాలయం అధికారులు పార్వతీపురం రవాణాశాఖ అధికారులు గురువారం అప్పగించారు. మండల పరిధిలోని నాగూరు గ్రామ సమీపంలోని గతంలో అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ నిమిత్తం భూమిని సేకరించారు. అయితే ఇళ్లస్థలాలకు కేటాయించగా మరికొంత భూమి ప్రస్తుతం ఖాళీగా ఉంది. ఈ మేరకు గతంలో పార్వతీపురం రవాణాశాఖాధికారులు ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్ నిమిత్తం ఐదు ఎకరాల స్థలమును కేటాయించాలని కోరుతూ రెవెన్యూశాఖాధికారులకు ప్రతిపాదనలను అందజేశారు. రవాణాశాఖ అదికారులు అందజేసిన ప్రతిపాదనల మేరకు జిల్లా అధికారుల అనుమతితో ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్‌కు నాగూరు గ్రామంలో ఐదు ఎకరాల స్థలామును కేటాయించడం జరిగిందని మండల తహశీల్దార్ గేదెల వెంకట జనార్థన్ తెలిపారు. తహశీల్దార్ సూచనలు మేరకు బుధవారం పార్వతీపురం ఎం.వి ఇన్‌స్పెక్టర్ కాశీరాం నాయక్‌కు మండల సర్వేయర్ బి.శ్రీనివాసరావు స్థలమును అప్పగించారు. ఇది ఇలా ఉండగా రవాణాశాఖకు ప్రస్తుతం కేటాయించిన స్థలంలో ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్‌తో పాటు భవిష్యత్ లో వాహనాల ఫిట్‌నెస్‌ను ఇక్కడే తనిఖీ చేయనున్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న వారికి ఇక్కడి తనిఖీలను చేయనున్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ వెలగాడ నాగరాజు, సిబ్బంది మందరాడ సుధాకర్ తదితరులు ఉన్నారు.

# బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం

కొత్తవలస, నవంబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని అప్పన్నదొరపాలెం గ్రామంలో గొరపల్లి రాము ఆధ్వర్యంలో గురువారం బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ తెలుగుదేశం యువనేత గొంపకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్ళీ టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని బాబు ముఖ్యమంత్రి ఆయన వెంటనే యువతకి ఉపాధి అవకాశాలతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే రాష్ట్రంలోని ఎక్కడ చూసిన అవినీతి, దోపిడి, దౌర్జన్యంలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆయన తెలిపారు. మండల అధ్యక్షుడు గొరపల్లి రాము, వేపాడ మండల అధ్యక్షుడు గొంప వెంకటరావులతో పాటు టీడీపీ నాయకులు, కర్తలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప అంబలం పూజ



వేపాడ, నవంబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని చినగుడిపాల గ్రామంలో అయ్యప్ప అంబలం పూజ అత్యంత వైభవంగా జరిగింది. గురుస్వామి, స్థానిక సర్పంచ్ బోజంకి రామునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అంబలం పూజలో అయ్యప్ప నామ స్మరణతో చిన్న గుడిపాల గ్రామ అంతా మార్మోగి పోయింది. ముఖ్యంగా విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలకు సంబందించిన అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాడం వారు ఆలపించిన అయ్యప్ప భజనలు, పూజలతో భక్తులు, స్థానిక ప్రజలు కూడా అయ ్యప్ప నామస్మరణతో పులకించిపోయి స్వామివారి ప్రసాదాలను స్వీకరించడంతో అంబలం పూజ ఘనంగా జరిగింది.

# వైఎస్సార్ ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం

## ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర

బొబ్బిలి/రామభద్రపురం, 23 నవంబర్ ప్రభాతవార్త



వైఎస్ ఆర్ ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం జరుగుతుం దని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర స్పష్టం చేశారు. విజయనగరం జిల్లా బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో గురు వారం వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర జరిగింది. దీనికి ముందు నియోజకవర్గ పరిధిలోని రామభద్రపురం మండల కేంద్రంలో వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ముందుగా ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర మాట్లాడుతూ అన్ని కులాలకు సమ న్యాయం జరిగిందంటే అది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి వల్లేనన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బిసీలకు ,అగ్రకుల పేదలకు సమ న్యాయం చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమానికి ఆయన ప్రవేశ పెట్టిన పథకాలు ఘనత అనన్య సామాన్యమన్నారు. ఉత్తరాంధ్రకు గత ప్రభుత్వంలో అన్నివిధాలుగా నష్టం జరిగిందని, చంద్రబాబు ప్రభుత్వం అగ్రవర్ణాలకే పెద్ద పీట వేసిందని విమర్శించారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో సీఎం జగన్ విశాఖను పరిపాలనా రాజధానిగా చేస్తున్నారన్నారు. చంద్రబాబు తప్పు చేశాడు కాబట్టే జైలుకు వెళ్ళాడని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో జగన్ పాలన సాగుతోందన్నారు. ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ప్రజా రంజకమైన పాలన అందిస్తోందనడంలో సందేహం లేదన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రజా రంజకంగా పరిపాలించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దే అన్నారు. సుజయ కృష్ణ రంగారావు మంత్రిగా ఏం సాధించారని ప్రశ్నించారు. విజయనగరం జిల్లాకు జేఎన్‌టియూ,గిరిజన విశ్వ విద్యాలయం,కురుపాంలో వ్యవసాయ కళాశాల, మెడికల్ ,ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. బొబ్బిలిలో రెవిన్యూ డివిజనల్ కేంద్రం ఏర్పాటు చేసి బొబ్బిలి ప్రాంత కల సాకారం చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎంపి బెల్లాన చంద్రశేఖర్‌రావు, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడుబాబు, పార్టీ నాయకులు మామిడి శ్రీకాంత్, బొబ్బిలి పరిశీలకులు రాజారావు, చొక్కాపు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యసాయిబాబా జన్మదిన వేడుకలు



గజపతినగరం, నవంబర్ 23 ప్రభాతవార్త

భగవాన్ శ్రీసత్యసాయిబాబా 98వ జన్మదిన వేడుకలు స్థానిక సత్యసాయి సేవా సమితి గురువారం గజపతినగరంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే గజపతనగరం పట్టణంలో ఆద్యాతిక శోభ సంచరించుకుంది. తెల్లవారుజామునే సుప్రభాత నగర సంకీర్తనతో ప్రారంభమైన ఆద్యాత్మిక కార్యక్రమాలు రాత్రి 9 గంటల వరకు కొనసాగాయి. మందరంలో నవంబర్ 23వ తేదీన జన్మించిన 26 మంది విద్యార్థులకు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు చేపట్టారు. అనంతరం రుద్రాబిషేకం నిర్వహించారు. నారాయణలకు వస్త్రాలను, బియ్యం, పప్పులు, పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం మహా నారాయణ సేవ కార్యక్రమంలో భాగంగా సుమారు నాలుగు వేల మందికి అన్న ప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం 6 నుంచి ప్రారంభమైన పలు ఆద్యాత్మిక సాంస్కృతి కార్యక్రమాలు శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం స్వామివారి దివ్య మంగళ హారతి, ఉయ్యాల ఉత్సవంతో జన్మదిన వేడుకలు ఘనంగా ముగిశాయి.

# సామాజిక న్యాయానికి మరో పేరే జగన్

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

బొబ్బిలి (విజయనగరం జిల్లా) నవంబరు 23 ప్రభాతవార్త

గిరిజన ప్రాంతానికి చెందిన వ్యక్తిని ఉప ముఖ్యమంత్రిని చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని, సామాజిక సాధికా రత అంటే ఇదేనని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. గురువారం సాయంత్రం బొబ్బిలిలో స్థానిక శాసన సభ్యులు శంబంగి వెంకట చినప్పలనాయుడు అధ్యక్షతన వైసీపీ సామాజిక బస్సు యాత్ర జరిగింది. దీనికి ముందు వైసీపీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ పరిధిలోని రామభద్ర పురం నుండి బారీ బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్సు యాత్ర జరిగింది. ఈ సందర్భంగా బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ బొబ్బిలిలో గతంలో ఎన్నడు చూడని అభివృద్ధి జగన్‌మోహ నరెడ్డి పాలనలో చూస్తున్నామన్నారు. ఉత్తరా ంధ్రను అభివృద్ధి చేయడంలో భాగంగానే విశాఖలో పరిపాలన రాజధాని పెట్టాలనే సీఎం జగన్ ఆలోచన అని, ఇది ఉత్తరాంధ్రా కి సువర్ణ అవకాశమని అన్నారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తులను ప్రజా ప్రతినిధులుగా చేయడమే కాకుండా ఉన్నత పదవులు ఇచ్చి జగన్ తన పక్కన కూర్చోబెట్టుకున్నారని, సామాజిక న్యాయానికి, సాధికారతకి ఇదే నిదర్శనమని అన్నారు. బిసిలకు 17 మంత్రి పదవులను ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుం దన్నారు. విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ బొబ్బిలికి రెవిన్యూ డివిజన్ తెచ్చి ఈ ప్రాంత ప్రజల కల సాకారం చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. బొబ్బిలిలో సాధికార యాత్రకు వచ్చిన అశేష జన వాహినిని చూస్తుంటే పట్టలేని ఆనందంగా ఉందన్నారు. దీనిని బట్టి శంబంగి వెంకట చినప్పలనాయుడును మళ్ళీ ఎమ్మెల్యే స్థానంలో కూర్చో బెడతారన్న భరోసా వచ్చిందన్నారు. ఈ ప్రాంతంలో చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యపై దృష్టిపెడతామని అన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని దానిని వైసీపీ ప్రభుత్వంలోని మంత్రి బొత్స సత్యనారాయణతో పాటు తామంతా కలిసి సరిదిద్దుతామని మజ్జి శ్రీనివాసరావు ఈ సందర్భంగా హామీ తాగునీరు ,సాగు నీరు, తదితర ప్రజల అవసరాలను గుర్తించి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని అన్నారు.గత పాలకులు చేయని అభివృద్ధిని బొబ్బిలి ప్రాంతానికి ఎమ్మెల్యే శంబంగి చేసి చూపించారని అన్నారు. సుజయ కృష్ణ రంగారావు మంత్రి పదవి కోసం వైఎస్ఆర్‌నుండి తెలుగుదేశం పార్టీలోకి వెళ్ళిపోయారని, ఎమ్మెల్యేగా, మంత్రిగా ఆయన బొబ్బిలికి చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. పైగా వైసీపీ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే శంబంగి మాట్లా డుతూ బొబ్బిలిలో మున్సిపల్ ఛైర్మన్‌గా బేబీనాయన ఎన్ని సమావేశాలకు హాజరయ్యారో చెప్పగలరా అని ప్రశ్నించారు. అలాంటి వ్యక్తికి అబివృద్ధి అంటే ఎలా తెలుస్తుందని ఆక్షేపించారు. ఇందిరమ్మ కాలనీ, వైఎస్ఆర్ కాలనీలలో, నాయుడు కాలనీలలో పలు అభివృద్ధి పనులు చేసామని అన్నారు. అభి వృద్ధికి సహకరిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మో హనరెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేయడం మన కర్తవ్య మన్నారు. ఉప ముఖ్యమంత్రి, సాలూరు ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర, ఎమ్మెల్యేలు జోగారావు, బొత్స అప్పల నరసయ్య, పప్పుశ్రీవాణీ, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్‌సీ పెనుమత్స సూర్య నారాయణ రాజు, మున్సిపల్ ఛైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు, కోఆర్డినేటరు శంబంగి వేణుగోపాలనాయుడు, శ్రీకాంత్,ఎంపిపి శంబంగి లక్ష్మి, సంకిలి శాంతకుమారి సభలో పాల్గొన్నారు.

# మున్నామైఖైల్ డ్యాన్స్ అకాడమి మూడోస్థానంలో ఆనందకరం

విజయనగరం అర్బన్, నవంబర్ 23 ప్రభాతవార్త



అంతర్జాతీయస్థాయి డ్యాన్స్ పోటీల్లో నగరానికి చెందిన మున్నామైఖైల్ డ్యాన్స్ అకాడమి మూడోస్థానంలో నడవడం ఆనందంగా ఉందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. గురువారం కోలగట్ల స్వగృహంలో మున్నామైఖైల్ డ్యాన్స్ విజేతలైన వంశీకసింగ్, దర్శన్‌సురాన, ప్రదీప్‌కుమార్‌లకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డ్యాన్స్ అకాడమీ చైర్మన్ మున్నా మాట్లాడుతూ ఐఐజిఎఫ్ 2023 డ్యాన్స్ పోటీలు ఈ నెల 18,19 తేదీల్లో శ్రీలంకలో జరిగాయని తెఇపారు. అంతర్జాతీయ పోటీల్లో తమ అకాడమీ డ్యాన్సర్స్ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారన్నారు. డ్యాన్స్‌కు పోటీలకు ముందు డిప్యూటీ స్పీకర్ ఆశీస్సులు పొందామని మళ్ళీ అంతర్జాతీయ స్థాయిలో మూడో స్థానంలో నిలిచిన తరువాత ఆయన వద్దకు వచ్చి అభినందనలు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో మరింత ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు చేకూరుస్తామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఇండియన్ బ్యాంక్
శ్రీకాకుళం మెయిన్ బ్రాంచ్
అంబేద్కర్ విగ్రహం దగ్గర, గ్రౌండ్ ఫ్లోర్, రెవెన్యూ గెస్ట్ హౌస్, ఆర్‌టిసి కాంప్లెక్స్ ఎదురుగా, శ్రీకాకుళం - 532001 (ఆం.ప్ర).
ఫోన్ : 08942-222495, 224600

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన
"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, శ్రీకాకుళం మెయిన్ శాఖ యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.26-12-2023న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, శ్రీకాకుళం మెయిన్ శాఖకు బకాయి మొత్తం ది.09-08-2021 నాటికి రూ.24,12,896/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల తొంభై ఆరు రూపాయలు మాత్రము) తదుపరి జమకాదు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత /తనఖాదారు(లు): మెస్సర్స్ నాయుడు HDPE పైప్స్ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్ : శ్రీ పల్లె రమణ, తండ్రి : తావదు (ఋణగ్రహీత), డి.నెం2-31, మెయిన్ వీధి, పెద లింగాలవలస గ్రామం, లావేరు మండలం, శ్రీకాకుళం జిల్లా & శ్రీ లూకాలపు అప్పల నాయుడు, [illegible]
ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలంపు తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబరెన్స్ |
| --- | --- | --- | --- | --- |
| ఆస్తి-1: ఆంధ్రప్రదేశ్, విజయనగరం జిల్లా, [illegible] పంచాయితీ, భూలోకపతి వరకట్టు [illegible] గల ఖాళీ స్థలం (యజమాని [illegible]) పెద్ద లింగాలవలస (గ్రామం) [illegible] పడమర : లూకాలపు యశోద [illegible] ఆస్తి-2: ఆంధ్రప్రదేశ్, విజయనగరం జిల్లా [illegible] భూలోకపతి వరకట్టు (గ్రామం [illegible]) సెంట్ల విస్తీర్ణం గల స్థలం శ్రీ [illegible] గారికి లీజుకు ఇవ్వబడినది. [illegible] పెద్దా లింగాలవలస (గ్రామం). [illegible] మెట్ట భూమి, దక్షిణం : బండి [illegible] భూమి, ఉత్తరం : లూకాలపు [illegible] | రూ. 21,64,000/- (ఆస్తి-1) రూ. 17,03,000/- (ఆస్తి-2) | రూ. 2,17,000/- [illegible] రూ. 4,61,000/- | 26-12-2023 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు [illegible] బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- | లేదు |

ఆస్తి ఐడి నెం.: IDIBSRKLM50
ఇ-వేలంలో పాల్గొనదానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.25.12.2023 & సాయంత్రం గం.5:00 నిలకు
వేలం బిడ్ ఫారం మరియు నియమ నిబంధనల వివరముల కొరకు MSTC LTD. వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) [illegible] 23400022 మరియు సర్వీస్ ప్రొవైడర్ [illegible] MSTC LTD. [illegible] ibapiop@mstcecommerce.com [illegible] ibapifin@mstcecommerce.com [illegible] https://ibapi.in [illegible] https://ibapi.in మరియు www.mstcecommerce.com [illegible]
ప్రదేశం : శ్రీకాకుళం
తేది : 20-11-2023
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

# దంత వైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



గజపతినగరం, నవంబర్ 23 ప్రభాతవార్త

గజపతినగరం జాతీయ రహదారి పక్కన కొత్తగా ఏర్పాటైన వెంకట సుద దంత వైద్యశాలను స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య గురువారం ప్రారంభించారు. ఆధునాతన వైద్య పరికరాలతో ఏర్పాటైన ఈ దంత వైద్యశాలను పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అప్పలనర్సయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర లంక సుధారాణి, ఎంపిడివో కె.కిశోర్‌కుమార్, జడ్పీటీసీ గారతవుడు, ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక, సర్పంచ్ బెల్లాన త్రినాధరావు, ఉప సర్పంచ్ మండల సురేష్, పిఎసిఎస్ అద్యక్షుడు కరుణ ఆదినారాయణ, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ సామంతుల పైడిరాజు, బూడి వెంకటరావు, కనకల సుబ్రహ్మణ్యం, రెడ్డి పద్మాతి, పలువురు సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గ్రామీణ కళాకారులకు అండగా ..

అమెరికాలో పుట్టి, పెరిగినా భారతీయ కళలపై ప్రేమను పెంచుకుంది. ఈ కళల్ని ప్రపంచమంతా పరిచయం చేయాలని వైతాళిక ఫౌండేషన్ స్థాపించింది. మరోవైపు గ్రామీణ కళాకారులకు అండగా ఉండేందుకు వి-హబ్‌తో కలిసి పనిచేస్తోంది ప్రీతికా పావిరాల. తన లక్ష్యాలను మనతో పంచుకుందిలా...



నేను పుట్టి పెరిగింది అమెరికాలో. అమ్మానాన్నలది భీమవరం. అమ్మ దీపిక, నాన్న అచ్యుత్‌ప్రసాద్ ఐటి ఉద్యోగి. ఆయన వృత్తి రీత్యా అమెరికాలో స్థిరపడ్డాం. మా అమ్మమ్మ విమల బాగా పాటలు పాడేవారు. ఎవరు అడిగినా కాదనకుండా సాయం చేసేవారు. ఆమె ప్రభావం నాపై ఉంది. అందుకే అమెరికాలో ఉన్నా కూచిపూడి, సంగీతం నేర్చుకున్నా. వీలుదొరికినప్పుడల్లా సేవా కార్యక్రమాలు నిర్వహించేదాన్ని. నాయనమ్మ కోసమని ఐదేళ్ల కిందట మనదేశానికి తిరిగొచ్చి, హైదరాబాద్‌లో స్థిరపడ్డాం. స్కూల్ టూర్‌లో భాగంగా శిల్పారామం వెళ్లినప్పుడు ఎన్నో హస్తకళలని చూశా. వాటిపై అవగాహన లేక, సరైన మార్కెటింగ్ లేక చాలా కళలు ప్రాచుర్యానికి నోచుకోవడం లేదని తెలిసింది. మన కళలని ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేయాలనే లక్ష్యంతో వైతాళిక ఫౌండేషన్ ప్రారంభించా. మా సంస్థకి ప్రపంచ వ్యాప్తంగా 120 మంది వాలంటీర్లున్నారు. వీరంతా భారతీయ కళల పరిరక్షణ కోసమే పనిచేస్తున్నారు.

**అలా మొదలైంది.....** ఓసారి మా ఇంటికి దగ్గర్లోని చీర్స్ ఫౌండేషన్‌కి వెళ్లాను. మాటల మధ్యలో కొంతమంది అనాథ పిల్లలు మాకు నాట్యం నేర్చుకోవాలని ఉన్నా, నేర్పేవాళ్లు లేదని అన్నారు. సరే అని టీచర్ కోసం నా వంతు ప్రయత్నం మొదలుపెట్టా. నలభై యభైమంది టీచర్లతో మాట్లాడితే అతికష్టం మీద కొంతమంది ఒప్పుకొన్నారు. అక్కడుండే పిల్లలకు మా ఫౌండేషన్ తరపున ఉచితంగా నాట్యం, సంగీతం నేర్పిస్తున్న ఆ తర్వాత సికేత తపోవన్‌తోపాటు మరికొన్ని అనాథాశ్రమాలు, ప్రభుత్వ బడులకు వెళ్లి అక్కడ నాట్యం, సంగీతానికి సంబంధించిన సెషన్స్ నిర్వహించాం. వాళ్లలో ఆసక్తి ఉన్న వాళ్లకి క్లాసులు చెప్పడం మొదలుపెట్టాం. నలభై, యాభైమంది టీచర్లతో మాట్లాడితే అతికష్టం మీద కొంతమంది ఒప్పుకొన్నారు. అక్కడుండే పిల్లలకు మా ఫౌండేషన్ తరపున ఉచితంగా నాట్యం, సంగీతం నేర్పిస్తున్నా. ఆ తర్వాత నచికేత తపోవన్‌తోపాటు మరికొన్ని అనాథాశ్రాలు, ప్రభుత్వ బడులకు వెళ్లి అక్కడ నాట్యం, సంగీతానికి సంబంధించిన సెషన్స్ నిర్వహించాం. వాళ్లలో ఆసక్తి ఉన్న వాళ్లకి క్లాసులు చెప్పడం మొదలు పెట్టాం. ఇంతవరకూ 15 అనాథాశ్రమాల్లో.. 110 సెషన్స్ నిర్వహించాం. 400 మంది విద్యార్థులకు చేరువయ్యాం. వీరంతా ఉచితంగా నాట్యం, సంగీతం నేర్చుకుంటున్నారు. ఇందుకోసం అమెరికా, డల్లాస్ అట్లంటాలో మా వాలంటీర్ల సాయంతో నిధులు సేకరిస్తున్నాం.

**చేర్యాల కళకోసం...** గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుతున్నపుడు చేర్యాల మాస్క్‌లు, చిత్రలేఖనం గురించి తెలిసింది. అక్కడ కొంతమంది మహిళలు ఈ కళలో శిక్షణ పొందారు. అనీ దానిపై వచ్చే రాబడి వాళ్లకు సరిపోవడంలేదు. మరేదయినా ఆదాయ మార్గాలని చూపించమని కోరారు. దాంతో వాళ్లకు కావాల్సిన వస్త్రాలు, జిగురు, రంగులతోపాటు ల్యాప్‌టాప్ వంటి వనరులు సమకూర్చాం. ఆధునిక అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులు తీర్చిదిద్దేలా 250 మందికి శిక్షణ ఇస్తున్నాం. కళాఖండాల ప్రచారం. మార్కెటింగ్, రవాణా ఖర్చులు భరించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ కళకు ప్రపంచవ్యాప్తంగా ప్రచారం కల్పించేందుకు వి-హబ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాం. ఒక వెబ్‌సైట్‌ని తీర్చిదిద్దాం. ఒక్క చేర ఆయలతో ఆగిపోఉండా వి-హబ్‌తో కలిసి తెలుగు రాష్ట్రాల్లో హస్తకళలు తయారుచేసే 25 గ్రామాలకూ వెళ్లి జియో ట్యాగింగ్ చేయడానికి కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ ఉత్పత్తులని విదేశాల్లోనూ అమ్మాలన్నదే మా లక్ష్యం. ఫేస్‌బుక్, ఇన్‌స్టా వంటి సామాజిక మాధ్యమాల ద్వారా వీటిని మార్కెటింగ్ చేస్తున్నాం. ప్రస్తుతం నేను 12 క్లాస్ చదువుతూనే ఇస్కారా స్కిన్‌కేర్ అనే స్టార్టప్ కంపెనీని ప్రారంభించా. చందనం,



భృంగరాజ్ వంటివాటితో నాయనమ్మ చెప్పిన చర్మ, కేశ సంరక్షణ రహస్యాలతో మనలో ఒత్తిడిని తగ్గించేలా సౌందర్య ఉత్పత్తులని రూపొందిస్తున్నా. మా హెయిర్ ఆయిల్, చర్మ ఉత్పత్తుల తయారీ బాధ్యత కూడా గ్రామీణ మహిళలకే అప్పగించా. భవిష్యత్తులో వీటి అమ్మకాలతో వచ్చిన లాభాన్ని కూడా ఇవ్వాలనుకుంటున్నా. భారతీయ కళలని ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేయానల్నదే నా కల. ❑

# ఇది ఆరోగ్యం గని..



◆ సీతా ఫలంలో ప్రొటీన్లు, ఖనిజాలు, విటమిన్లు, పీచు, పిండిపదార్థాలు, పొటాషియం, సోడియం, ఐరన్‌లు ఉన్నందున మంచి పోషకాహారం.

◆ ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది.

◆ ఇందులో దండిగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని సూక్ష్మక్రిములతో పోరాడతాయి. రిబోఫ్లేవిన్ నోటిపూత రానీయదు.

◆ గుండెజబ్బులను నివారిస్తుంది. కంటిచూపును మెరుగుపరుస్తుంది. అధిక రక్తపోటును అదుపులో ఉంచుతుంది. వాపును తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

◆ ఇందులోని యాంటీ క్యాన్సర్ గుణాలు క్యాన్సర్లను, ట్యూమర్లను నిరోధిస్తే, మెగ్నీషియం శరీరంలో నీటిని సమంగా ఉంచుతుంది. దానివల్ల కీళ్ల వద్ద ఆమ్లాల ఉత్పత్తిని నిరోధింస్తూవుటుతుంది.

◆ ఈ పండ్లలోని బి-కాంప్లెక్స్ మెదడును ఆరోగ్యంగా ఉంచుతుంది. విసుగు, యాంగ్జయిటీ, ఒత్తిడి, టెన్షన్, డిప్రెషన్‌ల బారి నుంచి కాపాడుతూ ఉత్సాహంగా ఉంచుతుంది.

◆ సీతా ఫలం తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చర్మం ముడతలు పడదు, మృధుత్వం, నునుపుదనం వస్తాయి. యాంటీ ఏజెనింగ్ క్రీమ్‌లా పని చేస్తుందంటే అతిశయోక్తి కాదు. కురులు దృఢంగా, పట్టుకుచ్చులా ఉంటాయి. ◆ రక్తంలో హిమోగ్లోబిన్ తగ్గకుండా చేస్తుంది. మధుమేహం ఉన్నవారు కూడా తగిన మోతారులో ఈ పండు తినొచ్చు. జలుబు, దగ్గ ఉంటే మాత్రం దీనికి దూరంగా ఉండటం మంచిది. ❑

# రాగులతో చుండ్రుకు చెక్ !

రాగులు తింటే రాయిలా ఉంటారని సామెత. పేదవాడి పాలు అని కూడా అంటారు. ఇంత ఆరోగ్యకరమైన రాగులు. అందానికీ మేలు చేస్తాయి. అందమైన చర్మం, ఆరోగ్యవంతమైన జుట్టుకోసం రాగులు ఎంతగానో సహకరిస్తాయి. వృద్ధాప్య లక్షణాలని అడ్డుకుంటాయి.

◗ రాగులు చర్మాన్ని బిగుతూ చేయడంతోపాటు ఎండ వల్ల కలిగే హానినీ అడ్డుకుంటాయి. చెంచాడు రాగిపిండికి, కొన్ని పచ్చిపాలు, తేనె కలిపి మెత్తని పేస్టులా చేసి ముఖానికి పట్టిం చాలి. ఆరాక చల్లటి నీటితో కడిగితే సరి. ఇది చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. ఎండ కారణంగా వచ్చే డార్క్‌స్పాట్స్, మొటిమలను తగ్గించడంలో సాయపడుతుంది. చుండ్రుతో బాధపడేవారికి రాగులతో వేసిన హెర్బల్ హెయిర్‌ప్యాక్ భలేగా ఉపయోగపడుతుంది. నాలుగు చెంచాల రాగిపిండిలో సరిపడా పెరుగు కలిపి కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి అరగంటాగి గాఢత తక్కువ ఉండే షాంపూతో తలస్నానం చేయాలి. జుట్టు బలంగా అవ్వడమే కాకుండా సహజ మెరుపుని సొంతం చేసుకుంటుంది.



◗ రెండు చెంచాల రాగిపిండి, అంతే పరిమాణంలో ఉసిరిపొడి తీసుకుని బియ్యం కడుగు నీళ్లతో మెత్తని పేస్టులా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మాడు నుంచి చివర్ల వరకు పట్టించాలి. ఆరాక రసాయనాల్లేని షాంపూతో తలస్నానం చేయాలి. వారానికి రెండుసార్లు చేస్తే కురులు రాలవు. ◗ కప్పు ఉల్లి రసంలో రెండు చెంచాల రాగిపిండి వేసి బాగా కలిపి అరగంట పక్కన పెట్టేయాలి. ఈ మిశ్రమాన్ని మొదళ్ళ నుంచి చివర్ల వరకు పట్టించాలి. నాణ్యమైన షాంపూతో తలస్నానం చేస్తే సరి. వారానికి రెండు సార్లు ఇలా చేస్తే చుండ్రు తగ్గుముఖం పడుతుంది.

# తులసి కల్యాణం

ఆధ్యాత్మికం

హిందూ పంచాంగం ప్రకారం తులసి వివాహం ప్రతి సంవత్సరం కార్తీక మాసంలోని శుక్ల పక్షం ఏకాదశి తిథి తర్వాత రోజున జరుపుకుంటారు. ఈ రోజున దేశవ్యాప్తంగా తులసి వివాహాన్ని ఘనంగా నిర్వహిస్తారు. దీనితోపాటు వివాహం మొదలైన శుభకార్యాలకు కూడా శుభ ముహూర్తం ప్రారంభమవుతుంది. కార్తీక మాసం అంటేనే ఆధ్యాత్మిక మాసం. పూజ నెల. శివ కేశవులను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. ఇక ఈ నెలలో చేసే తులసి వివాహానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున శ్రీ మహా విష్ణువు. శాలిగ్రామ స్వరూపంతో తులసిని వివాహం చేసుకున్నాడని పురాణాల కథనం. ఆ ఆచారం నేటికీ కొనసాగుతోంది. ఈ రోజున ఎవరైతే తులసి మాత వివాహాన్ని శుభ సమయంలో జరుపుతారో వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలు నెలకొంటాయిని విశ్వాసం. కోరిన కోరికలన్నీ నెరవేరి సంతానం పొందే వరం కూడా లభిస్తుంది. తులసిని శ్రీ మహాలక్ష్మి స్వరూపంగా, శాలిగ్రామాన్ని శ్రీమహావిష్ణువు అవతారంగా భావించి వివాహం నిర్వహిస్తారు. ఈ రోజున తులసి-శాలిగ్రామ వివాహాన్ని ఆచారాల ప్రకారం నిర్వహించడం వల్ల జీవితంలో సానుకూలత ఏర్పడుతుందని నమ్ముతారు. అంతేకాకుండా వివాహానికి సంబంధించిన అడ్డంకులు కూడా తొలగిపోతాయన విశ్వాసం. జీవితంలో



ఒక్కసారైన తులసి కళ్యాణం శాస్త్రోక్తంగా చేస్తే కన్యాదానం చేసినంత ఫలితాలు లభిస్తాయని చెబుతారు. ❑

# బ్లాక్‌హెడ్స్‌తో బాధపడుతున్నారా?

**వాక్యూమ్ హోల్‌లో** చిక్కిన చర్మం అద్దంలో కనిపించదు కాబట్టి ఈ టెక్నాలజీ బాగా ఉపయోగపడుతుంది. ఈ మెషిన్‌కి ఇంటర్‌చేంజ్ హెడ్స్ లభిస్తాయి. వాటిని డివైస్‌కి అమర్చుకునే చోటే.. మాగ్నిఫికేషన్ డిస్‌ప్లే



హై-డోణిరిఫర్: లోన్స్‌తో ఒక కెమెరా ఉంటుంది. దాంతోనే ఫోన్‌లో చర్మం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ విజువల్ ఫేషియర్ బ్లాక్‌హెడ్ వాక్యూమ్ క్లీనర్.. కూలింగ్ అండ్ హీటింగ్ కంప్రెస్ ఫంక్షన్‌తో పని చేస్తుంది. ఇది 40 డిగ్రీల సెల్సియస్ హీటింగ్ ఫంక్షన్‌తో.. బ్లాక్ హెడ్స్ లాగిన తర్వాత.. ఆ రంధ్రాలు పెద్దవి కాకుండా చర్మం కూడుకునేలా చేస్తుంది. దీనిలోని కూలింగ్ ఆప్షన్ చర్మాన్ని చల్లబరుస్తుంది. సాఫ్ట్, నార్మల్, స్ట్రాంగ్ నే ఆప్షన్స్‌తో ఈ మెషిన్ వినియోగించడానికి చాలా సులభంగా ఉంటుంది. మొదట హెడ్స్ మార్చుకుని బ్లాక్ హెడ్స్ తొలగించుకున్నాక. వెనక్కి తిప్పి.. స్టెయిన్‌లెస్ స్టీల్‌తో రూపొందిన మసాజర్‌తో ఆ ప్రదేశంలో మసాజ్ చేసుకోవాలి. దానికే హాట్ అండ్ కూల్ అడ్జస్ట్ చేసుకోవచ్చు. దీనికి ఎప్పటికప్పుడు చార్జింగ్ పెట్టవచ్చు. వైర్‌లెస్ డివైస్‌గా వాడుకోవచ్చు. ❑

# ముచ్చటగా తులసికోట అలంకరణ











కార్తీక మాసంలో తులసిని ఎక్కువగా పూజ చేస్తారు. క్షీరాబ్ది ద్వాదశి రోజున, పూర్ణమి రోజున తులసికోటకి పూజ చేస్తుంటాం. విశేషమైన ఈ రోజున కోటలో కొలువైన ఉన్న ఆ అమ్మవారిని చీర ఆభరణాలతో అలంకరించి, భక్తి శ్రద్ధలతో పూజించడం సంప్రదాయంగా మారిది. ఇవన్నీ అలా ముచ్చటగా అలంకరించిన తులసికోటలే. ఓ సారి చేసేయండి.







# ఈ అలవాట్లతో ఆనందంగా..

కొంతమంది అమ్మయిలు తెల్లవారు తుందంటేనే బోరు కొడుతున్నట్లు అని పిస్తుంది. రోజంతా ఏదో పోగొట్టుకున్నట్లు ఉంటుంది. ఈ ఆలోచన లొస్తున్నాయంటే ఈ కింది అలవాట్లు నేర్చుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

**నవ్వుతూ..** ముఖంపై చిరునవ్వు చెదరకూడదు. నవ్వడంవల్ల మెదడులో డోపమైన్ విడుదలై మరింత సంతోషాన్నిస్తుంది. అలాగని తెచ్చి పెట్టుకున్నట్లుగా కాకుండా మనస్ఫూర్తిగా నవ్వాలి. ఆ భావం మనసును ఉత్సాహపరుస్తుంది. నిద్ర లేవగానే అద్దంలో చూసుకొంటూ.. ఓసారి నవ్వి చూడడి. ఉల్లాసంగా రోజు మొదలవ్వడమే కాదు, ప్రతికూల ఆలోచనలూ.. రావు. నవ్వు ముఖ కండరాలకు వ్యాయామంగా మారి రక్త ప్రసరణ కూడా బాగా జరుగుతుంది. దీంతో మీ ముఖారవిందం మరింత అందాన్ని తెచ్చిపెట్టుకుంటుంది. మరింకెందుకాలస్యం.. ఉదయం లేవగానే కోపం, విసుగులను దూరంగా నెట్టేసి, ఓసారి హాయిగా నవ్వేయండి.

**వ్యాయామం...** ఉదయం శరీరమంతా బద్ధకంగా అనిపించొచ్చు. కండరాలకు కాస్తంత కదలిక వచ్చేలా చిన్నచిన్న వ్యాయామాలు చేస్తే చాలు. శరీరం ఉత్సాహాన్ని తెచ్చుకుంటుంది. లేదంటే రోజంతా ఆ బద్ధకం అలాగేలా ఉంది, ఏ పనీ చేయబుద్ధికాదు. నిరుత్సాహంగానూ అనిపిస్తుంది. వ్యాయామంతో రోజుని ప్రారంభిస్తే ఎంతో ఆరోగ్యం. ఒత్తిడి, ఆందోళన వంటివీ.. దూరమై సంతోషం, ఆత్మవిశ్వాసం దరిచేరతాయి. ఇవన్నీ ముఖంలో ప్రతిఫలించి అందం, ఆరోగ్యం రెండూ సొంతమవుతాయి.

**నిద్ర...** రాత్రి మంచంపైకి చేరడానికి రోజూ నిర్ణీత సమయాన్ని పాటించాలి. 6-7 గంటల సమయాన్ని నిద్ర కేటాయిస్తేనే, తెల్లారే సరికి మెదడు ఉత్సాహంగా ఉంటుంది. రోజంతా చురుకుగా పని చేయగలుగుతుంది. లేదంటే అలసటగా అనిపించి, సమయం దొరికితే చాలు.. చిన్న కునుకు వేద్దామా అనిపిస్తుంటుంది. ఏ పనిపైనా.. ఆసక్తి రాదు.



**కృతజ్ఞతగా..** మనిషిగా జీవించగలిగే అదృష్టం కలుగుతున్నందుకు కృతజ్ఞతగా ఉండాలి. ఎన్నో అనారోగ్యాలు, కష్టాలు, సమస్యలమధ్య బతుకుతున్న వారికన్నా మన పరిస్థితి నయం కదా అనుకోవాలి. అప్పుడే జీవితాన్ని ప్రేమించగలుగుతాం. రోజూ ఎవరికైనా చిన్న సహాయాన్ని చేయాలనే నియమం ఎంతో ఆనందాన్ని స్తుంది. ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉంటూ.. ప్రతి నిమిషాన్నీ సంతోషంతగా మలుకోవడానికి ప్రయత్నిస్తే చాలు అంతా ఆనందమే. ❑

# బంధం బలపడాలంటే..

గృహిణి దేనికి కోపం వచ్చినా.. దాన్ని భర్తపై చూపిస్తుంది. దీంతో ఇరువురి మధ్య దూరం ఏర్పడుతోంది. తెలిసో తెలియకో ఎదుటివారి మనసు గాయపడటానికి తాము కారణమైతే, తమ మధ్య ఆ బంధాన్ని పునరుద్ధరించుకోవాల్సిన అవసరం కూడా ఆలూమగలదే అంటున్నారు నిపుణులు.



దంపతుల మధ్య చికాకులు, కోపాలు, అలకలు వంటివి సహజమే. అయితే ప్రతిసారీ అప్పటికప్పుడు క్షమాపణలు అడిగి పరిస్థితిని చక్కదిద్దుకోవడం అలవాటైతే ఇది శాశ్వత పరిష్కారం కాదు. నాలుగైదుసార్లు ఇలా సారీ చెప్పినా.. అయిదోసారి భాగస్వామికి నమ్మకం కలగకపోవచ్చు. మంచి అభిప్రాయం దూరమయ్యే ప్రమాదం ఉంది. ప్రదిసారీ ఎందుకిలా జరుగుతోంది. దీనికి కారణమేంటి అని ఆలోచించి, అలా మరోసారి జరగకుండా జాగ్రత్తపడటానికి ప్రయత్నిస్తే శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. ఇరువురూ కాసేపు కూర్చుని ఎందుకిలా చిన్నచిన్న విషయాలకు గొడవపడాల్సిన అవసరమేంటి అని మృదువుగా చర్చించుకోవాలి. దానివల్ల కలిగే చికుతో ఎంతో కొంత సంతోషం దూరమవుతుందనే నిజాన్ని ఇరువురూ గుర్తించగలిగితే చాలు. ఒకరిపై మరొకరు అనవసరపు కోపాన్ని ప్రదర్శించాల్సిన సందర్భం రాదు.

**మాట్లాడితే...** కారణమేదైనా అవతలివారిపై మనసులోని కోపాన్ని ప్రదర్శించడం కాన్న, వెంటనే దానిగురించి మాట్లాడితే చాలు. కొందరు చిన్న చిన్న విషయాలకే రోజులతరబడి మాట్లాడకుండా భాగస్వామిని బాధిస్తుంటారు. సమస్య ఏంటో అవతలివారికి చెబితేనే పరిష్కారం దొరుకుతుంది. ఇరువురూ మనసువిప్పి మాట్లాడుకుంటే అసలు జరిగిందేంటో తెలుస్తుంది. ఊహలకు తావు లేకుండా నిజాన్ని గుర్తించొచ్చు. అప్పుడు కోపం దూదిపింజలా ఎగిరి పోతుంది. లేదంటే ఎన్ని రోజులైనా ఇరువురి మధ్య నిశ్శబ్దం ఏర్పడి ఇంటి వాతావరణంపై ప్రభావం చూపుతుంది.

**నమ్మకం...** ప్రతి అంశంలో అవతలివారికి భాగస్వామిపై కోపం రావడానికి కారణం సరైన నమ్మకం లేకపోవడం కూడా కావొచ్చు. భార్యాభర్తలు ఎదుటివారికి తమపై నమ్మకాన్ని కలిగించడమే కాదు, పూర్తిగా ప్రేమించడం మొదలుపెడితే చాలు. ఇరువురి నడుమ బంధం ఎప్పటికీ బలంగా ఉంటుంది. ఒకరికొకరు ఎక్కువ సమయాన్ని కేటాయించడం, కలిసి సంతోషంగా ఆ రోజు విశేషాలను చెప్పుకోవడం, ఇరువురూ ఎదుటివారిపై బాధ్యతవహించడం, వారి బాధ్యతలను పంచుకోవడం వంటివన్నీ కోపతాపాలను దరికి రానివ్వవు. ఆ సంసారం సంతోషంగా సాగుతుంది. ❑

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## కనీస అభ్యసన స్థాయి సాధనే లక్ష్యం

వీరఘట్టం, నవంబర్ 23 ప్రభాతవార్త




విద్యార్థులలో కనీస అభ్యసన స్థాయి లక్ష్యంగా మనమంతా కృషి చేయాలని తలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పాడ అప్పారావు అన్నారు. పాఠశాలలో అభ్యసనాభివృద్ధి కార్యక్రమం (లిప్) రెండు రోజుల శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ధారాళంగా చదవడం, చదివిన అంశాల పట్ల అవగాహన కలిగియుండుటయే ఈ అభ్యసనాభివృద్ధి కార్యక్రమ ఆవశ్యకత అని అన్నారు. వీరఘట్టం, పాలకొండ మండలాలకు చెందిన సాంఘిక శాస్త్రోపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా రిసోర్సు పర్సన్లుగా బొంతు మల్లేశ్వరరావు, పులక రవి, మావల్ల రఘునాధరేర, పోతురాజు శంకరరావులు వ్యవహరించారు. ఉపాధ్యాయులు పాఠాన్ని బోధించేటప్పుడు విద్యార్థుల పూర్వభావన నైపుణ్యాలను, మైండ్ మ్యాపింగ్, పాఠ్యాంశం పట్ల సమగ్రమైన భావనలను అందించే కీలక భావనలను, శిక్షణలో వివరించారు. ఈ లిప్ కార్యక్రమం పట్ల ఉపాధ్యాయులకు గల అవగాహనను ఆన్‌లైన్ ద్వారా పరీక్షను నిర్వహించారు. వెంటనే యాప్‌లో ధ్వారా నివేదించారు. నమూనాగా ఒక పాఠ్యాంశాన్ని తీసుకుని ఈ లిప్ కార్యక్రమం అనుసంధానిస్తూ ఏ మేరకు తరగతి గదిలో అమలు పర్చుతారో కృత్యాన్ని నిర్వహించారు. అభ్యసనాభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన పలు కీలక అంశాలను ఎస్ఆర్‌జి కట్టోజు జనార్ధనరావు వివరించారు. కుదమ తిరుమలరావు ప్రత్యేక గీతాలను ఆలపించారు.

## ఆర్థిక సాయమే కుటుంబానికి ఆసరా


వీరఘట్టం, నవంబర్ 23 ప్రభాతవార్త



ఆర్థిక సాయమే కుటుంబానికి ఆసరాగా నిలుస్తుం దని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని రేగులపాడు సర్పంచ్ మెరుగుల భవాని చంద్రమౌళీశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని రేగులపాడు సచివాలయం పరిధిలోని బొడ్డపాడు గ్రామంలో యెజ్జు పైడియొర అకాల మరణం పొందారు. ఆత్మన సహాయం కింద 10వేల రూపాయలు నగదును వైఎస్సార్ బీమా కింద అతని భార్య యెజ్జు నీలవేణికి అందజేసిన సందర్భంగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆపదలో ఆదుకుంటుందని దీన్ని మనం వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నిర్మల, వెల్ఫేర్ అసిస్టెంట్ రమేష్, వలంటీర్ వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక శాస్త్ర బోధనలో విలువలతో కూడిన విద్య అందించాలి : ఎంఈఓ జలుమూరు చిన్నవాడు

సంతబొమ్మాళి, నవంబర్ 23 ప్రభాతవార్త



సాంఘిక శాస్త్ర బోధన ద్వారా విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందించాలని మండల విద్యాశాఖాధికారి జె.చిన్నవాడు అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు అభ్యసనాభివృద్ధి కార్యక్రమం మీద రెండు రోజులు శిక్షణ కార్యక్రమం పాఠశాల సమూదాయాల చైర్మన్ బి.కామరాజు అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో చిన్నవాడు మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఈ శిక్షణకు రిసోర్సు పర్సన్‌గా వ్యవహరించిన బాడాన రాజు కార్యక్రమ లక్ష్యాలు, వినూత్న బోధనా పద్ధతులను పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాడాన రాజు, కె.రాజేశ్వరరావు, కె.భానుమూర్తి, చందనరావు, మురళి, విష్ణు, తవిటిరెడ్డి, రామారావు, శివప్రసాద్ పాల్గొన్నారు.

## మారుతీనగర్‌లో ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుకలు

నరసన్నపేట, నవంబర్ 23 ప్రభాతవార్త



భగవాన్ శ్రీసత్యసాయిబాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో స్వామి వారి 98వ జన్మదిన వేడుకలలో భాగంగా గురువారం మారుతీనగర్ సమితి నందు ఉదయం ఓంకారం, సుప్రభాతం, 98 కొవ్వొత్తులతో నగర సంకీర్తన, స్వలరాత జామి వెంకటరావుచే జ్యోతి ప్రజ్వలన, ప్రశాంతి పతాకావిష్కరణ, 98 మహిళలచే సత్యసాయి వ్రతాలు జరిపించడమైనది. మధ్యాహ్నం 12 గంటలకు 2వేల మందికి అన్న ప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం 6 గంటలకు మహానగర సంకీర్తనతో పాటు కేక్ కటింగ్, స్వామి వారి ఉయ్యాల సేవ, అనంతరం మంగళహారతితో కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ ఎం.ఎల్.నాయుడు, జిల్లా మహిళా సేవాదళ్ కోఆర్డినేటర్ ఎం.అమ్మాయమ్మ, ఆర్.అప్పలస్వామి, పాటోజు నాగేశ్వరరావు, ముద్దాడ గోపాలరావు, ఎల్.రత్నప్రభ, ఎల్.వి.రమణ, కొరాడ గోవిందరావు, తర్ర చినఅప్పలనాయుడు, కొరాడ వాసుదేవరావు, జామి రామచంద్రరావు, కె.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కాశీబుగ్గ, నవంబర్ 23 ప్రభాతవార్త



పలాస మండలం కోసంగిపురం జంక్షన్ సమీపంలో జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మందస మండలం దేవుపురం గ్రామానికి చెందిన ఎన్.రమేష్ కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్ర వాహనంపై రమేష్ వెళ్తుండగా వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన రమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు, నేషనల్ హైవే సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుడు కాశీబుగ్గ పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నాడు.

## ఏపీ పిటిడి వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కి గుర్తింపు

కాశీబుగ్గ, నవంబర్ 23 ప్రభాతవార్త



ఏపీ పిటిడి వైఎస్ఆర్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కి గుర్తింపుతో హర్షం వ్యక్తం చేసిన ప్రజా రవాణా ఉద్యోగులు మరియు నాయకులు, కాగా (పిటిడి) ఆర్టీసీలోని ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రతి ఆర్టీసీ ఉద్యోగి రుణపడి ఉంటారని అలాగే అసోసియేషన్ గుర్తింపుకు కృషి చేసిన రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు మరియు రాష్ట్ర అధ్యక్షులు చల్లా చంద్రయ్యకు, జనరల్ సెక్రటరీ డీఎస్‌పిరావుకు, వర్కింగ్ ప్రెసిడెంట్ జె.ఎం.నాయుడుకు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పినకాన వాలి ఉమ్మడి నెక్ రీజియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.వి.రమణ, నెక్ రీజియన్ ప్రెసిడెంట్ తమ్మినేని దివాకర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేష్‌కుమార్, నాగభూషణ్, జిల్లా నాయకులు నాగరాజు, కాంతారావు, మహిళా కార్యదర్శి వనజాక్షి, పలాస డిపో అధ్యక్ష కార్యదర్శులు కర్రి తులసీదాస్, రేగాన పార్వతీశం, ఎంవివియస్ నాగేశ్వర్, కెఎం రావు, జెఆర్.రావు, ఎల్.ఎల్.ఆనాలి, టి.ఎస్.రావు, ఎస్.బి.రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళం 1,2 మరియు టెక్కలి,పలాస డిపోలోని సభ్యులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు.

## బూర్జలో ఘనంగా బాబా జన్మదిన వేడుకలు

### -గ్రామాల్లో మారుమోగిన సాయి నామస్మరణ

బూర్జ, నవంబర్ 23 ప్రభాతవార్త



మండలంలోని బూర్జ, చిలకరపేట, డొంకల పర్త, మండనాపురం, లక్కుపురం, తోటవాడ గ్రామా ల్లో ఉన్న బాబా మందిరాల్లో గురువారం భగవాన్ శ్రీసత్యసాయి బాబా జన్మదిన వేడుకలను భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజాము నుండే బాబా మందిరాల్లో నగర సంకీర్తన మొదలుకుని భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు. దీంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. బాబా నామస్మరణలతో గ్రామాలన్నీ మారుమోగాయి. మధ్యాహ్నం భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలను అందించారు. సాయంత్రం సత్యసాయిబాబా చిత్రపటాన్ని పల్లకిలో ఊరేగించారు. రాత్రివేళ భజనలు చేశారు. అన్న సమారాధన, తిరువీధి కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు. అత్యధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. మదనాపురం శ్రీసాయి విశ్వేశ్వర ఆలయంలో ఆలయం వద్ద నిర్వహించిన ఎంపీపీ ప్రతినిధి కన్నెన నాగేశ్వరరావు, జెడ్పీటీసీ బెజ్జిపురం రామారావు, రాష్ట్ర టిడ్కో డైరెక్టర్ ఖండపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు, అధికారులు హాజరయ్యారు.

## గుట్టుగా సాగుతున్న గంజాయి

ఇచ్ఛాపురం, నవంబర్ 23 ప్రభాతవార్త



గత కొంత కాలంగా గంజాయి అక్రమ రవాణా గుట్టుగా సాగుతుంది. అధికారులు ఉదాసీనత వైఖరి పట్ల పలు విమర్శలు తావిస్తోంది. కరాపాడు టోల్‌గేట్ వద్ద ఎస్ఈబి అధికారులు 5 కిలోల గంజాయిని స్వాధీనపర్చు కున్నారు. ఒడిశా కటక్ నుంచి కోయంబత్తూరుకు పరారీలో వెళ్తున్న లారీలో గంజాయి తరలించినట్లు వచ్చిన సమాచారం మేరకు గుర్తించారు. గిరిసోల వద్ద గంజాయి కొని తీసుకు వెళ్తున్న డ్రైవర్ ఆరోగ్యదాసును అదుపులోకి తీసుకున్నారు.

## ఘనంగా భగవాన్ సత్యసాయి 98వ జన్మదిన వేడుకలు

సంతకవిటి, నవంబర్ 23 ప్రభాతవార్త



భగవాన్ సత్యసాయి 98వ జన్మదిన వేడుకలు బొద్దూరు గ్రామంలో సత్యసాయి సేవాదళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆనందాశ్రమ పీఠాధిపతి, ఉత్తరాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసానంద సరస్వతి హాజరై వేడుకలు ప్రారంభించారు. మానవసేవయే మాధవుని సేవ అని, హైందవ ధర్మం, వేదాలు ఇదే విషయాన్ని ఉద్భోదిస్తున్నాయని అన్నారు. ప్రపంచ దేశాల్లో భారతదేశం ఔన్నత్యాన్ని స్వామి వివేకానంద, సత్యసాయి బాబా వంటి అవతార పురుషులు ఎలుగెత్తి చాటారన్నారు. కార్యక్రమంలో పేద వృద్ధులకు, దుప్పట్లు పంపిణీ, వేలమందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. సాయంత్రం బాబా చిత్రపటానికి ఊరేగింపు నిర్వహించారు. నరసన్నపేటకు చెందిన వెంకటేశ్వరస్వామి భక్త బృందం కోలాటం పిల్లల వేషధారణలతో ఆర్భాటంగా కార్యక్రమం నిర్వహించారు. రాజాంకు చెందిన వ్యాపారవేత్త కొత్తా సాయిప్రశాంత్, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## అఖండ నామసంకీర్తన. కార్తీక శోభ సంతరించుకున్న కొత్త లక్కుపురం

బూర్జ, నవంబర్ 23 ప్రభాతవార్త



మండలంలోని కొత్తలక్కుపురం గ్రామంలో శ్రీరామ సమేత శ్రీవెంకట సత్యన్నారాయ స్వామి దేవాలయంలో గురువారం కార్తీక శుద్ధ ఏకాదశి పురస్కరించుకుని శ్రీహరి అఖండ నామసంకీర్తన మహాయజ్ఞం చేపట్టారు. పురోహితులు సత్యన్నారాయణ శర్మ మంత్రోచ్ఛ రణతో పూజలు నిర్వహించారు. ఆ గ్రామంలో కార్తీక శోభ సంతరించుకుంది. ఎక్కడ చూసినా భక్తులు భక్తిలో లీనమయ్యారు. ఉదయం 6 నుంచి శుక్రవారం 6 గంటల వరకు 24 గంటల కాలం భక్తిశ్రద్ధలతో భజన భక్తులు ఆలయం వద్ద బయటో భజన (ఏకాం) కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వేలాది మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని చేపట్టారు. వారికి తీర్థప్రసాదాలు అందించారు.

## వైభవంగా సామూహిక సత్యన్నారాయణ వ్రతములు

ఇచ్ఛాపురం, నవంబర్ 23 ప్రభాతవార్త



గిలాయివీధి వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సామూహిక సత్యన్నారాయణ వ్రతములు నిర్వహించారు. తెన్నేటి తేజేశ్వరశర్మ ఆధ్వర్యంలో నాలుగు విడతలుగా వ్రతాలు నిర్వహించారు. 107 జంటలు వ్రతాల్లో పాల్గొన్నాయి. రుద్ర మాధవ, భీష్మసాయి సతపతి, రామకృష్ణ సతపతి, గణేష్, ఆలయ అర్చకులు గుడి శ్రీను సహకారంతో వ్రతాలు నిర్వహించారు. అలాగే జగన్నాథస్వామి ఆలయంలో కార్తీక ఏకాదశి సందర్భంగా పంచామృత అభిషేకాలు, సహస్ర నామార్చన నిర్వహించారు. పుష్పాలతో అభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు రాంప్రసాద్ సిద్ధాంతి, గోపాలకృష్ణ, పద్మకుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. రవి, నితిన్, కాళ్ల శ్రీనివాస్, వెంకటరావు తదితరులు సేవలందించారు.

## పాతాళేశ్వర ఆలయం వద్ద క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ వద్దు

ఇచ్ఛాపురం, నవంబర్ 23 ప్రభాతవార్త



రత్తకన్న పాతాళ సిద్దేశ్వర ఆలయం వద్ద క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలం కేటాయించినట్లు తెలిసిందని, వేరే చోట స్థలం కేటాయించాలని భక్తులు కోరారు. సమీపంలో జగనన్న కాలనీ నిర్మాణం కూడా జరుగుతుందని చెప్పారు. హిందువుల మనోభావాలను గౌరవించి వేరొక చోట నిర్మాణం చేపట్టాలని కమిషనర్ ఎన్.రమేష్, ఇన్‌చార్జ్ తహశీల్దార్ గురుప్రసాద్‌లకు వినతిపత్రం అందజేశారు. శివమాల భక్తులు, అయ్యప్ప మాల, హనుమాన్ మాల భక్తులు అధిక శాతం సంచరిస్తుంటారని, యోగశాల కూడా అక్కడే ఉందని, అసౌకర్యం కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దక్కత విశ్వనాథరెడ్డి, ఆశి చిరంజీవులు రెడ్డి, కొండ శంకర్‌రెడ్డి, ఉలాసి ఎర్రయ్యరెడ్డి, సంజీవ్‌రెడ్డి, బచ్చు రఘునాథ్, బడే దొరబాబురెడ్డి, చాట్ల లోహిదాస్‌రెడ్డి, లోపింటి సత్యం, జన్నెల వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## 6వ వార్డులో బాల్య వివాహాల నిషేధంపై ప్రచారం

ఇచ్ఛాపురం, నవంబర్ 23 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 6వ వార్డులో బాల్యవివాహాలు నిషేధంపై ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్ పరపటి మంజులత ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు. సచివాలయం పరిధిలో ప్రతిజ్ఞ నిర్వహించి అనంతరం బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై వలంటీర్లు, ఆర్‌పిలు, అంగన్వాడీలకు అవగాహన కల్పించారు. అనంతరం వై నీడ్స్ ఏపీ జగన్ ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు పరపటి కోటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

ఇచ్ఛాపురం, నవంబర్ 23 ప్రభాతవార్త



విశాఖపట్నంలో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో పురుషోత్త పురం ఉన్నత పాఠశాల విద్యార్థుల సత్తా చాటారు. పి.సాయిప్రియ, డి.పూజ ప్రథమస్థానం సాధించి ఈ నెల 24 నుంచి 26 వరకు విశాఖపట్నం పోర్టు స్టేడియంలో అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనను న్నారు. వీరిని హెచ్ఎం లత, కోచ్ ప్రకాష్, ఉపాధ్యాయులు రాజగోపాల్, రాంప్రసాద్, తేజేశ్వరరావు, జయలక్ష్మి, సత్యవాణి, ఆదిలక్ష్మి, మోహన్, ధర్మారావు తదితరులు అభినందించారు. అలాగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ అథ్లెటిక్ పోటీలకు డొంకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బి.భరత్‌చంద్ర ఎంపికయ్యారు. అండర్ 14 బాలుర షాట్‌పుట్ విభాగంలో ప్రథమస్థానంలో నిలిచి ఈ నెల 23 నుంచి 25 వరకు నరసారావుపేటలో జరగనన్న రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొననున్నాడు.

## ఇసుక ట్రాక్టర్‌ను అడ్డుకున్న రైతులు

ఇచ్ఛాపురం, నవంబర్ 23 ప్రభాతవార్త



బెల్లుపడ బాహుదానది గ్రోయిన్ వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను రైతులు అడ్డుకున్నారు. గత కొంత కాలంగా ఇసుక అక్రమ రవాణా చేస్తుండడంతో గ్రోయిన్‌లు దెబ్బతిని పొలాలకు నీరు అందడం లేదని చెప్పారు. అధికారులతో ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని అన్నారు. అనంతరం పోలీసులకు ట్రాక్టర్ అప్పగించారు. ఈ ట్రాక్టర్ అధికార పార్టీకి చెందిన నాయకుని అండదండలతో తిరుగుతున్నట్లు తెలుస్తోంది. స్థానికంగా ఉన్న అధికారపార్టీ నాయకులు కూడా సహకారమందించినట్లు సమాచారం.

## డిప్యూటీ డీఈఓగా పద్రి కృష్ణమూర్తి

వీరఘట్టం, నవంబర్ 23 ప్రభాతవార్త



వీరఘట్టం మండలంలోని తూడి గ్రామానికి చెందిన పద్రి కృష్ణమూర్తి పాలకొండ ఉప విద్యాశాఖ అధికారిగా గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన ప్రస్తుతం పాలకొండ మండల విద్యాశాఖాధికారిగా విధులు నిర్వహిస్తూ ఎఫ్ఎసిగా డిప్యూటీ డిఈఓగా అదనపు బాధ్యతలను ఉన్నతాధికారులు అప్పగించారు. ఈయన వీరఘట్టం మండలంలో నీలానగరం, బిటివాడ, కత్తుల కమిటీ, తదితర హైస్కూళ్లలో ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన కాలంలో విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకు వచ్చి నూతన పోకడలతో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది, విద్యా వ్యవస్థకే ఒక బ్రాండ్‌గా వెలుగొందారు. ఈ నేపథ్యంలో పాలకొండ డివిజన్‌లో విద్యా వ్యవస్థ మరింత పటిష్టం కావడం తథ్యమని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈయన పదవి బాధ్యతలు చేపట్టిన తరుణంలో ప్రధానోపాధ్యాయులు డివిజన్ సంఘ అధ్యక్షులు చిలకలపల్లి రత్నాకరరావు, ఎస్సీ, ఎస్టీ టీచర్స్ పెడరేషన్ నాయకులు అన్ను వెంకటరావు తదితరులు ఆయన్ని దుశ్శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి?

సోంపేట, నవంబర్ 23 ప్రభాతవార్త




సోంపేట మండలం ఇసకలపాలెం గ్రామ సచివాలయ పరిధిలోల ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసు మాట్లాడుతూ మన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కులం, మతం, రాజకీయ బేధం లేకుండా ప్రతి గడపకు అందుతున్నాయని, మన గ్రామానికి 25 కోట్లు నేరుగా ప్రజలకు అందుతున్నాయని, ముఖ్యంగా మహిళలకు చేయూతగా బడి పిల్లల చదువులకు నాడు నేడు ద్వారా స్కూల్స్‌ను అభివృద్ధి, వారికి మంచి పోషణ గల ఆహారం, తోడు లేని వారి అవ్వ తాతలకు పెన్షన్లు, అనారోగ్యంగా ఉండేవాళ్లకు ఆరోగ్యశ్రీ ఇలా అన్ని రకాల సంక్షేమ పథకాలు, కులాలు, మతాలు బేధం లేకుండా అందరికీ అందుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శిలగాన భాస్కరావు, ఎఎంసి వైస్‌చైర్మన్ బైపల్లి రామారావు, ధర్మారావు, కామయ్య, దశరాజు, ఇఓపిఆర్‌డి వెంకటరావు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులు, ముఖ్య నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సోంపేట, నవంబర్ 23 ప్రభాతవార్త



మండలం సోంపేట మేజర్ పంచాయతీలో జిల్లా పరిషత్, మండల పరిషత్ మరియు రోటరీక్లబ్ వారి ఆధ్వర్యంలో బాలికల హైస్కూల్ పక్కన సులభ్ కాంప్లెక్స్ మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో వాకింగ్ ట్రాక్ నిర్మించుటకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయసాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, పంచాయతీ సర్పంచ్ నగిరి ప్రభావతిలు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రోటరీ క్లబ్ సభ్యులు, కంచిలి, జెడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, ముఖ్య నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## మండలంలో విస్తృతంగా పర్యటించిన సీనియర్ నేత సిరిపురం

కొత్తూరు, నవంబర్ 23 ప్రభాతవార్త



మండలంలో పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు గురుఎరం విస్తృతంగా పర్యటించారు. ఈ మేరకు ఆయన మెట్టూరు సర్పంచ్ ప్రతినిధి మొజ్జాడ చక్రపాణిని మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే గూనభద్ర గ్రామానికి చెందిన మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ అంపిలి బుచ్చిబాబును తనయుడు మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్‌ను మర్యాదపూర్వంగా కలిసినట్లు తెలిసింది. అనంతరం కుంటిభద్ర సర్పంచ్ ప్రతినిధి అగతముడి పావనీ రంజిత్‌కుమార్‌ని కూడా మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు గురించి పిచ్చాపాటి చర్చించినట్లు తెలిసింది.


ఇండియన్ బ్యాంక్

కాశీబుగ్గ బ్రాంచ్
కె.టి. రోడ్డు, కాశీబుగ్గ, శ్రీకాకుళం జిల్లా - 532222, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 08945-241061

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, కాశీబుగ్గ శాఖ యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.26-12-2023న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, కాశీబుగ్గ శాఖకు బకాయి మొత్తం ది.28-04-2019 నాటికి రూ.17,34,390/- (అక్షరాల పదిహేడు లక్షల ముప్పై నాలుగు వేల మూడు వందల తొంభై రూపాయలు మాత్రము) తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత /తనఖాదారు(లు): మెస్సర్స్ ఎ.కె. ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్ : శ్రీ పైలా అప్పారావు, తండ్రి : శ్రీ పాపారావు (ఋణగ్రహీత), డి.నెం.1-24, మెయిన్ వీధి, రిట్టపాడు గ్రామం, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా మరియు శ్రీ గున్నా వేణుగోపాల్, తండ్రి : గున్నా చలపతిరావు (హామీదారు), డి.నెం.1-50, బాతుపురం, రిట్టపాడు గ్రామం, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| తనఖా ఆస్తులు : శ్రీకాకుళం జిల్లా, వజ్రపుకొత్తూరు మండలం, కాశీబుగ్గ సబ్ రిజిస్ట్రీ, బాతుపురం గ్రామ పంచాయితీ, రిట్టపాడు గ్రామం వద్ద సర్వే నెం.49/2 మరియు 3 లోని 388.88 చ॥గ॥లు లేదా 326.66 చ॥మీ॥ల ఏరియా విస్తీర్ణంలో షెడ్‌తో గల ఓపెన్ ప్లాట్ యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : రోడ్డు, దక్షిణం : దువ్వాడ రామమూర్తి చౌదరి గారి ఖాళీ స్థలం, పడమర : సీపాన కృష్ణారావు గారికి చెందిన స్థలం, ఉత్తరం : పల్లిసారధికి పోవు ఆర్ & బి రోడ్డు.<br>ఆస్తి ఐడి నెం.: IDIBSRKLM | రూ. 11,25,000/- (అక్షరాల పదకొండు లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే) | రూ. 1,13,000/- (అక్షరాల ఒక లక్షా పదమూడు వేల రూపాయలు మాత్రమే) | 26-12-2023 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించదానికి చివరి తేది మరియు సమయం : ది.25.12.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD. వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : శ్రీకాకుళం
తేది : 18-11-2023

సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్



ఇండియన్ బ్యాంక్

శ్రీకాకుళం మెయిన్ బ్రాంచ్
అంబేద్కర్ విగ్రహం దగ్గర, గ్రౌండ్ ఫ్లోర్, రెవెన్యూ గెస్ట్ హౌస్, ఆర్‌టిసి కాంప్లెక్స్ ఎదురుగా, శ్రీకాకుళం - 532001 (ఆం.ప్ర), ఫోన్ : 08942(222495, 224600

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, శ్రీకాకుళం మెయిన్ శాఖ యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.29-12-2023న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, శ్రీకాకుళం మెయిన్ శాఖకు బకాయి మొత్తం ది.20-11-2023 నాటికి రూ.31,72,509/- (అక్షరాల ముప్పై ఒక్క లక్షల డెబ్బై రెండు వేల ఐదు వందల తొమ్మిది రూపాయలు మాత్రము) తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత /తనఖాదారు(లు): శ్రీ పుట్టా వెంకట గిరి, తండ్రి: సత్యనారాయణ (ఋణగ్రహీత) & శ్రీమతి పుట్టా శిరీష, భర్త : పుట్టా వెంకటగిరి (సహ-ఋణగ్రహీత), ఫ్లాట్ నెం.501, 4వ అంతస్తు, గాయత్రి రెసిడెన్సీ, గ్రైనేటివారి వీధి, శ్రీకాకుళం.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| పుట్టా వెంకటగిరి, తండ్రి : సత్యనారాయణ గారికి చెందిన ఆస్తి : శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం సబ్ రిజిస్ట్రీ, శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, గ్రైనేటివారి వీధి, టి.ఎస్.నెం.168 మరియు 178, ఆర్.ఎస్.నెం.180/120 లోని 280.50 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 25 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో గాయత్రి రెసిడెన్సీ అను పేరు గల బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్ 4వ అంతస్తు నందు 1300 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలు, బాల్కానీలు మరియు స్టిల్ట్ నందు కార్ పార్కింగ్ మొ॥వాటితో సహా)తో గల నివాస ఫ్లాట్ నెం.501. 4వ అంతస్తు నందు గల నివాస ఫ్లాట్ నెం.501 హద్దులు : తూర్పు : ఫ్లాట్ నెం.502 మరియు కామన్ కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.<br>ఆస్తి ఐడి నెం.: IDIBSRKLM15 | రూ. 35,59,000/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల యాభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే) | రూ. 3,56,000/- (అక్షరాల మూడు లక్షల యాభై ఆరు వేల రూపాయలు మాత్రమే) | 29-12-2023 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించదానికి చివరి తేది మరియు సమయం : ది.28.12.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD. వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : శ్రీకాకుళం
తేది : 22-11-2023

సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

# పేర్లు తికమక

## అసలు పేరు ఒకటి.. వాడుకలో మరొకటి

### ఎన్నికల్లో అభ్యర్థుల ఆందోళన

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** అసలు పేరు ఒకటైతే కొసరు పేర్లతో ప్రసిద్ధి చెందుతుంటారు కొంతమంది. ముఖ్యంగా సెలబ్రిటీల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. అయితే రాజకీయ నాయకులు కూడా దీనికి తీసిపోలేదు. వారి అసలు పేరు ఒకటి కాగా, వాడుకలో ప్రాచుర్యంలో ఉన్న పేరు మరొకటి. అదే ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్బందిగా మారే పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇప్పటికే అభ్యర్థులు ప్రచారంలో హోరెత్తిస్తున్నారు. ఇదే సమయంలో తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో పేర్ల గందరగోళం నెలకొంది. అసలు పేరు ఒకటి, వాడుకలో మరొకటిగా ఉండటం కొంతమంది అభ్యర్థులకు పెద్ద సమస్యగా మారింది. పోలింగ్ రోజున బ్యాలెట్ పేపర్లలో ఉన్న అసలు పేరు తెలియక, వాడుకలో ఉన్న పేరులో లేకపోవడంతో పలువురి ఓటర్లు తికమకపడే అవకాశం కన్పిస్తోంది. బ్యాలెట్ పేపర్లలో పేర్కొన్న పేర్లతో చూస్తే వీరెవరు కొత్తవారా అనుకునేటట్లుగా ఉన్నాయి. ఇటువంటి వారిలో పోచారం శ్రీనివాసరెడ్డి, శ్రావణి, సీతక్క, రసమయి బాలకృష్ణ, మధు యాష్కి, పద్మాదేవేందర్‌రెడ్డి తదితరులు ఉండటం విశేషం. రసమయి బాలక్రిష్టగా అందరికీ పరిచితుడైన బిఆర్ఎస్ అభ్యర్థి అసలు పేరు ఇరుకుల బాలకిషన్‌గా ఉంది.

తెలంగాణ ఉద్యమ సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయంలో తమకు జరుగుతున్న అన్యాయాన్ని పాటల రూపంలో ఎలుగెత్తి తెలంగాణ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేలా కృషి చేశారు. ఇందుకు గాను తెలంగాణలో రసమయి అనే సాంస్కృతిక సంస్థను ఏర్పాటు చేసి దాని పేరు మీద ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పనిచేశారు. దీంతో రసమయి బాలక్రిష్టగా గుర్తింపు వచ్చింది. అప్పటి నుండీ ఆయన పేరు రసమయి బాలక్రిష్టగా స్థిరపడిపోయింది. అయితే బ్యాలెట్ పేపర్లో మాత్రం ఇరుకుల బాలకిషన్‌గా ఉంటుంది. అలాగే జగిత్యాల బిజెపి అభ్యర్థి బండారు శ్రావణి. ఈ పేరు ఎవరిదో సహజంగా స్థానికులకు తెలియదు. అదే భోగ శ్రావణి అంటే ఇట్టే గుర్తుపడతారు. అత్తవారి ఇంటి పేరు భోగ కావడంతో ఆమె భోగ శ్రావణిగా వాడుకలో ఉండగా, బ్యాలెట్ పేపర్లలో మాత్రం బండారు శ్రావణిగానే ఉంటుంది.

ఇక ములుగు కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క అసలు పేరు ధనసరి అనసూయ. ఈ పేరు కొంత మందికే తెలుసు. అనసూయ సీతక్కగా ఎందుకు మారాల్సి వచ్చిందనేది తెలుసుకుంటే నక్సలిజంలో ఉన్నప్పుడు ఈ పేరు ముందుకొచ్చింది. ఆ సమయంలో ఆమెను సీతక్కగా గుర్తింపు పొందారు. ఆ తర్వాత జనజీవన స్రవంతిలోకి మారిపోయి, రాజకీయాల్లో రాణించిన ఆమె సీతక్క పేరుతోనే పిలవబడుతున్నారు. బాన్సువాడ బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డిది కూడా ఇలాంటిదే. ఆయన అసలు పేరు పరిగె శ్రీనివాస్‌రెడ్డి. శ్రీనివాస్ అనే పేరుతో ఎక్కువ మంది కనిపిస్తుంటారు. దీంతో ఆయన స్వగ్రామమైన బాన్సువాడ మండలం పోచారం గ్రామం పేరుతో ముడిపెట్టారు. ఈ నేపథ్యంలో ఆయన స్వగ్రామమం పేరే ఇంటి పేరుగా మారి పోచారం శ్రీనివాసరెడ్డి అయింది. అదేవిధంగా మెదక్ అసెంబ్లీన్ల నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న పద్మాదేవేందర్‌రెడ్డి అసలు పేరు మారిపోయింది. ఆమె అసలు పేర మాధవరెడ్డిగారి పద్మ. కానీ రాజకీయాల్లో పద్మా దేవేందర్‌రెడ్డిగా గుర్తింపు పొందారు. ఇలా అసలు, వాడుకలో ఉన్న పేర్లతో పలువురు అభ్యర్థులు అసెంబ్లీన్ల ఎన్నికల పోటీలో ఉన్నారు.

## ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ ఎన్నికలు జరపరా ?

**విజయవాడ, నవంబర్ 23, ప్రభాతువార్త' :** ఎపి గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ రిజిష్టర్డు నెంబరు 21/1973 ఎన్నికలను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు ఎస్ జ్యోతి, పద్మావతి ప్రకటించారు. ప్రభుత్వ గుర్తింపు గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్‌కు ఎన్నికల నిర్వాహణకు గత అక్టోబరులో సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేశారు. దీంతో ఎన్నికల నిర్వాహణకు అంతా సిద్ధమైంది. అర్హత గల నర్సింగ్ అసోసియేషన్ సభ్యులందరూ నామినేషన్లు దాఖలుకు సిద్ధమయ్యారు. అసోసియేషన్ చట్ట ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఐదు సంవత్సరాల సభ్యత్వం కలిగి ఉండాలి.

ఈ అసోసియేషన్‌కు అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి తదితర పదవులతో ఎన్నికలను నిర్వహిస్తారు. తొలుత ఆయా కేటగిరి ఎన్నికలు జరిగాక రాష్ట్రస్థాయి ఎన్నికలు నిర్వహిస్తారు. ఆ క్రమంలో 25వ తేదీన తొలుత జిల్లా స్థాయి ఎన్నికల నామినేషన్లు నిర్వహించి, డిసెంబర్ 13న ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయమైనది. ఈ ఎన్నికలు కో ఆపరేటివ్ సొసైటీ సమక్షంలో జరిపించాలని కొందరు ప్రభుత్వ పెద్దలు నిర్ణయిస్తున్నారు. నర్సులకు ఎటువంటి సంబంధం లేని కోఆపరేటివ్ సొసైటీని ఎందుకు దించుతున్నారో అర్థం కావట్లేదు. ఇది సబబు కాదని కొందరు సభ్యులు వాపోతున్నారు. సమస్యలపై పోరాడుతున్నప్పటికి సరైన గుర్తింపు లేదు. అనివార్య కారణాల రీత్యా నిలిపివేస్తున్నట్లు ప్రకటించడంతో సభ్యులు నిరుత్సాహం వ్యక్తం చేశారు. ఎన్నికలు లేనందున వివిధ స్థాయిల్లో ప్రభుత్వానికి వినతులు అందచేయడానికి అసౌకర్యంగా మారింది. కరోనా సమయంలో కూడా ప్రాణాలకు సైతం తెగించి నర్సులు తమ సేవలను సమర్థవంతంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు తక్షణమే స్పందించి అసోసియేషన్‌కు సత్వరమే ఎనినకలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.

# భారత్ జట్టుకు కొత్త హెడ్ కోచ్‌గా లక్ష్మణ్!

### ముగిసిన రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం



**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** భారత్ క్రికెట్ జట్టు కొత్త హెడ్ కోచ్‌గా మాజీ ఆటగాడు వీవీఎస్ లక్ష్మణ్ రానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకూ భారత్ జట్టు హెడ్ కోచ్‌గా ఉన్న రాహుల్ ద్రవిడ్ కాంట్రాక్ట్ వరల్డ్ కప్ 2023తో ముగిసింది. రెండేళ్ల పాటు భారత్ జట్టుకు కోచ్‌గా సేవలందించిన రాహల్ కాంట్రాక్ట్ కాలపరిమితి పూర్తయింది. అయితే ఆయన హెచ్ కోచ్‌గా కొనసాగుతాడా లేదా, లేకుంటే బాధ్యతల నుండి తప్పుకుంటాడా అనేది ఇప్పుడు సందిగ్ధం నెలకొంది. 2021లో హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన రాహుల్ పలు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్వహించిన టోర్నీల్లో భారత్ జట్టులో కీలకంగా వ్యవహరించాడు. కోచ్‌గా ఉన్న సమయంలో భారత్ 2023 డబ్ల్యూటీసీ ఫైనల్, 2022 టీ 20 సెమీ ఫైనల్, తాజాగా వన్డే వరల్డ్ కప్ ఫైనల్ దాకా వెళ్లింది. అయితే రాహుల్ భారత్ జట్టుకు మళ్లీ కోచ్‌గా కనసాగడానికి ఆసక్తి చూపం లేదు. దీంతో బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా భారత్ జట్టుకు కొత్త హెచ్ కోచ్‌ను ఎంపిక చేసేందుకు అన్వేషిస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ జట్టు మాజీ ప్లేయర్ లక్ష్మణ్‌ను హెడ్ కోచ్‌గా నియమించే విషయమై భారత్ క్రికెట్ బోర్డు పరిశీలనలో ఉంది. లక్ష్మణ్‌తో పాటు, మాజీ ఆటగాళ్ల వీరేంద్ర సెహ్వాగ్, అనిల్ కుంబ్లే కూడా హెడ్ కోచ్ రేసులో ఉన్నట్లు సమాచారం. కాగా లక్ష్మణ్ ప్రస్తుతం భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న టీ 20 సిరీస్ మ్యాచ్‌లకు తాత్కాలిక కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. 49 ఏళ్ల లక్ష్మణ్ 2013లో కోచ్‌గా కెరీర్‌ను ప్రారంభించారు. అప్పుడు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు కోచ్‌గా వ్యవహరించాడు. ఆ తర్వాత మెంబర్‌గా అదే జట్టుకు సేవలందించి 2021లో ఎన్‌సీఏ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ఎన్‌సీఏ డైరెక్టర్‌గా ఉండటం వల్ల జట్టులోని ఆటగాళ్ల ఫిట్ నెస్‌పై ఓ స్పష్టత కూడా ఉంటుంది. గతంలో ద్రవిడ్ డైర్వాజరీలో లక్ష్మణ్ భారత్ ఏతో పాటు సీనియర్ జట్టుకు కోచింగ్ బాధ్యతలు నిర్వర్తించాడు. అలాగే అండర్ 19 ప్రపంచ కప్‌ను గెలుచుకోవడంలో లక్ష్మణ్ కీలక పాత్ర పోషించాడు. అంతేకాకుండా ఇదివరకు బెంగాల్ క్రికెట్ అసోసియేషన్‌లో బ్యాటింగ్ కన్సల్టెంట్‌గా కూడా వ్యవహరించాడు. లక్ష్మణ్ కెరీర్‌లో టెస్ట్ క్రికెట్‌లో అద్భుతంగా రాణించాడు. మొత్తం 134 టెస్ట్ మ్యాచ్‌ల్లో 45.50 సగటుతో 8,781 పరుగులు చేశాడు. అందులో 17 సెంచరీలు, 56 అర్థ సెంచరీలు ఉండగా, రెండు సారులన 200 పై బడిన స్కోర్లు చేసి రికార్డు సాధించాడు.



## వరల్డ్‌కప్ వెస్టిండీస్ విజేతపై ఆరేళ్ల నిషేధం

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** వెస్టిండీస్ మాజీ క్రికెటర్, రెండు సార్లు ప్రపంచ కప్ విజేత మార్లోన్ శామ్యూల్స్‌పై ఆరేళ్ల పాటు నిషేధాన్ని విధిస్తూ అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఎమిరేట్స్ క్రికెట్ బోర్డు అవినీతి నిరోధక కోడ్‌ను ఉల్లంఘించినందుకు శామ్యూల్స్ దోషిగా తేలాడు. ఇంతకు ముందు 2021 సెప్టెంబరులో శామ్యూల్స్‌పై మొత్తం నాలుగు ఆరోపణలపై అభియోగాలు మోపింది. 2023 అగస్టులో ఆ నేరాలకు సంబంధించి మాజీ వర్డ్ కప్ ప్లేయర్ శామ్యూల్స్ దోషిగా తేలాడు. వెస్టిండీస్ తరపున రెండు 120 ప్రపంచ కప్ ఫైనల్స్‌లో సభ్యుడిగా ఉన్న మార్లోన్ శామ్యూల్స్‌పై ఆరేళ్ల నిషేధం ఈ నెల 11వ తేదీ నుండి ప్రారంభమవుతుందని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ధృవీకరించింది. ఈ నిషేధం అమలులో ఉన్న సమయంలో శామ్యూల్స్ ఎలాంటి క్రికెట్ ఆడకూడదు. దీని ప్రకారం 2029 వరకూ శామ్యూల్స్ క్రికెట్ మ్యాచ్‌ల్లో ఎక్కడా కనిపించడు. శామ్యూల్స్ దాదాపు రెండు దశాబ్దాల పాటు అంతర్జాతీయ క్రికెట్ ఆడినట్లు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ హెచ్ఆర్ ఇంటెగ్రిటీ యూనిట్ హెడ్ అలెక్స్ మార్షల్ వెల్లడించారు. శామ్యూల్స్ క్రికెట్ కెరీర్‌లో ఎన్నో అవినీతి వ్యతిరేక సెషన్లలో పాల్గొన్నట్లు తెలిపారు. కాగా శామ్యూల్స్ 18 సంవత్సరాల పాటు వెస్టిండీస్ క్రికెట్ జట్టులో కనసాగాడు. అంతర్జాతీయ కెరీర్‌లో 300కు పైగా మ్యాచ్‌లు ఆడిన ఆయన మొత్తం 17 సెంచరీలు చేశాడు. వన్డే కెరీర్‌లో విండీస్ జట్టుకు కెప్టెన్‌గా చేసిన అనుభవం కూడా ఉంది. 2012 వరల్డ్ కప్ ఫైనల్లో శ్రీలంకపై వీరోచిత ఇన్నింగ్స్ ఆడి వెస్టిండీస్‌కు ఒంటి చేత్తో తొలిసారి టీ 20 ప్రపంచ కప్ అందించాడు.

## నిరాశ పరిచిన భారత్ షట్లర్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** భారత షట్లర్లు మరోసారి అభిమానులను తీవ్ర నిరాశపరిచారు. ఈ ఏడాది ఆరంభం నుండి విఫలమవుతూ వస్తున్న ఇండియన్ సింగిల్స్ షట్లర్లు చైనా మాస్టర్స్-2023 టోర్నమెంట్‌లోనూ తన వైఫల్యాన్ని కొనసాగించారు. తాజాగా జరిగిన సింగిల్స్‌లో భారత బ్యాడ్మింటన్ ప్లేయర్లు ప్రియాన్షు రజావత్, లక్ష్యసేన్, కిదాంబి శ్రీకాంత్ ఓటమిపాలై టోర్నీ నుండి నిష్క్రమించారు. తొలుత జపాన్ ఆటగాడు కెంటా నిషిమొటో చేతిలో ప్రియాన్షు రజావత్ 21-17, 21-14 తేడాతో ఓటమిపాయ్యాడు. ఆ తర్వాత చైనా ప్లేయర్ షీ యూకీతో జరిగిన మ్యాచ్‌లో లక్ష్యసేన్ సైతం 21-19, 21-18 తేడాతో పరాజయం పాలయ్యాడు. చివరిగా థాయిలాండ్‌కు చెందిన కున్లావట్ విటిసార్న్ చేతిలో కిదాంబి శ్రీకాంత్ 15-21, 21-14, 13-21 తేడాతో ఓడిపోయాడు. రెండో రౌండ్‌లో అద్భుతంగా పుంజుకున్న శ్రీకాంత్ చివరి రౌండ్‌లో మళ్లీ తేలిపోయాడు. కాగా ఈ ఏడాదిలో లక్ష్యసేన్, జపాన్ మాస్టర్స్, ఫ్రెంచ్ ఓపెన్, డెన్మార్క్ ఓపెన్, హాంకాంగ్ ఓపెన్‌లో పాల్గొనగా, తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. కిదాంబి శ్రీకాంత్ సైతం ఈ ఏడాది ఎనిమిది సార్లు తొలి రౌండ్‌లోనే ఔట్ అయ్యాడు.

# భారత్‌తో అఫ్ఘానిస్థాన్ తొలి ద్వైపాక్షిక సిరీస్

### జనవరి 11 నుండి మూడు రోజుల టి 20 మ్యాచ్‌లు

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** వరల్డ్ కప్ టోర్నీ ముగిసిన తర్వాత ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ జట్టు ద్వైపాక్షిక సిరీస్ కోసం సన్నద్ధమవుతున్నాయి. ఓ వైపు భారత్ జట్టు ఆస్ట్రేలియాతో టీ 20 సిరీస్ ఆడనుండగా, మరోవైపు ఇప్పటి వరకూ ఒక్క వన్డే టీ 20 సిరీస్ కూడా ఆడని అఫ్గానిస్థాన్ జట్టు భారత్‌కు రానుంది. దీనికి సంబంధించి భారత్‌తో అఫ్గానిస్థాన్ తొలి ద్వైపాక్షిక సిరీస్ ఖరారైంది. దీనికి సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. అఫ్గానిస్థాన్ జట్టు 2004 జనవరిలో భారత్ పర్యటించనుంది. ఈ టూర్‌లో మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ అడనుంది. ఈ విషయాన్ని స్వయంగా అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. నిజానికి భారత్, అఫ్గానిస్థాన్ మధ్య సిరీస్ గురించి చాలా కాలంగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు అది ఖరారై షెడ్యూల్‌ను తాజాగా విడుదల చేసింది. జనవరిలో భారత్, అఫ్గానిస్థాన్ జట్ల మధ్య మూడు టీ 20 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ పర్యటనకు అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు అమోదం తెలిపింది. ఈ షెడ్యూల్ ప్రకారం



జనవరి 11, 14, 17 తేదీల్లో అఫ్గానిస్థాన్ మూడు టీ 20 మ్యాచ్‌లు ఆడనుంది. మూడు సిరీస్‌ల్లో భాగంగా తొలి మ్యాచ్ జనవరి 11వ తేదీన మొహాలీలోని పీసీఏ స్టేడియంలోనూ, రెండో మ్యాచ్ అదే నెల 14వ తేదీన ఇండర్ హోల్కర్ స్టేడియంలోను, మూడో మ్యాచ్ 17వ ఏతీన బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియంలోనూ జరగనున్నాయి. ఇరు దేశాలు పరిమితి ఓవర్ల సిరీస్ ఆడటం ఇదే తొలిసారి. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌క సంబంధించి టోర్నమెంట్లు ఆసియా కప్‌లలో పరిమితి ఓవర్ల క్రికెట్ మాత్రమే అఫ్గానిస్థాన్, భారత్ తలపడ్డాయి. అయితే ఇరు జట్ల మధ్య ఇప్పటి వరకూ ఒకే ఒకన టెస్ట్ మ్యాచ్ జరిగింది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నేతృత్వంలో పురుషుల క్రికెట్ వరల్డ్ కప్ 2023 కోసం ఇటీవల భారత్‌లో పర్యటించిన అఫ్గానిస్థాన్ ఇంగ్లాండ్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్‌పై చిరస్మరణీయ విజయాలతో పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో నిలిచింది. కాగా ఇప్పటికే ఈ నెల 23 నుండి ఆస్ట్రేలియాతో భారత్ టీ 20 సిరీస్‌లో విశాఖపట్నంలో తొలి మ్యాచ్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో వేర్వేరు ప్రాంతాల్లో ఐదు రోజుల పాటు జరగనున్నాయి.

## అయిదేళ్లలో 3వేల కొత్త ఉద్యోగాలు: టాటా

**ముంబై, నవంబరు 23:** టెక్ దిగ్గజాల నుంచి స్టార్టప్‌ల వరకు పలు కంపెనీలు వరుస లేఆఫ్స్‌తో ఉద్యోగుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించాయి. ఏకంగా లక్షల సంఖ్యలో సిబ్బందికి ఉద్వాసన పలికాయి. ఇక ఫ్రెషర్స్ విషయం అయితే మరీ దారుణం. ఆఫర్ లెటర్స్ ఇచ్చిన సంస్థలు కూడా ఆన్‌బోర్డ్ చేసేందుకు మొహం చాటేశాయి. అయితే ఇప్పుడిప్పుడే పరిస్థితులు మెరుగుపడుతున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల పలు కంపెనీలు రిక్రూట్‌మెంట్ చేపట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు కొన్ని నివేదికలు వెలువడుతున్నాయి. వాటిలో లగ్జరీ ఫ్యాషన్ ఉత్పత్తుల తయారీ కంపెనీ టైటాన్ కూడా ఒకటి. వచ్చే ఐదేళ్లలో దాదాపు 3వేల మంది ఉద్యోగులను నియమించుకోవాలని చూస్తున్నట్లు కంపెనీ తాజాగా ప్రకటించింది. ఇంజినీరింగ్, డిజైన్, లగ్జరీ, డిజిటల్,డేటా అనలిటిక్స్, మార్కెటింగ్, సేల్స్ సహా పలు డొమైన్‌లలో



కొత్తగా ఉద్యోగులను చేర్చుకోవాలని యోచిస్తున్నట్లు టైటాన్ తెలిపింది. వీటికి తోడు సైబర్ సెక్యూరిటీ, ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్, డిజిటల్ మార్కెటింగ్, లేటెస్ట్ కటింగ్ ఎడ్జ్ నైపుణ్యాలు కలిగిన నిపుణుల కోసం వెతుకుతున్నట్లు స్పష్టం చేసింది. 'రాబోయే 5 సంవత్సరాల్లో బిజినెస్‌ను లక్ష కోట్ల వ్యాపారంగా విస్తరించాలని ఆశిస్తున్నాం. ఈ ఉత్తేజకరమైన ప్రయాణంలో భాగంగా 3 వేల మంది ఉద్యోగులను నియమించుకోవాలని చూస్తున్నాం. వివిధ రంగాలకు చెందిన యువకులు, అనుభవజ్ఞులైన నిపుణుల సమిష్టి కృషితో పరిశ్రమలో మా స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని భావిస్తున్నాం' అని టైటాన్ హెడ్ హెచ్‌ఆర్ ప్రియా మతిలకత్ పిళ్లై ఓ ప్రకటనలో తెలిపారు.

# 'ఎక్స్'లో మరో మార్పు ..

**వాషింగ్టన్, నవంబరు 23:** దిగ్గజ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వాణిజ్య ప్రకటనల నుంచి వచ్చే ఆదాయం పడిపోతున్న తరుణంలో దాని అధిపతి ఎలాన్ మస్క్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ వేదికపై షేర్ చేసే లింక్స్‌కు సంబంధించిన హెడ్‌లైన్లు కనిపించేలా తిరిగి మార్పులు చేయనున్నట్లు వెల్లడించారు. అయితే గతంలో వలే కాకుండా ఇకపై ఇమేజ్లపైనే లింక్‌కు



సంబంధించిన హెడ్‌లైన్ కనిపిస్తుందని పేర్కొన్నారు. పునరుద్ధరిస్తున్న ఈ హెడ్‌లైన్ ఆప్షన్‌కు సంబంధించి ఎలాన్‌మస్క్ ఇతర వివరాలను వెల్లడించలేదు. ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుంది? అసలు ఇమేజ్‌పై హెడ్‌లైన్‌ను ఎలా చూపించనున్నారే విషయంపై స్పష్టత ఇవ్వలేదు. లింక్ ప్రివ్యూలకు సంబంధించిన హెడ్‌లైన్లు కనిపించకుండా 'ఎక్స్'లో అక్టోబరులో మార్పులు చేసిన విషయం విదితమే. దాదాపు నెల వ్యవధిలోనే తిరిగి ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోనుండడం విశేషం. అక్టోబరులో చేసిన ఆ మార్పుతో వార్తలు, వ్యాసాలకు సంబంధించిన లింక్‌లు కనిపించే విధానమే మారిపోయింది. విషయం తెలుసుకోవడానికి యూజర్లు లీడ్ ఇమేజ్ పైభాగంలో కనిపించే లింక్‌పై కచ్చితంగా క్లిక్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా వార్త, ప్రచురణ సంస్థలు లీడ్ ఇమేజ్‌పైనే హెడ్‌లైన్‌ను రాయడం మొదలుపెట్టాయి. ఎక్స్‌పై యూజర్లు వెచ్చించే సమయాన్ని పెంచడం కోసం పలు మార్పులు చేస్తున్నట్లు మస్క్ ఇప్పటికే ప్రకటించారు. హెడ్‌లైన్ కనిపించడం వల్ల దృష్టి దానిపైకి మళ్లి యూజర్లు లింక్‌పై క్లిక్ చేసి ప్లాట్‌ఫామ్ నుంచి బయటకు వెళ్లిపోతున్నారని ఆయన వివరించారు. పైగా లింక్స్‌ను కాకుండా నేరుగా కంటెంట్‌నే పోస్ట్ చేయాలని మస్క్ ప్రోత్సహిస్తున్నారు.

## బ్రాడ్‌కామ్ చేతికి వీఎంవేర్!

**వాషింగ్టన్, నవంబరు 23:** అమెరికా టెక్నాలజీ సెక్టార్‌లో ఓ భారీ డీల్ జరిగింది. కంప్యూటర్ చిప్స్ తయారీ సంస్థ బ్రాడ్‌కామ్ 69 బిలియన్ డాలర్లు వెచ్చించి క్లౌడ్ కంప్యూటింగ్ సంస్థ విఎంవేర్‌ను హస్తగతం చేసుకొంది. ప్రపంచవ్యాప్తంగా పలు రెగ్యులేటరీలు ఈ డీల్‌కు ఇప్పటికే ఆమోదం తెలిపాయి. ఇక చైనా రెగ్యులేటరీ నుంచి ఈ డీల్‌కు ఆమోదం ఇప్పించడంలో అమెరికా చురుగ్గా వ్యవ హరించింది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీజరిగింది. అది పూర్తయిన తర్వాత చైనా నుంచి బ్రాడ్ కామ్-విఎంవేర్ డీల్‌కు గ్రీన్‌సిగ్నల్ లభించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో సాన్‌జోస్ ప్రధాన కేంద్రంగా బ్రాడ్‌కామ్ కార్యకలాపాలు సాగిస్తోంది. సెమీ కండక్టర్ల డిజైన్, డెవలప్‌మెంట్, పంపిణీతో పాటు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సాఫ్ట్‌వేర్‌ను సేవలు కూడా అందిస్తుంది. ఇక విఎంవేర్ పాలో ఆల్టో కేంద్రంగా పనిచేస్తోంది. ఇది వర్చువల్ స్టేసన్ సాఫ్ట్‌వేర్‌ను తయారు చేస్తుంది. ఇవి ఒక కంప్యూటర్‌లో వర్చువల్‌గా మారో కంప్యూటర్‌ను నడిపించగలవు. ఇవి కంప్యూటర్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతాయి. ఈరెండు సంస్థల విలీనానికి ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఐరోపాసమాఖ్య, ఇజ్రాయెల్, జపాన్, దక్షిణ కొరియా, దక్షిణ ఆఫ్రికా, తైవాన్, యూకే అనుమతులు ఇచ్చాయి. ఈ నేపథ్యంలో న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజీలో విఎంవేర్ షేర్ల ట్రేడింగ్‌ను నిలిపివేశారు. ఇక బ్రాడ్‌కామ్‌కు చైనాతో, హువావే టెక్నాలజీస్‌తో మంచి సంబంధాలున్నాయి. తొలుత సింగపూర్ కేంద్రంగా పనిచేసే ఈ సంస్థ ఆ తర్వాత అమెరికాకు ప్రధాన కార్యాలయాన్ని మార్చింది. ఈ సంస్థ 2017లో టెక్ దిగ్గజం క్వాల్‌కామ్‌కు దాదాపు 117 బిలియన్ డాలర్లకు కొనుగోలుచేసేందుకు డీల్‌నుప్రకటించింది. కానీట్రంప్ ప్రభుత్వం దీనికి అనుమతించేందుకు తిరస్కరించింది. ఆతర్వాత అమెరికా జాతీయభద్రతా అధికారులు ఈ డీల్‌తో చైనా లబ్ధి పొందుతుందని వెల్లడించారు.

## ఐఆర్‌సిటిసి సేవల్లో స్వల్ప అంతరాయం


**న్యూఢిల్లీ, నవంబరు 23:** రైల్వే టికెట్ బుకింగ్ కోసం ఉద్దేశించిన ఐఆర్‌సిటిసి వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో గురువారం ఉదయం అంతరాయం ఏర్పడింది. కొన్ని గంటల పాటు సేవలు నిలిచిపోయాయి. సాంకేతిక లోపంతో ఈ పరిస్థితి తలెత్తింది. తత్కాల్ సమయం కావడంతో యూజర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే కొన్ని



గంటల తర్వాత సేవలు తిరిగి అందుబాటులోకి వచ్చాయి. ఈ మేరకు ఐఆర్‌సిటిసి అధికారికంగా ఎక్స్‌లో పోస్ట్ చేసింది. గురువారం ఉదయం నుంచి పలువురు యూజర్లు టిక్కెట్లు బుక్ చేయలేకపోతున్నామంటూ సామాజిక మాధ్యమా ల్లో పోస్టులు పెట్టారు. టికెట్ బుక్ చేస్తుంటే ఎర్రర్ మెసేజ్ వస్తోందంటూ సంబంధిత స్క్రీన్‌షాట్లు షేర్ చేశారు. టికెట్ బుక్ చేసినప్పుడు మెయింటెనెన్స్ కారణంగా ఇ-టికెట్ సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయని సందేశం వస్తోందని, యాప్‌లోనూ 'అనేబుల్ టు కనెక్ట్' అనే సందేశం కనిపిస్తోం దని తమ పోస్టుల్లో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఐఆర్‌సిటిసి సాంకేతిక కారణాల వల్ల ఇ-టిక్కెట్ బుకింగ్‌లో అంతరాయం ఏర్పడిందని ఎక్స్‌లో పోస్ట్ చేసింది. టెక్నికల్ టీమ్ దీనిపై పనిచేస్తోందని పేర్కొంది. మధ్యాహ్నం 1.55 గంటలకు సేవలు అందుబాటులోకి వచ్చినట్లు మరో పోస్ట్‌లో పేర్కొంది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం తీవ్ర ఒడుదుడుకుల మధ్య కొనసాగి, చివరికి ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన మార్కెట్లు కాసేపటికే కిందకు దిగొచ్చాయి. అక్కడి నుంచి చివరి వరకు తీవ్ర ఒడుదుడుకుల్లో చలించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. చివరికి సెన్సెక్స్ 5.43 పాయింట్లు క్షీణించి 66,017.81 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 9.85 పాయింట్లు నష్టపోయి 19,802 పాయింట్ల వద్ద ముగిసింది. డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.83.34 వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, భారతీఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, విప్రో, టాటా స్టీల్, నెస్లే ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, టైటాన్ కంపెనీ, కోటాక్ మహీంద్రా బ్యాంకు, సన్‌ఫార్మా, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మామాఎరన్త మాతృసంస్థ హానాసా కన్జూమర్ షేర్లు గురువారం 20శాతం పెరిగి రూ.422.50 వద్ద నిలిచింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.29.40 కోట్ల నికర లాభాన్ని కంపెనీ నమోదుచేసింది. క్రితం యేడాది ఇదే సమయంలో కంపెనీ రూ.15 కోట్ల నికర నష్టాన్ని నివేదించిందద. వార్షిక ప్రాతిపదికన ఏకీకృత ఆదాయం 21 శాతం పెరిగి రూ.496 కోట్లకు చేరింది. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు ర్యాలీ చేశాయి. వరుసగా




మూడు రోజుల పాటు 12శాతం నష్టపోయిన సుజ్లాన్ ఎనర్జీ షేర్లు గురువారం పెరిగాయి. ఇపిసియేతర ఆర్డర్లపై దృష్టిసారించినట్లు కంపెనీ ప్రకటించిన నేపథ్యంలో షేర్లు పుంజుకున్నాయి. సిఇ ఇన్ఫో సిస్టమ్స్ షేరు గురువారం 1.07శాతం పెరిగి రూ.2,240.90 వద్ద నిలిచింది. నిధుల సమీకరణపై ఓ నిర్ణయం తీసుకోవడానికి కంపెనీ నవంబరు 27న భేటీ కానుంది. రెండు కీలక కంపెనీల్లో ఎల్ఐసి తమ వాటాలను తగ్గించుకుంది. ఎల్ఐసి షేరు 2.51 శాతం పెరిగి రూ.624 వద్ద నిలిచింది.

# వాణిజ్యం

## బిపిసిఎల్ నుంచి భారీ ఆర్డర్..

**ముంబై, నవంబరు 23:** సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్ కంపెనీకి బిపిసిఎల్ నుంచి ఆర్డర్ వచ్చింది. అయితే ఆర్డర్ వచ్చిందనే శుభవార్త మార్కెట్లోకి రావడంతో షేర్లు తుపాను వేగాన్ని అందుకున్నాయి. ఏకంగా ఇంట్రాడే ట్రేడింగ్ సమయంలో 5శాతం అప్పర్ సర్క్యూట్ తాకి రూ.79.10 రేటుకు చేరుకున్నాయి. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ నుంచి ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జర్ కోసం సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ ఆర్డర్ అందుకుంది. ఈ విషయాన్ని కంపెనీ స్టాక్‌ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. బిపిసిఎల్ నుంచి



మొత్తం 2,649 ఎసి ఇవి ఛార్జర్ల కోసం ఆర్డర్‌ను అందుకున్నట్లు వెల్లడించింది. అయితే ఈ ఆర్డర్ విలువ ఎంత అనే వివరాలను మాత్రం కంపెనీ ప్రకటించలేదు. దేశవ్యాప్తంగా వ్యూహాత్మకంగా ఇవి ఛార్జర్ల తయారీ, సరఫరా, ఇన్‌స్టాలేషన్‌కు కంపెనీ బాధ్యత వహిస్తోంది. బిపిసిఎల్ ఇ-డ్రైవ్ ప్రాజెక్ట్ కింద ప్రధాన భారతీయ నగరాల్లో పెట్రోల్ పంపులను సన్నద్ధం చేస్తోంది. ఇవి ఛార్జింగ్ సొల్యూషన్‌లను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ప్రాజెక్ట్ కోసం ఇవి ఛార్జర్‌ల పరిధిలో 3కెడబ్ల్యూ, 5కెడబ్ల్యూ ఉన్నాయి. ఎసి ఛార్జర్ల తయారీ, ఉత్పత్తి ఇప్పటికే ప్రారంభం కాగా డిసెంబర్ 15 నుంచి ఛార్జర్ల సరఫరా ప్రారంభం కానుంది. తాజా డీల్ ప్రకారం ఆర్డర్ డెలివరీ మూడు నెలల వ్యవధిలో పూర్తవుతుందని సమాచారం. సెప్టెంబర్ 2023 త్రైమాసికంలో సర్వోటెక్‌లాభం యేడాది ప్రాతిపదికన 300 శాతం పెరిగి రూ.3.12 కోట్లకు చేరుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా ఆదాయం 114 శాతం పెరిగి 85.93 కోట్ల రూపాయలకు చేరుకుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.